అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శనివారం 21-12-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 352

Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar

14 పేజీలు వెల : 6.50

రూ.10 లక్షల కోట్లు ఆవిరి

దలాల్ స్ట్రీట్‌పై ఐదో రోజూ బేర్ పంజా

సెన్సెక్స్ మరో 1,176 పాయింట్లు ఫట్

బోరుమన్న మదుపర్లు

ఏడాది కనిష్టానికి రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు

13లో



ప్రజా సమస్యలపై చర్చలేకుండానే..

ముగిసిన పార్లమెంట్



లోక్‌సభలో 20, రాజ్యసభలో 19 రోజులు కార్యకలాపాలు

రెండింటిలోనూ కలిపి కొత్తగా ఏడు బిల్లులకు ఆమోదం

వాయిదాలు..అంతరాయాలతో విలువైన సమయం వృధా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. నవంబర్ 25న ఈ సమావేశాలు ప్రారంభమైన విషయం విదితమే. మొత్తం 26 రోజులకుగానూ.. లోక్‌సభలో 20 రోజులు, రాజ్యసభలో 19 రోజులు కార్యకలాపాలు జరిగాయి. పార్లమెంట్ ముగిసిన అనంతరం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, సహాయ మంత్రులు అర్జున్ రామ్ మేఘ్వాల్, ఎల్.మురుగన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్లమెంట్ పనితీరుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

లోక్‌సభలో 54.5 శాతం, రాజ్యసభలో 40 శాతం ఉత్పాదకత జరిగింది. కొత్తగా ఐదు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టగా లోక్‌సభలో నాలుగు, రాజ్యసభలో మూడు బిల్లులు ఆమోదం పొందాయి. భారతీయ వాయుయాన్ విధేయక్ బిల్లుకు ఉభయ సభల్లోనూ ఆమోదం లభించింది. 75 ఏండ్ల రాజ్యాంగంపై ప్రత్యేక కార్యక్రమం జరిగింది. అందులో స్మారక నాణెం, స్టాంప్, రెండు పుస్తకాలను విడుదల చేశారు. అలాగే, రాజ్యాంగంపై ఉభయ సభల్లోనూ చర్చ జరిగింది. లోక్‌సభలో 15.43 గంటల ...13లో

జమిలీ బిల్లులపై జేపీసీ చైర్మెన్‌గా పీపీ చౌదరి

39 మంది ఉభయసభల సభ్యులతో కమిటీ 13లో

27 మంది లోక్‌సభ, 12 మంది రాజ్యసభ సభ్యులు



యాజమాన్య హక్కుల కోసమే భూ భారతి

దోపిడీ కోసం తెచ్చిందే ధరణి

- రాష్ట్ర భూ వివరాలన్నీ దేశాలు దాటించారు
- అర్ధరాత్రుళ్లు అక్రమ రిజిస్ట్రేషన్లు విదేశాల నుంచి చేశారు
- కేసీఆర్, కేటీఆర్ దీనికి బాధ్యులు
- వారిని వదిలేది లేదు : అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

భూ యజమానుల హక్కులు కాపాడేందుకే తెలంగాణ భూ భారతి (భూమిపై హక్కుల రికార్డు) బిల్లు-2024ను తీసుకొచ్చామని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం అసెంబ్లీలో ఈ బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. భూ భారతి ప్రాధాన్యతను వివరిస్తూనే, బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 'ధరణి' వెబ్ పోర్టల్ కుంభకోణాన్నీ వివరించారు. భూములకు సంబంధించిన చర్చను అసెంబ్లీలో చేపట్టడం ద్వారా రాష్ట్ర రైతాంగానికి మేలు జరగాలని తాము భావిస్తున్నామన్నారు. దానికోసమే పటిష్టమైన చట్టాన్ని తెస్తున్నామన్నారు. ప్రతిపక్ష పార్టీ అహంభావం, అహంకారంతో అసెంబ్లీలో ఈ చర్చను అడ్డుకోవాలని ప్రయత్నించిందని విమర్శించారు. తెలంగాణలో భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం అనేక పోరాటాలు జరిగాయని గుర్తుచేశారు. రావి నారాయణ రెడ్డి, అరుట్ల కమలాదేవి, అరుట్ల రాంచంద్రారెడ్డి, మల్లు స్వరాజ్యం, భీం రెడ్డి నర్సింహారెడ్డి, చిట్యాల ఐలమ్మ వంటి వారు భూమి కోసమే పోరాటాలు చేశారన్నారు. వారు భూమిని ఆత్మగౌరవంగా, హక్కుగా భావించి సాయుధ రైతాంగ పోరాటం చేశారని వివరించారు. పటేల్, పట్వారీ వ్యవస్థ రద్దుకు కొంతమంది భూమిపై ఆధిపత్యం చలాయించడమే కారణమని చెప్పారు. భూమిలేని పేదలకు అసైన్డ్ పట్టాలు ఇచ్చి ...5లో

> ### కార్‌రేస్ సంస్థకు నేనే అపాయింట్‌మెంట్ ఇచ్చా...
>
> ఈ-కార్ రేస్ సంస్థకు చెందిన వ్యక్తి అపాయింట్‌మెంట్ అడిగితే నేనే ఇచ్చా. వాళ్లతో మాట్లాడాకే అసలు వ్యవహారం ఏంటో వెల్లడైంది. ఏసీబీ విచారణ చేస్తున్న సమయంలో, కోర్టులో వాదనలు జరుగుతున్నందున దీనిపై నేను పూర్తిస్థాయిలో వివరాలు సభలో వెల్లడించలేను. 2023 డిసెంబర్ నుంచి 2024 వరకు జరిగిన అన్ని వివరాలను ప్రజలకు అందిస్తాను. ఈ-కార్ రేస్‌పై ఏడాదిగా చర్చ జరుగుతున్నా, నాలుగుసార్లు అసెంబ్లీ సమావేశాలు జరిగినా దీనిపై ఇప్పటివరకు ఎందుకు బీఆర్ఎస్ నేతలు మాట్లాడలేదు.ఫార్ములా ఈ రేస్‌కు సంబంధించి ఎప్పుడు, ఎక్కడకు పిలిచినా, చివరకు వాళ్ల పార్టీ ఆఫీసులో అయినా చర్చకు నేను సిద్ధంగా ఉన్నా. రూ.55 కోట్లు చిన్న అమౌంట్ కాదు. నేను ఒప్పుకోకపోవడం వల్లే ప్రభుత్వం రూ.600 కోట్లు నష్టపోకుండా ఆపగలిగా. బీఆర్ఎస్ సభ్యులు శాసనసభలో ప్రదర్శించిన ఫొటోలు నావే. , నా పక్కన ఉన్నది ఈ-కార్ రేస్ సంస్థ ప్రతినిధులే. వారిని కలిసి మాట్లాడాకే ఈ భాగోతం బయటపడింది.
>
> -ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి



ఈ.. ఫార్ములాపై చర్చించాల్సిందే

శాసనసభలో బీఆర్ఎస్ సభ్యుల నిలదీత

అరుపులు..చించివేతలు..హెచ్చరికలు

వెల్‌లోకి దూసుకెళ్లిన సభ్యులు

మార్షల్స్, బీఆర్ఎస్ సభ్యుల మధ్య తోపులాట

స్పీకర్ చైర్‌పైకి పేపర్లు చింపి విసిరేసిన కౌశిక్‌రెడ్డి, వివేకానంద

మంత్రి పొంగులేటి స్థానం వైపు దూసుకెళ్లేందుకు యత్నం

ప్రతిఘటించిన కాంగ్రెస్ సభ్యులు

సవాళ్లు, ప్రతి సవాళ్లతో తీవ్ర ఉద్రిక్తత

పలుమార్లు సభ వాయిదా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఫార్ములా వన్ ఈ-కార్ రేస్‌కు సంబంధించి అసెంబ్లీలో చర్చించాల్సిందేనంటూ బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. దీంతో శుక్రవారం శాసనసభలో తీవ్ర గందరగోళం, అంతకుమించిన ఉద్రిక్తత చోటు చేసుకున్నది. 'భూ భారతి ...5లో

రంగంలోకి ఈడీ



ఫార్ములా-ఈ కార్ రేస్‌పై కొరడా

కేటీఆర్, మరో ఇద్దరిపై కేసులు

పీఎంఎల్‌ఏ, ఫెమా చట్టాల ఉల్లంఘన కింద అభియోగాలు

ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా నమోదు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు మరో ఇద్దరిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు కేసులు నమోదు చేశారు. ఫార్ములా-ఈ కార్ రేసుకు సంబంధించి ఏసీబీ నమోదు చేసిన ...5లో

సీఎం రేవంత్‌రెడ్డిది తప్పుడు ప్రచారం

ఫార్ములా ఈ రేస్‌తో లాభాలొస్తే కేసులు పెడతారా? 6లో..

అవినీతే జరగని చోట ఏసీబీకి పనేంటి? : మాజీ మంత్రి హరీశ్‌రావు



30 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

దర్యాప్తునకు సహకరించాలి : హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫార్ములా ఈ-రేస్ అక్రమాలపై ఏసీబీ నమోదు చేసిన కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే మాజీ మంత్రి, కె.తారకరామారావును ఈనెల 30వ తేదీ వరకు అరెస్ట్ చేయరాదని హైకోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కేటీఆర్ ఏసీబీ దర్యాప్తునకు సహకరించాలనీ, ఆయన వద్ద ...5లో

అమిత్ షాపై చర్యలు తీసుకోవాలి

మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి

మతోన్మాదుల నుంచి దేశాన్ని రక్షించుకోవాలి : సామాజిక, ప్రజాసంఘాల నేతల డిమాండ్



ట్యాంక్ బండ్‌పై అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ నిరసన

రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాపై వెంటనే చర్యలు తీసుకోవాలని సామాజిక, ప్రజాసంఘాల నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయనను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. అమిత్‌షా వ్యాఖ్యలపై రాష్ట్ర వ్యాప్త నిరసనలు కొనసాగుతున్నాయి. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మలు దహనం చేశారు. శుక్రవారం హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట సామాజిక, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ చిత్రపటాలు పట్టుకుని నిరసన చేపట్టారు. అమిత్ షా ఖబడ్దార్.. అంబేద్కర్ జిందాబాద్.. రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అరుణజ్యోతి, మల్లు లక్ష్మీ, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరాంనాయక్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎంవి.రమణ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్, టీపీఎస్‌కే రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలు తన అహంకారాన్ని తేటతెల్లం చేస్తున్నాయన్నారు. దీనికి బాధ్యత వహిస్తూ అమిత్ షా వెంటనే రాజీనామా చేసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలు ...13లో

కొత్తగా మరో రెండు మున్సిపల్ కార్పొరేషన్లు

మహబూబ్‌నగర్, మంచిర్యాల అప్‌గ్రేడ్

12 నూతన మున్సిపాల్టీల ఏర్పాటు

పలు గ్రామాల విలీనం

పరిపాలనా సంస్కరణలకు సర్కారు శ్రీకారం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా కొత్తగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీలను ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ సన్నాహాలు పూర్తి చేసింది. మహబూబ్‌నగర్, మంచిర్యాల మున్సిపాల్టీలను అప్‌గ్రేడ్ చేస్తూ ఆదేశాలిచ్చింది. గ్రేడ్-1 మున్సిపాల్టీలుగా ఉన్న వీటికి కార్పొరేషన్ హోదా కల్పించింది. దీంతో రాష్ట్రంలో మున్సిపల్ కార్పొరేషన్ల సంఖ్య 14 నుంచి 16కు పెరిగింది. కాగా రాష్ట్రంలో నిజాముల కాలంలో తొలి మున్సిపాల్టీగా హైదరాబాద్ ఉండేది. 1934లోనే దీనికి ప్రత్యేక చట్టం అమల్లోకి తెచ్చారు. పదేండ్ల క్రితం మరోసారి ఈ చట్టానికి సవరణలు చేస్తూ మరింత పటిష్టం చేశారు. 10 లక్షల జనాభా ఉంటే మున్సిపల్ కార్పొరేషన్ హోదా కల్పిస్తారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో తాజాగా మరో ఆరు గ్రామాలను సర్కారు ...13లో



విద్యుత్ ఉద్యోగులకు న్యాయం చేయాలి

ఆర్టిజన్స్ సమస్యపై అసెంబ్లీలో చర్చించాలి

- సీఐటీయూ నాయకులు ఈశ్వరరావు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు రమేష్
- విద్యుత్ సౌధ వద్ద నిరసన

నవతెలంగాణ - బంజారాహిల్స్

తొలగించిన విద్యుత్ ఉద్యోగులకు న్యాయం చేయాలని సీఐటీయూ నాయకులు ఈశ్వరరావు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు రమేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్టిజన్స్‌పై అసెంబ్లీలో చర్చ జరిపి ఉపాధి కోల్పోయిన విద్యుత్ ఉద్యోగులకు న్యాయం చేయాలన్నారు. ఉపాధి కోల్పోయిన విద్యుత్ ఉద్యోగులతో కలిసి శుక్రవారం హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని విద్యుత్ సౌధ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లేబర్ కమిషనర్ ఇచ్చిన జీవో 11 ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. వారిని రెవెన్యూ, ఎస్సీ, ఇతర శాఖలలో నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగాలు కోల్పోయిన విద్యుత్ బిల్ కలెక్టర్లను ఆదుకోవడంతోపాటు వారికి ఉపాధి కల్పిస్తూ వారి కుటుంబాలకు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై విద్యుత్ శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఆగస్టు ఆరో తేదీన వినతిపత్రం అందజేశామని చెప్పారు. అంతకుముందు విద్యుత్ సీఎండీకి ప్రజావాణిలో సైతం వినతిపత్రాలు ఇచ్చామని గుర్తు చేశారు. విద్యుత్ ఉద్యోగులు కష్టపడి గ్రామ గ్రామం తిరిగి బిల్లులు వసూలు చేసుకొస్తేనే సంస్థ ముందుకు సాగిందన్నారు. సంస్థలో ఉన్నత స్థానంలో ఉన్న ఉద్యోగులు ప్రభుత్వానికి ఈ విషయాన్ని తెలియజేయాలని కోరారు. సమస్యను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో నిరసనలు మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య సోమేశ్, రాజేశ్వరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



రాజస్థాన్‌లో ఘోర అగ్నిప్రమాదం

11 మంది మృతి.. 40 మందికి పైగా గాయాలు

28 మంది పరిస్థితి విషమం.. ఆస్పత్రిలో చికిత్స

మృతుల కుటుంబాలకు రాష్ట్రపతి, ప్రధాని సంతాపం

పెట్రోల్ పంపు బయట ట్రక్కు బీభత్సంతో ఘటన

జైపూర్ : రాజస్థాన్‌లో దారుణం చోటు చేసుకున్నది. జైపూర్‌లోని ఓ రహదారిపై ట్రక్కు బీభత్సం సృష్టించటంతో అక్కడ భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నది. మంటలు పెట్రోల్ బంకుకూ వ్యాపించాయి. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. వారిలో చాలా మంది పరిస్థితి విషమంగా ఉన్నది. పదుల సంఖ్యలో వాహనాలు దగ్ధమయ్యాయి. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. జైపూర్-అజ్మీర్ హైవే వద్ద ఓ పెట్రోల్ పంపు బయట సీఎన్‌జీ ట్యాంకర్ పార్క్ చేసి ఉన్నది. వేగంగా వచ్చిన ఓ ట్రక్కు ఇతర వాహనాలను ఢీ కొనటంతో సీఎన్‌జీ ట్యాంకర్‌కు మంటలు అంటుకున్నాయి. మంటలు ...13లో



అంశమేదైనా హింసోన్మాదమే

పార్లమెంటులో బీజేపీ తీరు సుస్పష్టం | గతంలో పలు సందర్భాల్లోనూ ఇలాగే

- భీమాకోరెగావ్ నుంచి వివాదాస్పద సాగు చట్టాల వరకూ..
- పదేండ్లలో నిరసనకారులపై ఉక్కుపాదం

న్యూఢిల్లీ : దేశంలో చట్టాలు చేసే అత్యంత కీలకమైన పార్లమెంటులో బీజేపీ వివాదాస్పద తీరు చర్చనీయాంశంగా మారుతున్నది. సాక్షాత్తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైనే కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినా.. కాషాయపార్టీ నుంచి కనీస పశ్చాత్తాపం కూడా లేదు. పైగా, ప్రధాని మోడీ కూడా అమిత్ షా వ్యాఖ్యలను సమర్థిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేసిన విధానమూ దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యవాదులు, సామాజిక సంఘాలను తీవ్ర ఆగ్రహానికి గురి చేసింది. ఇది తీవ్ర నిరసనలు, ఆందోళనలకు దారి తీసింది. అమిత్ షా వ్యాఖ్యలను దేశంలోని పలు పార్టీలు, ప్రజా సంఘాలు



తీవ్రంగా ఖండించాయి. ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి.

ఇందులో భాగంగా పార్లమెంటులో ప్రతిపక్షాలు నిరసనకూ దిగాయి. అంబేద్కర్ చిత్రపటాలతో ఆందోళన నిర్వహించాయి. అయితే, అధికార బీజేపీ, ఎన్డీఏ ఎంపీలు మాత్రం ప్రతిపక్షాలపై ఎదురుదాడికి దిగారు. పార్లమెంటు ప్రధాన ద్వారా (మకర్‌ద్వార్) వద్ద అడ్డుగా నిలుచొని, ప్రతిపక్ష ఎంపీలను అడ్డుకున్నారు. దీంతో పార్లమెంటు ప్రాంగణంలో ఎంపీల పరస్పర తోపులాటలు, పలువురికి గాయాలు, ఇరుపక్షాలపై పోలీసు స్టేషన్లలో పరస్పర ఫిర్యాదుల నమోదైన విషయం విదితమే. అయితే, ఈ తీరును చూస్తే బీజేపీ విధానం స్పష్టంగా కనిపిస్తున్నదనీ, సమస్య ఏదైనా దానికి హింసతోనే సమాధానం చెప్పాలన్న కాషాయపార్టీ తీరు వెల్లడైందని మేధావులు, సామాజికవేత్తలు అంటున్నారు. లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని నిందించాలన్న లక్ష్యంతోనే బీజేపీ ఒక ప్రణాళిక ప్రకారం తన ఎంపీలతో దాడికి ఉసిగొల్పిందని చెప్తున్నారు. ఇందులో భాగంగానే తమ పార్టీకి చెందిన నాగలాండ్ మహిళా గిరిజన ఎంపీతో ఆరోపణలు చేయించి, ఆయనపై ఎస్సీ, ఎస్టీ చట్టంతో పాటు హత్యాయత్నం వంటి ఇతర సెక్షన్ల కింద కేసులు నమోదయ్యేలా చేసిందని అంటున్నారు. రాహుల్ తోయటం కారణంగా తమ పార్టీకి చెందిన ఇద్దరు ...6లో

టార్గెట్ రాహుల్



పార్లమెంటు సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచీ లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ కేంద్రాన్ని పలు అంశాల్లో ఇరుకున పెడుతున్నారు. అదానీ ముడుపుల అంశం, మణిపూర్ హింస, సంభాల్ సర్వే విషయాలను కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా బ్లాక్ ప్రధానంగా వినిపించింది. ముఖ్యంగా, దేశంలో కులగణనకు సంబంధించి తన స్వరాన్ని వినిపిస్తున్న రాహుల్‌పై ఒక గిరిజన మహిళా ఎంపీతో బీజేపీ కావాలనే ఆరోపణలు చేయించందని ఆ పార్టీ నాయకులు అంటున్నారు. రాహుల్‌ను టార్గెట్‌గా చేసుకుంటూ ఒక పక్కా ప్రణాళికతో బీజేపీ ఈ కుట్ర పన్నిందని ఆరోపిస్తున్నారు.

న్యాయపరంగా ఎదుర్కొంటాం

- పొన్నం మాటలతో ఈ కేసులో అవినీతి లేదని తేలింది : ఈ కార్-రేస్‌పై మాజీ మంత్రి కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



ఫార్ములావన్ ఈ-కార్ రేసుకు సంబంధించి తనపై బనాయించిన కేసును న్యాయపరంగా ఎదుర్కొంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాటలతో ఈ కేసులో అవినీతే లేదని తేలిందని ఆయన అన్నారు. శుక్రవారం అసెంబ్లీ లాబీల్లో కేటీఆర్ మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఏ కార్యక్రమానికైనా డబ్బులు ఖర్చు చేయొచ్చంటూ హెచ్ఎమ్‌డీఏ కార్పొరేషన్ చట్టంలోనే పేర్కొన్నారని గుర్తు చేశారు. హెచ్ఎమ్‌డీఏ చేసే ప్రతీ పనికి ప్రభుత్వ అనుమతులు అవసరం లేదన్నారు. ఆ మేరకు దానికి స్వతంత్రత ఉందని తెలిపారు. ఇలాంటి వాస్తవాలను పక్కనబెట్టి ముఖ్యమంత్రి రేవంత్, కొంతమంది మంత్రులు ప్రజలను పక్కదోవపట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్-రేసులో అణాపైసంత అవినీతి లేదని ఆయన పునరుద్ఘాటించారు. ఔటర్‌రింగ్ రోడ్డు టెండర్లపై ఆయన స్పందిస్తూ...ఆర్థిక వనరుల సమీకరణపై అప్పటి తమ ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసిందనీ, అది అనేక సూచనలు చేసిందని తెలిపారు. మనదేశంలో టీవోటీ విధానం అప్పటికే అమల్లో ఉందని గుర్తు చేశారు. ఆ విధానం ద్వారా ఓఆర్ఆర్ నుంచి వచ్చిన డబ్బులను రైతు రుణమాఫీకి ఉపయోగించామంటూ అంగీకరించారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా జాతీయ రహదారుల నుంచి డబ్బులు సేకరిస్తున్న టీవోటీ విధానంలోనే అవుటర్ రింగ్ రోడ్డు నుంచి కూడా డబ్బులను సేకరించామని వివరించారు. తమ ప్రభుత్వం ప్రయివేటు కంపెనీకి లబ్ది చేకూర్చిందనీ, దాంట్లో పెద్ద కుంభకోణం జరిగిందని ఆరోపిస్తున్న సీఎం రేవంత్, ఆ కంపెనీ లీజును ఎందుకు రద్దు చేయటం లేదని ప్రశ్నించారు. అవుటర్ రింగ్ రోడ్డు లీజుకు సంబంధించి గతంలో ఆయన చేసిన ఆరోపణలపైన హెచ్ఎమ్‌డీఏ పరువు నష్టం దావా వేసిందని చెప్పారు. ఇప్పటికీ ఆ కేసు అలాగే ఉందని తెలిపారు. మున్సిపల్, హోం శాఖలు సీఎం వద్దే ఉన్న నేపథ్యంలో ఆయన కింద ఉన్న సిట్, సంబంధిత అధికారులతో వాస్తవాలు ఎలా బయటకొస్తాయంటూ ప్రశ్నించారు. తన సొంత శాఖకు చెందిన అధికారులతో దర్యాప్తు చేయిస్తే నిజానిజాలు ఎలా బయటకొస్తాయో చెప్పాలంటూ కేటీఆర్ ఈ సందర్భంగా సీఎంను ప్రశ్నించారు. అందువల్ల ఓఆర్ఆర్ టెండర్లపై సిట్టింగ్ లేదా రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అలా చేయకపోతే ఇది మరో రాజకీయ కక్ష సాధింపు కేసేనని తేలిపోతుందని అన్నారు. టెండర్లలో ఒకవేళ కుంభకోణం జరిగుంటే, అయాచితంగా లబ్ది పొందిన కంపెనీ కాంట్రాక్టును ఎందుకు రద్దు చేయటం లేదని ప్రభుత్వాన్ని నిలదీశారు.

ఈ కేసుకు సంబంధించి జడ్జి ఏర్పాటు చేయబోయే బృందం జాతీయ రహదారుల సంస్థ విధానాలను కూడా అధ్యయనం చేయాలని కోరారు. తద్వారా వాస్తవాలను ప్రజలకు విడమరిచి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. కోకాపేటలో రూ.పది వేల కోట్ల కుంభకోణమంటున్న ప్రభుత్వం, అక్కడి భూముల అమ్మకాన్ని కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు ప్రభుత్వం ఇటీవల శిక్షణా కార్యక్రమాలను నిర్వహించిందనీ, అయితే స్పీకర్‌పైకి, ప్రతిపక్ష సభ్యులపైకి వాటర్ బాటిళ్ల, పేపర్లు విసరటాన్నే అక్కడ నేర్పారా? అని ఎద్దేవా చేశారు. స్పీకర్‌ను పదేపదే దళితుడని సంబోధించటం ఆయన గౌరవాన్ని తగ్గించటమే అవుతుందని కేటీఆర్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

బీమా శక్తితో మహిళలు ఏజెంట్లుగా మారొచ్చు

- జోనల్ మేనేజర్ పునీత్ కుమార్
- బుక్‌ఫెయిర్‌లో ప్రత్యేక ఆకర్షణగా ఎల్ఐసీ స్టాల్

నవ తెలంగాణ- బిజినెస్ బ్యూరో



నగరంలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిస్తోంది. ఈ స్టాల్‌ను శుక్రవారం ఆ సంస్థ జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పునీత్ కుమార్ మాట్లాడుతూ..దేశం నలుమూలల నుంచి ప్రచురణకర్తలు ఇక్కడ భాగస్వామ్యం అయ్యారని.. పుస్తక ప్రియు లకు ఇదొక్క గొప్ప అవకాశమన్నారు. పాఠశాల పిల్లల నుంచి గృహిణీలు, వ్యాపారవేత్తలు, నిపుణుల వరకు అన్ని వర్గాల ప్రజలు సందర్శించాల్సిన చోటని అన్నారు. తమ సంస్థ జీవిత బీమా పథకాలపై అవగాహన పెంచడం తో పాటు అవకాశాలను కల్పిస్తుందన్నారు. బీమా శక్తి ప్రోగ్రాం పై దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు. దీని ద్వారా మహిళలు ఎల్ఐసీ ఏజెంట్లుగా చేరడం ద్వారా మూడేండ్ల పాటు ఖచ్చిత స్టైఫండ్ పొందవచ్చన్నారు. సాధారణ పురుష, మహిళల వ్యక్తిగత ఏజెంట్ల నియామకం కొనసాగు తుందన్నారు. పలువురు సందర్శకులు తాము ఎల్ఐసీ ఏజెంట్‌గా మారడానికి కావాల్సిన అర్హతలపై పునీత్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ ఉన్నతాధికారులు ఉతుప్ జోసెఫ్, జి మధుసూధన్, ప్రమోద కుమార్ సాహు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్బీఐ మెగా ప్రాపర్టీ షో ప్రారంభం

హైటెక్స్‌లో 22వరకు ఏర్పాటు



నవ తెలంగాణ - బిజినెస్ బ్యూరో

ప్రభుత్వ రంగంలోని అతి పెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) మెగా ప్రాపర్టీ షోను ఏర్పాటు చేసింది. నగరంలోని హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను శుక్రవారం ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ బ్యాంక్ ఉన్నతాధికారులు మంజూ శర్మ ప్రకాశ్ చంద్ర బరోర్, రవి కుమార్ వర్మ ఆర్ బాలానంద్ సహా క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ వి రాజశేఖర్ రెడ్డి, ఐజీబీసీ వైస్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. డిసెంబర్ 20, 21, 22 తేదీల్లో ప్రాపర్టీ షోను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మెగా ప్రాపర్టీ షోలో 50 పైగా పెద్ద బిల్డర్లు తమ ప్రాపర్టీలను ప్రదర్శన, విక్రయానికి అందుబాటులో ఉంచారు. సొంతింటి కలను నెరవేర్చుకోవాలనుకునే వారికి మూడు రోజుల పాటు జరిగే ప్రాపర్టీ షో గొప్ప అవకాశమని వారు తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ కుమార్ ప్రారంభోపన్యాసం చేస్తూ.. ప్రపంచంలోనే నాలుగో అత్యంత నమ్మకమైన బ్యాంకింగ్‌గా ఎస్బీఐ గుర్తింపు పొందిందన్నారు. గృహ రుణాల్లో రూ.8 లక్షల కోట్ల పోర్టుఫోలియో మార్క్‌ను చేరనున్నట్లు వెల్లడించింది. విద్యా, వైద్యం, ఫార్మా, ఐటి రంగాల్లో గుర్తింపు కలిగిన హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్‌కు మంచి డిమాండ్ ఉందన్నారు. ఆర్ఇహెచ్‌బీయూ, కార్పొరేట్ సెంటర్ ముంబయి సీజీఎం మంజూ శర్మ మాట్లాడుతూ ప్రస్తుతం రియల్ ఎస్టేట్ 7 శాతం వృద్ధిని సాధిస్తుందన్నారు. ఈ రంగం రుణాల్లో ఎస్‌బిఐ ప్రతీ ఏడాది 14 శాతం పెరుగుదలను నమోదు చేస్తుందన్నారు. గడిచిన మూడేండ్లలో హైదరాబాద్‌లో లక్ష యూనిట్ల అమ్మకాలు జరిగాయన్నారు.

పీఆర్టీయూటీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు టీజీసీజీటీఏ మద్దతు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పీఆర్టీయూటీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, వంగ మహేందర్ రెడ్డికి తెలంగాణ ప్రభుత్వ కాలేజీల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ (టీజీసీజీటీఏ) మద్దతు ప్రకటించింది.శుక్రవారం హైదరాబాద్‌లో పీఆర్టీయూ టీఎస్ ప్రధా న కార్యదర్శి పుల్గం దామోదర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ అ భ్యర్థి వంగ మహేందర్‌రెడ్డిని టీజీసీజీటీ ఏ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి కలిసి మద్దతు ప్రకటిస్తూ లేఖను అందజేశారు.

సీఆర్టీల సమస్యలను పరిష్కరించాలి : టీపీటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెంట్ టీచర్స్ (సీఆర్టీ)ల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టీపీటీఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ సంయుక్త కార్యదర్శి ఎస్ లక్ష్మీబాయ్‌ని శుక్రవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి, మాజీ అధ్యక్షులు వై అశోక్‌కుమార్, రఘునందన్ కలిశారు. డిమాండ్ల సాధన కోసం రిలే నిరాహార దీక్షలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సీఆర్టీలకు ఉద్యోగ భద్రత కల్పించాలనీ, కనీస వేతనాన్ని చెల్లించాలని కోరారు. ప్రతినెలా ఒకటో తేదీన గ్రీన్‌చానల్ ద్వారా జీతాలివ్వాలని సూచించారు. సీఆర్టీల సర్వీసులను క్రమబద్ధీకరించాలని తెలిపారు. ఆరోగ్య బీమా, ఆరోగ్య కార్డులను మంజూరు చేయాలని పేర్కొన్నారు. ప్రమాదాల బారిన పడి మరణించిన సీఆర్టీల కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించా లని తెలిపారు. మహిళా సీఆర్టీలకు ప్రసూతి సెలవులు, చైల్డ్‌కేర్ లీవులు ఇవ్వాలని పేర్కొన్నారు. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.

ప్రమాదంలో సీనియర్ జర్నలిస్టు హష్మి కూతురు మృతి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు, సియాసత్ మాజీ బ్యూరోచీఫ్ ఎంఎస్‌హెచ్ హష్మి కూతురు అమ్మారా అఫ్షామ్(24) రోడ్ ప్రమాదానికి గురైన తుది శ్వాస విడిచారు. ఇటీవల ఆమె ఎంబీఏ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. గురువారం ఉదయం హైదరాబాద్‌లోని సైదాబాద్ ప్రాంతంలో గురువారం ఉదయం వాకింగ్ చేస్తుండగా రోడ్ ప్రమాదానికి గురయ్యారు. 108 అంబులెన్స్‌లో ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. తలకు బలమైన గాయాలు కావడంతో కోమాలోకి వెళ్లారు. చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మరణించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. పలువురు జర్నలిస్టులు, స్నేహితులు ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి. బసవపున్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. ఆనందం, గుడిగ రఘు, భట్టిపాటి రాజశేఖర్, కార్యదర్శులు ఎస్‌కే సలీమ, ఈ. చంద్రశేఖర్, హెచ్‌యూజే అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్‌కుమార్, బి. జగదీశ్వర్ తదితరులు సంతాపం తెలిపారు.

సీనియర్ జర్నలిస్ట్ హష్మి కుమార్తె మతికి సీఎం చంద్రబాబు సంతాపం

హైదరాబాద్‌కు చెందిన సీనియర్ జర్నలిస్ట్, సియాసత్ పత్రిక మాజీ చీఫ్ రిపోర్టర్ మహ్మద్ షహబుద్దీన్ హమీద్ హష్మి కుమార్తె అమ్మారా అఫ్షామ్(24) మతిపై ఏపీ సీఎం నారాచంద్రబాబునాయుడు విచారం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన అఫ్షామ్ చికిత్స పొందుతూ శుక్రవారం ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసి తాను ఎంతో బాధపడుతున్నట్లు తెలిపారు. హష్మీ కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎంతో భవిష్యత్ ఉన్న కుమార్తె మృతి హష్మి కుటుంబంలో తీవ్ర విషాదం నింపిందని అన్నారు. ఈ కఠిన సమయంలో ఆ కుటుంబా నికి మనోధైర్యం ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు.

మంత్రి కోమటిరెడ్డి సంతాపం

సీనియర్ జర్నలిస్ట్ మహ్మద్ షహబుద్దీన్ హమీద్ హష్మి కుమార్తె అమ్మారా అఫ్షామ్ మరణం పట్ల రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు.బంగారు భవిష్యత్ ఉన్న అఫ్షామ్ చిన్న వయసులోనే మృతి చెందటం బాధాకరమని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హష్మి దంపతులకు, ఇతర కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.







అమిత్ షాకు హోంమంత్రిగా ఉండే అర్హత లేదు

అంబేద్కర్‌ను అవమానించటంపై రాష్ట్ర ప్రభుత్వం బంద్‌కు పిలుపివ్వాలి | హిందుత్వ రాజ్యమే బీజేపీ లక్ష్యం

- కాంగ్రెస్ కంటే బీజేపీ అత్యంత ప్రమాదకరం
- మతోన్మాద బీజేపీని తిప్పికొట్టేందుకే ఇండియా బ్లాక్ : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని
- ఇల్లెందులో పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభలు ప్రారంభం
- అరుణ పతాకాలు.. కవాతుతో ఎరుపెక్కిన బొగ్గుట్ట

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి/ ఇల్లెందు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమానించేలా మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ఆ పదవిలో కొనసాగే అర్హత లేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. తక్షణమే హోం మంత్రిగా అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు లేకపోతే ఈ దేశానికి భవిష్యత్తు ఉండ దన్నారు. అంబేద్కర్ గొప్పతనం ఏంటని, పదేపదే ఆయన్ని తలుచుకునే కంటే దేవున్ని తలచుకుంటే పుణ్యమైనా వస్తుందని అమిత్ షా వ్యాఖ్యలు చేయడం వెనుక కుట్ర కోణం దాగి ఉందన్నారు. మతోన్మాద ఫాసిస్ట్ బీజేపీని తిప్పికొట్టేందుకే కాంగ్రెస్‌తో కలిసి ఇండియా బ్లాక్‌ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీపీఐ(ఎం) 3వ మహాసభలు ఇల్లెందులోని 24 ఏరియా సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే జమిలీ ఎన్నిక విధానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జమిలీ ఎన్నికలు ప్రాంతీయ పార్టీలకు, ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకర మని హెచ్చరించారు. మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంగా పెట్టాలనేదే బీజేపీ ఉద్దేశమని అన్నారు. సమాజాన్ని కులాల వారీగా విభజించాలని మనుధర్మం చెబుతుందని, చాతుర్వర్ణ సిద్ధాంతాన్ని అమలు చేస్తుందని చెప్పారు. దళితులకు ఆస్తులు ఉండకూడదని కూడా మనుధర్మం బోధిస్తుంద న్నారు. అంబేద్కర్ రాజ్యాంగం స్థానంలో అటువంటి మనుధర్మాన్ని అమలు చేయాలనే కుట్రతోనే ఆయన నిర్మించిన రాజ్యాంగాన్ని రూపుమాపడం కోసమే అమిత్ షా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు.

అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బంద్‌కు పిలుపునివ్వాలి

అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా.. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్.. ఆల్ పార్టీస్ మీటింగ్ ఏర్పాటు చేసి తెలంగాణ బంద్‌కు పిలుపునివ్వాలని తమ్మినేని విజ్ఞప్తి చేశారు. హిందుత్వ రాజ్యమే బీజేపీ లక్ష్యమని, సెక్యులరిజం, హక్కులను ఇది కాలరాస్తుందని, కార్మిక హక్కులను హరించి వేస్తుందని తెలిపారు. భారత శిక్షాస్మృతిలోనూ సవరణలు చేసి బీజేపీ తన ప్రయోజనాల కోసం రాజ్యాంగ వ్యవస్థలను సైతం నిర్వీర్యం చేస్తోందని అన్నారు. ఆర్థిక రంగంలో అదానీ, అంబానీలకు దోచిపెడుతూ బీజేపీ దేశానికి ద్రోహం తలపెడుతోందని తెలిపారు. అదానీ, అమిత్ షాను సమర్థిస్తూ ప్రధాని మోడీ మాట్లాడుతూ వారిని వెనకేసుకురావడం దారుణమన్నారు. అదానీని అరెస్ట్ చేయాలని ఓవైపు రాహుల్ గాంధీ ఆందోళనలు చేస్తుంటే.. మరోవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ ఆయనతో ఒప్పందాలు చేసుకోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు. దావూస్‌లో చేసుకున్న రూ.12,400 కోట్ల పెట్టుబడులను ఉపసంహరించుకోవాలని కోరారు. బీజేపీ ప్రమాదాన్ని నియంత్రించేది సీపీఐ(ఎం) మాత్రమేనని పునరుద్ఘాటించారు.

హామీలు ఏమయ్యాయి రేవంత్..?

గత కేసీఆర్ ప్రభుత్వం కౌలుదారులను గుర్తించలేదని, కుటుంబ పాలన, నియంతృత్వ పోకడ, ఎమ్మెల్యేల కొనుగోళ్ల కారణంగా ప్రజలు ఆ పార్టీని ఓడించి కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని తమ్మినేని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా ఆరు గ్యారంటీల అమలుకు నోచుకోవడం లేదన్నారు. అర్హత ఉండి రుణమాఫీ కాని రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. వ్యవసాయ కార్మికులకు రూ.12,000 ఏమయ్యాయని, నిరుద్యోగ భృతి ఎటు పోయిందని, ఐదు లక్షల ఎకరాలకు పోడు పట్టాలు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. లగచర్ల ఫార్మాసిటీ రద్దు ఎర్రజెండా విజయంగా పేర్కొన్నారు. కమ్యూనిస్టులు లేకపోతే ఈ దేశానికి భవిష్యత్తు ఉంటుందా అని ప్రశ్నించారు. బూర్జువా పార్టీలకు ప్రజాస్వామ్యబద్ధ కమిటీ ఎన్నిక విధానం లేదని తెలిపారు. వచ్చే మూడేండ్లు ప్రజా ఉద్యమాలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. శ్రామిక వర్గ పోరాటాలకు ఇల్లందు కేంద్రంగా ఉందన్నారు. ఇక్కడ ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర కమ్యూనిస్టులదని చెప్పారు.

బొగ్గుట్టపై అరుణ తోరణం..

సీపీఐ(ఎం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడో మహాసభలను పురస్కరించుకొని ఇల్లందులో ఎర్రజెండాలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ సింగరేణి 24 ఏరియా కమ్యూనిటీ హాల్ వరకు సాగింది. అక్కడ పార్టీ జెండాను సీనియర్ నాయ కులు కాసాని ఐలయ్య ఆవిష్కరించారు. అనంతరం అమర వీరులకు నివాళులర్పించి ప్రతినిధులు, పరిశీలకులు మహాసభలు నిర్వహించే దేవులపల్లి యాకయ్య నగర్, గుగులోత్ ధర్మా, మోరంపూడి పుల్లారావు ప్రాంగణంలోకి ప్రవేశించారు. అధ్యక్ష వర్గంగా ఏజే రమేశ్, కొక్కెరపాటి పుల్లయ్య, పర్సా చిలకమ్మ కున్సోత్ ధర్మా వ్యవహరించారు. ఆహ్వాన కమిటీ గౌరవాధ్యక్షులు పి. సోమయ్య మహాసభలకు స్వాగతం పలికారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య కార్యదర్శి నివేదికను ప్రతినిధుల ముందు ఉంచారు. ఈ మహాసభలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు మిడియం బాబూరావు, కొండపల్లి పావన్, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, మాచర్ల భారతి, యర్రా శ్రీకాంత్, ఆనందాచారి, నాయకులు మూడ్ శోభన్, పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, భూక్యా వీరభద్రం, యర్రా శ్రీనివాసరావు, భద్రాద్రి జిల్లా నాయకులు కారం పుల్లయ్య, ఎ. బ్రహ్మాచారి, బి. నర్సారెడ్డి, ఎస్ నబీ, ఎం. జ్యోతి, అన్నవరపు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఎన్నిక

కార్యదర్శిగా నున్నా నాగేశ్వరరావు

42 మందితో జిల్లా కమిటీ.. 11 మందితో కార్యదర్శివర్గం

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో సీపీఐ(ఎం) జిల్లా 22వ మహాసభలు అత్యంత ఉత్సాహ పూరిత వాతావరణంలో గురువారం విజయ వంతంగా ముగిశాయి. స్థానిక సిద్దారం రోడ్డులోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్‌లో రెండు రోజుల పాటు జరిగిన ఈ మహాసభల్లో 42 మందితో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిలో 11 మందితో జిల్లా కార్యదర్శి వర్గాన్ని ఎంపిక చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శిగా మూడోసారి నున్నా నాగేశ్వర రావు ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు.

ఆయనతో పాటు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వర రావు, బండి రమేశ్, భూక్యా వీరభద్రం, యనమదల విక్రమ్, బొంతు రాంబాబు, బండి పద్మ, యర్రా శ్రీనివాస రావు, మాదినేని రమేశ్ ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ సభ్యులుగా మెరుగు సత్యనారాయణ, బండారు రమేశ్, తుమ్మా విష్ణువర్ధన్, పారుపల్లి ఝాన్సీ, పిన్నింటి రమ్య, నందిపాటి మనోహర్, మడుపల్లి గోపాలరావు, శీలం సత్య నారాయణరెడ్డి, తాళ్లపల్లి కృష్ణ, దుగ్గి కృష్ణ, నండ్ర ప్రసాద్, ఊరడి సుదర్శన్‌రెడ్డి, కొమ్ము శ్రీని వాస్, గుడవర్తి నాగేశ్వర రావు, శీలం నర్సింహారావు, దొండపాటి నాగేశ్వరరావు, దివ్వెల వీరయ్య, కొండ బోయిన నాగేశ్వరరావు, మోరం పూడి పాండురంగా రావు, చలమల విఠల్, సుంకర సుధాకర్, ఎంఏ జబ్బార్, దొంగల తిరుపతిరావు, సంగబత్తుల నవీన్‌రెడ్డి, షేక్ బషీరుద్దీన్, మెరుగు రమణ, బట్టు పురుషోత్తమ్, మందా సైదులు, షేక్ మీరాసాహెబ్, మల్లెల హనుమంతరావు, జాజిరి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అల్లర్లు సృష్టించేందుకు బీఆర్ఎస్ కుట్ర

- నియోజకవర్గానికి రూ.కోటి పంపిణీ : కాంగ్రెస్ సభ్యులు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫార్ములా ఈ రేసింగ్ కేసులో కేటీఆర్ అరెస్టైతే రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు బీఆర్ఎస్ కుట్రలు పన్నుతోందని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద వారు మాట్లాడుతూ అల్లర్లు సృష్టించేందుకు కేటీఆర్ బినామీ తేలుకుంట్ల శ్రీధర్ నియోజక వర్గానికి రూ. కోటి చొప్పున పంపించినట్టు తెలిసిందని పేర్కొన్నారు. అల్లర్లు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ తదితర ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు కుట్రలు పన్నుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు వారి ఆగడాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వెడమ బొజ్జ, టి.రామ్మోహన్‌రెడ్డి, ఎఆర్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



భూ భారతిపై సర్కారుకు సభా ఉల్లంఘన నోటీస్

స్పీకర్‌కు అందజేత

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

శాసనసభలో భూభారతి చట్టంగా ఆమోదం పొందకుండానే చట్టం అంటూ పత్రికల్లో ప్రభుత్వ ఖర్చుతో ప్రకటనలు ఇవ్వడాన్ని బీఆర్ఎస్ తప్పుబట్టింది. శుక్రవారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు ఈ విషయమై ఫిర్యాదు చేసింది. ఇది ఎమ్మెల్యేలను అవమాన పర్చడ మేనని తెలియజేసింది. ఈ మేరకు ప్రభుత్వంపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసును బీఆర్ఎస్ శాసనసభా పక్షం స్పీకర్‌కు అంద జేసింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టి హరీశ్‌రావు, జి జగదీష్‌రెడ్డి, వి ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కాలేరు వెంకటేష్, మర్రి రాజశేఖర్‌రెడ్డి, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్, పాడి కౌశిక్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

తప్పుడు కేసు కాకుంటే చర్చకు భయమెందుకు?

మధుసూదనాచారి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫార్ములా రేస్‌కు సంబంధించి కేటీఆర్‌పై పెట్టింది తప్పుడు కేసు కాకుంటే ప్రభుత్వం చర్చకు ఎందుకు భయపడుతున్నదని శాసనమండలిలో బీఆర్ఎస్ పక్షనేత మధుసూదనాచారి ప్రశ్నించారు. శుక్రవారం శాసనమండలి మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో భాగంగా కేటీఆర్ తన శక్తి మేరకు ప్రపంచస్థాయి ఫార్ములా ఈ రేస్‌ను తెచ్చారని తెలిపారు. చర్చ పెడితే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయనీ, అందుకే ప్రభుత్వం తప్పించుకుందని విమర్శించారు. బీఆర్ఎస్ సభ్యులు తాతా మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి డిసెంబర్ 12న సదరు కంపెనీ చైర్మెన్‌తో సమావేశమైన విషయాన్ని ఎందుకు దాచి పెట్టారని ప్రశ్నించారు. ఆ వ్యవహారంలో లంచాలు తీసుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అనేక కుట్రలు, కుంభకోణాలు వెలికి తీస్తున్నందుకే కేటీఆర్ పై అక్రమ కేసు బనాయించారని విమర్శించారు. ఎమ్మెల్సీ మహమూద్ అలీ మాట్లాడుతూ ఈ రేస్ తెచ్చిన తర్వాత ఎక్కువ పెట్టుబడులు వచ్చాయని గుర్తుచేశారు. ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ తాము ప్రజా సమస్యలపై పోరాడుతుంటే వాటిని పక్కన పెట్టి బిల్లులను ఆమోదించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల రైతులకు అండగా నిలబడ్డందుకే కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టారని విమర్శించారు. లంబాడీ గిరిజనులు ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

ఫార్ములా-ఈ రేస్‌పై అసెంబ్లీలో చర్చించాల్సిందే

- హామీలు అమలు చేయలేకే అక్రమ కేసులు : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జగదీష్‌రెడ్డి, తలసాని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫార్ములా ఈ రేసింగ్‌పై అసెంబ్లీలో చర్చ జరగాల్సిందేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, కెపి.వివేకానంద తదితరులు డిమాండ్ చేశారు. శుక్రవారం శాసనసభ మీడియా పాయింట్ వద్ద వారు మాట్లాడుతూ ఫార్ములా ఈ రేసింగ్‌పై చర్చ జరిగితే నిజాలు బయట పడతాయనే భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒప్పుకోవడం లేదని ఆరోపించారు. ప్రజలకిచ్చిన హామీల నుంచి దృష్టి మరల్చడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్‌పై తప్పుడు కేసు పెట్టిందని విమర్శించారు. అసెంబ్లీలో ఫార్ములా ఈ రేసింగ్‌పై చర్చ పెట్టకుండా ఎందుకు పారిపోతున్నారని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ, మహిళా సమస్యలపై అసెంబ్లీలో చర్చ ఎందుకు పెట్టలేదని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.7 లక్షల కోట్ల అప్పు చేసిందని తప్పుడు ప్రచారం చేస్తోందనీ, అప్పు రూ.4 లక్షల కోట్లేనని ఆర్బీఐ స్పష్టం చేసిందని గుర్తు చేశారు. అసెంబ్లీ సమావేశాలు ఓ పద్ధతి లేకుండా నడుస్తున్నాయని విమర్శించారు.

శాసనసభ చరిత్రలోనే కొత్త సంప్రదాయాలకు రేవంత్ సర్కార్ తెర లేపిందని దుయ్యబట్టారు. "కాంగ్రెస్ సభ్యులు చెప్పులు, బాటిళ్లతో మా మీద దాడి చేశారు. ప్రతిపక్ష సభ్యులకు హక్కులుండవా? కొన్ని వీడియోలే కావాలని బయట పెట్టారు. సీఎం ప్రోద్బలంతోనే కాంగ్రెస్ సభ్యులు రెచ్చిపోతున్నారు. వీడియోలు ఎవరి అనుమతితో బయట పెట్టారు. కొత్త సంప్రదాయానికి తెరలేపారు. దీంట్లో కుట్ర కోణం ఉంది. ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటాం" అని వారు స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, మాగంటి గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

నువ్వా.. నేనా

పోటాపోటీగా అధికార, ప్రతిపక్ష సభ్యుల ప్లకార్డుల ప్రదర్శన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫార్ములా ఈ రేస్‌కు సంబంధించి కేటీఆర్‌పై కేసు నేపథ్యంలో శాసనమండలిలో శుక్రవారం అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య నువ్వా - నేనా అన్నట్టు వాదోపవాదాలు కొనసాగాయి. పోటాపోటీగా ప్లకార్డులను ప్రదర్శించి ఒకరిపై ఒకరు విరుచుకు పడుతున్న సమయంలో బీఆర్ఎస్‌కు చెందిన ఆరుగురు సభ్యులు తమ సీట్లలో కాకుండా కాంగ్రెస్ సభ్యుల వైపు కూర్చోవడం గమనార్హం. ఎం.ఎస్.ప్రభాకర్ రావు, బొగ్గారపు దయానంద్, బస్వరాజు సారయ్య, దండే విఠల్, భానుప్రసాద్ రావు, యెగ్గె మల్లేశం కాంగ్రెస్ సభ్యులతో పాటు కూర్చోవడం చర్చనీయాంశమైంది.

ఫార్ములా -ఈ రేస్ కేసు ఎత్తేయాలి

మండలిలో నల్లబ్యాడ్జీలు ధరించి బీఆర్ఎస్ సభ్యుల నిరసన

- దోషులను శిక్షించాలన్న కాంగ్రెస్

పోటాపోటీగా అధికార, విపక్ష సభ్యుల నినాదాలు

- చర్చ జరగకుండానే సభ నేటికి వాయిదా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శాసనమండలిలో అధికార, విపక్ష సభ్యులు పోటాపోటీగా నినాదాలు చేశారు. ఫార్ములా ఈ రేసుపై ఏసీబీ నమోదు చేసిన కేసుపై చర్చించాలని బీఆర్ఎస్ పట్టుబట్టగా, దోషులను వెంటనే శిక్షించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. నల్లబ్యాడ్జీలు ధరించి ప్లకార్డులు ప్రదర్శించి చైర్మెన్ పోడియం ముందు బీఆర్ఎస్ సభ్యులు నిరసన చేపట్టారు. దీంతో శుక్రవారం సభలో ఎలాంటి చర్చ జరగలేదు. ఉదయం సభ ప్రారంభమైనప్పటి నుంచి బీఆర్ఎస్ సభ్యుల తీరు మారకపోవడంతో శనివారం ఉదయం పది గంటలకు సభను వాయిదా వేస్తున్నట్టు మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. శుక్రవారం సభ ప్రారంభమైన వెంటనే చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఆమోదించిన జీహెచ్ఎంసీ సవరణ బిల్లు, తెలంగాణ మున్సిపాలిటీస్ సవరణ బిల్లు, తెలంగాణ పంచాయతీరాజ్ సవరణ బిల్లులపై చర్చించాలని చెప్పారు. ఆయన ప్రసంగం ముగిసిన వెంటనే బీఆర్ఎస్ సభ్యులు నల్లబ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో చైర్మెన్ పోడియం ముందుకు వచ్చి నిరసన చేపట్టారు. ఫార్ములా ఈ రేసుపై అక్రమంగా ప్రభుత్వం కేసు నమోదు చేసిందనీ, దీనిపై చర్చించాలని పట్టుబట్టారు. పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తాతా మధు, కోటిరెడ్డి, కవిత, సత్యవతిరాథోడ్, శంభీపూర్ రాజు, వెంకట్రామ్‌రెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి, వాణీదేవి, రవీందర్‌రావు నిరసన తెలిపారు. 'కాంగ్రెస్ అవినీతిని ప్రశ్నిస్తే బీఆర్ఎస్ నాయకులపై కేసులా?, ఫార్ములా కేసును వెంటనే ఎత్తేయాలి, జై తెలంగాణ, ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దోపిడీ రాజ్యం లూటీ రాజ్యం' అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ బీఏసీలో చర్చించినపుడు బీఆర్ఎస్ పలు సమస్యలను ప్రస్తావించిందని గుర్తు చేశారు. కానీ అందులో ఫార్ములా ఈ రేసు గురించి లేదన్నారు. ప్లకార్డులను ప్రదర్శించొద్దనీ, నినాదాలు చేయొద్దనీ, ఇది పెద్దల సభ అని చెప్పారు. ప్రజలకు సంబంధించి అనేక అంశాలను చర్చించాల్సి ఉందన్నారు. అయినా బీఆర్ఎస్ సభ్యుల తీరులో మార్పు రాలేదు. దీంతో సభను 10.15 గంటలకు వాయిదా వేస్తున్నట్టు చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. అనంతరం 11.20 గంటలకు సభ ప్రారంభమైంది. బీఆర్ఎస్ సభ్యులు మళ్లీ చైర్మెన్ పోడియం ముందుకు వచ్చి నిరసన చేపట్టారు. 'రేవంత్‌కో హఠావో తెలంగాణకో బచావో, ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం, కేసుల రాజ్యం' అంటూ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం అని బీఆర్ఎస్ సభ్యులు అంటే ప్రజల రాజ్యం, ప్రజా ప్రభుత్వం అని కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేశారు.

దోషులను శిక్షించాలని కాంగ్రెస్ సభ్యులు బల్మూరి వెంకట్ ప్లకార్డును ప్రదర్శించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బీఏసీలో ఈ అంశాన్ని చర్చించాలంటూ బీఆర్ఎస్ కోరలేదన్నారు. ప్రజాస్వామ్యంపై నమ్మకముంటే కేసును ఎదుర్కోవాలని సూచించారు. మున్సిపల్ అధికారుల ఫిర్యాదు మేరకు గవర్నర్ అనుమతితోనే పోలీసులు కేసు నమోదు చేశారని వివరించారు. సభకు అంతరాయం కలిగించడం మంచిది కాదన్నారు.

ఈ కేసులో ప్రభుత్వం శిక్ష వేయడం లేదనీ, విచారణ మాత్రమే జరుగుతున్నదని చెప్పారు. చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్లకార్డులు ప్రదర్శించడం, నినాదాలు చేయడం నిషేధమని అన్నారు. అయినప్పటికీ వద్దురా నాయనా ఓటుకు నోటు పాలన అంటూ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. దీంతో 11.30 గంటలకు సభను మళ్లీ వాయిదా వేశారు. తిరిగి 2.45 గంటలకు సభ ప్రారంభమైంది. మున్సిపల్ సవరణ బిల్లును మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టారు. బీఆర్ఎస్ సభ్యుల తీరులో మార్పు రాలేదు. అలాగే నిరసన చేపట్టారు. సీట్లలో కూర్చోవాలని చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కోరారు. వారు వినకపోవడంతో సభను శనివారం ఉదయం పది గంటలకు వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.

అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతున్నది : మధుసూదనాచారి



రాష్ట్రంలో భయానక వాతావరణం ఉన్నదనీ, అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతున్నదని శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి ఆరోపించారు. శాసనమండలి మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ ఫార్ములా ఈ రేసుకు సంబంధించి కేటీఆర్‌పై అక్రమ కేసును ప్రభుత్వం నమోదు చేసిందన్నారు. దానిపై చర్చించాలని తాము డిమాండ్ చేస్తే ప్రభుత్వం దానికి సిద్ధంగా లేదన్నారు. కేటీఆర్ మీద కేసును ఉప సంహరించుకునే వరకు పోరాడతామని చెప్పారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు ఆయన అనేక కార్యక్రమాలు చేశారని వివరించారు. రాష్ట్రంలో విదేశీ పెట్టుబడులు పెట్టేలా ఈ రేసను చేపట్టారని అన్నారు. హైదరాబాద్‌ను సర్వనాశనం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. అందులో భాగంగానే కేటీఆర్‌పై అక్రమ కేసు నమోదు చేసిందని అన్నారు. అందులో ఎలాంటి అవినీతి జరగలేదన్నారు.

ఆధారాలతోనే కేటీఆర్‌పై కేసు నమోదు : మహేష్‌కుమార్‌గౌడ్

ఫార్ములాఈ కార్ రేసుకు సంబంధించి అన్ని ఆధారాలతోనే కేటీఆర్ మీద ఏసీబీ కేసు నమోదు చేసిందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. గవర్నర్ అనుమతి ఇచ్చాకే ప్రభుత్వం ఈ కేసుపై ముందుకు వెళ్లిందన్నారు. హెచ్ఎండీఏ భాగస్వామ్యం కాకపోయినా విదేశీ సంస్థకు రూ.55 కోట్ల నిధులు ఇచ్చిందని చెప్పారు. మూడేండ్లపాటు రేసింగ్ జరిగేలా రూ.600 కోట్ల ఒప్పందం చేసుకుందని అన్నారు. ఏ తప్పు చేయకుంటే కేటీఆర్ కోర్టులో తేల్చుకోవాలని సూచించారు. ఫార్ములా ఈ రేసు వల్ల హైదరాబాద్ ప్రతిష్ట పెరగలేదని చెప్పారు. ప్రజలను ఇబ్బంది పెట్టి ట్రాఫిక్ జామ్ చేసి దాన్ని నిర్వహించారని గుర్తు చేశారు. కేసు పెట్టకముందు ఏం చేసుకుంటారో చేసుకోండి అన్న కేటీఆర్ ఇప్పుడు చర్చించాలని అంటున్నారని కాంగ్రెస్ సభ్యుడు జీవన్‌రెడ్డి అన్నారు. కేసు పెడితే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు.

సంపాదకీయం

మను'వాదం' బద్ధలైన వేళ!



కేంద్ర హోంమంత్రి అమిత్ షా సాక్షాత్తూ రాజ్యసభలో బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ పేరును ఉచ్ఛరిస్తూ చేసిన అహంకారపూరిత వ్యాఖ్యల పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. 75 ఏండ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలోనే- ఆ రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమని, ఆయన తక్షణం క్షమాపణ చెప్పటంతో పాటు తన పదవి నుంచి వైదొలగాలని విపక్షాలు డిమాండు చేశాయి. పార్లమెంటు బయట పెద్దఎత్తున నిరసన తెలిపాయి. బుధ, గురువారాల్లో కూడా పార్లమెంటులోనూ, దేశవ్యాప్తంగానూ నిరసన కార్యక్రమాలు జరిగాయి. 'అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్ అనటం ఫ్యాషనై పోయింది. అదేదో వందసార్లు భగవంతుడి పేరు ఉచ్ఛరించినా స్వర్గలోకంలో స్థానం దొరుకుతుంది." అంటూ అమిత్ షా విపక్షాలపై విరుచుకుపడుతూ, తన మనువాద ధోరణిని బయటపెట్టు కున్నారు. అంబేద్కర్ పేరు ఉచ్ఛరించటమే నేరమన్నట్టుగా అసహనం ప్రదర్శించి, బీజేపీ అసలు బుద్ధిని చూపించుకున్నారు. ప్రతిపక్షాలు అభ్యంతరం చెప్పాకైనా ఆయన చేసిన తప్పుకు లెంపలేసుకొని సభను క్షమాపణ కోరాల్సింది. ఆ పని చేయకపోగా అన్ని సందర్భాల్లాగానే ఈసారి కూడా విపక్షాలపై విరుచుకుపడ్డమే విధానంగా హోంమంత్రి, ఆయన పరివార గణమూ వ్యవహరించటం సిగ్గుచేటు. తగుదునమ్మా అని ప్రధాని మోడీ తన అనుంగు అనుచరుడిని వెనకేసుకురావటం, ఎప్పటిలాగానే నెహ్రూని, కాంగ్రెస్‌ని రంగంలోకి లాక్కొచ్చి పాత పాటలే వల్లెవేయడం దబాయింపు ధోరణికి పరాకాష్ట.

> సనాతనమే తమ అభిమతంగా ఊరేగే బీజేపీగణం ఇక అంబేద్కర్ మహాశయుడి మార్గాన్ని ఎక్కడ గౌరవిస్తుంది? లోన ఒకటి బోధిస్తూ, అభిమానిస్తూ, బయట రకరకాల రంగులు మార్చే నటనా విన్యాసాలు చేయడం; అధికార అవసరాలకు తగ్గట్టుగా అబద్ధాలకు తెగించటం సావార్కర్ కాలం నుంచీ సంఘ్ పరివారానికి అలవాటు. వర్ణవ్యవస్థ విషవలయం నుంచి దేశం బయటపడాలన్న ఆధునాతన ఆచరణ అంబేద్కర్‌దైతే, దేశాన్ని మళ్లీ వెయ్యి పడగల విషపు నాగు నీడలోకి లాక్కుపోవడమే బీజేపీ సనాతన పన్నాగం.

అమిత్‌షా అక్కసు వాక్కులు అప్పటికప్పుడు అనుకోకుండా, ఆవేశపరంగా వచ్చినవి కావు. సంఘ పరివారం అణువణువునా అంబేద్కర్ పట్ల జీర్ణించుకొని ఉన్న అసహనపు భావజాలానికి బహిర్గత వ్యక్తీకరణే అది. దేశానికి దశాదిశా నిర్ణయించుకొని, అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగం రూపొందించుకొన్న తరుణంలో నేటి బీజేపీ మాతృసంస్థ అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. తాము అత్యంత ప్రామాణికంగా భావించే మనుస్మృతికి స్థానం లేకుండా పోయిందే అని స్వయంగా గోల్వాల్కర్ తమ 'ఆర్గనైజర్' పత్రికలో వ్యాసాలు రాసుకున్నారు. దేశానికి ఈ రాజ్యాంగం పనికిరాదని, మూడు రంగుల జెండా అరిష్టమని పేర్కొనటమే కాదు; కొంతమంది రాష్ట్ర ప్రేమి యువదళ్ కార్యకర్తలు 2021లో నాగ్‌పూర్ ఆర్ఆర్ఎస్ కార్యాలయం మీద బలవంతంగా మువ్వన్నెల జెండా ఎగురవేసేదాకా వాళ్లు జాతీయజెండాను గుర్తించలేదు. అవకాశం వచ్చిన ప్రతిసారి రాజ్యాంగంపై విరుచుకుపడడం చాలామంది కాషాయదళ నాయకులకు అలవాటే. గత లోక్‌సభ ఎన్నికల తరుణంలో 400 సీట్లు సాధిస్తే రాజ్యాంగం మార్చి తీరుతామంటూ కొంతమంది బీజేపీ ఎంపీలు బాహటంగా ప్రకటించిన సంగతి విదితమే! నోటితో నవ్వి నొసటితో వెక్కిరించిన తీరుగానే బీజేపీ అంబేద్కర్ పట్ల వ్యవహరిస్తూ ఉంటుంది. ఆయన విగ్రహానికి భారీగా పూలదండలు వేసి, ఘనంగా కబుర్లు చెప్పటం; రాజ్యాంగం నిర్దేశించిన విలువలను, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేయడం ఆ పార్టీ కపట నీతి.

మనుస్మృతి అత్యంత దుర్మార్గమైనదని, ఈ దేశానికి ఏమాత్రం పనికిరాదని అంబేద్కరే స్వయంగా దానిని దగ్ధం చేశారు. అలాంటి కాలం చెల్లిన క్రూరమైన మనువాదాన్ని నెత్తిన పెట్టుకొని, సనాతనమే తమ అభిమతంగా ఊరేగే బీజేపీగణం ఇక అంబేద్కర్ మహాశయుడి మార్గాన్ని ఎక్కడ గౌరవిస్తుంది? లోన ఒకటి బోధిస్తూ, అభిమానిస్తూ, బయట రకరకాల రంగులు మార్చే నటనా విన్యాసాలు చేయడం; అధికార అవసరాలకు తగ్గట్టుగా అబద్ధాలకు తెగించటం సావార్కర్ కాలం నుంచీ సంఘ్ పరివారానికి అలవాటు. వర్ణవ్యవస్థ విషవలయం నుంచి దేశం బయటపడాలన్న ఆధునాతన ఆచరణ అంబేద్కర్‌దైతే, దేశాన్ని మళ్లీ వెయ్యి పడగల విషపు నాగు నీడలోకి లాక్కుపోవడమే బీజేపీ సనాతన పన్నాగం. ఈ రెండింటి మధ్య ఆకాశానికి, అథ:పాతాళానికి ఉన్నంత అంతరం ఉన్నది. ఈ నేపథ్యంలోనే అమిత్ షా అసహనం లోంచి అహంకారపు వ్యాఖ్యలు బయటకొచ్చాయి. ఈ తరహా పెత్తందారీ పోకడలు భారత రాజ్యాంగపు స్ఫూర్తికి ప్రమాదకరం. కాబట్టి హోంమంత్రి అమిత్ షా బుకాయింపు పర్వాన్ని కట్టిపెట్టి, బేషరతుగా క్షమాపణలు చెప్పాలి. రాజ్యాంగబద్ధంగా ప్రాప్తించిన పదవి నుంచి తక్షణమే తప్పుకోవాలి.

కరుణ చూపండి.. క్రమబద్ధీకరించండి..

ఏ దేశ అభివృద్ధికైనా విద్య అనేది ముఖ్యమైన సాధనం.విద్య అనగా బోధన, అభ్యసనం ద్వారా ఒకతరం నుండి మరొక తరానికి అందించే జ్ఞానం, నైపుణ్యంతో పాటు విలువలను అందించే ప్రక్రియ. ఈ వికాస సాధనలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయులకు సహకారంగా ఉంటున్నవారే సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు. అటు విద్యాశాఖ అధికారులకు, ఇటు ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు వారధిగా పనిచేస్తూ పాఠశాల విద్యా ప్రమాణాల పెరుగుదలకు చేసే కృషిలో వీరిది కీలకపాత్ర. కానీ వారి వేతన వెతలు మాత్రం తీరడం లేదు. గత రెండు దశాబ్దాలుగా చాలీచాలని జీతం, అరకొర సౌకర్యాల మధ్య పనిచేస్తున్న ఈ చిరుద్యోగులను కనికరించడం లేదు. క్రమబద్ధీకరణ చేయడం లేదు. అంతకన్నా ముఖ్యమైన ఉద్యోగ భద్రతనూ కల్పించడం లేదు. ఈ తరుణంలో సమస్యల పరిష్కారానికి సమగ్ర



శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మె సైరాన్ మోగించారు. తమ ప్రధాన డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 10 నుండి పెన్‌డౌన్ చేపట్టారు. అయినప్పటికీ సర్కార్‌లో చలనం లేదు. పదిరోజులు దాటినా వీరి సమస్యలపై చర్చించం లేదు.

కేంద్ర ప్రభుత్వం 2006లో రాజీవ్ విద్యా మిషన్ ప్రాజెక్టులో భాగంగా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల నియామక ప్రక్రియను చేపట్టింది. జిల్లాస్థాయిలో కలెక్టర్లు చైర్మన్లుగా త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో రోస్టర్ మెరిట్ ఆఫ్ రిజర్వేషన్ పద్ధతిలో ఇంటర్వ్యూలు నిర్వహించి కాంట్రాక్టు పద్ధతిలో బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలను చేపట్టారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 19 వేలకు పైగా సమగ్ర శిక్ష ఉద్యోగులు పనిచేస్తున్నారు. పన్నెండు విభాగాల్లో పనిచేస్తున్న ఈ ఉద్యోగులు ఎప్పటికప్పుడు పాఠశాల నివేదికల రూపకల్పన చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. అలాగే పాఠశాల విద్యలో అన్ని రకాల నివేదికలను జిల్లా , మండల విద్యాశాఖ అధికారులకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు అందించడం చేస్తున్నారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల నిర్వహణ, రోజువారి పాఠశాలల సందర్శన, బడి బయట పిల్లల వివరాల సర్వేలు నిర్వహించడం మొదలైన విధులు నిర్వహిస్తూ విద్యా ప్రమాణాలను పెంపొందించడానికి కృషి చేస్తున్నారు. గత రెండు దశాబ్దాలుగా విద్యాశాఖలో వెట్టిచాకిరి చేస్తున్న సరైన వేతనాలు లేక చాలీచాలని జీతాలతో బతకలేకపోతున్నారు. జిల్లా మండల కాంప్లెక్స్, పాఠశాల స్థాయిలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు రెగ్యులర్ టైం స్కేల్ ఇవ్వాలని అలాగే అందరు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, జీవిత బీమా రూ.పది లక్షలు, ఆరోగ్య బీమా రూ.పది లక్షలు ప్రతి ఉద్యోగికి కల్పించాలని వీరు కోరుతున్నారు అదేవిధంగా పదవి విరమణ చేసిన వారికి రూ. 25 లక్షలు ఇవ్వాలని, రి-ఎంగేజ్ విధానాన్ని తొలగించాలని ప్రభుత్వవిద్యాశాఖ నియామకాల్లో వెయిటేజ్ ఇవ్వాలని విన్నవిస్తున్నారు. వీరి న్యాయమైన కోర్కెలకు ఉపాధ్యాయ సంఘాల నాయకులతో పాటు, విద్యావంతులు, మేధావులు కూడా మద్దతునిస్తున్నారు.

గతేడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2023 నవంబర్ 18న హనుమకొండ ఎన్నికల ప్రచారంలో భాగంగా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా 'మీ న్యాయమైన కోరికల్ని మేము అధికారంలోకి రాగానే నెరవేరుస్తాం' అని హామీ ఇచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి-సమాన వేతనం అందిస్తామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన హామీల ఊసెత్తడం లేదు. 'మేము కడుపు మండి నిరసన తెలుపుతూ ఉంటే విజయోత్సవాలు చేసుకుంటూ అధికారులు మమ్మల్ని పట్టించుకోవడంలేదని' బాధిత ఉద్యోగులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో చాలా చోట్ల మధ్యాహ్న భోజనంలో అపశృతులు చోటుచేసుకుంటున్నాయి. అలాగే పదోతరగతి విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్నాయి. ఈ తరుణంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించి వారి చీకటి జీవితాల్లో వెలుగులు నింపాలి.

- అంకం నరేష్, 6301650324

కేంద్రం నిరంకుశత్వం- కేరళ వామపక్ష ప్రభుత్వ పోరాటం



భూపాల్
9490098034

2024 నుండి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం కేరళ పట్ల వివక్షత ప్రదర్శిస్తున్నది. భారతదేశం అంటే రాష్ట్రాల సమైక్య అనే రాజ్యాంగ స్ఫూర్తిని విస్మరిస్తున్నది. ఫెడరలిజానికి తూట్లు పొడిచి రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నది. కేరళ భారత దేశంలో అంతర్భాగమన్న విషయాన్ని కూడా గమనించకుండా దాడి చేస్తున్నది. కేరళ ప్రజల పట్ల కాషాయ పార్టీ కక్షగట్టింది. ఆ రాష్ట్రానికి రావలసిన నిధులు గానీ, ఇతర రూపాలలో సహాయ, సహకారాలు గానీ అందకుండా చేస్తున్నది. రాజకీయంగా అస్థిరపర్చడం కోసం మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నది. ముఖ్యమంత్రి, మంత్రులపై కేంద్ర దర్యాప్తు సంస్థల ద్వారా అక్రమంగా కేసులు పెట్టడానికి ప్రయత్నిస్తున్నది. గవర్నర్ల ద్వారా పరోక్షంగా పరిపాలించాలని చూస్తున్నది.

ఈ పరిస్థితుల్లో 'కేరళ ప్రజల హక్కులకు అండగా నిలబడదాం- వామపక్ష ప్రత్యామ్నాయ విధానాలను బలపరుద్దాం' అనే నినాదంతో సీఐటీయూ- ఏఐకెఎస్-ఏఐఏడబ్ల్యుయూ అఖిల భారత కమిటీలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు తెలంగాణ రాష్ట్రంలో 2024 డిసెంబర్ 11నుంచి 21(నేటి) వరకు కార్మిక, కర్షక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థి,యువజన, మేధావి వర్గమంతా కూడా "కేరళ సంఘీభావ దినం" పాటిస్తున్నది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి, కేరళ అవలంభిస్తున్న ప్రత్యామ్నాయ విధానాలను గ్రామస్థాయి వరకు చర్చ జరగాల్సిన అవసరం ఉన్నది. వామపక్ష ప్రభుత్వమే కాకుండా ఇతర ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాల పట్ల కూడా కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తున్నది. కేరళ ప్రభుత్వం అన్ని రాష్ట్రాల హక్కుల కోసం కూడా పోరాడుతున్నది.

కేరళ అభివృద్ధి ప్రత్యామ్నాయ విధానాలు

కేరళ అనేక రంగాల్లో దేశంలోని అన్ని రాష్ట్రాలకన్నా కేరళ ముందున్నది. విద్యారంగంలో వంద శాతం అక్షరాస్యత సాధించింది. వైద్య రంగంలో దేశంలోనే మెరుగైన ఫలితాలు సాధించింది. విద్యారంగం కోసం ఎనిమిదేండ్లలో రూ.5 వేల కోట్లు ఖర్చు చేసి మౌలిక సదుపాయాలు పెంచింది. పది లక్షల మంది కొత్తగా పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించింది. వైద్య రంగం కోసం భారీగా బడ్జెట్ పెంచింది. ప్రతి పంచాయతీలో హెల్త్ సెంటర్స్ పెట్టి ఫుల్ టైం డాక్టర్లను నియమించింది. కరోనా సమయంలో ఐదువేల పారామెడికల్ పోస్టులు భర్తీచేసింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మంచి వైద్యం అందిస్తున్నది. విద్య, వైద్య సేవల్లో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది. వామపక్ష ప్రభుత్వ కాలంలో 2,27,800 పోస్టులు భర్తీ చేసింది. రాష్ట్ర బడ్జెట్‌లో అత్యధిక నిధులు డైరెక్ట్‌గా స్థానిక సంస్థకే చెల్లిస్తూ గ్రామ స్వయం సంపూర్ణ పరిపాలనా వ్యవస్థను బలోపేతం చేసింది. ఇప్పుడు దేశమంతా కేరళవైపు చూస్తోంది.

> కేరళలో లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్(ఎల్‌డీఎఫ్) ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక రంగాల్లో ప్రత్యామ్నాయ విధానాలు అమలు చేసింది. పారిశ్రామిక రంగంలో 12శాతం నుండి 17శాతం అభివృద్ధి సాధించింది. ప్రభుత్వరంగ సంస్థలను లాభాల బాట పట్టించింది. గతంలో ఎనిమిది సంస్థలు మాత్రమే లాభాల్లో ఉంటే ప్రస్తుతం 41 సంస్థలు లాభాల్లో ఉన్నాయి. రాష్ట్రంలో కొత్తగా 1,40,000 చిన్న పరిశ్రమలు ప్రారంభమయ్యాయి. రూ.92 వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయి. 1,39,840 స్టార్టప్‌లు ప్రారంభించినందున రూ.8,422 కోట్ల పెట్టుబడులతో 3 లక్షల మందికి కొత్తగా ఉపాధి వచ్చింది. ఇండస్ట్రీ ఫ్రెండ్లీ లిస్టులో 23వ స్థానంలో ఉన్న కేరళ నేడు ప్రథమ స్థానంలో ఉంది.

కేరళలో లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్(ఎల్‌డీఎఫ్) ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక రంగాల్లో ప్రత్యామ్నాయ విధానాలు అమలు చేసింది. పారిశ్రామిక రంగంలో 12శాతం నుండి 17శాతం అభివృద్ధి సాధించింది. ప్రభుత్వరంగ సంస్థలను లాభాల బాట పట్టించింది. గతంలో ఎనిమిది సంస్థలు మాత్రమే లాభాల్లో ఉంటే ప్రస్తుతం 41 సంస్థలు లాభాల్లో ఉన్నాయి. రాష్ట్రంలో కొత్తగా 1,40,000 చిన్న పరిశ్రమలు ప్రారంభమయ్యాయి. రూ.92 వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయి. 1,39,840 స్టార్టప్‌లు ప్రారంభించినందున రూ.8,422 కోట్ల పెట్టుబడులతో 3 లక్షల మందికి కొత్తగా ఉపాధి వచ్చింది. ఇండస్ట్రీ ఫ్రెండ్లీ లిస్టులో 23వ స్థానంలో ఉన్న కేరళ నేడు ప్రథమ స్థానంలో ఉంది.

2016 నుండి రాష్ట్రంలో కార్మికులకు కనీస వేతనం రూ.18వేలు, ఆ పైన అమలు చేస్తున్నది. అసంఘటిత రంగంలో కార్మికుల సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసింది. కో-ఆపరేటివ్ సొసైటీలు ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్నది. వ్యవసాయ రంగంలో కూడా వామపక్ష ప్రభుత్వం గణనీయమైన ప్రగతి సాధించింది. వ్యవసాయ రంగం అభివృద్ధి 2శాతం నుండి 4.64శాతం పెరిగింది. 1.7 లక్షల హెక్టార్ల నుండి 2.5 లక్షల హెక్టార్లకు వరి సాగు విస్తరించింది. కూరగాయల పంటల విస్తీర్ణం 60 వేల హెక్టార్ల నుండి 1.2 లక్షల హెక్టార్లకు పెరిగింది. కూరగాయలు, ఇతర ఉత్పత్తులు భారీగా పెరిగాయి. క్వింటాల్ వరి ధాన్యంకు రూ.2,850 ఇస్తూ దేశంలోనే అత్యధిక గిట్టుబాటు ధర ఇస్తున్న రాష్ట్రంగా కేరళ ఉంది. 'రైతుల సంక్షేమ నిధి' ఏర్పాటు చేసి రూ.5వేలు పెన్షన్ కూడా ఇసున్నది. దేశంలో రైతు ఆత్మహత్యలు లేని రాష్ట్రం ఏదైనా ఉందంటే అది కేరళ ఒక్కటి మాత్రమే.

కేరళ వామపక్ష ప్రభుత్వం ఎస్సి, ఎస్‌టి సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టిపెట్టింది. వారి జనాభా కన్నా ఎక్కువ నిధులు కేటాయిస్తూ బలహీనవర్గాల ప్రజలకు అండగా నిలుస్తోంది. ఎస్సీల ఇండ్ల కోసం రూ.770 కోట్లు ఖర్చు చేసింది. 56,994 కుటుంబాలకు ప్రయోజనం కలిగించింది. 3,937 ఎకరాల భూమి గిరిజనులకు పంపిణీ చేసింది. ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతం చేయడంతో పాటు నాణ్యమైన బియ్యం అందిస్తున్నది. గత కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో ప్రజా పంపిణీకి రూ.5,242 కోట్లు కేటాయిస్తే ప్రస్తుత ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం రూ.10,697 కోట్లు కేటాయించింది. నిత్యావసర సరుకులు తక్కువ ధరకే ఇస్తున్నది. రూ.4 లక్షలతో పేదలకు 4లక్షల 60వేల పక్కా ఇండ్లు నిర్మించి ఇచ్చింది. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం ప్రత్యేక దృష్టి పెట్టింది. దేశంలో ఇప్పటికీ 25శాతం పేదరికం ఉంటే కేరళలో మాత్రం 0.71శాతం మాత్రమే. 64 వేల కుటుంబాలను అత్యంత నిరుపేద కుటుంబాలుగా గుర్తించి వారిని పేదరికం నుండి బయటకు తీసుకురావడానికి కృషి చేస్తున్న సర్కార్ ఏదైనా ఉందంటే అది కమ్యూనిస్టుల పాలనలోని కేరళ మాత్రమే.

యుపిఎ హయాంలో వామపక్షాలు పోరాడి సాధించిన చట్టాల్ని ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ఏ విధంగా నిర్వీర్యం చేస్తున్నదో చూస్తూనే ఉన్నాము. ఉదాహరణకు మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి పనిదినాలు తగ్గించింది. గ్రామీణ ప్రాంతాల్లో కూలీల కుటుంబాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్న ఈ పథకానికి సంబంధించి ప్రతియేటా బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తూ వస్తున్నది. కానీ, కేరళలో మాత్రం ఉపాధి పథకం సమర్థవంతంగా అమలవుతున్నది. దేశంలో సగటు పని దినాలు 45 ఉంటే కేరళలో 67 రోజులు పని కల్పిస్తున్నది. ఇప్పటివరకు రూ.9.94 కోట్లు కేటాయించింది. ప్రతి ఏడాది ఇందుకోసం రూ. వెయ్యి కోట్లు కేటాయించి ఖర్చు చేస్తున్నది. ప్రారంభించిన పనుల్లో 91శాతం



పూర్తి చేసింది. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం అమలు చేస్తూ 26.4 లక్షల ఉపాధి పనిదినాలు కల్పించింది. ఉపాధి కూలీలకు కేరళ ఒక్కటే పండుగ అలవెన్స్ కింద ఏడాదికి రూ.వెయ్యి అందిస్తున్నది. కేంద్రం సహాయం చేయకపోయినా ఈ విధంగా తమకున్న వనరులతో అభివృద్ధి పథంలో నడుపుతున్నది. కేంద్రం నుండి తమకు రావలసిన వాటా నిధులు రాకపోవడంతో ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నది. కానీ, ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలబడిన తీరు వారి చైతన్యానికి నిదర్శనంగా నిలుస్తున్నది.

కేంద్రం వివక్షతపై సుప్రీంకోర్టుకు...

కేరళ ప్రభుత్వానికి రావాల్సిన వాటా రూ.57,400 కోట్లు కేంద్రం చెల్లించడానికి కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లాల్సి వచ్చింది. తమ రాష్ట్రానికి రావలసిన జీఎస్టీ పర్సంటేజి తగ్గిస్తున్నది. కేంద్రం ఫైనాన్స్ కమిషన్ ద్వారా రావలసిన నిధుల పర్సంటేజిని కుదిస్తున్నది. 10వ ఫైనాన్స్ కమిషన్ పిరియడ్‌లో 3.875శాతం ఉండేది. 14వ ఫైనాన్స్ కమిషన్‌లో 2.5శాతానికి, 15వ ఫైనాన్స్ కమిషన్ నాటికి 1.925శాతానికి తగ్గించింది. రాష్ట్రాల నుండి కేంద్రానికి 62.7శాతం ఆదాయం సమకూరితే తిరిగి రాష్ట్రాలకు 37.3శాతం మాత్రమే ఖర్చు చేస్తున్నది. కేరళకు జీఎస్టీ నష్టపరిహారం 2022లో నిలుపుదల చేసింది. దీంతో రూ.9 వేల కోట్లు నష్టపోయింది. గత ఐదేండ్లుగా ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు నిధులు తగ్గిస్తూ వస్తున్నది. అప్పులు తీసుకురావడానికి కూడా అనుమతించడం లేదు. కరోనా సమయంలో కూడా వివక్షత చూపింది. రాష్ట్రానికి చెందిన ప్రజలు సౌదీ, ఇతర దేశాల్లో ఉన్నవారు సహాయం చేయడానికి ముందుకొచ్చి రూ.220 కోట్ల నిధులు సమీకరిస్తే కేంద్రం అనుమతించకుండా అడ్డుపడింది. వయనాడ్ వరదల్లో 400 మందికి పైగా చనిపోగా వందవరకు గల్లంత య్యారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.2,138 కోట్లు అడిగితే రూ.100 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకుంది. అదే పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడుకు మాత్రం పెద్ద ఎత్తున సహాయం చేసింది. ప్రధానమంత్రి పర్యటించిన ఖర్చులు రూ.40 లక్షలు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం బిల్లు పంపింది. గవర్నర్ ద్వారా నిత్యం ఆటంకాలు సృష్టిస్తూ, అసెంబ్లీ ఆమోదించిన అనేక బిల్లులను అడ్డుకుంటూ పాలనలో జోక్యం చేసుకుంటున్నది.

> విద్యుత్ సవరణ బిల్లు, నూతన విద్యా విధానం బిల్లు, డిజిటల్ హెల్త్ పేరిట విద్యా, వైద్య రంగాల ప్రయివేటీకరణకు పాల్పడింది. ఈ విధానాలపై కేరళ వామపక్ష ప్రభుత్వం ముందునుంచే పోరాడుతున్నది. బీజేపీ కార్పొరేట్ విధానాలను ప్రతిఘటిస్తున్నది. మతోన్మాద దుశ్చర్యలను అడ్డుకుంటున్నది. సిఎఎ, ఎన్ఆర్‌సిలకు వ్యతిరేకంగా అసెంబ్లీ తీర్మానాలు చేసింది. సుప్రీంకోర్టులో కేసు కూడా వేసింది. ఇప్పుడు కేంద్రం నుంచి తమ రాష్ట్రానికి రావాల్సిన వాటా కోసం ప్రజల మద్దతుతో పోరాడుతున్నది. అందుకు గాను కేరళ ప్రభుత్వానికి అండగా నిలబడాలి. కేరళ ప్రజలకు సంఘీభావం తెల్పాలి. నిత్యం ప్రజల కోసమే పాటుపడే ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి.

వామపక్ష ప్రభుత్వ ప్రతిఘటనలు

దశాబ్దాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడింది. వాటిలో కార్మిక హక్కులు కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చింది. మూడు వ్యవసాయ సాగు చట్టాలు తెచ్చింది. విద్యుత్ సవరణ బిల్లు, నూతన విద్యా విధానం బిల్లు, డిజిటల్ హెల్త్ పేరిట విద్యా, వైద్య రంగాల ప్రయివేటీకరణకు పాల్పడింది. ఈ విధానాలపై కేరళ వామపక్ష ప్రభుత్వం ముందునుంచే పోరాడుతున్నది. బీజేపీ కార్పొరేట్ విధానాలను ప్రతిఘటిస్తున్నది. మతోన్మాద దుశ్చర్యలను అడ్డుకుంటున్నది. సిఎఎ, ఎన్ఆర్‌సిలకు వ్యతిరేకంగా అసెంబ్లీ తీర్మానాలు చేసింది. సుప్రీంకోర్టులో కేసు కూడా వేసింది. ఇప్పుడు కేంద్రం నుంచి తమ రాష్ట్రానికి రావాల్సిన వాటా కోసం ప్రజల మద్దతుతో పోరాడుతున్నది. అందుకు గాను కేరళ ప్రభుత్వానికి అండగా నిలబడాలి. కేరళ ప్రజలకు సంఘీభావం తెల్పాలి. నిత్యం ప్రజల కోసమే పాటుపడే ప్రజాప్రభుత్వాన్ని కాపాడుకోవాలి.

'ఏడాది పాలన'లో ఎదురుచూపులే..!



ఎం.వి. రమణ
9490098485

పాలకులు మారితే తమ బతుకులు మారుతాయని కలలుగన్న కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం నుంచి ఆదరణ కరువైంది. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీల అమలు పట్ల చిత్తశుద్ధి లేకుండా పోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా సంక్షేమ పథకాల అమలు పట్ల నిర్లక్ష్యమే చూపుతున్నది. దీంతో ప్రమాదకరమైన వృత్తి అని తెలిసినా బతుకుదెరువు కోసం తాటిచెట్లు ఎక్కి కుటుంబాల్ని పోషించుకుంటున్న వారి జీవనం రోజురోజుకూ ప్రశ్నార్థకమవుతున్నది. గత సర్కార్ తమను పట్టించుకోలేదని, కొత్త ప్రభుత్వంలోనైనా తమకు న్యాయం జరుగుతుందని ఆశపడిన వారికి నిరాశే ఎదురవుతున్నది.

రాష్ట్రంలో కల్లు గీతసొసైటీలు 4366, టియఫ్‌టిలు 3709 ద్వారా సభ్యత్వం కలిగిన వారు రెండు లక్షల 18 వేల మంది, వృత్తి చేస్తూ సభ్యత్వం లేనివారు ఇంకా వేలాది మంది ఉన్నారు. సుమారు ఐదు లక్షల కుటుంబాలు వత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. ఏ వత్తిలో లేని ప్రమాదాలు ఒక్క కల్లుగీత వత్తిలోనే ఎక్కువ.ఈ పదేండ్ల కాలంలో దాదాపు 5400మంది ప్రమాదానికి గురయ్యారు. వీరిలో 775 మంది చనిపోయారు. దీన్నిబట్టి గీతవృత్తి ఎలాంటి ప్రమాదకరమైందో అర్థం చేసుకోవచ్చు. కల్లు ప్రకృతి పానీయం. అనేక ఔషధ గుణాలు కలిగినటువంటిది. స్వచ్ఛమైన కల్లు ఆరోగ్యానికి ఎంతో మంచిది. శీతల పానీయాలైన థమ్సప్, కోకో కోలా, లిక్కర్ లాంటివి తాగడం వల్ల ప్రజలు అనేక రకాల జబ్బుల బారిన పడుతున్నారు. దీంతో ఆరోగ్యం దెబ్బతిని ఆర్థికంగా కుంగిపోతున్నారు. పైగా మద్యం మత్తులో అరాచకాలకు కూడా పాల్పడుతున్నారు. మహిళలపై లైంగికదాడులు ఆకోవకు చెందినవే.వీటిని అరికట్టి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాల్సిన ప్రభుత్వం పట్టనట్టుగానే వ్యవహరిస్తున్నది.

అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో గీత కార్మికులకోసం సర్కార్ చేపట్టిన చర్యల్ని ఓసారి పరిశీలిస్తే ఆశ్చర్యంతో పాటు ఆందోళన కూడా కలుగుతుంది. ఎందుకంటే, వత్తిలో ప్రమాదాలను నివారించడానికి కాటమయ్య రక్షణ కవచం పేరుతో సేఫ్టీ కిట్టును తప్ప మిగతా ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు చేయలేదు. జులై 14న అబ్దుల్లాపూర్‌మెట్‌లోని లష్కర్ గూడాలో గీత కార్మికులతో సభ నిర్వహించిన ముఖ్యమంత్రి అనేక హామీలిచ్చారు. అక్కడే కాటమయ్య రక్షణ కవచాన్ని విడుదల చేశారు. అయితే ఈ ఐదు నెలల కాలంలో పదివేల మందికి ఎలా వాడాలో ట్రైనింగ్ ఇప్పించి రక్షణ కవచాన్ని పంపిణీ చేశారు.ఇది మంచి విషయమే. కానీ, ప్రభుత్వ లెక్కల ప్రకారమే సభ్యత్వం కలిగిన వాళ్లు రెండు లక్షల 50 వేల మంది గీతకార్మికులు ఉన్నారు. సభ్యత్వం లేకుండా వత్తి చేసేవాళ్లు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారు. కొన్ని గ్రామాలకు రక్షణ కవచాలు ఇంతవరకు అందలేదు. వచ్చిన గ్రామాలకు కూడా ఒకటి,రెండు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారు. మరి మిగతా వాళ్ల పరిస్థితి? వారు రక్షణ కవచాల కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. అయితే ఈ కాలంలోనే పదహారు మంది గీత కార్మికులు వృత్తిలో భాగంగా



ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి పడి చనిపోయారు. ముందే రక్షణ కవచం ఇచ్చి ఉంటే బతికేవారు కదా? అని ఆ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అలాగే ఎన్నికల ప్రణాళికలో వృత్తిలో ప్రమాదవశాత్తు చనిపోయినవారికి, వికలాంగులైన వారికి నెలరోజులలోపు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని, పరిహారాన్ని కూడా 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచు తామని ఇచ్చిన హామీ హామీగానే మిగిలిపోయింది. ఈ ఏడాదికాలంగా చూస్తే ప్రభుత్వం ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా 7 కోట్ల 90 లక్షల రూపాయలు నేటికీ విడుదల చేయలేదు. బాధిత కుటుంబాలు మాత్రం దు:ఖాన్ని దిగమింగుకుని కుటుంబపోషణకు కూలీపనులు చేసుకుంటూ బతుకులీడుస్తున్నారు. జులైలో జరిగిన సభలోనే ముఖ్యమంత్రి 'ఈ డబ్బులు ఇప్పుడే విడుదల చేస్తామని' చెప్పారు. ఐదు నెలలు గడు స్తున్నా ఆచరణకు నోచుకోలేదంటే గీతకార్మికులపై ఈ సర్కార్‌కున్న చిత్తశుద్ధి తెలియజేస్తున్నది. ఏజెన్సీ ఏరియాలో వత్తి చేస్తున్న గీత కార్మికుల గురించి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో గొప్పగా మాట్లాడారు. రద్దయిన కల్లుగీత సొసైటీలను పునరుద్ధరించాలన్నారు. ఒక అడుగు ముందుకేసి గీత కార్మికులందరికీ చట్ట ప్రకారం షెడ్యూల్ ట్రైబ్ సర్టిఫికెట్స్ కూడా ఇవ్వాలన్నారు.కానీ ఇప్పటివరకు కనీసం సొసైటీల పునరుద్ధరణ గురించి కూడా చర్యలు చేపట్టలేదు.అంటే అధికారంలోకి రాకముందు ఒకమాట, వచ్చిన తర్వాత మరోమాటకు సాక్షత్తూ రేవంత్‌రెడ్డియే నిదర్శనం.

యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనవనంలో గత ప్రభుత్వ హయాంలో నీరా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి రూ.8 కోట్ల బడ్జెట్ కేటాయించింది. బిల్డింగ్ నిర్మాణం పూర్తయింది. అందుకు సంబం ధించిన మిషనరీ కూడా ఏర్పాటైంది. కానీ ప్రస్తుత ప్రభుత్వం దీని పట్ల దృష్టి సారించక పోవడంతో కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనము, మిషనరీ నిరూప యోగంగా ఉన్నాయి. అదేవిధంగా ఇక్కడ ఐదెకరాలు టాడి కార్పొరేషన్‌కు సంబంధించిన భూమి ఉన్నది. విస్తారంగా తాటి, ఈత చెట్లూ ఉన్నాయి. నీరా, తాటి, ఈత అనుబంధ ఉత్పత్తులు ఇక్కడ తయారవుతాయి. వివిధ ప్రాంతాలకు సమద్ధిగా నీరా ను బాటిలింగ్ చేసి పంపిణీ చేయవచ్చు. బుట్టలు, బ్యాగులు, దండలు తదితర ఫ్యాన్సీ వస్తువులను తయారుచేసి మార్కెటింగ్ చేయవచ్చు. ఫలితంగా గీత కార్మికులకి ఉపాధి కలుగుతుంది.కానీ ప్రభుత్వం నుంచి చొరవ లేకపోవడంతో గీత కుటుంబాలు ఎప్పటిలాగే బతుకులీడుస్తున్నాయి. అలాగే వత్తిలో ప్రమాదాలు జరిగిన వారికి టాడి కార్పొరేషన్ నుండి ఇస్తున్న తక్షణ సహాయం దహనసంస్కారాల కోసం రూ.25వేలు, గాయాలైనవారికి రూ.10వేలు బడ్జెట్ లేదనే పేరుతో నిలిపేశారు. ఇది సమంజసమేనా? కొత్తగా పథకాలు పెట్టకపోగా ఉన్న సాయాన్ని కూడా అర్థంతరంగా సరైందేనా? వెంటనే ఆర్థిక సాయాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఉన్నది. ఇంకా చెప్పాలంటే 'బెల్ట్ షాపులు పెట్టి మద్యం అమ్మితే బెల్ట్ తీస్తామని' సీఎం అనేక సభల్లో ఉత్సాహభరితంగా ఉపన్యాసమిచ్చారు.ఎన్నికల ప్రణాళికలోనైతే బెల్ట్‌షాపులు పూర్తిగా లేకుండా చేస్తామన్నారు. కానీ ఆచరణలో అమలు మరిచారు.పైగా అదాయం పెం చుకోవడం కోసం ఎక్సైజ్‌శాఖ అధికారులకు టార్గెట్లు పెట్టి మరీ మద్యాన్ని విక్రయిస్తున్నారు.

> యాభైఏండ్లు నిండిన గీత కార్మికులకు ప్రస్తుతమిస్తున్న రూ.2వేల పెన్షన్‌ను చేయూత పథకం ద్వారా నాలుగు వేల రూపాయలకు పెంచుతామని ప్రకటించినా అమలుకు నోచలేదు. మద్యం షాపుల్లో ఇస్తున్న 15శాతం రిజర్వేషన్ 25శాతానికి పెంచి కల్లుగీత సొసైటీలకు ఇస్తామని చెప్పి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. ట్యాంక్‌బండ్‌పై సర్వాయ్ పాపన్నగౌడ్ విగ్రహం, జనగామ జిల్లాకు ఆయన పేరును పెట్టాలనే డిమాండ్‌ను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఈ ఏడాది కాంగ్రెస్ పాలనలో కాట మయ్య రక్షణ కవచం మినహా గీత కార్మికుల సంక్షేమానికి సంబంధించి హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదు.

యాభై ఏండ్లు నిండిన గీత కార్మికులకు ప్రస్తుతమిస్తున్న రూ.2వేల పెన్షన్‌ను చేయూత పథకం ద్వారా నాలుగు వేల రూపాయలకు పెంచుతామని ప్రకటించినా అమలుకు నోచలేదు. మద్యం షాపుల్లో ఇస్తున్న 15శాతం రిజర్వేషన్ 25శాతానికి పెంచి కల్లుగీత సొసైటీలకు ఇస్తామని చెప్పి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. ట్యాంక్‌బండ్‌పై సర్వాయ్ పాపన్నగౌడ్ విగ్రహం, జనగామ జిల్లాకు ఆయన పేరును పెట్టాలనే డిమాండ్‌ను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఈ ఏడాది కాంగ్రెస్ పాలనలో కాట మయ్య రక్షణ కవచం మినహా గీత కార్మికుల సంక్షేమానికి సంబంధించి హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదు. ఈ ఏడాది పాలనపై సమీక్షించుకుని ఇప్పటికైనా గీతకార్మికుల సమస్యల్ని పరిష్కరించేందుకూ ప్రభుత్వం కృషి చేయాలి.

రంగంలోకి ఈడీ

(మొదటిపేజీ తరువాయి)

ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ రంగంలోకి దిగింది. ఈ నేపథ్యంలోనే కేటీఆర్, సీనియర్ ఐఏఎస్ అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలపై మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ), విదేశీ మారక ద్రవ్య నియంత్రణ చట్టా (ఫెమా)ల కింద వీరిపై ఈసీఐఆర్‌ను శుక్రవారం రాత్రి ఈడీ నమోదు చేసింది.అంతకుముందు, ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌కు సంబంధించి ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను ఉదయం ఈడీ అధికారులు ఆ విభాగానికి లేఖ రాసి తెప్పించుకున్నారు. పది పేజీల ఎఫ్ఐఆర్‌తో పాటు దానికి సంబంధించిన ఆధార పత్రాలను కూడా ఈడీ అధికారులు తెప్పించుకొని క్షుణ్ణంగా పరిశీలించి పీఎంఎల్ఏ, ఫెమాల ఉల్లంఘనలు జరిగినట్టు నిర్ధారణకు వచ్చారని తెలిసింది. ముఖ్యంగా, ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌కు సంబంధించి లండన్‌లోని ఎఫ్ఈఓ, ఎస్‌నెక్ట్స్ కంపెనీలకు రూ.54 కోట్లను హెచ్ఎండీఏ ద్వారా ఏ విధంగా బదిలీ చేశారు? హిమాయత్‌నగర్‌లోని ఐఓబీ బ్యాంకు బ్రాంచ్ నుంచి సదరు కంపెనీలకు డాలర్ల రూపంలో డబ్బు మార్పిడి ఏ విధంగా జరిపారు? అందుకు చట్టబద్ధమైన నిబంధనలను ఏ మేరకు పాటించారు? అనే తదితర కోణాల్లో కేటీఆర్, అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలను విచారించటానికి ఈడీ అధికారులు రంగం సిద్ధం చేస్తున్నట్టు తెలిసింది. ఇందుకోసం అవసరమైన నోటీసులను సదరు నిందితులకు పంపించటానికి ఇప్పటికే ఈడీ ఏర్పాట్లను పూర్తి చేసినట్టు సమాచారం.

ఈ కేసుకు సంబంధించి వచ్చే పది రోజుల వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయరాదని హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వుల నేపథ్యంలో ఈడీ దర్యాప్తు శైలి ఏ విధంగా ముందుకు సాగుతుందోనన్న ఆసక్తి రాజకీయ వర్గాల్లో ఏర్పడింది. పీఎంఎల్ఏ, ఫెమా చట్టాల కింద ఏ నిందితులనైనా ఈడీ విచారించే సమయంలో ఇతర దర్యాప్తు సంస్థకు కోర్టు ఇచ్చిన ఆదేశాలు ఏ మేరకు పరిగణనలోకి తీసుకుంటారనే చర్చ సాగుతున్నది. కాగా, ఈ కేసుకు సంబంధించి సదరు నిందితుల నివాసాలు, కార్యాలయాలు కూడా ఈడీ అధికారులు సోదా చేసే అవకాశాలున్నాయి. అలాగే, ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌కు సంబంధించి విదేశీ కంపెనీ ఎఫ్ఈఓపై కూడా ఈడీ అధికారులు కేసులను నమోదు చేయనున్నారు. హైకోర్టు నుంచి పది రోజుల పాటు ఏసీబీ అధికారులు తనను అరెస్టు చేయకుండా వెసులు బాటు పొందిన కేటీఆర్.. ఈడీ నమోదు చేసిన కేసులపై ఏ విధంగా ముందుకు వెళ్లాలనే విషయమై న్యాయ నిపుణులతో సంప్రదిస్తున్నట్టు తెలిసింది. మరోవైపు, పదిరోజుల పాటు కేటీఆర్‌ను అరెస్ట్ చేయరాదన్న హైకోర్టు ఆదేశాలను సమీక్షించిన ఏసీబీ అధికారులు కేటీఆర్, అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలను కేవలం నోటీసు లు ఇచ్చి, పిలిపించి విచారించాలా? లేక హైకోర్టు ఇచ్చిన గడువు పూర్తయ్యే వరకు వేచి ఉండాలా అని యోచన చేస్తున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది.

క్లిష్టమైన ఆదాయపన్ను వ్యవస్థతో ఇబ్బందులు

- ఎంఎస్ఎంఈల ఎదుగుదలకు కొత్త విధానాలు కావాలి
- ఉపాధి హామీ నిధుల వినియోగాన్ని సరళం చేయాలి
- రాష్ట్రాల అభివృద్ధికి రుణస్వేచ్ఛ,
- ఆర్థిక స్వయం ప్రతిపత్తికి అనుమతులివ్వాలి :

కేంద్ర ప్రీ- బడ్జెట్ భేటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

క్లిష్టమైన జాతీయ ఆదాయ పన్ను వ్యవస్థతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అభివృద్ధి, అవసరాలతో ఆర్థిక క్రమశిక్షణను సమతుల్యం చేయడం అవసరమని వ్యాఖ్యానించారు. పేదలకు ఉపాధిని సృష్టించాలని చెప్పారు. 2021లో ఆర్థిక సమీకరణలు మంచి ఫలితాలు వచ్చాయని గుర్తు చేశారు. శుక్రవారం రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో కీలకమైన కేంద్ర ప్రీ-బడ్జెట్ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడారు. పన్ను స్లాబుల సరళీకరణ, కార్పొరేట్ పన్ను రేట్ల తగ్గింపు అవసరమని చెప్పారు. ఆదాయపు పన్ను ఈ ఫైలింగ్ ప్రక్రియలను మరింత సరళీకరించడం చాలా ముఖ్యమని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్థిక మందగమనం పరిస్థితుల్లో మూలధన వ్యయ ప్రోత్సాహం అవసరమని వ్యాఖ్యానించారు. రాష్ట్రాల మూలధన వ్యయానికి ప్రత్యేక సహాయంగా ఏడాదికి 2.5 లక్షల కోట్లు కేటాయించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన వనరైన ఎంఎస్ఎంఈల బలోపేతానికి టెక్నాలజీ అభివద్ధి నిధిని ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్నట్టు తెలిపారు.

గిగ్ కార్మికులకు సరైన భద్రత, పర్యావరణం అందించడానికి జాతీయ విధానాన్ని రూపొందించాలని సూచించారు. తెలంగాణకు కేంద్రం నుంచి మరింత ఆర్థిక సహకారం అవసరమన్నారు. సీఎస్ఎస్ నిధులను పారదర్శకంగా కేటాయించాలని సూచించారు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. చట్టం ప్రకారం ఏడాదికి ఇస్తున్న రూ. 450 కోట్ల సాయాన్ని మరో ఐదేండ్లు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలకు పర్యావరణ అనుకూలమైన మౌలిక వసతులు అభివద్ధి చేయడానికి నిధులు అందించాలని కోరారు. గ్రామీణ ఉపాధి సమస్యలను పరిష్కరించడానికి నిధుల వినియోగంలో మరింత సౌలభ్యం అవసరమని అభిప్రాయపడ్డారు.

రాష్ట్రపతితో ఎస్టీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల భేటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో రాష్ట్రానికి చెందిన ఎస్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. శుక్రవారం సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన ఎట్‌హోం కార్యక్రమంలో మంత్రి ధనసరి అనసూయ ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా వారు ఆమెను కలిశారు. గిరిజన, ఆదివాసీ ప్రజల అభివృద్ధిపై రాష్ట్రపతితో 15 నిమిషాల పాటు వారు చర్చించారు. తెలంగాణలోని ఎస్టీల అభివృద్ధి కోసం కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు వచ్చేలా చొరవ చూపాలని వారు రాష్ట్రపతిని కోరారు. రాష్ట్రంలో గిరిజనుల అవసరాలను బట్టి కేంద్రం నుంచి అదనంగా నిధులు మంజూరు చేయించేందుకు చొరవ చూపిస్తానని వారికి ద్రౌపది ముర్ము హామీ ఇచ్చారు.

ఎస్టీల సంక్షేమం కోసం కేంద్రం నుంచి ఎన్ని నిధులు వస్తున్నాయి? ఎక్కడెక్కడ ఖర్చు చేస్తున్నారు? ఇంకా ఎన్ని నిధులు కావాల్సి ఉంది? తదితర అంశాలపై ఎప్పటికప్పుడు ఎమ్మెల్యేలతో సమీక్షలు నిర్వహించి కేంద్రానికి నివేదిక అందజేయాలని మంత్రి సీతక్కకు రాష్ట్రపతి ఈ సందర్భంగా సూచించారు. తమ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన రాష్ట్రపతికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కృతజ్ఞతలు తెలిపారు.

వేట కుక్కలైన కాపలా కుక్కలు

- అడ్డగోలుగా భూ దోపిడీ
- ధరణిపై ఫోరెన్సిక్ ఆడిట్
- దొర తప్పు చేస్తే...ప్రజలెందుకు శిక్ష అనుభవించాలి ?
- లోపాలు బయటకు రాకుండా రోజుకో డ్రామా
- అసెంబ్లీలో రౌడీలు, గుండాల్లా ప్రవర్తిస్తున్నారు : బీఆర్ఎస్‌పై మంత్రి పొంగులేటి గరంగరం
- కొల్లగొట్టిన భూములు తిరిగి పేదలకు పంచుతామని వెల్లడి
- 'భూభారతి -2024 రెవెన్యూ చట్టం'పై అసెంబ్లీలో చర్చ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కొత్త రాష్ట్రాన్ని కాపాలా కుక్కల్లా కాపాడుతామంటూ చెప్పిన బీఆర్ఎస్ నేతలు...అధికారంలోకి వచ్చాక వేట కుక్కల్లా మారి భూదోపిడీకి పాల్పడ్డారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. వారు అందినకాడికి దోచుకున్నారని ఆరోపించారు. ఈ దోపిడీపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయిస్తామని ప్రకటించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని శాసనసభలో భూభారతి 2024 రెవెన్యూ చట్టంపై చర్చలో మంత్రి మాట్లాడారు. ధరణితో ఎంతో మంది రైతుల జీవితాలు అతలాకుతల మయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పు దొర చేస్తే శిక్ష అమాయక ప్రజలు ఎందుకు అనుభవించాలని ప్రశ్నించారు. ధరణిలోని లోపాలు, తద్వారా బీఆర్ఎస్ నేతల మోసాలు బయటకు రాకుండా ఉండేందుకు రోజుకో డ్రామా చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అందులో భాగంగా శాసనసభలో రౌడీలు, గుండాల్లా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ధరణిపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయిస్తామనీ, ఆ తర్వాత ఎలాంటి విచారణ చేపట్టాలో ఆలోచిస్తామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో విసిరేశామన్నారు. బీఆర్ఎస్ నేతలు కొల్లగొట్టిన పేదల భుములను తిరిగి వారికి ఇస్తామన్నారు. సమాజంలో అట్టడుగు వర్గాలు మొదలుకుని భూయజమానులకు మేలు చేసేలా విస్తృత స్థాయిలో ప్రజాభిప్రాయ సేకరణతో రూపొందించిన భూ భారతి చట్టం అక్షరాలా భూ యజమానులకు చుట్టమని భరోసా ఇచ్చారు. ఇటు రాష్ట్రంలో, అటు దేశంలో 2014కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకువచ్చిన రెవెన్యూ చట్టాలు, సంస్కరణలు రైతాంగానికే కాకుండా యావత్తు ప్రజానీకానికి ఎంతో మేలు



చేశాయని చెప్పేందుకు గర్వపడుతున్నానని తెలిపారు. అదే నిబద్ధత, అదే ఆశ, ఆశయాలతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి 2024 రెవెన్యూ చట్టం నిజమైన ప్రజా చట్టం-అక్షరాలా భూమి ఉన్న ప్రతి ఒక్కరికి చుట్టమని వ్యాఖ్యానించారు. భూమి కోసం, భుక్తికోసం వేలాది పీడిత రైతులు, కూలీలు పాల్గొన్న తెలంగాణ సాయుధ పోరాటం చరిత్రలో చారిత్రాత్మక ఘట్టమన్నారు. వేలాది పుస్తకాలు చదివిన అపర మేధావిగా, నయా నిజాంగా పేరు ప్రఖ్యాతులు పొందిన ధరణి సృష్టికర్తలు గత పదేండ్లుగా దుర్మార్గంగా వ్యవహరించారని కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శించారు. ధరణి సమస్యలను పరిష్కరించక లేకపోవడం, క్షేత్రస్థాయిలో బాధితుల బాధను అర్థం చేసుకోకుండా ధరణిలో ఎలాంటి సమస్యల్లేవంటూ బుకాయించడం బాధాకరమన్నారు.సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన దళిత రైతు మద్దెల కృష్ణయ్య (73) 35 ఏండ్ల క్రితం ఇదే గ్రామానికి చెందిన ఎం. విజేందర్‌రెడ్డి నుంచి ఏడెకరాల (సర్వేనెం.1452) భూమిని కొన్నారనీ, ధరణి వచ్చిన తర్వాత ఆ భూమి వేరే వాళ్ల పేరుపై పట్టాకావడంతో ఆయన మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి పరిస్థితి ఇందిరమ్మ రాజ్యంలో మరొకరికి రాకుండా ఉండేలా భూభారతి చట్టాన్ని రూపొందించామని గుర్తు చేశారు. 'అధికార దర్పంతో గత ప్రభుత్వం ధరణి చట్టాన్ని తెచ్చి ప్రజల మీద రుద్దింది. గడీలో కూర్చొని రాత్రికిరాత్రి చట్టాన్ని రూపొందించింది. తప్పు చేసింది దొర.. శిక్ష అనుభవిస్తున్నది రైతులు. వారి బాధలను తొలగించేందుకే భూభారతిని తీసుకురాబోతున్నాం. ఆ బిల్లుపై చర్చ జరుగుతుంటే అడ్డుకోవాలని చూడటం దారుణం' అని బీఆర్ఎస్ నాయకులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను తీర్చేందుకు సభలో బిల్లుపై చర్చ నిర్వహిస్తోంటే బీఆర్ఎస్ సభ్యులు దుర్మార్గంగా వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. వారి తీరు సభ్యసమాజం సిగ్గుపడేలా ఉందని విమర్శించారు. రైతులకు మేలు చేసే చట్టంపై చర్చ జరుగుతుంటే, దొరమీద పెట్టిన కేసు మీద చర్చించాలని సభలో పట్టుబట్టడం విడ్డూరంగా ఉందన్నారు. మంచి చట్టాలకు మద్దతు తెలుపకుండా వక్రబుద్ధితో అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. అపార అనుభవం..80 వేల పుస్తకాలు చదివిన ఆయన (కేసీఆర్) తీసుకొచ్చిన ధరణి చట్టానికి మూడేండ్లకే వందేండ్లు నిండాయని ఎద్దేవా చేశారు. 80 వేల పుస్తకాలు చదివిన అనుభవం ఉన్న ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు వచ్చి విలువైన సూచనలు ఇస్తారనుకుంటే ఆయన రావట్లేదని చెప్పారు.

రెండేండ్ల లెప్రసీ సర్వేల డబ్బులు చెల్లించాలి

- ఆశా వర్కర్లను కేంద్రం పర్మినెంట్ చేయాలి : సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ డిమాండ్
- సిద్దిపేటకు ఆశాల బస్సు జాతా





నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ఆశా వర్కర్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని, రెండేండ్ల క్రితం లెప్రసీ సర్వే చేసిన డబ్బులను వెంటనే చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ డిమాండ్ చేశారు. ఆశా కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆశా వర్కర్ల బస్సుజాతా శుక్ర వారం సిద్దిపేటకు చేరుకుంది. సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ చమన్, పాత బస్టాండ్ నుంచి ప్రెస్ క్లబ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఏఎన్సీ బీపీ, షుగర్ టెస్టుల టార్గెట్ పెట్టకూడదని, స్పూటం డబ్బాలను తేవాలని ఒత్తిడి చేయడం సరికాదని అన్నారు. గత 30 సంవత్సరాల నుంచి కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్, గత 20 ఏండ్ల నుంచి ఆశాలు ఎన్‌హెచ్ఎం స్కీమ్‌లో భాగంగా పనిచేస్తున్నారన్నారు. వీరంతా నిరంతరం పేద ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారని తెలిపారు. సీజనల్ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులను గుర్తించి అరికట్టడంలో, ఆస్పత్రుల్లో డెలివరీల సంఖ్యను పెంచడంలో ఆశాలు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఇన్ని పనులు నిర్వహిస్తున్నా ఆశాలను కేంద్ర ప్రభుత్వం నేటికీ గుర్తించకపోవడం సిగ్గుచేటన్నారు. 45, 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం ఆశాలను కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. రోజు రోజుకు పనిభారం మరింత పెంచుతూ పారితోషకాలు లేని పనులు చేయిస్తూ వెట్టి చేపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం, పండుగలు, అనారోగ్యానికి గురైనప్పుడు కూడా ఆశాలకు సెలవులు ఇవ్వడం లేదన్నారు. దీంతో ఆశాల ఆరోగ్యం దెబ్బతిని చివరికి ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య పెరుగుతోందన్నారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ అధికారికి వినతి పత్రం సమర్పించారు. బస్సు యాత్రలో ఆశా రాష్ట్ర అధ్యక్షులు పి.జయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి నీలాదేవి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి, జిల్లా కోశాధికారి గొడ్డుబర్ల భాస్కర్, జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి బి.ప్రవీణ, అధ్యక్షులు మంజుల, నాయకులు భాగ్యలక్ష్మి, లక్ష్మి, యాదలక్ష్మి బాలమని, అరుణ, రేణుక, భాగ్య కవిత, లక్ష్మీ, శోభ, రజిత, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ఈ.. ఫార్ములాపై చర్చించాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

బిల్లు రాష్ట్ర ప్రజలకు ఎంతో కీలకమైంది, దానిపై ముందుగా చర్చిద్దాం...' అంటూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వారించినా..వారు వెనక్కి తగ్గకపోవటంతో పలుమార్లు సభ వాయిదా పడింది. 'గవర్నర్ అనుమతినిచ్చిన తర్వాత సభలో ఈ కార్-రేసుపై చర్చించే వీలులేదు.. కేసు ఏసీబీ పరిధిలో ఉంది కాబట్టి అసెంబ్లీలో చర్చించటం సాధ్యం కాదు...' అని కాంగ్రెస్ సభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి విడమరిచి చెప్పినా బీఆర్ఎస్ సభ్యులు తమ నినాదాలను ఆపకపోవటంతో స్పీకర్ వారిపై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. ఈ గందరగోళం మధ్యే రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి 'భూ భారతి' బిల్లుపై చర్చను ప్రారంభించి, ప్రసంగించారు. శాసనసభ శీతాకాల సమావేశాల ఆరో రోజైన శుక్రవారం ఉదయం 10 గంటలకు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన సభ ప్రారంభమైంది. అత్యంత కీలకమైన భూ భారతి బిల్లుపై చర్చించేందుకు వీలుగా ప్రశ్నోత్తరాలను రద్దు చేసిన ఆయన నేరుగా బిల్లుపై చర్చను ప్రారంభించాలంటూ మంత్రి పొంగులేటికి సూచించారు. ఈ దశలో స్పీకర్ అనుమతితో బీఆర్ఎస్ సభ్యుడు తన్నీరు హరీశ్‌రావు జోక్యం చేసుకుంటూ.. ఫార్ములావన్ ఈ-కార్ రేసుపై అసెంబ్లీలో చర్చించటం ద్వారా ప్రజలకు వాస్తవాలను తెలపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ రేసులో ఎలాంటి అవకతవకలు, అవినీతి జరగ లేదంటూ ఆయన స్పష్టం చేశారు. 'ఈ కార్ రేస్‌లో అవినీతి జరిగిందని ప్రభుత్వం చెబుతోంది, జరగలేదని మేం చెబుతున్నాం, అందువల్ల దీనిపై సభలో చర్చిస్తే వాస్తవాలేంటో ప్రజలకు తెలుసా_యి...' అని హరీశ్‌రావు తెలిపారు. దీనికి అంగీకరించని స్పీకర్... భూ భారతి బిల్లుపై చర్చ తర్వాత తన ఛాంబర్‌కు అధికార, ప్రతిపక్ష సభ్యులను పిలిచి, ఏం చేయాలనే దానిపై చర్చిస్తానని హామీనిచ్చారు. అయినా సంతృప్తి చెందని బీఆర్ఎస్ సభ్యులు తమ తమ స్థానాల్లో నిలబడి...'ఇదేమి రాజ్యం..ఇదేమి రాజ్యం..లాఠీల రాజ్యం..లూటీల రాజ్యం.. .ఇదేమి రాజ్యం..ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం, దోపిడీల రాజ్యం' అంటూ పెద్దపెట్టున నినాదాలను కొనసాగించారు. వారు ఒక్కసారిగా స్పీకర్ వెల్‌లోకి దూసుకెళ్లారు. వారిని మార్షల్స్ అడ్డుకున్నారు. వారిని తోసుకుంటూ బీఆర్ఎస్ సభ్యులు ముందుకెళ్లారు. వెంటనే బయట నుంచి ఎక్కువ సంఖ్యలో మార్షల్స్ వచ్చి బీఆర్ఎస్ సభ్యులను వెనక్కి నెట్టారు. ఆ సమయంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. బీఆర్ఎస్‌కు చెందిన పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ.వివేకానంద ప్లకార్డులు, పేపర్లను చింపి స్పీకర్ చైర్ పైకి విసిరారు. అదే సమయంలో మరోవైపు నుంచి కొందరు సభ్యులు స్పీకర్ వెల్‌లోకి వెళ్లేందుకు యత్నించారు. ఆ సమయంలోనే గుంపులో నుంచి కొందరు సభ్యులు పేపర్లను, పుస్తకాలను పైకి విసిరేశారు. చింపిన పేపర్లు కాంగ్రెస్ సభ్యుల వైపు వెదజల్లారు. కొందరు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్థానం వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలోనే కాంగ్రెస్ సభ్యులు కూడా లేచి బీఆర్ఎస్ సభ్యులవైపు వెళ్లేందుకు యత్నించారు. కాంగ్రెస్ సభ్యుడు వీరపల్లి శంకర్ తమవైపు వాటర్‌బాటిళ్లను, పేపర్లను విసిరారనీ, చెప్పు చూపారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ సభ్యులు ముందుకొచ్చే ప్రయత్నం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుండటంతో సభను పావుగంట పాటు వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ప్రకటిం చారు.



అయినా, సభలో ఉద్రిక్తత తగ్గలేదు. బీఆర్ఎస్ సభ్యులపైకి కాంగ్రెస్ సభ్యులు కూడా తగ్గేదే లేదంటూ మాటల దాడిని పెంచారు. ఈ క్రమంలోనే మార్షల్స్ బీఆర్ఎస్ సభ్యులను పక్కకు తీసుకెళ్లారు. పాడి కౌశిక్‌రెడ్డి కాంగ్రెస్ సభ్యుల వైపు చేయి చూపుతూ...'ఏయ్ మంచిగా మాట్లాడు..బయటకు రా...అక్కడ చూపిస్తా..మీ అంతు చూస్తా' అంటూ గట్టిగా అరిచారు. ఓ పది నిమిషాలు నిలబడి బీఆర్ఎస్ సభ్యులు బయటకు వెళ్లి పోయారు. ఈ క్రమంలో ఉదయం 10.20 గంటలకు వాయిదాపడిన సభ తిరిగి 11.04 గంటలకు తిరిగి ప్రారంభమైంది. 'బీఆర్ఎస్ సభ్యులను పిలిచి ప్రత్యేకంగా మాట్లాడుతా. ఇలా చేయడం సరిగాదు. ముందు రాష్ట్ర రైతాంగానికి కీలకమైన భూభారతి బిల్లుపై మాట్లాడిన తర్వాత..శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబుతో మాట్లాడి చర్చకు అవకాశం ఇస్తాం. దయచేసి సభ నిర్వహణకు సహకరించండి' అని స్పీకర్ పదేపదే కోరినా బీఆర్ఎస్ సభ్యులు ఆగకుండా, ఓ...ఓ...ఓ...అంటూ అలాగే అరుస్తూ నిలబడ్డారు. మరోవైపు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భూ భారతిబి ల్లుపై సభలో చర్చను కొనసాగించారు. బీజేపీ పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడే సమయంలోనూ 'చోటేబాయ్..బడే బాయ్' అంటూ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. దీనిపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. సభను ఆర్డర్‌లో పెట్టాలని స్పీకర్‌ను కోరారు. బీఆర్ఎస్ సభ్యులు ఎంతకీ ఆగకుండా అరుస్తుండటంతో 11:30 గంటలకు స్పీకర్ సభను మరోసారి వాయిదా వేశారు.

30 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న డాక్యుమెంట్స్ ఏసీబీ దర్యాప్తు అధికారులకు ఇవ్వాలని ఆదేశించింది. కొన్ని లోపాలు ఎఫ్ఐఆర్‌లో ఉన్న కారణంగా పిటిషనర్‌ను అరెస్టు చేయరాదని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తున్నట్టు స్పష్టం చేసింది ఏసీబీ, ఫిర్యాదుదారు మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిశోర్‌లు కౌంటర్లు దాఖలు చేయాలని నోటీసులిచ్చింది. విచారణను ఈ నెల 27కు వాయిదా వేస్తూ జస్టిస్ ఎస్.వి.శ్రవణ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఏసీబీ పెట్టిన కేసును కొట్టేయాలంటూ కేటీఆర్ లంచ్‌మోషన్ పిటిషన్ వేశారు. దీని తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సుందరం వాదిస్తూ, ఫార్ములా రేస్ వల్ల హైదరాబాద్ పేరు ప్రఖ్యాతలు విశ్వవ్యాప్తం అయ్యాయని చెప్పారు. దేశంలోనే తొలిసారి హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేసింగ్ జరిగిందన్నారు. రూ.700 కోట్ల మేరకు రాష్ట్రానికి లబ్ధి చేకూరిందన్నారు. రూ.110 కోట్ల మేరకు లాభం వచ్చిందన్నారు. ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకుని ఫార్ములా రేసింగ్ కోసం ఒప్పందం చేసుకుందనీ, ఆర్థికంగా బిల్లులు పొందిన ప్రమోటర్స్‌ను కేసులో చేర్చకుండా అవినీతి జరిగిందని ఎఫ్ఐఆర్ నమోదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అవినీతి జరిగిందని చెబుతున్న వాళ్లు ఫార్ములా రేసింగ్ నిర్వహించిన సంస్థను ఎందుకు కేసులో చేర్చలేదని ప్రశ్నించారు. సీజన్ నైన్ వల్ల ఎన్నో ఆర్థిక, పర్యాటక, ఇతర ప్రయోజనాలు లభించాయని చెప్పారు. ఈ దశలో ఒప్పందం చేసుకున్న వాళ్లలో స్పాన్సర్స్ వెళ్లిపోవడంతో ప్రభుత్వమే ఆ బాధ్యతలు తీసుకుని డబ్బులు చెల్లించిందన్నారు. రెండు విడతల చెల్లింపులు చేశాక కొత్త ప్రభుత్వం చివరి విడత చెల్లించకపోవడంతో సీజన్ టెన్ రద్దయ్యిందన్నారు. దీని వల్ల ఆర్బిట్రేషన్ సమస్యను కూడా ప్రభుత్వం కొని తెచ్చుకుందన్నారు. విధానపరమైన నిర్ణయం తీసుకుంటే అవినీతి జరిగిందని ఎలా చెబుతారని ప్రశ్నించారు. ప్రభుత్వమే ఒప్పందం చేసుకున్నప్పుడు ప్రభుత్వమే చెల్లింపులు చేసినప్పుడు అవినీతి ఎలా అవుతుందని ప్రశ్నించారు. కేటీఆర్‌కు చెల్లింపులు చేయనప్పుడు ఆయనపై అవినీతి నిరోధక చట్టంలోని అవినీతి నిరోధక చట్టం-1988లోని సెక్షన్ 13(1)(ఎ), సెక్షన్ 13(2) శిక్షార్హమైనవి వర్తించవన్నారు. ఐపీసీలోని 120-బి, 409 సెక్షన్ల కింద కేసు నమోదు వెనుక కుట్ర ఉందన్నారు. ఇలాంటి తీవ్ర నేరాభియోగాలతో కేసు నమోదు చేస్తే 41 (ఎ) నోటీసు ఇచ్చి పిటిషనర్‌ను విచారణ చేయాల్సిన అవసరం లేకుండా కుట్రపూరితంగా చేశారన్నారు. రాజకీయ కుట్రతో పిటిషనర్‌ను జైల్లో పెట్టాలనే కుయుక్తి కూడా ఉందన్నారు. అభియోగాలకు ఆధారాలు లేవనీ, ఒప్పందం మేరకు జరిగినట్టుగా అన్నీ అధికారిక పత్రాల్లో ఉన్నాయనీ, ఈ నేపథ్యంలో కేసు నుంచి పిటిషనర్‌కు తక్షణమే రక్షణ కల్పించాలని కోరారు. రాజకీయ కుట్రతో కూడిన కేసని చెప్పారు. రాజకీయంగా తొక్కేయాలనే కుట్రతోనే తప్పుడు కేసు పెట్టారని చెప్పారు.

ఈ వాదనను అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు. ఫార్ములా ఈ రేస్‌కు సంబంధించి 2023లో ఒప్పందం చేసుకోవడానికి ముందే నగదు చెల్లింపులు జరిగాయని తెలిపారు. తొలి ఒప్పందం 2022 అక్టోబరు 15న జరగ్గా 2023 అక్టోబరు 27న రద్దయిందని తెలిపారు. ఆ తర్వాత 2023 అక్టోబరు 30న ఒప్పందం కుదిరిందన్నారు. ఈ ఒప్పందానికి ముందే అంటే అదే ఏడాది అక్టోబరు 3, 11న చెల్లింపులు జరిగాయన్నారు. రెండు విడతలుగా రూ.54.88 కోట్లు హెచ్ఎండీయే సాధారణ నిధుల నుంచి చెల్లించారనీ, దీనికి మంత్రిగా ఉన్న కేటీఆర్ ఆమోదం తెలిపారని అన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి ఐటీ కింద రూ.14 కోట్లు అదనపు భారం పడిందన్నారు. రూ.10 కోట్లకు మించి చెల్లింపులు జరపాలంటే ప్రభుత్వం నుంచి హెచ్ఎండీఏ అనుమతులు తీసుకోవాలన్న నిబంధనను కూడా ఉల్లంఘించారన్నారు. దర్యాప్తును అడ్డుకోరాదని కోరారు. పిటిషనర్ లేవనెత్తిన అన్ని అంశాలు ఏసీబీ దర్యాప్తులో తేలుతాయన్నారు. ఇప్పుడున్న నిందితులతోపాటు అవసరమైతే కొత్త వాళ్లను చేర్చేందుకు కూడా వీలుంటుందని చెప్పారు. నిందితులు ఎవరు ఉండాలో, ఎవరిని తొలగించాలో దర్యాప్తు తేల్చుతుందన్నారు. కేసు నమోదులో ఎలాంటి రాజకీయ, వ్యక్తిగత కక్ష సాధింపు చర్యల్లేవన్నారు. ప్రాథమిక విచారణ జరిగాకే ఎఫ్ఐఆర్ నమోదైందన్నారు అక్టోబరు 18న దీనిపై ప్రభుత్వానికి నివేదిక అందిందన్నారు. సమగ్ర పరిశీలనలో భాగంగానే ఎఫ్ఐఆర్ నమోదు కొంత ఆలస్యమైందన్నారు. ఎఫ్ఐఆర్ అయిన వెంటనే కేసు కొట్టేయాలని కోరడం సరికాదన్నారు. పిటిషనర్ ముందస్తు బెయిలు పిటిషన్ దాఖలు చేసుకోవచ్చన్నారు.

పిటిషనర్‌పై సెక్షన్ 13(1)(ఎ) కింద కేసు పెట్టడానికి కారణాలేవని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. చెల్లింపులకు సంబంధించిన నిబంధనలు ఒప్పందంలో ఎక్కడ ఉన్నాయని అడిగింది. ఫార్ములా ఈ రేసింగ్ ఒప్పందంలో అక్రమాలు జరిగితే అందుకు ఆధారాలు ఏవని కూడా ప్రశ్నించింది. ఇలాంటి సందేహాలు ఉన్నందున పిటిషనర్‌ను అరెస్టు చేయరాదని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తున్నట్టు స్పష్టం చేసింది. ప్రతివాదులకు నోటీసులిచ్చింది. విచారణను ఈ నెల 30కి వాయిదా వేసింది.


యాజమాన్య హక్కుల కోసమే భూ భారతి

(మొదటిపేజీ తరువాయి)

ఇందిరాగాంధీ పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టారనీ, నిజమైన భూ యజమానుల హక్కులు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉందన్నారు. మాజీ సీఎం కే చంద్రశేఖరరావు (కేసీఆర్) తన మెదడును రంగరించి ధరణి పేరుతో అద్భుత చట్టాన్ని తీసుకొస్తున్నామని చెప్పారని ఎద్దేవా చేశారు. 2010లోనే ఒడిస్సా ప్రభుత్వం 'ఈ-ధరణి' పేరుతో ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ కంపెనీకి అప్పగించిందనీ, అనుభవం, నైపుణ్యం లేని సంస్థకు 'ఈ-ధరణి' పోర్టల్‌ను ఇవ్వడాన్ని 2014లో కాగ్ తప్పుపట్టిందని వివరించారు. అలాంటి లోపభూయిష్టమైన ధరణిని కేసీఆర్ తెలంగాణ ప్రజలపై ఎందుకు బలవంతంగా రుద్దారో చెప్పాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు.

ఇదీ ధరణి భాగోతం

2018లో ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ సంస్థతో పాటు గాదె శ్రీధర్‌కు చెందిన ఈ సెంట్రిక్, విస్సెన్ ఇన్ఫోటెక్ సంస్థలు సంయుక్తంగా కాంట్రాక్టు సాధించు కున్నాయనీ, క్రిమినల్ నేపథ్యం ఉన్న కంపెనీలను టెండర్లలో నిషేధించే విధానం ఉన్నా, అప్పటి సీఎం కేసీఆర్ ఆ పని చేయలేదన్నారు. భూ రిజిస్ట్రేషన్లకు సంబంధించి అన్ని రకాల బాధ్యతలు ఆ కంపెనీకి అప్పగించారనీ, ఆ తర్వాత ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ సబ్సిడరీ కంపెనీ అయిన 'టెరాసిస్' ధరణి కాంట్రాక్టును దక్కించుకుం దన్నారు. ఈ కంపెనీలో 99 శాతం షేర్లను ఫిలిప్పిన్స్ దేశానికి చెందిన ఫాల్కన్ ఎస్‌జీ అనే సంస్థ రెండు దఫాలుగా 2021లో కొనుగోలు చేసిందనీ,



మిగిలిన ఒక్క శాతం వాటా మాజీ మంత్రి కేటీఆర్ మిత్రుడు గాదె శ్రీధర్‌రాజు కొనుగోలు చేశారని ఆరోపించారు. ఆ ఒక్క శాతం షేరుతో శ్రీధర్ రాజు టెరాసిస్‌కు సీఈవోగా అవతారం ఎత్తారని వివరించారు. ఆ తర్వాత ఫాల్కన్ ఎస్‌జీ (ఫిలిప్పిన్స్) సంస్థలోని వంద శాతం షేర్లను సింగపూర్‌కు చెందిన ఫాల్కన్ ఇన్వెస్ట్‌మెంట్స్ (సింగపూర్) అనే సంస్థ కొనుగోలు చేసింది. దీనిలో వందశాతం వాటాలను స్పారో ఇన్వెస్ట్‌మెంట్స్, జీడబ్ల్యూ స్కై, హిల్ బ్రూక్స్ ఇన్వెస్ట్‌మెంట్స్, పారడిగ్మ్ ఇన్నోవేషన్స్, క్వాంటెలా ఐఎన్‌సీ, ఫాల్కన్ ఇన్వెస్ట్‌మెంట్స్ (సింగపూర్) అనే కంపెనీలు కొను గోలు చేశాయని తెలిపారు. ఆ తర్వాత స్పారో ఇన్వెస్ట్‌మెంట్స్ అనే సంస్థలో 100 శాతం వాటాలు గేట్‌వే ఫండ్-2 అనే కంపెనీ చేతుల్లోకి వెళ్లాయని చెప్పారు. ఆ కంపెనీ మూలాలు పన్ను ఎగవేతలు, ఆర్థిక నేరాలకు కేంద్రమైన సైమన్స్ ఐలాండ్ అనే దీవిలో ఉన్నాయనీ, హిల్ బ్రూక్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ సంస్థ మూలాలు కూడా పన్ను ఎగవేత, ఆర్థిక నేరాలకు నిలయమైన బ్రిటీష్ వర్జిన్ ఐలాండ్స్‌లో ఉన్నాయని తెలిపారు. ధరణి పోర్టల్ నిర్వహిస్తున్న వారిలో ఎవరూ ఈ దేశానికి చెందిన వ్యక్తులు కాదనీ, అలాంటి వ్యక్తుల చేతుల్లోకి తెలంగాణ రైతుల భూముల వివరాలు పెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్, భూ యజమానికి మధ్య ఉండాల్సిన డేటాను డిజిటల్ పోర్టల్ నెపంతో ఇతర దేశాల్లో ఆర్థిక నేరాల్లో ఇరుక్కుపోయిన సంస్థలకు అప్పగించి, రైతుల సంపూర్ణ డేటాను వాళ్ల చేతుల్లో పెట్టారని వివరించారు. ఇలాంటి దుర్మార్గ చర్యలకు పాల్పడిన వారిపై ఎలాంటి విచారణ చేపట్టాలో ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో అత్యంత ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉందనీ, ఇతర రాష్ట్రాలకు మన సాంకేతికతను అందిస్తున్నామనీ, దాన్ని కాదని కేసీఆర్ ప్రభుత్వం విదేశీ కంపెనీలకు ఎందుకు అప్పగించిందని ప్రశ్నించారు.ధరణి ద్వారా ఎన్నో ఎకరాల భూదాన్ భూములు, ప్రయివేటు భూముల యజమానుల పేర్లు మారిపోయాయనీ, అగ్రిమెంట్‌లోని 9.20 క్లాజ్ ప్రకారం యజమాని పేరు మార్చడానికి ప్రభుత్వ అనుమతి తీసుకోవాలనీ, 9.20.4 క్లాజ్‌లో పేర్కొన్నట్లు ప్రభుత్వ ఆఫీసులో ఉండి పనులు చేయాలని చెప్పారు. అందుకు భిన్నంగా విజయవాడ, బెంగుళూరు, ఈశాన్య రాష్ట్రాల నుంచి ధరణిని నిర్వహించారని తెలిపారు. రాష్ట్రంలో, దేశంలో లేని కంపెనీలకు, విదేశీయులకు ధరణిని అప్పగించి ఆర్థిక నేరాలకు పాల్పడ్డారనీ, అలాంటి వారికి ఎలాంటి కఠిన శిక్షలు వేయాలో ఆలోచించాలని చెప్పారు.

అర్ధరాత్రుళ్లు రిజిస్ట్రేషన్లు

ధరణిలో పగలు జరగాల్సిన రిజిస్ట్రేషన్లు అర్ధరాత్రుళ్లు జరిగాయనీ, ఈ పద్ధతి ఏ రాష్ట్రంలోనైనా ఉందా అని ప్రశ్నించారు. ఈ బండారం అంతా బయటపడుతుందనే భూ భారతిపై చర్చ జరక్కుండా అసెంబ్లీలో నానా రభస చేసే ప్రయత్నం చేశారని విమర్శించారు.

కేంద్రమంత్రి ఫిర్యాదుకే దిక్కులేదు

అప్పుడూ, ఇప్పుడూ కేంద్ర మంత్రిగా ఉన్న జీ కిషన్‌రెడ్డి తన స్వగ్రామం తిమ్మాపూర్ భూదాన్ భూములను ప్రయివేట్ వ్యక్తుల పేరుకు మార్చారని రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని ఆక్షేపించారు. స్వయంగా కేంద్రమంత్రికే ఈ పరిస్థితి తలెత్తితే సామాన్యుల పరిస్థితులు ఏంటన్నారు. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విచారణ జరిపించి కేసులు నమోదు చేశామన్నారు. రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాల్లో వేల ఎకరాల భూములను ఇలాగే బదిలీ చేశారనీ, ఎక్కడి నుంచైనా, ఏ పేరుకైనా మార్చేలా స్వైరవిహారంచేసే అధికారాన్ని ఆ కంపెనీలకు అప్పగించారని విమర్శించారు. ధరణి అద్భుతమైతే శాసనసభలో ప్రతిపక్షనేత కేసీఆర్ తమను ఎందుకు నిలదీయట్లేదని ప్రశ్నించారు. 80వేల పుస్తకాల జ్ఞానంతో సృష్టించిన ధరణి గురించి సంపూర్ణంగా ఎందుకు వివరించట్లేదని అడిగారు.

ఇదేం పద్ధతి?

డ్రగ్స్ సేవించిన మనిషి ఇంట్లో పట్టుబడితే గృహప్రవేశానికి పార్టీ చేసుకోవద్దా అని దబాయిస్తున్నారనీ, ఇవెక్కడి సాంప్రదాయాలని అడిగారు. ఔటర్ రింగ్ రోడ్ అమ్ముకున్నారనీ, హెచ్ఎండీఏ ఖజానాలో ఉండాల్సిన సొమ్మును పౌండ్ల రూపంలో విదేశాలకు దారి మళ్లించారనీ, రిజర్వుబ్యాంకు నిబంధనలు కూడా పాటించలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సభ్యులు ఇష్టారీతిగా వ్యవహరిస్తే, ఇకపై సభాపతి ఉపేక్షించవద్దనీ, కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని చెప్పారు.

హరీశ్‌కు కొరడా దెబ్బలు

మాజీ మంత్రి హరీశ్‌రావు పరిస్థితి తమకు అర్థమైందనీ, అసెంబ్లీలో చొక్కాలు చించుకోకపోతే, ఆయనకు ఇంటి దగ్గర కొరడా దెబ్బలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. 'ప్రజల కోసం కొన్ని కొరడా దెబ్బలు తినాలే తప్ప, మామకు అంత విశ్వాసం చూపాల్సిన అవసరం లేదని ఎద్దేవా చేశారు.

భూభారతికి సభ ఆమోదం

సీఎం ప్రసంగం తర్వాత రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూ భారతి బిల్లును ఆమోదించాలని శాసనసభకు, స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. అనంతరం సభ అంగీకారంతో స్పీకర్ ఆ బిల్లును ఆమోదిస్తున్నట్టు ప్రకటించారు. అనంతరం కాంగ్రెస్, సీపీఐ, ఎంఐఎం సభ్యులు మంత్రిని అభినందించారు.



బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్, మహ్మద్ షబ్బీర్ అలీ. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు మంత్రులు సీతక్క, దామోదర రాజనర్సింహా, పొన్నం ప్రభాకర్ తదితరులను పరిచయం చేశారు.

అంశమేదైనా హింసోన్మాదమే

(మొదటిపేజీ తరువాయి)

ఎంపీలకు గాయాలు కావటంతో వారికి ఐసీయూలో చికిత్స అందుతున్నదని బీజేపీ వివరించింది. వారు చికిత్స పొందుతున్నటువంటి ఫొటోలను ఆ పార్టీ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసింది. అయితే, ఆ పార్టీ ఎంపీ ప్రతాప్ సారంగికి తగిలిన గాయానికి తొలుత చిన్న కట్టు ఉన్నదనీ, ఆ తర్వాత అది ఒక తలపాగాలా మారిందని సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

హింసే మార్గం

గత పదేండ్లలో దేశంలో నిరసనలపై బీజేపీ ప్రభుత్వం అనుసరించిన విధానం చూస్తే హింసాత్మకంగానే ఉన్నది. 2017 డిసెంబర్‌లో భీమా కోరేగావ్‌లో జరిగిన కార్యక్రమంలో హాజరైనవారిపై హింస చెలరేగింది. ఈ హింసకు ప్రభుత్వమే కారణమంటూ ఆరోపణలు చేసినవారు జైలు పాలు కావటం గమనార్హం. 2018 ఏప్రిల్‌లో దేశంలోని దళితులు భారత్ బంద్‌కు పిలుపునిచ్చారు. ఆ సమయంలో నిరసనకారులపై హింసాత్మక ఘటనలు జరిగాయి. తిరిగి.. నిరసనకారుల పైనే కేసులు నమోదు కావటం గమనార్హం.

వివాదాస్పద పౌరసత్వ సరవణ చట్టం(సీఏఏ)కు వ్యతిరేకంగా 2019లో దేశవ్యాప్తంగా ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. అది కాస్తా, ఆందోళనలకు దారి తీసింది. యూపీ, ఢిల్లీలో నిరసనలు తీవ్రమయ్యాయి. షాహీన్‌బాగ్ అయితే, సీఏఏ వ్యతిరేక నిరసనలకు కేంద్ర బిందువైంది. అయితే, ఆ సమయంలో కేంద్ర బలగాలతో మోడీ సర్కారు వారిని అణచివేసింది. ఈశాన్య ఢిల్లీలో చోటు చేసుకున్న హింసాత్మక అల్లర్లు ఈ పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నాయని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు.

మోడీ సర్కారు తీసుకొచ్చిన మూడు సాగు చట్టాల పైనా రైతులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పంజాబ్, హర్యానా రైతులు, రైతు సంఘాలు కేంద్రానికి వ్యతిరేకంగా ముందుకు కదిలాయి. ఉద్యమాన్ని నిర్వహించాయి. ఆ సమయంలో టిక్రీ, సింఘూ సరిహద్దులో ధర్నాకు కూర్చున్న రైతులపై కేంద్ర బలగాలు అనేక సార్లు దాడులు నిర్వహించాయి. చివరకు, కేంద్రం ఈ విషయంలో దిగొచ్చిన విషయం విదితమే.

జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ(జేఎన్‌యూ), ఢిల్లీ యూనివర్సిటీ, హైదరాబాద్ యూనివర్సిటీ, జామియా మిలియా ఇస్లామియా, అలీఘర్ ముస్లిం యూనివర్సిటీలలో పలు అంశాలపై కేంద్రాన్ని విమర్శిస్తూ అనేకసార్లు విద్యార్థులు నిరసనలు చేపట్టారు. ఇలాంటి సమయాల్లోనూ క్యాంపస్‌లోకి వెళ్లి మరీ కేంద్ర బలగాలు సోదాలు నిర్వహించటం, దాడులు చేయటం, విద్యార్థులను అదుపులోకి తీసుకోవటం, వారిపై కేసులు నమోదు చేసి జైలుపాలు చేసిన సందర్భాలూ అనేకమని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. ముఖ్యంగా, కఠినమైన దేశద్రోహ, ఉపా చట్టాల కింద కేసులు నమోదై ఉమర్ ఖాలీద్, షార్జీల్ ఇమామ్ వంటి విద్యార్థి నేతలు జైలుపాలైన విషయాలను వారు ఉదహరిస్తున్నారు.

సీఎం రేవంత్ రెడ్డిది తప్పుడు ప్రచారం

- ఫార్ములా ఈ రేస్‌తో లాభాలొస్తే కేసులు పెడతారా?
- అవినీతే జరగని చోట ఏసీబీకి పనేంటి?
- హైకోర్టు ఉత్తర్వుల పట్ల మాజీ మంత్రి హరీశ్‌రావు హర్షం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫార్ములా ఈ రేస్ ఒప్పందంపై సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఫార్ములా ఈ రేస్‌తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జీఎస్టీ రూపంలో లాభాలొచ్చాయని చెప్పారు. ప్రభుత్వాలకు లాభాలు తెచ్చినందుకు కేసులు పెడతారా? అని ప్రశ్నించారు. అసలు అవినీతే జరగలేదని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారనీ, ప్రొసీజర్ ల్యాప్స్ జరిగి ఉండొచ్చన్నారని తెలిపారు. అవినీతి జరగని దాంట్లో ఏసీబీతో ఎలా విచారణ జరుపుతారని ప్రశ్నించారు.

హైకోర్టు అరెస్టు చేయొద్దని ఇచ్చిన ఉత్తర్వులతో కేటీఆర్ నైతిక విజయం సాధించారని తెలిపారు. తాము కేసు పెట్టవద్దనీ కోరలేదనీ, అసెంబ్లీలో చర్చించాలని కోరినట్టు స్పష్టం చేశారు. చర్చకు ఎందుకు ఒప్పుకోలేదు? ప్రజలకు వాస్తవాలు తెలియొద్దా? అని నిలదీశారు. ఫార్ములా ఈ రేస్‌లో రూ.600 కోట్ల అవినీతి అంటూ సీఎం అసత్యాన్ని చెప్పే ప్రయత్నం చేశారని దుయ్యబట్టారు. మిగిలిన 50 శాతం చెల్లించకపోవడం వల్లే రద్దు చేసుకుంటున్నామని సదరు సంస్థ చెప్పిందని గుర్తుచేశారు. 45 లక్షల పౌండ్స్ అంటే సుమారు రూ. 47 కోట్లు అని, రేవంత్‌రెడ్డి రూ.600 కోట్ల నష్టమంటూ శుద్ధ తప్పులు చెప్పారని తెలిపారు. వాస్తవానికి రాష్ట్రానికి ఈ రేస్‌తో రూ. 700 కోట్ల లాభం వచ్చిందని స్పష్టం చేశారు. ఫార్ములా ఈ రేస్‌తో హైదరాబాద్‌కు రూ. 600-700 కోట్ల మేలు జరిగిందని ప్రఖ్యాత సంస్థ నీల్సన్ 2022లో తెలిపిందని గుర్తుచేశారు.

సీఎం రేవంత్ రెడ్డి తుగ్లక్ పనుల వల్ల రూ.700 కోట్ల నష్టం జరిగిందని విమర్శించారు. రాష్ట్ర ఖజానా నుంచి, నేషనల్ బ్యాంకు నుంచి ఆ సంస్థకు డబ్బులు పంపించారనీ, ఇందులో అవినీతి ఏముంటుందని ప్రశ్నించారు. వస్తు, ధన రూపేనా అవినీతి జరిగితే ఏసీబీకి పనుంటుందనీ, అలాంటిదేమి లేకుండా ఏసీబీ ఏం చేస్తుందని సందేహం వ్యక్తం చేశారు. రూ.42 కోట్లతో తమిళనాడులో ఫార్ములా 4, ఉత్తర్ ప్రదేశ్ రూ.1700 కోట్లతో ఫార్ములా వన్, రూ.103 కోట్లతో చంద్రబాబు 2003లో ఆఫ్రో ఏషియన్ గేమ్స్ నిర్వహించారని తెలిపారు. కాంగ్రెస్ ఢిల్లీలో కామన్ వెల్త్ గేమ్స్ రూ.70 కోట్లతో నిర్వహించడం ఒక స్కాం అని విమర్శించారు. బీఆర్ఎస్ పదేండ్లలో ఏడు లక్షల కోట్ల అప్పు చేసిందనే తప్పుడు ప్రచారంపై శాసనసభలోనే రూ.4.17 కోట్ల అప్పేనని నోరు మూయించినట్టు తెలిపారు. ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్కాంలను ఆధారాలతో సహ బయటపెడుతున్నందుకే కేటీఆర్‌పై కేసులు పెట్టారని ఆరోపించారు. ఆర్ ఆర్ బ్రదర్స్, ఫోర్త్ సిటీ, మూసీ బ్యూటిఫికేషన్ పేరుతో లూటిఫికేషన్‌ను కేటీఆర్ బయటపెట్టారని చెప్పారు.

రేస్‌తో లాభాలు ఇలా....

రూ.30 కోట్ల ఖర్చుతో నిర్వహించిన రేస్‌తో రాష్ట్ర జీడీపీకి రూ.700 కోట్లు సమకూరాయని ప్రముఖ సర్వే సంస్థ నీల్సన్ తెలిపిందన్నారు. రేసులకు 28 శాతం జీఎస్టీ ఉంటే రూ.700 కోట్లకు సుమారు 20 శాతం జమ అయితే అందులో 10 శాతం నేరుగా రాష్ట్ర ఖజానాకు, మరో 10 శాతం కేంద్ర ఖజానాకు వెళుతుందని చెప్పారు. అంటే రూ. 70 కోట్ల జీఎస్టీ రాష్ట్ర ఖజానాకు, మరో రూ. 70 కోట్లు కేంద్ర ఖజానాకు వెళ్లిందని వివరించారు. కేంద్రానికి వెళ్లిన 70 కోట్లలో రాష్ట్ర వాటా కింద 2.102 శాతం డెవల్యూషన్ కింద సుమారు కోటిన్నర రూపాయలు మళ్లీ రాష్ట్ర ఖజానాకే వస్తాయన్నారు. రూ. 30 కోట్లు ఖర్చు చేసి రూ. 71.50 కోట్లు రాష్ట్ర ఖజానాకు సమకూర్చడం తప్పా? అని ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ రాకముందే నిర్ణయించిన దానికి కోడ్ ఉల్లంఘన ఉండదని స్పష్టం చేశారు.

ఇంటర్ నేషనల్ రేసు మూడేండ్లు జరగాల్సి ఉంటే, దాన్ని మధ్యంతరంగా రద్దు చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్థాంతరంగా రద్దు చేయడం వల్ల నష్టం జరిగిందని లండన్‌లో ప్రభుత్వం మీద కేసు వేసిందనీ, ఆ కేసు వారు గెలిస్తే రాష్ట్ర ప్రతిష్ట మరింత తగ్గుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్యారంటీల గారడీలను మరిపించేందుకే తమ నాయకులపై అక్రమకేసులు, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. తమ వైఫల్యాలకు ఇతరులను అప్రతిష్టపాలు చేసే వారు ఎప్పటికీ తమ వైఫల్యాల నుంచి బయటపడలేరని హితవు పలికారు. కాంగ్రెస్ బీజేపీ కుమ్మక్కయ్యారు. చోటే బాయ్ బడా బాయ్ బంధం బయట పడింది. ఈడీ రేస్ కేసు వివరాలు అడుగుతున్నదని వచ్చిన వార్తలను ప్రస్తావించారు. సివిల్ సప్లైలో కుంభకోణం జరిగింది, రేవంత్ రెడ్డిపై విచారణ జరపాలని తాము అడిగితే స్పందించలేదని గుర్తుచేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీద రైడ్ చేసి ఏమైందో చెప్పలేదని తప్పుపట్టారు. ఇప్పటికైనా పిచ్చి ప్రయత్నాలు మానుకుని రాష్ట్రం కోసం పని చేయాలని ఆయన కోరారు.

ఉపేక్షించకండి



బీఆర్ఎస్ సభ్యుల తీరుపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

శాసనసభలో బీఆర్ఎస్ సభ్యుల తీరును సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తప్పుపట్టారు. ఆపార్టీ సభ్యులు విచ్చలవిడిగా సభలో వ్యవహరిస్తున్నా, స్పీకర్ ప్రసాద్‌కుమార్ పూర్తి సహనంతో వ్యవహరించారనీ, అయితే దాన్ని ఆ సభ్యులు దుర్వినియోగం చేశారని చెప్పారు. ఇలాంటి ఘటనలను ఇకపై ఉపేక్షించవద్దనీ, సభాపతిగా క్రమశిక్షణా చర్యలు తీసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. శుక్రవారం అసెంబ్లీలో భూ భారతి బిల్లుపై చర్చ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. భూ భారతి బిల్లును తాము స్వాగతిస్తున్నామంటూ కొన్ని సవరణలు సూచించారు. ఆర్ఓఆర్ చట్టంపై తనకు పెద్దగా అవగాహన లేనందున ఈ చట్టంలో నిష్ణాతులైన మల్లారెడ్డి వద్ద కూర్చుని అనేక విషయాలు అర్థం చేసుకుని, నోట్స్ రాసుకున్నానని చెప్పారు. ధరణి పేరుతో మాజీ సీఎం కేసీఆర్ తన ప్రాణాల్ని సోమేష్‌కుమార్ చేతుల్లో పెడితే, ఆయన దాన్ని పిసికేశారని విమర్శించారు. ధరణి లోపభూయిష్టమైన చట్టమనీ, భూభారతి బిల్లులో అనేక అంశాలు సంపూర్ణంగా ఉన్నాయని అభినందించారు. కాస్తుదారుల కాలమ్‌ను అబ్జెక్టివ్స్‌లో చూపారనీ, దానికి మరింత చట్టబద్ధత కల్పించాలని సూచించారు. వారసత్వ భూముల రిజిస్ట్రేషన్లు తీసేయాలనీ, కౌలు రైతులకు రుణ గుర్తింపు కార్డులు ఇవ్వాలనీ, అసైన్డ్ భూముల్లో ఐదెకరాలలోపు ఉండే చిన్నరైతులకు పట్టాలు ఇవ్వాలనీ, వీఆర్ఓ, వీఆర్ఏ వ్యవస్థల్ని పునరుద్ధరించాలని సూచించారు. 1940లో రాష్ట్రంలో భూ సర్వే జరిగిందన్నారు. తాజాగా ప్రభుత్వం డ్రోన్లద్వారా సర్వే చేయాలని నిర్ణయించిందనీ, దానితోపాటు మాన్యువల్‌గా కూడా సర్వే చేపట్టాలని సూచించారు. భూభారతి చట్టంలో 2011 కౌలు రైతుల చట్టాన్ని పొందుపర్చాలని కోరారు. రెవెన్యూ శాఖలో ఎన్నికల సమయంలో జరిగిన బదిలీలను సమీక్షించాలని చెప్పారు. నిరుపేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు.

మోడల్ స్కూల్ ప్రవేశాలకు 23న నోటిఫికేషన్

- ఏప్రిల్ 13న రాతపరీక్ష
- వచ్చేనెల 6నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ
- షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో 2025-26 విద్యాసంవత్సరంలో ఆరో తరగతి ప్రవేశాలతోపాటు ఏడు నుంచి పదో తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ఈనెల 23న నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మోడల్ స్కూళ్ల అదనపు సంచాలకులు ఎస్ శ్రీనివాసాచారి శుక్రవారం ప్రవేశాల షెడ్యూల్‌ను విడుదల చేశారు. రాష్ట్రంలోని 194 మోడల్ స్కూళ్లలో ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుందని తెలిపారు. వచ్చేనెల ఆరు నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేది ఫిబ్రవరి 28 వరకు ఉందని వివరించారు. ఏప్రిల్ మూడో తేదీ నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశముంటుందని తెలిపారు. అదేనెల 13వ తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆరో తరగతి, మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఏడు నుంచి పదో తరగతి వరకు దరఖాస్తు చేసిన విద్యార్థులకు రాతపరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. స్థానిక మండలాల్లోనే పరీక్షా కేంద్రాలుంటాయని వివరించారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, వికలాంగులు రూ.125, ఓసీలు రూ.200 దరఖాస్తు ఫీజు చెల్లించాలనికోరారు.వచ్చేనెల ఆరు నుంచి http://telanganams.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించి సమాచారాన్ని తెలుసుకోవా లనీ, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలని సూచించారు.

సీబీఐ విచారణ అడిగితే...ఫోరెన్సిక్ ఆడిట్ వేస్తారా?

- ఇది దేశంలోనే అతిపెద్ద భూ కుంభకోణం
- ధరణి ముసుగులో రూ.2.5 లక్షల కోట్ల విలువైన భూములు మాయం :బీజేపీ పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



ధరణి దేశంలోనే అతిపెద్ద కుంభకోణమనీ, రూ.2.50 లక్షల కోట్ల విలువైన భూములు మాయమయ్యాయని బీజేపీ పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు.

ధరణిపై సీబీఐ విచారణ జరిపించాలని కోరితే, రాష్ట్ర ప్రభుత్వం ఫోరెన్సిక్ ఆడిట్‌కు ఆదేశించిందని ఆవేదన వ్యక్తం చేశారు. భూభారతి చట్టంపై ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ ధరణి కుంభకోణంలో బీఆర్ఎస్ నేతల పాత్రను బట్టబయలు చేయాలని డిమాండ్ చేశారు. ల్యాండ్ టైటిల్ యాక్టు తేకుండా మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి ఎందుకు తెచ్చిందని ప్రశ్నించారు. పార్ట్‌బి కింద 18,45,000 ఎకరాల భూములు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్ జిల్లాల్లో ధరణి పేరుతో భూముల ఆక్రమణలు ఎక్కువగా జరిగాయని తెలిపారు. 'నీకింత వాటా..మాకింత వాటా' అన్నట్టు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళుతోందా? అని ప్రశ్నించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పేరు మార్చి చేస్తున్న మతలబేంటని నిలదీశారు. సెటిల్‌మెంట్ల కోసం సర్కారు కాంప్రమైజ్ అయినట్టు కనిపిస్తోందని విమర్శించారు.

ఒక కుటుంబం కోసం శాసనసభలో పోరాటం చేస్తారా?

బీఆర్ఎస్ తీరుపై ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ తీవ్ర అసహనం



ప్రజాప్రతినిధులుగా శాసనసభకు వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు... ఒక కుటుంబం కోసం పోరాటం చేస్తున్నారని ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇది బాధాకరమైన రోజని అన్నారు. వెంటనే వారిని సస్పెండ్ చేయాలని స్పీకర్‌ను కోరారు. కాగితాలు చించివేయడం ద్వారా సమాజానికి ఏం సందేశమిస్తున్నారని నిలదీశారు. ధరణి ద్వారా ఫామ్‌హౌస్, చట్ట ఉల్లంఘనలు, ప్రభుత్వ భూములు, ఎస్సీ, ఎస్టీ భూములు, ఫారెస్టు భూముల్లో వేటినీ వదల్లేదన్నారు. వందేండ్ల క్రితం భూ సర్వే చేశారనీ, భూభారతి ద్వారా అన్ని భూములకు కొత్త సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. పదేండ్ల పాటు ఏడు తరాలకు సరిపడా సంపదను బీఆర్ఎస్ నేతలు పోగేసుకున్నారని ఆరోపించారు. వారు ఒక కుటుంబం కోసం పోరాటం చేస్తున్నా.. తాను మాత్రం ప్రజల సమస్యలపై ప్రసంగిస్తానంటూ చెప్పారు. బీఆర్ఎస్ ప్రజల కంటే వాళ్ళ కుటుంబమే ముఖ్య మన్నారు. అసెంబ్లీకి వచ్చేది ప్రజల కోసం...కుటుంబం కోసం కాదన్నారు. సభలో జరిగింది బీఆర్ఎస్ సంస్కృతికి నిదర్శనమని విమర్శించారు. ధరణి పోర్టల్‌ను ఒక కుటుంబం కోసం.. ఒక పార్టీ కోసమే తెచ్చారని విమర్శించారు. భూముల ఆడిటింగ్ జరగాలని పదేండ్లుగా డిమాండ్ చేశామని గుర్తుచేశారు. తన డిమాండ్‌ను బీఆర్ఎస్ ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా భూముల ఆడిటింగ్ చేయాలని కోరారు. కాగా, అక్బరుద్దీన్ మాట్లాడుతున్న సమయంలో బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేస్తూ.. సభలో నుంచి వాకౌట్ చేశారు.



దక్కన్ ఆస్పత్రిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ- హైదరాబాద్

సోమాజిగూడ దక్కన్ ఆస్పత్రిలో శుక్రవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్ రెడ్డి, విలియమ్స్ సీఈఓ డాక్టర్ అనుదీప్ , ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

2047 నాటికి యూనివర్సిటీ ప్రపంచ స్థాయికి ఎదగాలి

- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- ఘనంగా ప్రారంభమైన వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలు
- హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నిటి ఆయోగ్ సభ్యులు రమేష్ చంద్

నవతెలంగాణ-రాజేంద్రనగర్



2047 నాటికి వ్యవసాయ రంగంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రపంచ స్థాయికి ఎదగాలని విశ్వవిద్యాలయం కులపతి, రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆకాంక్షించారు. భాగస్వాములందరితో సమన్వయం చేసుకుంటూ వ్యవసాయ విద్య, పరిశోధన, విస్తరణలో పురోగతి సాధించాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి గవర్నర్ హాజరై.. విశ్వవిద్యాలయం క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన కిసాన్ మేళా, వ్యవసాయ ప్రదర్శనల్ని ప్రారంభించారు. వివిధ స్టాళ్లను పరిశీలించారు. తర్వాత ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. 60 ఏండ్లుగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ రంగ అభివృద్ధికి అసమాన సేవల్ని అందించిందన్నారు. సోనామసూరి, తెలంగాణ సోనా వంటి వంగడాలు రూపొందించిందని తెలిపారు. భవిష్యత్ ప్రణాళికల అమలులో విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సహకారం తీసుకోవాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, రెన్యూవబుల్ ఎనర్జీ వంటి అధునాతన పరిజ్ఞానాన్ని వ్యవసాయ రంగంలోకి విస్తృతంగా తీసుకురావాలన్నారు. భారతీయ స్టేట్ బ్యాంక్ సహాయంతో విశ్వవిద్యాలయం త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్‌ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. వ్యవసాయ విద్యని అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఫీజులు తగ్గించడం స్వాగతించదగినదని తెలిపారు. 'జై జవాన్-జై కిసాన్' అనే నినాదం ఇచ్చిన మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ప్రారంభించిన ఈ విశ్వవిద్యాలయం వాతావరణ మార్పులు వంటి కొత్త సవాళ్లని ఎదుర్కొని మంచి భవిష్యత్తు దిశగా అడుగులు వేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎంతో చరిత్ర కలిగిన విశ్వవిద్యాలయం భవిష్యత్తులో దేశానికి దిక్సూచిగా మారాలన్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా డిమాండ్ ఉన్న పంటలు, మన నేల స్వభావానికి తగ్గట్టుగా అనువైన పంటలు, అందుకు అవసరమైన సాంకేతిక సలహాలు, సూచనలను రైతులకు అందించాలని సూచించారు. రాష్ట్రంలో సంక్రాంతి తర్వాత రైతు భరోసాను అమలు చేస్తామన్నారు. హార్టికల్చర్, పంటలు, కూరగాయలు పామాయిల్ సాగు పెరగాలన్నారు. బిందు, తుంపర సేద్యం, వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు, శీతల గిడ్డంగుల నిర్మాణానికి చేయుతనిస్తామని తెలిపారు. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని ఉపయోగించుకుని పరిశోధన, విస్తరణ విద్యలో ముందుకెళ్లి, మొదటి 10 ర్యాంకుల్లో నిలవాలని ఆకాంక్షించారు. నిటి ఆయోగ్ సభ్యులు రమేష్ చంద్ మాట్లాడుతూ.. ప్రస్తుత ఉపకులపతి అల్దాస్ జానయ్య నాయకత్వంలో విశ్వవిద్యాలయం అభివృద్ధి పథంలో సాగుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నిధుల లభ్యత తగ్గడంతో పరిశోధనలు వెనుకబడుతున్నాయని, ఆ విషయంపై దృష్టి సారించాలని తెలిపారు. రైతు సంక్షేమ కమిషన్ చైర్మెన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో రైతులకి దక్కిన గౌరవం నేడు దక్కడం లేదన్నారు. విత్తనాలు 90 శాతం ప్రయివేట్ కంపెనీల చేతుల్లోకి వెళ్లడం బాధాకరమని తెలిపారు. సీఎంకి రైతులు, వ్యవసాయ సంక్షేమం ప్రథమ ప్రాధాన్యతలని, అందుకు అనుగుణంగా ఈ విశ్వవిద్యాలయం పనిచేయాలని అన్నారు. శాస్త్రవేత్తలు గ్రామాల్ని దత్తత తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో సహకార వ్యవసాయ విధానం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, కమిషనర్ బి. గోపి, విత్తనాభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ అన్వేష్ రెడ్డి, ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మెన్ బాల్‌రాజు, కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డి.రాజిరెడ్డి, రంగారెడ్డి కలెక్టర్ నారాయణ ఒడ్డి, పద్మశ్రీ గ్రహీతలు చింతల వెంకటరెడ్డి, వెంకటేశ్వర రావు, విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతులు రఘువర్ధన్‌రెడ్డి, రాఘవరెడ్డి, పద్మరాజు, వెటర్నరీ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రభాకర్‌రావు, పూర్వ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశ్రమల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలకు ఫెడరేషన్ ఖండన

నవతెలంగాణ-హైదరాబాద్

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన అవమానకర వ్యాఖ్యలను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఖండించింది. పార్లమెంటులో అమిత్‌షా ఇష్టారాజ్యంగా మాట్లాడారని తప్పుబట్టింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. అంబేద్కర్ రాజ్యాంగం వల్లే అమిత్‌షా హోంమంత్రి అయ్యారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు, పేదలకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే రక్షణగా ఉందని అభిప్రాయపడ్డారు. రాజకీయాల కోసం ఏదిపడితే అది రాజ్యాంగసభలో మాట్లాడటం అమిత్‌షా అహంకారానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. అంబేద్కర్ రాజ్యాంగ రచన సంఘానికి అధ్యక్షుడే కాకుండా జర్నలిస్టు కూడా అని గుర్తు చేశారు. దేశంలో కులం, మతం, ప్రాంతం ఆధారంగా సమాజ మనుగడ ఉండకూడదని అంబేద్కర్ భావించారనీ, ఆమేరకు రాజ్యాంగంలో రక్షణలు ఏర్పాటు చేశారని వివరించారు. పలుపత్రికలను స్థాపించిన అంబేద్కర్ తన జీవితాన్ని దేశంలోని పేదల జీవితాల ఉద్ధరణకు అంకితం చేశారని అభిప్రాయపడ్డారు. దేశ రాజధానిలోని పార్లమెంటు ప్రజలకు జవాబుదారిగా ఉండాలని సూచించారు.

హత్య కేసులో నిందితునికి మరణశిక్ష

- మరో వ్యక్తికి 50 ఏండ్ల యావజ్జీవ కారాగార శిక్ష : నారాయణగూడ సీఐ యు.చంద్రశేఖర్ వెల్లడి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ముగ్గురిపై పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య చేసిన కేసులో ఓ వ్యక్తికి మరణ శిక్ష, అతనికి సహకరించిన వ్యక్తికి 50 ఏండ్ల యావజ్జీవ కారాగార శిక్షను శుక్రవారం నాంపల్లి కోర్టు విధించినట్టు నారాయణగూడ సీఐ యు.చంద్రశేఖర్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.. రాగుల సాయి- ఆర్తి భార్యాభర్తలు. వీరు హైదరాబాద్ నారాయణగూడ ఫ్లైఓవర్ వద్ద పూలు అమ్ముతూ జీవనం సాగించేవారు. అయితే, ఇద్దరూ తరచూ గొడవపడేవారు. దాంతో ఆర్తి భర్తకు దూరంగా ఉండేది. ఈ క్రమంలో తనకు పరిచయమైన నాగరాజుతో ఆమె వివాహేతర సంబంధం పెట్టుకుందన్న అనుమానం సాయిలో కలిగింది. దీంతో ఆమెపై కక్ష పెంచుకున్నాడు. ఆర్తి, నాగరాజు, ఆమె కొడుకు విష్ణుపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ముగ్గురూ తీవ్రంగా గాయపడి మృతిచెందారు. రాగుల సాయికి అతని స్నేహితుడు ఎ.రాహుల్ సహకరించాడు. ఆర్తి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. రాగుల సాయి, రాహుల్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఘటన సమయంలో ఆర్తి గర్భంతో ఉంది. కేసు దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి ఫైల్‌ను కోర్టుకు సమర్పించారు. వాదనల అనంతరం కోర్టు.. నిందితులైన రాగుల సాయికి మరణశిక్ష, అతని స్నేహితుడు రాహుల్‌కు 50 ఏండ్ల యావజ్జీవ కారాగార శిక్ష విధించింది.

సీపీపీ తెలంగాణ కన్వీనర్ గా ఎంపీ మల్లు రవి...

- పలు రాష్ట్రాలకు కన్వీనర్లను నియమించిన హైకమాండ్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవిని అధిష్టానం నియమిచింది. ఈ మేరకు శుక్రవారం సీపీపీ సెక్రెటరీ డా అమర్ సింగ్ ప్రకటన విడుదల చేశారు. దేశంలోని 25 రాష్ట్రాలు/యూటీలకు సంబంధించిన 11 మంది లోక్ సభ/రాజ్య సభ సభ్యులకు కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించారు. కొత్తగా ఎన్నికైన కన్వీనర్లు ఆయా రాష్ట్రాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ ఎంపీలను సమన్వయం చేయాలని, వారికి నాయకత్వం వహించాలని ప్రకటనలో స్పష్టం చేశారు. ఇందులో తెలంగాణ పార్లమెంటరీ పార్టీ కన్వీనర్ గా సీనియర్ ఎంపీ మల్లు రవికి అవకాశం దక్కింది. అలాగే, కేరళ, లక్ష్యదీప్ కన్వీనర్ గా ఆంటోనీ, తమిళనాడు, పుదుచ్చేరికి జోతిమణి, కర్నాటకకు సీ చంద్రశేఖర్, మహారాష్ట్ర, గోవాకు ప్రణితి సిందే, రాజస్థాన్, గుజరాత్ కు బ్రిజేంద్ర, హర్యానాకు వరున్ చౌదరి, పంజాబ్, చండీగర్, జమ్మూ కశ్మీర్ కు గుర్జీత్ సింగ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ కు ఇమ్రాన్ మసూద్, జార్ఖండ్, ఛత్తీస్ గఢ్, బీహార్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ కు సుఖ్ దేవో భగత్, అస్సాం, మేఘాలయ, మణిపూర్, నాగాలాండ్ కు రకిబుల్ హుస్సేన్ ను నియమించారు. కాగా... తెలంగాణ కన్వీనర్ గా నియమితులైన మల్లు రవికి... సహచర ఎంపీలు గడ్డం వంశీ కృష్ణ, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇతర ఎంపీలు అభినందనలు తెలిపారు.

పదోన్నతులు, పెండింగ్ బదిలీలను పూర్తి చేయాలి

- సీఎస్ శాంతికుమారికి టీజీవో వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పదోన్నతులు, పెండింగ్‌లో ఉన్న బదిలీల ప్రక్రియను సత్వరమే పూర్తి చేయాలని టీజీవో ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. పదోన్నతి పొందడం ఉద్యోగి హక్కు అనీ, ఖాళీలను గుర్తించి అర్హత ఉన్న వారికి పదోన్నతులను ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ప్రజాపాలన లక్ష్యాలను ప్రజలకు చేరవేయడంలో, ఫలితాలను సాధించడంలో, విజయోత్సవాల నిర్వహణలో ఉద్యోగులు నిబద్ధతతో పనిచేశారని తెలిపారు. పదోన్నతుల ప్యానల్ సంవత్సరాన్ని సెప్టెంబర్ నుంచి మరుసటి ఏడాది ఆగస్టు వరకు నిర్వహిస్తారనీ, పలు శాఖలు సీనియార్టీ జాబితాల తయారీ, ఖాళీలను గుర్తించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నాయని పేర్కొన్నారు పరిపాలన సౌలభ్యం వేగవంతం కోసం ప్రభుత్వం పదోన్నతులను ప్రతి ప్యానల్ సంవత్సరాన్ని నిర్వహించి పూర్తి చేయాలని కోరారు. లోకసభ ఎన్నికల ముందు ఉద్యోగుల అంగీకారం, కౌన్సెలింగ్ లేకుండా ఎంపీడీవోలను సుదూర ప్రాంతాలకు బదిలీ చేశారని వివరించారు. మళ్లీ వారిని పూర్వ స్థలాలకు తిరిగి బదిలీ చేయాలని కోరారు. తీవ్రమైన పనిభారం, గ్రూప్-1 క్యాడర్‌లో నియమితులై గత 18 ఏండ్లుగా ఎలాంటి పదోన్నతి లేకుండా ఉంటున్నారనీ, వారికి స్పష్టమైన జాబ్ చార్ట్, పదోన్నతుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసి అన్ని ప్రధాన ఉద్యోగ సంఘాలకు గుర్తింపు ఇవ్వాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేయాలనీ, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు విధానం అమలు చేయాలనీ, కారుణ్య నియామకాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీవో ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు శ్రీనివాస మూర్తి, అస్మాల శ్రీనివాస్, రామారావు, శ్రీరామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ-హస్తినాపురం



హస్తినాపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు శుక్రవారం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ కోరారు. శుక్రవారం కమిషనర్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. హస్తినాపురం డివిజన్ హనుమాన్ నగర్ భాగ్యనగర్ కాలనీ ఫేస్ -1, శ్రీరమణ కాలనీ ఫేస్ 1లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరినట్టు కార్పొరేటర్ తెలిపారు. స్పందించిన కార్పొరేటర్ నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్టు పేర్కొన్నారు. కార్పొరేటర్ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు.

శ్రీ చైతన్య ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ-చంపాపేట్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ కర్మన్‌ఘాట్ పరిధిలోని (పదవతర గతి 2023-2024 సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు తీసుకవచ్చిన) అధ్యాపక బృందాన్ని శుక్రవారం ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఎ.జి.యం సతీష్ మాట్లాడుతూ గత సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో శ్రీ చైతన్య మొదటి స్థానంలో ఉందని గుర్తుచేశారు. ఈ సంవత్సరం కూడ మొదటి స్థానం సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. రవీందర్ రెడ్డి, ఆకాడమిక్ కోఆర్డినేటర్ రఘువంశీ, ప్రిన్సిపాల్ ఫణ మాధవి, వైస్ ప్రిన్సిపాల్ సుందర్ సింగ్, డీన్ వెంకటరమణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకోండి

కార్పొరేటర్ కొంతం విజయలక్ష్మి రాజు



నవతెలంగాణ-మీర్‌పేట్

అపార్ట్మెంట్ పార్కింగ్ స్థలాన్ని కబ్జా చేసిన అక్రమంగా షెటర్లు నిర్మాణాలు చేస్తున్న అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ కార్పొరేటర్ కొంతం విజయలక్ష్మి రాజ్ ముదిరాజ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జనప్రియ మహానగర్ 5, 9వ బ్లాక్‌లో పార్కింగ్ స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేసి 8 షాపులు ఏర్పాటు చేశారని.. ఇంకా 10 షాపుల నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. అపార్ట్మెంట్ ప్రజలందరికి పార్కింగ్ కోసం నిర్మాణం చేసిన స్థలాన్ని కొంతమంది కబ్జా చేసి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. పార్కింగ్ స్థలాన్ని కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకొని, నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పినట్లు కార్పొరేటర్ తెలిపారు.

పేదలకు అండగా నిలిచింది కమ్యూనిస్టులే..

- అప్రజాస్వామ్య వాదులకు రోజులు దగ్గరపడ్డాయి
- ఇక భవిష్యత్ కమ్యూనిస్టులదే
- సీపీఐ శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి : ముత్యాల యాదిరెడ్డి





నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్

ఇక భవిష్యత్ కమ్యూనిస్టులదేనని, అప్రజాస్వామ్యవాదులకు రోజులు దగ్గరపడ్డాయని, కులం, మతం పేరుతో అధికారంలోకి రావడం కొంతకాలమే ఉంటుందని.. ప్రజలు, ప్రజాస్వామికవాదులు గమనిస్తున్నారన్నారని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. సీపీఐ పార్టీ నిర్వహిస్తున్న శత జయంతి ఉత్సావాలలో భాగంగా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కేంద్రంలో 2025 వార్షిక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. తర్వాత పార్టీ మండల కమిటీ కార్యవర్గ సభ్యులు కేతరాజు నర్సింహ అధ్యక్షత శాఖ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి హాజరై మాట్లాడారు. అనగారినవర్గ పీడిత ప్రజలు హక్కుల సాధన కోసం సీపీఐ పార్టీ అలుపెరుగని పోరాటం చేసిందన్నారు. పెట్టుబడిదారుల శ్రామిక శ్రమ దోపిడీ నుంచి విముక్తి కోసం, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని సీపీఐ ముందుండి నడిపిందన్నారు. సీపీఐ పార్టీ అనేక ఉద్యమ పోరాటాలు నిర్వహించిందన్నారు. భూ పోరాటాల ద్వారా ఇండ్లు లేని నిరుపేదలను అక్కున చేర్చుకొని నివాస స్థలాలు ఇప్పించి తోడునీడైందన్నారు. ఈ క్రమంలో సీపీఐ పార్టీ వివిధ దశలో చేపట్టిన ఉద్యమ పోరాటాలల్లో ఎంతోమంది అమరులయ్యారన్నారని గుర్తు చేశారు. వారు చేసిన త్యాగాలు చరిత్రలో చిరస్మరణీయమన్నారు. ఎంతోమంది సీపీఐ నాయకులు చూపిన పోరాట ప్రతిమను యువత స్ఫూర్తిగా తీసుకొని నవసమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 26న పెద్ద అంబర్ పేటలో నిర్వహించే శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. మహిళా కార్యకర్తలు రెడ్ శారీస్, పురుషులు రెడ్ కలర్ షర్ట్స్ ధరించాలని సూచించారు. క్రమశిక్షణకు మారుపేరైనా కమ్యూనిస్టులు నిరంతరం ప్రజా పక్షాన నిలుస్తారన్నారు.

ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు కేతరాజు నరసింహ, శాఖ కార్యదర్శి నాగవల్లి యాదగిరి, సీనియర్ నాయకులు ఐతరాజు బిక్షపతి, వేముల శ్రీనివాస్ సాగర్, బుల్లెట్ నాగేశ్వరరావు, మహిళా సమాఖ్య కార్యదర్శి కామిల్ల చందన, సహాయ కార్యదర్శి పానుగంటి సాయిలు, తేరాల లక్ష్మి, వాసిరెడ్డి లక్ష్మి ప్రియ, కొత్తపల్లి అన్నపూర్ణ, రాము గౌడ్, సుల్తాన్, నరసయ్య, నక్క పోతుల శ్రీనివాస్, సైదులు, కోటగిరి తిరుపతి, జంగయ్య, వేముల లక్ష్మణ్, మణెమ్మ, కేతరాజు మంజుల, తాటికోల్ల అలివేలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీగణేష్‌నగర్ కాలనీ కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ 19వ వార్డులోని శ్రీగణేష్‌నగర్ కాలనీ నూతన కార్యవర్గం శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. గౌరవాధ్యక్షుడిగా టి.జనార్ధన్, అధ్యక్షుడిగా బి.విష్ణువర్ధన్, ఉపాధ్యక్షులుగా ఎన్.శ్రీనివాస్, కె.భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా పి.జగన్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా పి.శ్రీనివాస్‌రెడ్డి, బి.నర్సింహ, కోశాధికారిగా సీహెచ్. హరినాథ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తర్వాత నూతన కార్యవర్గ సభ్యులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు నారని శేఖర్‌గౌడ్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం కృషి చేస్తుందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా నూతన కమిటీ పని చేస్తుందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులను పూర్తిచేసేందుకు కృషి చేస్తామని అన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

- లైసియం విద్యాసంస్థల డైరెక్టర్ జీతు ప్రసాద్ రెడ్డి
- ఉత్సాహంగా ముగిసిన భారత్ ప్రైడ్ ఎక్స్‌పో 2024





నవతెలంగాణ - మీర్‌పేట్

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకే కృషి చేయాలని లైసియం విద్యాసంస్థల డైరెక్టర్ జీతు ప్రసాద్ రెడ్డి అన్నారు. మీర్‌పేట్ లోని లైసియం పాఠశాలలో 'భారత్ ప్రైడ్ 2024, ది నేషనల్ సైన్స్, టెక్నాలజీ' ఎగ్జిబిషన్‌ను రెండు రోజుల పాటు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడ్యుకేషన్ పాలసీ 2020 ద్వారా ఉల్లేఖించినట్లుగా విద్యార్థుల మనోభావాలను పెంపొందించడానికి మరియు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలనే దివ్య ఉద్దేశంతో లైసియం-ది స్కూల్ మేనేజ్‌మెంట్ 'భారత్ ప్రైడ్ 2024, ది నేషనల్ సైన్స్, టెక్నాలజీ' మరియు సహకారంతో మంత్రముగ్ధులను చేసే సైన్స్ ఎక్స్‌పోను నిర్వహించినట్టు పేర్కొన్నారు. లైసియం విద్యాసంస్థల డైరెక్టర్ ఆపరేషన్స్ సర్ శ్రీ జీతు ప్రసాద్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తర్వాత పతి విద్యార్థికి అవసరమైన శాస్త్రీయ దృక్పథం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలాగే, డైరెక్టర్ అకాడమిక్స్ డాక్టర్ రేణుక మాట్లాడుతూ.. దేశ జెండాను అన్ని రంగాల్లో ఎగురవేయడం, తమ భుజాలపై మోపిన గొప్ప బాధ్యతను విద్యార్థులకు గుర్తు చేశారు. ప్రిన్సిపాల్ రవికాంత్ పెరుకులంబిల్ రోబోటిక్స్ మరియు ఆస్ట్రో ఫిజిక్స్‌కు సంబంధించిన ప్రతి కాన్సెప్ట్‌ను విద్యార్థులు అర్థం చేసుకునేలా మరియు ఈ ఎక్స్‌పో ద్వారా వారి పట్ల ఆసక్తిని పెంపొందించేలా చూసుకున్నారు. మొత్తంగా ఇది లైసియమ్‌లోని విద్యార్థులకు అద్భుతమైన 3రోజుల పాటు అభ్యాసం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ IMD డైరెక్టర్ మరియు హెడ్ డాక్టర్ నాగ రత్న కొప్పర్తి, CSIR, DRDO, ISRO మరియు ఇతర సంస్థల నుండి అనేక మంది ప్రముఖ శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.



నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న నేలపాటి రామారావు

హైదరాబాద్ మార్కెట్ కమిటీ
డైరెక్టర్‌గా రామారావు









నవతెలంగాణ - దిల్‌సుఖ్‌నగర్

ఈనాడు మాజీ ఉద్యోగి నేలపాటి రామారావు హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా శనివారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మధుయాష్కీ గౌడ్‌కి మద్దతుగా క్రియాశీలకంగా పని చేసిన రామారావుకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి దక్కింది. ఆనాటి పీసీసీ అధ్యక్షులు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఎల్బీనగర్ నియోజకవర్గం అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రామారావు చిత్తశుద్ధితో పని చేశారు. నాడు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డి నాయకత్వం పై నమ్మకంతో ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నిజాయితీగా పని చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ ఎన్నికల కోసం రామారావు పని చేసిన తీరుపై సంతృప్తి చెందిన మధుయాష్కీ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి కోసం రామారావును సిఫార్సు చేశారు. గత మూడు దశాబ్దాలుగా నియోజకవర్గంలో రామారావుకు విస్తృతమైన సంబంధాలు కలిగి ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఆటోనగర్ జింకల పార్కులో సుమారు మూడు వేల మందితో సభను ఏర్పాటు చేసి మధుయాష్కీ గౌడ్‌కి మద్దతుగా నిలిచారు. అన్ని వర్గాల ప్రజలతో మమేకమైన రామారావు మధుయాష్కీ గౌడ్ అసెంబ్లీ ఎన్నికల్లో రామారావు తనవంతుగా కాంగ్రెస్ పార్టీకి క్రమశిక్షణతో నిలబడ్డారు. రాష్ట్ర స్థాయిలో పేరు ప్రఖ్యాతులు ఉన్న హైదరాబాద్ మార్కెట్ కమిటీకి నియోజకవర్గం నుంచి పలువురు పోటీ పడ్డారు. వివాద రహితుడు నియోజకవర్గంలో కీలకమైన వనస్థలిపురం ప్రాంతంలో రామారావుకు కాలనీ సంక్షేమ సంఘాలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. రాజకీయాలకు అతీతంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక సేవా కార్యక్రమాల్లో రామారావు ఆయా సందర్భాల్లో భాగస్వామ్యం అవుతారు. అనాథ ఆశ్రమాలకు ఆర్థికంగా చేయుతనిస్తూ వికలాంగులు, మానసిక వికలాంగులను కూడా తనవంతుగా ఆదుకుంటున్నారు. రాజకీయంగా క్రియాశీలకంగా ఉన్న రామారావు సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నారు. ప్రధానంగా అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వ్యవసాయ రైతు కుటుంబం నుంచి వచ్చిన రామారావుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా అవకాశం రావడం తన అదృష్టమని ఆయన అభిప్రాయపడ్డారు. సీనియర్ నేతలు తుమ్మల నాగేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు వంటి వారితో సభా వేదికలు నిర్వహించి మధుయాష్కీ గౌడ్, ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డి ఎన్నికల్లో విస్తృ తంగా పర్యటించారు. శనివారం హైదరా బాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సంద ర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు డి. శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యులు మధుయాష్కీగౌడ్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరివాడు'



అమిత్ షా రాజీనామా చేయాలి : కేవీపీఎస్

నవతెలంగాణ-ఎల్బీనగర్

కేవీపీఎస్, సీఐటీయూ వృత్తి సంఘాలు, టీవైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను అవమాన పరిచిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దేశవ్యాప్తంగా ప్రజలకు క్షమాపణ చెప్పి, మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎల్బీనగర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఐద్వా మహిళా సంఘం ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఎండి కమర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య మాట్లాడుతూ.. అహంకారపూరితమైన మరియు తిరస్కార స్వరంతో అమిత్ షా భారతదేశ లౌకిక మరియు ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని మండిపడ్డారు. ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రం కాదు అన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వర్గాలకు జరిగిన అవమానంగా భావించాలని అన్నారు. భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, ఎల్బీనగర్ కేవీపీఎస్ సర్కిల్ కార్యదర్శి దుర్గారావు, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - దిల్ సుఖ్‌నగర్



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరి వాడు అని ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత అన్నారు. అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో డివిజన్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో శుక్రవారం పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గణేష్ నేత మాట్లాడుతూ..భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నేత చిలుక ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ అందరి వాడు అయితే.. అమిత్ షా కొందరి వాడని అన్నారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని అందించిన, ప్రపంచ మేధావిగా పేరు ప్రఖ్యాతులు ఉన్న అంబేద్కర్‌ను అవమానించడం అంటే ఆకాశంపై ఉమ్మి వేయడం వంటిందని అన్నారు. అమిత్ షా వెంటనే కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక శేఖర్, డోర్నాల చంద్రమౌళి, టి. రమేష్ నేత, సురేందర్ రెడ్డి, శివ, అక్బర్, ప్రేమ్ నాయక్, మహ్మద్, డక్కియార్ నాయక్, లింగుస్వామి గౌడ్, జగన్నాథం, కృష్ణయ్య, శ్యాం గౌడ్, షఫీ, శ్రీధర్, నాని నాయక్, శ్యాం సుందర్, విప్లవ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మీర్‌పేట్

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అవమానకర వ్యాఖ్యలు చేసినందుగాను తక్షణమే ఆయనను బర్తరఫ్ చేయాలని, అతనిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని టీయూఎఫ్ఐడీసీ చైర్మెన్ చల్లా నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లెలగూడ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై చేసిన వాఖ్యాలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పైన చేసినవి మాత్రమే కాదని, సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు. ఈ నిరసనలో అంబేద్కర్ సంఘం నాయకులు గజ్జల రాంచందర్, ఓం ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు చల్లా బాల్ రెడ్డి, సిద్దాల శ్రీశైలం, సురేందర్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ- బడంగ్‌పేట్



పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బడంగ్‌పేట్ కేంద్రంలో ఉన్న చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. అనంతరం కాగడాలతో ప్రదర్శన కార్యక్రమం నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు దయాసాగర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్, బాలాపూర్ మండల అధ్యక్షులు రవికాంత్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, సుర్దగంటి విజయ్, కుమార్, భాస్కర్ బాలశివుడు, రంజిత్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంత్ గాడ్గే బాబా వర్ధంతి

నవతెలంగాణ- నాగోల్

సంత్ గాడ్గే బాబా ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్య నిర్వాక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. శుక్రవారం భగత్ సింగ్ యువజన సంఘం బీసీ కులాల ఐక్య వేదిక కర్మన్ ఘాట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంత్ గాడ్గే బాబా వర్ధంతి వేడుకలకు శ్రీనివాస్ గుప్త హాజరయ్యారు. తర్వాత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ పితామహుడు సంత్ గాడ్గే బాబా చరిత్రలో పరిశుభ్రతే దైవమని నిర్వహించిన తొలి సంఘసంస్కర్త అని, చీపురుతో వీధుల్ని, కీర్తనలతో మస్తిష్కాలనీ శుభ్రం చేసిన వాగ్గేయకారుడు, గుడికి బదులు బడిలో ఆధ్యాత్మికత వేదికిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అనంతరం నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు బ్రమ్మయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి

నవతెలంగాణ- నాగోల్



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటాలని కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ నాథ్ యాదవ్ అన్నారు. నాగోల్ డివిజన్ పరిధిలోని సాయినగర్ రోడ్ నెంబర్-6/బిలో వనమహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మ పేరుతో ఒక మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తను అమ్మ పేరిట ఒక మొక్కను నాటానని, మీరు కూడా మీ అమ్మకి గుర్తుగా ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాయినగర్ కాలనీ వాసులు మల్లారెడ్డి, సిద్దలా ఐలయ్య, నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కిష్టమూర్తి, సత్తయ్య యుగంధర్ రెడ్డి, మహేందర్ యాదవ్, ఎల్‌ఐసీ సత్యం, హార్టికల్చర్ ఏఈ మేధ, సూపర్వైజర్ మానస, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నగర్‌ను మురుగు రహితంగా తీర్చిదిద్దుతాం

నవతెలంగాణ - జవహర్ నగర్



జవహర్ నగర్‌ను మురుగు రహితంగా తీర్చిదిద్దుతామని మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్ బింగి లావణ్య సతీష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్ పరిధిలో న్యూ వెంకటేశ్వర కాలనీ (బీరప్ప గడ్డ)లో మున్సిపల్ నిధులు రూ.5 లక్షలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జవహర్ నగర్ అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గొడుగు వేణు, కుతాడి సాయి, శారద మనోహర్ రెడ్డి, బస్తి నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బీపీ, షుగర్ మెడికల్ క్యాంపు

నవతెలంగాణ - చర్లపల్లి



జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా కోశాధికారి జెన్నీ కోరారు. జన విజ్ఞాన వేదిక కాప్రా, మల్కాజిగిరి, కీసర మండల కమిటీలు తమ సామాజిక బాధ్యతగా 102వ నెల బీపీ, షుగర్ పేషెంట్స్ కోసం మెడికల్ క్యాంపును చర్లపల్లి డివిజన్ పరిధిలోని శ్రీ చక్రి విద్యానికేతన్ హై స్కూల్ చక్రిపురం క్రాస్ రోడ్డు చక్రిపురంలో ఆదివారం 22వ తేదీ ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గత ఎనిమిది సంవత్సరాలుగా నిరంతరంగా మెడికల్ క్యాంపు లో బీపీ, షుగర్ పేషెంట్ కి పరీక్షలు నిర్వహించి, డాక్టర్ల సూచనల మేరకు మందుల పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని చక్రిపురం, కుషాయిగూడ, చెర్లపల్లి, నాగారం, దమ్మాయిగూడ, రాంపల్లి తదితర ప్రాంతాల వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కోసం కింది ఫోన్ నెంబర్ 9989925997, 9700616679 సంప్రదించాల్సిందిగా కోరారు.

నీటి ఎద్దడిని నివారించండి

- జలమండలి ఎండీ అశోక్‌కు

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి వినతి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న మంచినీటి ఎద్దడి నివారించాలని కోరుతూ శుక్రవారం ఖైరతాబాద్ జలమండలి ఎండీ అశోక్ రెడ్డిని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్‌లు మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్, జయగిరి లక్ష్మీ నరసింహ స్వామి నగర్, న్యూ వెంకటేశ్వర నగర్, బిహారి బస్తీ తదితర ప్రాంతాలలో మహేంద్ర హిల్స్ రిజర్వాయర్ నుండి 2 ఎంఎల్ నీటిని రోజు విడిచి రోజు సరఫరా చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి నీటి సరఫరా మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రామ్ యాదవ్, పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్, అల్వాల్





కార్మికుల సమస్యలపై పోరాటం చేసేందుకు, వారి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. హెచ్ఎండబ్ల్యూ అండ్ ఎస్ఎస్‌బీ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు శుక్రవారం బోయిన్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఒకే రకమైన పనిచేసే కార్మికుల వేతనాలు భిన్నంగా ఇస్తున్నారని, చాలీ చాలని జీతభత్యాలతో హైదరాబాద్‌లో బతకడం కష్టంగా ఉన్నదన్నారు. గతంలో వాటర్ బోర్డులో జీఓ11 అమలులో ఉండేదని, గత ఆగస్టు 2023లో యూనియన్ అభ్యర్థనతో గత ప్రభుత్వం జీఓ 16 అండ్ 60లను అమలులోకి తీసుకొచ్చిదని తెలిపారు. దీని ద్వారా కేటగిరిలకు అనుగుణంగా వేతనాలు చెల్లించాలని, కొంతమంది సిబ్బందిని కేటగిరి 1 నుండి కేటగిరి 2లోకి మార్చాలన్నారు. పర్మినెంట్ ఉద్యోగుల మాదిరిగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఓటి విధానాన్ని అమలు చేయాలని, మీటర్ రీడర్స్, బిల్ కలెక్టర్లకు సింగిల్ ఏజెన్సీ ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. జీఓ 60 ప్రకారం కేటగిరి 2లోని సిబ్బందికి రూ.19,500 నెలవారీ జీతం చెల్లించాలన్నారు. ఏజెన్సీల ఎక్టెన్షన్ విధానాన్ని నిలిపివేసి కార్మిక చట్టాలను అమలు చేసి టెండర్ల ప్రక్రియను అమలు చేయాలన్నారు. ప్రతి నెలా 5వ తేదిలోపు వేతనాలు చెల్లించాలని కోరారు. కార్మికులకు జీవిత బీమ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, కార్మికులు మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ.. త్వరలోనే కార్మికులను తన వెంట తీసుకొని వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డిని కలిసి కార్మిక సమస్యల పరిష్కరించాలని కోరుతానని వారికి హామీ ఇచ్చారు.

పార్కు సుందరీకరణ పనులు పరిశీలన



నవతెలంగాణ-కాప్రా

వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మీర్‌పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ వెంకటేశ్వరనగర్ కాలనీలోని మున్సిపల్ పార్కులో సుందరీకరణ పనులను కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాలనీలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకుంటే మన ఆరోగ్యం బాగుంటుందని కాలనీవాసులకు సూచించారు. డివిజన్‌లో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తు చేశారు. పార్కుల సుందరీకరణకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని సైతం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ నాయకులు శ్రీపతి, నర్సయ్య, బాబురావు, రాజేశ్వరరావు, వెంకటచారి, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న గొల్లూరి అంజయ్య

నవతెలంగాణ-కాప్రా



మీర్‌పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ ఫస్ట్ ఫేజ్ ప్లేగ్రౌండ్‌లో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య హాజరయ్యారు. అనంతరం అయ్యప్ప స్వామి పూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ మహా పడిపూజలో అయ్యప్ప స్వాములు, బీఆర్ఎస్‌నాయకులు, మహిళ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కందిగూడలో సీసీ రోడ్డుకు ప్యాచ్ వర్క్ పనులు



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ పరిధిలోని కందిగూడలో సీసీ రోడ్డుకు పగుళ్ల రావడంతో గుంతలు పడి పాదాచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ సమస్యను కాంగ్రెస్ నాయకులు బాబూరావు కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణికి దృష్టికి తీసుకెళ్లడంతో కార్పొరేటర్ వెంటనే స్పందించి జీహెచ్ఎంసీ సిబ్బందితో శుక్రవారం సీసీ రోడ్డుకు పాచ్ వర్క్ పనులు చేయించారు.

బాక్స్ డ్రైన్ పనులను త్వరగా పూర్తి చేయాలి

- కార్పొరేటర్ బన్నాల గీత

నవతెలంగాణ-ఉప్పల్



చిల్కానగర్ డివిజన్‌లోని బ్యాంక్ కాలనీలో సుమారు కోటి 20 లక్షలతో నిర్మిస్తున్న స్ట్రోమ్ వాటర్ బాక్స్ డ్రైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. స్ట్రోమ్ వాటర్ డ్రైన్ పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం డీఈ వినీల్ గౌడ్, ఏఈ వినీత్ రావులు కాంట్రాక్టర్‌తో త్వరత గతిన పనులు పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్ ,శ్యామ్, రవీందర్ గౌడ్, షఫీ హనీఫ్ గౌస్ తదితరులున్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నాం



- కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి
- గ్రీన్ హిల్స్ కాలనీ ఫేజ్-2లో కాలనీ

వాసులతో కలిసి డ్రయినేజీ పరిశీలన

నవతెలంగాణ - చర్లపల్లి

మల్లాపూర్ డివిజన్‌లోని ప్రతి కాలనీలో దశల వారీగా మౌలిక వసతులు కల్పిస్తూ కాలనీల అభివృద్ధి కృషి చేస్తానని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీ ఫేజ్-2లో నెలకొన్న డ్రయినేజీ సమస్యను స్థానిక కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రతి కాలనీలో మౌలిక వసతులు, సీసీరోడ్లు, మంచినీటి సమస్య, డ్రయినేజీ, విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తూ కాలనీలను అభివృద్ధి చేస్తూ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అల్తాఫ్, సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీనివాస రామానుజన్ 137వ జయంతి

నవతెలంగాణ-ఉప్పల్



శ్రీనివాస రామానుజన్ 137వ జయంతిని పురస్కరించుకొని లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజ్‌లో "గణిత చరిత్ర ప్రభావం-2030 విజన్" అనే అంశంపై శుక్రవారం ఒక ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గణిత ఆచార్యులు డా. శంకర్‌రావు ముంజం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రామానుజన్ జీవితం, గణిత శాస్త్రానికి చేసిన కృషి, వారి సూత్రాలు ప్రపంచ గణిత శాస్త్రాన్ని ఎలా ప్రభావితం చేశాయో విశ్లేషించారు. 2030 విజన్ లక్ష్యాలను సాధించడంలో గణిత శాస్త్రం కీలక పాత్ర వహిస్తుందన్నారు. నూతన ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలని విద్యార్థులకు ప్రేరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయంతి రెడ్డి, గణిత విభాగ సమన్వయకర్త ప్రశాంత్, స్వప్న, కాలేజ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కాగా విద్యార్థుల సందేహాలను పరిష్కరించేలా ఈ కార్యక్రమం కొనసాగింది. గణితంపై ఉన్న భయాలను తొలగించి, ఆవిష్కరణలపై ఆసక్తిని పెంచేలా ఈ సదస్సు ప్రభావం చూపించింది.

మేడ్చల్ మున్సిపల్‌లో సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వాటర్ సప్లై, ఎలక్ట్రిసిటీ, రోడ్డు మరమత్తులు, డ్రయినేజీ మరమత్తులు వంటి అంశాలతో పాటు, వివిధ అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ చీర్ల రమేష్, మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



భగత్‌సింగ్ నగర్‌లో కార్పొరేటర్ పర్యటన



- అంబులెన్స్ వెళ్లేలా కొంత స్థలం

వదలాలని కోరిన స్థానికులు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ కాలనీలో పలు సమస్యలపై కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ శ్రవణ్ పర్యటించారు. రామకృష్ణాపురం చెరువు సుందరీకరణలో భాగంగా సైకిల్, వాకింగ్ ట్రాక్ వేస్తుండగా తాము అత్యవరసంగా అంబులెన్సు సేవల కోసం వెళ్లే విధంగా రోడ్డు వదలాలని బస్తీ వాసులు కార్పొరేటర్ శ్రవణ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వెంటనే స్పందించిన కార్పొరేటర్ శ్రవణ్ హెచ్ఎండీఏ అధికారులతో మాట్లాడి బస్తీ వాసులకు న్యాయం చెయ్యాలని కోరారు. త్వరలో హెచ్ఎండీఏ కమిషనర్‌ను కలిసి లిఖిత పూర్వకంగా విజ్ఞాపన పత్రాన్ని అందజేస్తానని, త్వరలోనే పార్క్‌లో పిల్లల ఆట సామాగ్రి, కమ్యూనిటీ హాల్‌ను అందుబాటులోకి తెస్తామన్నారు. సీసీ రోడ్డు వేసి మహిళల కోసం ప్రత్యేక సముదయాన్ని నిర్మిస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సంతోష్, మురళీగౌడ్, నందు యాదవ, శ్రీదేవి, హెచ్ఎండీఏ అధికారి కృష్ణ, రేణుకా, హరీష్, స్థానిక బస్తీ వాసులు, పాల్గొన్నారు.

బాక్సింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన అఖిల్‌కు అభినందన

నవతెలంగాణ - చర్లపల్లి



ఇంటర్ యూనివర్సిటీ బాక్సింగ్ చాంపియన్ షిప్‌లో ఐవీరావు బాక్సింగ్ అకాడమీకి చెందిన అఖిల్ గోల్డ్ మెడల్ సాధించడంతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ అభినందించారు. ఇటీవల నిజాం కాలేజీలో జరిగిన ఇంటర్ యూనివర్సిటీ బాక్సింగ్ చాంపియన్ షిప్‌లో నాచారం యువకుడు పి.అఖిల్ గోల్డ్ మెడల్ సాధించి పంజాబ్‌లో జరగబోయే ఆల్ ఇండియా యూనివర్సిటీ బాక్సింగ్ చాంపియన్ షిప్‌కు ఎంపిక కావడంతో శుక్రవారం అఖిల్‌ను సాయిజెన్ శేఖర్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలిండియా యూనివర్సిటీ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలలో ప్రతిభ చాటాలని సూచించారు. కార్ర్యమంలో బీఆర్ఎస్ నాయకులు టెకి రాజశేఖర్, కట్ట బుచన్న గౌడ్, శ్రీనివాస్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

చైన్ స్నాచింగ్ దొంగలు అరెస్టు, రిమాండ్‌కు తరలింపు



నవతెలంగాణ -శామీర్‌పేట

మహిళ మేడలోంచి పుస్తెల తాడు దొంగిలించిన ఇద్దరు దొంగలను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండుకు తరలించిన ఘటన శామిర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. శుక్రవారం శామీర్‌పేట్ పోలీసు స్టేషన్‌లో పేట్ బషీరాబాద్ ఏసీపీ రాములు విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ నెల 10వ తేదీన మూడుచింతలపల్లి గ్రామంలోని హరిహర రామాలయం సమీపంలో ఓ వృద్ధ మహిళా పొలం వద్దకు నడుచుకుంటూ వెళ్తుండగా ఇద్దరు దుండగులు స్కూటీపై వెనుక నుంచి వచ్చి మహిళ మెడలోంచి ఆరు గ్రాముల బంగారు గొలుసును లాకెళ్లారు. బాధిత మహిళ ఫిర్యాదు మేరకు శామీర్‌పేట పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నూనె అంజిరెడ్డి (35), (నివాసం బండ్లగూడ, కీసర), సందిటి నరేందర్ రెడ్డి (34) (నివాసం వెంకట్రాంరెడ్డి కాలనీ బోడుప్పల్)లను దొంగలుగా గుర్తించారు. వారిని కోర్టుకు రిమాండ్ చేసి వారి నుంచి గొలుసును స్వాధీనం చేసుకున్నారు. డీసీపీ కోటి రెడ్డి పర్యవేక్షణలో ఈ కేసును త్వరగా ఛేదించేందుకు కృషి చేసిన శామీర్‌పేట ఎస్‌హెచ్ఓ శ్రీనాథ్, డీఐ గంగాధర్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ దలి నాయుడు, వారి బృందాలను ఏసీపీ రాములు అభినందించారు.

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ముస్లిం గౌసే పాక్యదర్గా గ్యార్వి షరీఫ్ కార్యక్రమానికి నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి , ఎండీ పాషా, కో ఆప్షన్ సభ్యులు ఎండీ షఫీ ,షేక్ గౌస్, షేక్ జాంగిర్, ఎండీ అంజాద్, లాల, నాగారం మున్సిపల్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు జాల బోయిన కృష్ణ యాదవ్, ప్రవీణ్ యాదవ్ , మామిలా చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.
-నవతెలంగాణ,కీసర





కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ పాల్గొని సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. పేద వాడి సొంతింటి కలను నెరవేర్చుతామన్నారు. -నవ తెలంగాణ - జవహర్ నగర్

దమ్మాయిగూడ మున్సిపాలిటీలో
పలు అభివృద్ధి పనులకు తీర్మానాలు



నవతెలంగాణ-కీసర

దమ్మాయిగూడ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు తీర్మానాలు చేశామని మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయ సమావేశంలో చైర్ పర్సన్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. దమ్మాయిగూడ పురపాలక సంఘం పరిధిలో కీసరలో ప్రభుత్వం కేటాయించబడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మిషన్ భగీరథ పైపులను వేయుటకు మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ. 5 లక్షలు, మున్సిపల్ ఆఫీస్ ఇంజనీర్ విభాగం కోసం యూపీఎస్ కొనుగోలుకు రూ.1లక్ష, దమ్మాయిగూడ పురపాలక సంఘం పరిధిలో భూగర్భ మురుగు కాల్వ నిర్వహణకు రూ. 1 లక్ష, కీసర బీసీ గురుకుల పాఠశాల వద్ద లైట్స్ రిపేర్‌కు రూ. 5 లక్షలు, స్టేషనరి కొనుగోలు జిరాక్స్‌కు రూ.90,500 కేటాయించారు. కుందన్‌పల్లి రామలింగేశ్వర కాలనీలో ఉన్న నర్సరికి ఫ్రీ కాస్ట్ కాంపౌండ్ వాల్ నిర్వహించటకు గ్రీన్ బడ్జెట్ నుండి రూ. 15, లక్షల తో పలు తీర్మానాలు చేశారు. సమావేశంలో వైస్ చైర్మెన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగమణి, డీఈఈ బాల మురళి, మేనేజర్ వెంకటేశం, కౌన్సిలర్లు నాను నాయక్, నాగయిపల్లి సుజాత, కొత్త హేమలత, మంగల్ పురి వెంకటేష్, కొత్తసురేఖ, వరగంటి వెంకటేష్, సంపన్ బోల్ స్వప్న, గోగుల సరిత, ముప్పు శ్రీలత, గురువెల్లి వెంకటరమణ, అనురాధ, రమేష్ గౌడ్, మాదిరెడ్డి నరసింహరెడ్డి, మౌనిక, శ్రీహరి గౌడ్, కో ఆప్షన్ సభ్యులు రజిని, వహిదా బేగం, కందాడి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ పెద్ద చెరువు సీసీ రోడ్డు పనులకు మోక్షం

- రూ.50లక్షలు మంజూరు చేయించిన

6వ వార్డు కౌన్సిలర్ మణికంఠ గౌడ్

- తీరనున్న వాహనదారుల అవస్థలు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఇంతకాలం పెద్ద చెరువు రోడ్డు గుంతల మయంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ పనులు నడుస్తున్న కారణంగా ట్రాఫిక్ జామ్‌తో ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పెద్ద చెరువు రోడ్డు మేడ్చల్‌కు ప్రధాన రహదారిగా ఉండేది. మేడ్చల్ పట్టణం దినదినాభివృద్ధి చెందడంతో ప్రత్యేకంగా ఎన్‌హెచ్ 44 రోడ్డును వేశారు. అయినా రోడ్డుపై రద్దీని దృష్టిలో పెట్టుకొని చాలామంది ప్రయాణికులు ఇప్పటికీ పెద్ద చెరువు రోడ్డు ద్వారానే రాకపోకలు కొనసాగిస్తున్నారు. కిలోమీటర్ మేరకు ఉన్న పెద్ద చెరువు రోడ్డుపై గుంతలు పడి వర్షాకాలంలో రోడ్డు బురద మయంగా మారడం వలన ప్రయాణి కులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికు ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పెద్ద చెరువు రోడ్డుకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని 6వ వార్డు కౌన్సిలర్ రామన్నగారి మణికంఠ గౌడ్ శుక్రవారం జరిగిన మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధుల కోసం అధికారులపై ఒత్తిడి తెవడంతో రూ.50 లక్షలు మంజూరు చేయించారు. మొదటి విడత కింద రూ.50 లక్షలు, రెండో విడత రూ.50 లక్షలు మంజూరు చేయడానికి మున్సిపల్ అధికారులు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. దీంతో కౌన్సిలర్ మణికంఠ గౌడ్‌ను ప్రజలు అభినందించారు.

తెలంగాణ సైకిల్ పోలో అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - చర్లపల్లి


తెలంగాణ సైకిల్ పోలో అసోసియేషన్ క్యాలెండర్‌ను బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యాక్షులు రాగిరి మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. శుక్రవారం నాచారంలో తెలంగాణ సైకిల్ పోలో అసోసియేషన్ క్యాలెండర్ - 2025 బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్‌రెడ్డి అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సైకిల్ పోలో అసోసియేషన్ ఛైర్మెన్ సత్యనారాయణ, చందర్ రావు, జనరల్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్, ట్రెజరర్ పాండు రంగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు ఇవ్వాలి

నవతెలంగాణ - చర్లపల్లి

కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టినట్టుగా ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు, కార్పొరేషన్, ఆటోల ఇన్సూరెన్స్‌పైన సబ్సిడీ, ఉచిత బస్సు వల్లన ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు ఎగ్రేషియా ప్రకటించాలని, అంతవరకు తమ ఉద్యమాలు ఆగవని ఆటో డ్రైవర్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం టీఆర్‌టీయూ ఆటో యూనియన్ స్టేట్ ప్రెసిడెంట్ వేముల మారయ్య పిలుపు మేరకు ఆటో డ్రైవర్ల సమస్యలపై అసెంబ్లీ ముట్టడి సందర్భంగా ముందస్తుగా ఆటో నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి చర్లపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారిలో కాప్రా డివిజన్ ప్రెసిడెంట్ రామాంజనేయులు, చర్లపల్లి రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గోపాల్ నాయక్, రమేష్, శ్రీనివాస్, దేవరాజ్, ప్రవీణ్, అనిల్, యాదగిరి, రాజు, సురేష్, బాలరాజ్, మన్యం రవి, మహేష్, సాయి, సీతారాం, అంజి, శ్రీనివాస్ నాయక్, అఫ్జల్, రమేష్, నజీర్ గౌస్, రఫిక్ తదితరులు ఉన్నారు.





నిమ్స్‌లో చికిత్స పొందుతున్న నమస్తే తెలంగాణ విలేకరి కడియాల రమేష్‌ను ఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పావనీ మణిపాల్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.
-నవతెలంగాణ,కాప్రా

కలెక్టరేట్‌లో క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

క్రిస్మస్ పండుగ సందర్భంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కలెక్టరేట్ అకౌంట్స్ ఆఫీసర్ రామ్మోహన్ పాల్గొని శాంటాక్లాస్ వేషధారణలో ఉన్న చిన్నారులతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బైబిల్‌లోని క్రీస్తు పుట్టుక గురించి ప్రవచనాలు చేశారు.

రవీందర్ నాయక్‌కు డీఎంఅండ్‌హెచ్‌ఓ సన్మానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి. రఘునాథ్ స్వామి తెలంగాణ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానిం చారు. డీఎంఅండ్‌హెచ్‌ఓగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా డైరెక్టర్ రఘునాథస్వామికి అభినందనలు తెలిపారు.

అమిత్ షా రాజీనామా చేయాలి





- సీఐటీయూ దుండిగల్ మండల కన్వీనర్ బొడిగె.లింగస్వామి

నవతెలంగాణ-దుండిగల్

పార్లమెంట్‌లో అత్యంత దారుణంగా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో కొంపల్లిలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ దుండిగల్ మండ ల కన్వీనర్ బొడిగె లింగస్వామి మాట్లాడుతూ ప్రపంచ మేధావి అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవిత మంతా ఈ దేశం కోసం అంకితం చేసిన భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కించపరిచే విధంగా పార్లమెంట్లో కేంద్ర హెూం శాఖ మంత్రి మాట్లా డడం అత్యంత దారుణమని అన్నారు. తక్షణమే అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో బీజేపీ ప్రభుత్వం కావాలని భారత రాజ్యాం గాన్ని నిర్వీర్యం చేయడం కోసం కుట్ర చేస్తున్నారని పేర్కొన్నారు. అంబేద్కర్ చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియ కుండా ఉండాలని కుట్ర చేస్తున్నారని తెలిపారు. అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వాక్యాలను ఖండిస్తూ దేశ ప్రజలందరూ ఉద్యమాలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సత్యం, లక్ష్మయ్య, శ్రీను, దుర్గేష్, రాజు, స్వరూప, లలిత తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వాక్యాలను బేషరతుగా ఉపసంహరించుకోవాలి..

రాజ్యసభలో కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా ప్రతిపక్షాలు ప్రతి రోజు అంబేద్కర్, అంబేద్కరను అనడం ప్యాషన్ అయిందని సీపీఐ మండల కార్యదర్శి పాలబిం దెల శ్రీనివాస్ అన్నారు. ఇన్ని సార్లు భగవంతుని పేరు తలిస్తే ఏడు జన్మల దాక స్వర్గం ప్రాప్తి కలిగేది అని అంబే ద్కర్ని కించపరిచే వాక్యాలను ఖండిస్తూ.. శుక్రవారం దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు ఆశీ.



యాదయ్య ఆధ్వర్యంలో.. నిజాంపేట్లోని ఎస్సీ కాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వాక్యాలకు వ్యతిరేకంగా నిరసన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ మొన్న రాజ్యసభలలో బాబా సాహెబ్ అంబేద్కర్‌ను కించపరిచే వాక్యాలు చేసిన కేంద్ర హెూమ్ మంత్రి భారత దేశ ప్రజల కు బేషరతుగా వెంటనే క్షేమాపణలు చెప్పాలన్నారు. బాబాసాహెబ్ రాజ్యాంగం ద్వారా అని హక్కులను కల్పిం చారు అని గుర్తుచేశారు. రాజ్యాంగం రచించే సమయంలో మిగతా సభ్యులు రకరకాల నిబంధనలు పెడితే అంబేద్కర్ మాత్రం కులం, మతం, లింగ విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి సమాన హక్కు ఉండాలని ఓటు హక్కు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో వాసు, మోహన్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

అమీత్ షా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు క్షమాపణ చెప్పాలి : కుత్బుల్లాపూర్ దళిత సంఘాల ఐక్యవేదిక కార్యచరణ కమిటీ

కుత్బుల్లాపూర్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తమకు దేవుడని.. ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ వద్ద కుత్బుల్లాపూర్ దళిత సంఘాల ఐక్యవేదిక కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో.. ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల మనోభావాలు దెబ్బతీశారన్నారు. భారత రాజ్యాంగానికే ఇది ఘోర అవమానమన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసి మను స్మృతిని అమలు చేసే సంఘ్ పరివార్ కుట్రలో భాగంగానే అమిత్ షా ఇలాంటి వ్యాఖ్యలు చేశారన్నారు. రాజ్యాంగం, జాతీయ జెండా పై బీజేపీకి గౌరవం లేదని మరోసారి నిరూపితమైంద న్నారు. వెంటనే మంత్రి పదవికి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ జేమ్స్ , మాజీ దళిత సంఘాల అధ్యక్షులు మద్దెల సత్యనారాయణ, అధ్యక్షులు అశోక్, శ్రవణ్ కుమార్, అంజన్న దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మంచి నీటి పైప్ లైన్ పనులు ప్రారంభం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

మంచి నీటి పైప్ లైన్ పనులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని ప్రారంభించారు. మూసాపేట్ డివిజన్ చైతన్య బస్తీలో చాలా రోజులుగా కలుషిత మంచి నీరు సరఫరా అవుతుందని స్థానికులు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఫిర్యాదు చేశారు. వెంటనే తూము స్పందించి.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ద్వారా నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడంతో కలుషిత మంచి నీటి సరఫరాకు మోక్షం లభించింది. స్థానికుల నుంచి తరచూ వస్తున్న విజ్ఞప్తుల మేరకు.. మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ పట్టుబట్టి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేత నిధులు మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, తుకారాం, విష్ణు, రాజు,అయిలయ్య యాదవ్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

పునరుద్ధరణీయ ఇంధన వనరుల ఆధారిత విద్యుత్‌తోనే పరిశ్రమలు మనుగడ



- తెలంగాణ రెడ్ కో వైస్ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ వావిళ్ళ అనీల

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పునరుద్ధరణీయ ఇందన వనరుల ఆధారిత విద్యుత్‌తోనే భవిష్యత్తులో పరిశ్రమలు మనుగడ సాధిస్తాయని తెలంగాణ రెడ్ కో వైస్ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ వావిళ్ళ అనీల అన్నారు. గురువారం సాయంత్రం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి గాంధీనగర్‌లో గల(ఐలా కార్యాలయం)స్రామాట్ ఫంక్షన్ హాల్ లో జాతీయ విద్యుత్తు సహజ వనరుల పరిరక్షణ వారోత్సవాల(2024) సందర్భంగా గాంధీనగర్ ఐలా పారిశ్రామికవేత్తల ఆధ్వర్యంలో..ఏర్పాటుచేసిన పునరుద్ధరణీయ ఇందన వనరుల ఆధారిత విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశ్రామికవేత్తలు నాణ్యమైన (ఐ.ఎస్.ఐ)విద్యుత్ పరికరాలనే వాడాలని సూచించారు. ప్రతి పారిశ్రామికవేత్త పునరుద్ధరణీయ ఇందల వనరుల ఆధారిత విద్యుత్ వాడకాన్ని ఉపయోగించుకోవాలని తద్వారా విద్యుత్ ఆదా అవుతుందని తెలిపారు. పునరుద్ధరణీయ ఇంధన వనరుల ఆధారితతో కొనసాగే పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ఆమె పేర్కొన్నారు. అనంతరం పలువురు పారిశ్రామికవేత్తలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెడ్ కో జనరల్ మేనేజర్ జి.వరప్రసాద్,డిప్యూటీ డైరెక్టర్ (నేషనల్ ప్రోడక్టివిటీ కౌన్సిల్)పి.ఆర్.రాజ్ కమల్, డిప్యూటీ జనరల్ మేనేజర్ రమణ, ప్రాజెక్టు డైరెక్టర్ రాధిక, ఐలా చైర్మెన్ పివి.రాజం, పూర్వ చైర్మెన్ ఆర్.శ్యాంప్రసాద్ రెడ్డి, గాంధీనగర్ ఇండస్ట్రీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పైడిపల్లి స్వామి గౌడ్, పలు పరిశ్రమల పారిశ్రామికవేత్తలు ఉన్నారు.



25న మాదాపూర్‌లో బ్రాహ్మిన్ మెగా జాబ్ మేళా



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

డిసెంబర్ 25న హైదరాబాద్ మాదాపూర్‌లోని శ్రీ వెంకటేశ్వర ఫైనాన్స్ కాలేజీలో బ్రాహ్మణ నిరుద్యోగ యువ తీ యువకుల కోసం హైర్ ద బెస్ట్ బ్రెయిన్స్ ఆధ్వర్యంలో .. ఏర్పాటు చేస్తున్న మెగా బ్రాహ్మణ్ జాబ్ మేళా కార్యక్రమంలో బ్రాహ్మణ నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొని... ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగుల పాటి కృష్ణమోహన్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హయర్ ద బెస్ట్ బ్రెయిన్స్ ఫౌండర్ ఆలూరి టీం సభ్యులు మల్లాది చంద్రమౌళిల ఆధ్వర్యంలో గతంలో బ్రాహ్మణుల యువతీ, యువకుల కోసం ఎన్నో జాబ్ మేళాలు నిర్వహించి విజయవంతం సాధించారని పేర్కొన్నారు. వారి నిర్వహణలో మరో మెగా జాబ్ మేళా ను మాదాపూర్‌లో నిర్వహిస్తున్నారని గోగులపాటి ఆయన తెలిపారు. ఇతర దేశాల నుంచి కూడా కంపెనీలు ఈసారి పాల్గొని.. ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు అందించే అవకాశం ఉందన్నారు. నిరుద్యోగులైన బ్రాహ్మణ యువతీ యువకులు జాబ్ మేళాలో పాల్గొని తమ భవిష్యత్తుకు చక్కటి పునాదులు వేసుకోవాలని ఆయన సూచించారు. ఉదయం 9 గం॥లకు నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో అల్పాహారంతో పాటు మధ్యాహ్నం భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేయడం జరుగు తుందని ఆయన పేర్కొన్నారు. ఇంకా ఎన్రోల్ చేసుకోని వారు ఎవ రైనా ఉంటే 9618300709 నెంబర్‌కి కేవలం వాట్సాప్ మెసేజ్ బ్రాహ్మిన్ జాబ్ సీకర్స్ అని మాత్రమే పెట్టాలన్నా రు. దానికి వాట్సాప్‌లో అప్లికేష న్ వివరాలు వస్తాయని తెలిపారు. ఆసక్తిగల బ్రాహ్మణ యువతీ యువకులు అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నూతన కమిషనర్‌కు శుభాకాంక్షలు వెల్లువ..



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో ఇటీవల కూకట్‌పల్లి సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్‌గా పదవీ భాద్యతలు చేపట్టిన గంగాధర్‌ను టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్కనాగ రాజు ఆధ్వర్యంలో.. శుక్రవారం వారికి శాలువాతో సత్కరించి పూల భోకేతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో సమస్యల పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఏ.ల్ గుర్తింపు హెచ్.ఏఎల్ సభ్యులు యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కూతాడి కృష్ణ, జాయింటసెక్రటరీ వెంకటపతి, జాయింట్ సెక్రటరీ నాగార్జున, ఆర్గనైసింగ్ సెక్రటరీ పోలేపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అన్యాయం చేస్తే ఊరుకోం..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కార్మికులకు అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని.. కార్మికులకు తను ఎల్లప్పుడూ అండగా ఉంటానని బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు. జీడిమెట్ల, సుభాష్ నగర్ ఇండస్ట్రియల్ ఏరియాలోని "ఉట్ర ఫ్యాన్ కంపెనీ" లో నరేష్ హెల్పర్‌గా గత కొన్ని సంవత్సరల నుంచి కంపెనీలో పని చేసేవాడు. కంపెనీ యజమాన్యం నరేష్‌కు ఆరు నెలల వేతనం ఇవ్వకుండా.. ఇబ్బంది పెడుతుండడంతో డ్యూటీ మానేయడం జరిగింది. మొత్తం ఆరు నెలల వేతనం రూ.60,000 వేలు ఇవ్వాల్సి ఉండగా.. పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగిన యజమాన్యం నిర్లక్ష్యం వహిస్తూ... పట్టించుకోకపోవడంతో కార్మికుడు విసుగు చెందాడు. తనకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా.. మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్‌ని తన కార్యాలయంలో కలిశారు. తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించారు. కార్మికుడు నరేష్‌కు రావాల్సిన ఆరు నెలల వేత్తనం మొత్తం రూ.60,000 వేలు ఇప్పించడం జరిగింది. తనకు రావలసిన ఆరు నెలల జీతం ఇప్పించి, తనకు న్యాయం చేసి తన కుటుంబానికి అండగా నిలిచిన రవిసింగ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.

క్రిస్టమస్ సెలబ్రేషన్స్‌కు ఆహ్వానం



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపలి కాంగ్రెస్ కార్యాల యంలో తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఆధ్వర్యంలో.. కుత్బుల్లాపూ ర్ నియోజకవర్గంలో జీహెచ్‌ఎంసీ పరిధిలో ఉన్నటువంటి అన్ని డివిజన్‌లో జరగబోయే ఈనెల క్రిస్మస్ సెలబ్రేషన్స్ నిమిత్తమై డివిజన్‌లో వారీగా ఎంపిక చేసి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని కలిశారు. అనంతరం కుత్బుల్లాపూర్ నియోజక వర్గ క్రిస్టియన్ మైనార్టీ ఇన్‌చార్జి కోఆర్డినేటర్ కల్లోజి రవికుమార్, పృథ్వి పాస్లను అందజేసి సెలబ్రేషన్స్‌కి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీని యర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, నియోజకవర్గ పాస్టర్స్ చైర్మెన్ గోడి శేఖర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకోవాలి : బండి రమేష్

బాలానగర్ : కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ కార్యాలయంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో.. కూకట్‌పల్లి నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలానగర్ కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన, పార్టీ కార్యక్రమాలలో భాగంగా.. కూకట్‌పల్లి నియోజకవర్గం ఉన్న క్రైస్తవ సోదరులకు ప్రభుత్వం ఇచ్చే క్రిస్టమస్ కానుకలకు సహాయ సహకారాలను అందించేందుకు ప్రభుత్వానికి సిఫారసు చేయాలని నిర్ణయించారు. నియోజకవర్గం పరిధిలోని క్రైస్తవ సోదరులకు ముఖ్యమంత్రి ఎంట్రీ పాసులకు సంబం ధించి నిర్ణయం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోనున్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకునేలా చర్యలు తీసుకుంటామని బండి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, పాస్టర్స్, క్రైస్తవ సోదరులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



పుట్టినరోజు సందర్భంగా భోజనం పంపిణీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి యువజన కాంగ్రెస్ కలికోట శంకర్ జన్మదిన వేడుకల సందర్భంగా... పేద ప్రజల కడుపు నింపాలని ఒక భావనతో శుక్రవారం బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ వద్ద.. కలికోట శంకర్ భోజనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ యూత్ ప్రెసిడెంట్ సుల్తాన్, కలికోట మహేష్, బాలరాజు, జిబెన్, నవాజ్, పాల్గొన్నారు.



ఆర్య వైశ్య వాసవి కన్యకపరమేశ్వరి ఆలయంలో, అయ్యప్ప స్వాములకు మండలము 41 రోజులు భిక్ష (అన్న సమారాధన) కార్యక్రమంలో భాగంగా.. శుక్రవారం గంది లక్ష్మి ఆధ్వర్యంలో.. ఆలయానికి చెందిన కోలాటం మహిళా బృందం సౌజన్యంతో, అయ్యప్ప స్వాములకు భిక్ష (అన్న సమారాధన) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వైస్ చైర్మెన్ నేతి శంకర్ గుప్త, వర్కింగ్ ప్రెసిడెంట్ గంజి స్వామి గుప్తలు, కోలాట మహిళా బృందాన్ని శాలువాతో సత్కరించి అభినందించారు. దేవ దేవుడు, హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలు వారిపై, వారి కుటుంబాలపై ఎల్లపుడూ ఉండాలని కాంక్షిస్తున్నామని తెలిపారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండించిన రంగారావు..



నవతెలంగాణ-కూకట్‌పల్లి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ కేసులు పెట్టడాన్ని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ఖండించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా.. కేటీఆర్‌ని ఏదో ఒక విధంగా, కేసులు పెట్టి జైల్లో వేయాలని చూస్తున్నాడన్నారు. రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల మీద ఎప్పుడైనా రివ్యూ మీటింగ్ పెట్టిన దాఖలాలు లేవు అన్నారు. కానీ కేటీఆర్‌ని ఏ విధంగానైనా జైల్లో వేయాలని, గంటలు గంటలుగా పోలీస్ డిపార్ట్‌మెంట్, తోటి మంత్రులను కూర్చో బెట్టుకొని ప్లాన్ చేయడం, తన కక్షపూరిత వ్యక్తిత్వానికి నిదర్శనమ న్నారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగం గా.. నిన్నటి వరకి ముఖ్యమంత్రి మీద పోటీ చేసిన పట్నం నరేందర్ రెడ్డిని అక్రమ కేసు బనాయించి జైల్లో ఉంచారు. ఇప్పుడు కేటీఆర్ పైన అక్రమ కేసు బనాయించి జైల్లో వేయాలని చూస్తున్నారని అన్నారు. మీరు ఎంత చేసిన భయపడే వాళ్ళు ఎవరూ లేరని.. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారని అన్నారు.

చర్చ్ పాస్టర్‌లతో ఎమ్మెల్యే సమావేశం



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శుక్రవారం నియోజకవర్గంలోని పలు చర్చిలలో ఫాదర్‌లతో సమావేశమయ్యారు. క్రిస్మస్ సందర్భంగా క్రిస్టియన్స్ సోదరులకు చర్చిల ద్వారా ప్రభుత్వం తరపున లక్ష రూపాయలను కానుక విషయంపై చర్చి చర్చించారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పలు చర్చ్‌ల పరిస్థితులు, సమస్యలపై ఎమ్మెల్యే పాస్టర్లను అడిగి తెలుసుకున్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణం సర్వే పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలనలో కాలి స్థలం ఉన్నవారు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటి స్థలాన్ని అధికారులు పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సర్వేలో భాగ శుక్రవారం సికింద్రాబాద్ అడ్డగుట్టలో జీహెచ్‌ఎంసీ ఆఫీసర్లు అప్లై చేసుకున్న దరఖాస్తులను చూసి ఆధార్, ఇంటిముందు యజమాని ఫోటో, ఆన్లైన్ ద్వారా సర్వే నిర్వహిస్తున్న క్రామాన్ని కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ, కేకేసీ సికింద్రాబాద్ డీసీసీ జిల్లా చైర్మెన్ గంట రాజు, సాగర్, భూపతి, హరి పరిశీలించారు.



కొకైన్ విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

గోవా నుంచి హైదరాబాదుకు కొకైన్ తీసుకొని వచ్చి జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 7లో అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ ఎస్టిఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం వారిని జూబ్లీహిల్స్ ఎక్సైజ్ పోలీస్ అధికారులకు అప్పజేప్పారు. కేసు నమోదు చేసిన జూబ్లీహిల్స్ ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జూబ్లీహిల్స్ నియోజకవర్గం, కృష్ణానగర్‌కు చెందిన సయ్యద్ హజార్ అస్మి షార్ట్ ఫిలిం ఫోటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నాడు. అతని స్నేహితుడు బంజారాహిల్స్‌కి చెందిన కాంతి కుమార్‌తో కలిసి గోవా నుంచి ఒక గ్రాము కొకైన్ రూ.6000కు కొనుగోలు చేసి, తీసుకుని వచ్చి హైదరాబాదులో 14 వేలకు అమ్ముతున్నట్టు పక్కా సమాచారంతో, ఇద్దరినీ జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 7 లో అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 11.5 గ్రాముల కొకైన్ , రెండు యాక్టివా స్కూటీ లను, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. కేసు విచారణలో 2023లో సయ్యద్ అజార్ హష్మీపై గతంలో దబీర్‌పుర పోలీస్ స్టేషన్‌లో కేసు ఉన్నట్లు గుర్తించారు. అనంతరం వారిని రిమాండ్‌కు తరలించారు.



జీహెచ్‌ఎంసీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జీహెచ్‌ఎంసీ కార్మికులకు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, సీఐటీయూ హైదరాబాద్ సెంట్రల్ సిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ఫిలింనగర్ బస్టాప్ దగ్గర పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ.. హైకోర్టు తీర్పు ప్రకారం అందరినీ పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రయివేట్ కాంట్రాక్టులు రద్దు చేయాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, జీహెచ్‌ఎంసీలో పనిచేస్తున్న ఎస్ఎఫ్ఏలకు 30 వేలు వేతనం ఇవ్వాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి నెల చీపుర్లు, పారలు, గంపలు, గ్లౌజులు, పనిముట్లు ఇవ్వాలని ప్లే కార్డ్స్ పట్టుకొని భారీ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు మున్సిపల్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి సి మల్లేష్, మున్సిపల్ నాయకురాలు గంగమ్మ, తిరుపతమ్మ, బుజ్జమ్మ, నిరంజన్ అమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణలో మహిళలకు సైతం సమాన హక్కు కల్పించాలి

నవతెలంగాణ-ఓయూ

ఎస్సీ వర్గీకరణలో మహిళలకు సమాన హక్కులు కల్పించాలని మాదిగ మహిళా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షురాలు పాలడుగు మేరీ మాదిగ అన్నారు. బురుగుల రామకృష్ణ భవన్‌లో సుప్రీం కోర్టు తీర్పును సమర్ధిస్తూ ఎస్సీ వర్గీకరణలో భాగంగా మహిళలకు అన్నింట్లో సమాన హక్కులు కల్పించాలన్నారు. ఆడవారికి అందులో జోగిని, మాతంగి, మాతమ్మ చర్మకార, పారిశుద్ధ్య కులాల మహిళలకు, ఎస్సీ మహిళలకు సైతం సమాన వాటా ఉండాలన్నారు. విద్య, ఉద్యోగ, సంక్షేమ రంగాల్లో సమాన హక్కులు కల్పించాలన్నారు. ఏక సభ్య కమిషన్ చైర్మెన్ షమీమ్ అక్తర్‌ని రీసెర్చ్ స్కాలర్స్‌తో, మాదిగ మహిళా సమాఖ్య సభ్యులతో పాటు కలిసి అమె వినతిపత్రం అందజేశారు. దీని ద్వారా ఆడవారికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఆత్మ విశ్వాసంతో ప్రతి ఆడపిల్ల ఆత్మ గౌరవంతో బతకాలని అమె మీడియాకు వెల్లడించారు. ఈ సమావేశంలో మేరీ మాదిగతో పాటు సభ్యులు రాణి, ధనలక్ష్మి, సుజాత రీసెర్చ్ స్కాలర్స్ ప్రణతి, కవిత, పాల్గొన్నారు.



అగ్ని ప్రమాద స్థలాన్ని పరిశీలించిన కోట నీలిమ

నవతెలంగాణ-బేగంపేట్

మొండా మార్కెట్ ప్రాంతంలో దగ్ధమైన స్థలాన్ని పరిశీలించి, దుకాణదారులు జాగ్రత్తలు తీసుకోవాలని సనత్ నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ కోట నీలిమ తెలిపారు. అమె శుక్రవారం మొండ మార్కెట్‌లో పర్యటించి మాట్లాడారు. అగ్ని ప్రమాదంలో ఐదు దుకాణాలు దగ్ధమవడం గమనార్హమన్నారు. ప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు. అక్కడి పరిస్థితులపై అధికారులతో చర్చించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కొన్ని మెరుగులు చేర్చాల్సిన అవసరం ఉందని స్పష్టంచేశారు. ప్రత్యేకంగా కొన్ని అంశాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. మరింత వీధి దీపాల ఏర్పాటు, మెరుగైన డ్రయినేజ్ వ్యవస్థ, పోలీసుల క్షేత్రస్థాయి హాజరు పెంపు, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అనంతరం అగ్ని ప్రమాదం వల్ల నష్టపోయిన వారికి తక్షణం నష్టపరిహారం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు జీహెచ్‌ఎంసీ, టీఎస్ఎస్‌పీడీసీఎల్, హెచ్ఎంపీడబ్ల్యూఎస్ఎస్‌బీ, హైదరా బాద్ సిటీ పోలీసు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాలుష్య రహిత సమాజం కోసం కృషి

- విధిగా ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

75వ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ వెనుక భాగంలో ఉన్న లింక్ రోడ్డు ప్రాంతంలో పెద్దయెత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్య అతిథిగా హైదరాబాద్ నగం ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి ఐఏఎస్, కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, అటవీ శాఖ అధికారులతో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజాపాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా యావత్ తెలంగాణ ప్రజలు ముఖ్యంగా జీహెచ్‌ఎంసీ పరిధిలో ఉన్న ప్రతి పౌరుడు, విద్యార్థులు, ఉద్యోగులు అందరూ ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటే సంకల్పం తీసుకోవాలనీ పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో హైదరాబాద్ కాలుష్యం నుంచి రక్షించే బాధ్యతను తీసుకోవాలనీ దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యంతో పాఠశాలలు బంద్ చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. తాద్వారా వలసపోయి వేరే చోట బ్రతికే పరిస్థితి ఏర్పడిందన్నారు. హైదరాబాద్‌కి అలాంటి పరిస్థితి రాకుండా ఉండడానికి ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందని ఇందులో భాగంగానే కాలుష్యాన్ని నివారించడానికి వాహనాలకు ఈవీ పాలసీ తీసుకొచ్చిందన్నారు. హైదరాబాద్ నగరంలో అన్ని వాహనాలు ఆర్టీసీ బస్సులు, ఆటోలు, ఎలక్ట్రిక్ వాహనాలుగా మారుస్తున్నామని కాల పరిమితి పూర్తి చేసుకున్న జీహెచ్‌ఎంసీ వాడే వాహనాలు స్క్రాప్‌కి ఇచ్చి ఈవి వెహికిల్‌గా మారుస్తామని 15 ఏండ్లు దాటిన వాహనాలు స్క్రాప్ పాలసీ తీసుకొచ్చామని అన్నారు. చెట్లు చాలా అవసరం సామాజిక బాధ్యతగా రోజు వారి కార్యక్రమాల్లో మొక్కలు నాటడంపై ముఖ్యంగా యువత కాలేజీ స్కూల్లో చదివే విద్యార్థులు విధిగా ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలనీ కోరుతూ.. ప్రజలందరికీ విజ్ఞప్తి వాతావరణాన్ని కాపాడటం పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని కేవలం ప్రభుత్వంతో కాదని ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జూబ్లీహిల్స్ సర్కిల్ 18, డీసీ ప్రశాంతి, ఏఎంహెచ్ఓ, భార్గవ్ నారాయణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, జీహెచ్‌ఎంసీ, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

జలమండలి భూమి కబ్జా కాలేదు

- ఆ ప్రచారంలో వాస్తవం లేదు
- రెవెన్యూ, పోలీసు, హైడ్రా అధికారులతో సంయుక్త తనిఖీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నంబర్.10లో ఉన్న జలమండలి 2.20 ఎకరాల భూమి కబ్జాకు గురైందని వివిధ మాధ్యమాల్లో ప్రచారమైన విషయం అవాస్తవమని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి స్పష్టం చేశారు. వివిధ పత్రికలు, మాధ్యమాల్లో జరిగిన ప్రచారంతో జలమండలి అధికారులు అప్రమత్తమయ్యారు. శుక్రవారం రెవెన్యూ, హైడ్రా, పోలీసు అధికారులతో కలసి జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి ప్రత్యేకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో రెండు చోట్ల 2.20 ఎకరాల జలమండలి భూమి ఉందని తెలిపారు. ఒక దగ్గర ఎకరా భూమి ఉందని అక్కడ జలమండలికి చెందిన 6 ఎంఎల్ సామర్థ్యం కలిగిన రిజర్వాయర్ ఉందని తెలిపారు. బంజారాహిల్స్ రోడ్ నం. 2, 10, 14 ప్రాంతాల ప్రజలకు ఇదే రిజర్వాయర్ నుంచి తాగునీటి సరఫరా చేస్తున్నామన్నారు. దీనికి 150 మీటర్ల దూరంలో మరో 1.20 ఎకరాలు ఉందని చెప్పారు. అయితే ఇది రాళ్లతో కూడిన ఖాళీ స్థలం కావడంతో రెవెన్యూ అధికారుల చేత సర్వే నిర్వహించి స్పష్టమైన సరిహద్దులు కూడా ఏర్పాటు చేశామన్నారు. దీంతోపాటు ఈ స్థలంపై తెలంగాణ హైకోర్టు స్టేటస్ కో ఆర్డర్ సైతం ఉన్నట్టు వివరించారు. హైకోర్టు ఆదేశాల మేరకే అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదని తెలిపారు. వివిధ దినపత్రికలు, మాధ్యమాల్లో వచ్చిన ప్రచారం అవాస్తవమన్నారు. ఈ కబ్జా అంశంపై హైకోర్టులో అఫిడవిట్ సైతం దాఖలు చేస్తామని తెలిపారు.

ఎలివేటెడ్ కారిడార్ సర్వే పనులు ప్రారంభం



- పేదలకు తగిన నష్టపరిహారం ఇవ్వాలి: ప్రతాప్ డిమాండ్

నవతెలంగాణకంటోన్మెంట్

ప్యారడైస్ నుంచి మిలిటరీ డైరీ ఫారం వరకు నిర్మించే ఎలేవేటేడ్ కారిడార్ నిర్మాణం కోసం శుక్రవారం న్యూబోయినపల్లి సంజీవయ్య నగర్ బస్తీ ప్రధాన రోడ్డులో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చెందిన సిబ్బంది భూసేకరణ హెచ్ఎండీఏ అధికారులు ఈ సర్వే కార్యక్రమం మొదలుపెట్టారు. అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని స్థానికులు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్‌కు సమాచారం ఇవ్వడంతో జంపన సంజీవయ్య నగర్ చేరుకొని అధికారులతో మాట్లాడారు. సంజీవయ్య నగర్‌లో పేదలు నివసిస్తారనిస్థలం కోల్పోయిన వారికి తగినవిధంగా నష్ట పరిహారం చెల్లించడంతో పాటు స్థలం కేటాయించి ఇండ్లు కట్టించాలని అధికారులకు సూచించారు. 1970లో పేదలకు ఇండ్లు కట్టించి ఇచ్చారని చెప్పారు. భూసేకరణలో చాల మంది వారి భూమిని కోల్పోతున్నారని జంపన అన్నారు. అధికారులు, డిప్యూటీ కలెక్టర్ రాజేశం, కంటోన్మెంట్ బోర్డు సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

పాన్ షాప్‌లో మంటలు



నవతెలంగాణ-బేగంపేట్

అర్ధరాత్రి మహంకాళీ పీఎస్ పరిధిలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. తాజ్ మహల్ త్రిస్టార్ హొటల్ ఎదురుగా ఉన్న పాన్‌షాప్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. మంటలకు కారణం దేవుడికి పెట్టిన దీపం అంటుకొని మంటలు వ్యాపించినట్టు అధికారులు గుర్తించారు.

పోలీసు స్టేషన్‌లో భార్యా భర్తలు హల్‌చల్

- పోలీసు వాహనం అద్దాలు ధ్వంసం.. లేడీ కాని స్టేబుల్ చేయి కొరిన నిందితురాలు



నవతెలంగాణ-బేగంపేట్

ఓ వ్యక్తి బ్యాగు, డబ్బులు బలవంతంగా లాకున్న కేసులో పోలీసు స్టేషన్‌కు వచ్చిన ఓ జంట తాగిన మత్తులో స్టేషన్‌లో హంగామా సృష్టించారు. ఫిర్యాదు చేసిన వ్యక్తిని, ఆస్పత్రికి తీసుకెళ్తున్న క్రమంలో పోలీసు కానిస్టేబుల్ చేయి కొరికి, ఇదేమని మందలించినందుకు తమనే అరెస్టు చేస్తారా.. అంటూ స్టేషన్‌పై రాళ్లు రువ్వారు. స్టేషన్‌లో పార్కు చేసిన పోలీసు వాహనం అద్దాలు పగుల గొట్టారు. ఈ సంఘటన సికింద్రాబాద్ గోపాలపురం పోలీసు స్టేషన్‌లో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గోపాలపురం ఇన్‌స్పెక్టర్ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీ రాజమండ్రి, కొంతమూరుకు చెందన భార్యాభర్తలు ములగాల వెంకట రమేష్ నాయుడు, లక్ష్మి రెండు నెలల క్రితం ఉపాధి కోసం నగరానికి వచ్చి మియాపూర్‌లో నివాసముంటు న్నారు. కాగా వెంకట రమేష్ జేబీఎస్‌లో డ్రైవర్‌గా పనిచేస్తుంటాడని, భార్య లక్ష్మి కూడా అక్కడే కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కాగా ఇద్దరు ప్రతి రోజు సాయంత్రం కాగానే మద్యం తాగుతూ.. సికిం ద్రాబాద్ రైల్వేస్టేషన్ ఫుట్‌పాత్‌పై ఉంటూ మద్యం మత్తు లో చోరీలకు పాల్పడుతున్నారు. ఇదిలా ఉండగా ఎల్బీన గర్‌లోని ఓఎల్డ్‌ఏజ్‌హోమ్లో కేర్‌టేకర్‌గా పనిచేస్తున్న సైద య్యరావు అనే వ్యక్తి సికింద్రాబాద్ సందర్శిణి హొటల్ వద్ద బస్ కోసం వేచి ఉండగా, అప్పటికే అక్కడ మద్యం మత్తులో తిరుగుతున్న భార్యాభర్తలు ఇద్దరు కలిసి అతడి దగ్గరున్న బ్యాగును లాక్కున్నారు. సైదయ్యరావు వారిని ప్రతిఘటించడంతో అతనిపై దాడికి పాల్పడి అతని చేయికొరికి అతని జేబులో ఉన్న వేయి రూపాయలు లాక్కొన్నారు. ఈ ఘటనను గమనించి స్తానికుల సహా యంతో సైదయ్య రావు వారిద్దరినిపట్టుకుని స్టేషన్‌కి అప్పగించారని తెలిపారు.

పోలీసు స్టేషన్‌తో హంగామా..

పోలీసు స్టేషన్‌కురాగానే ఇద్దరు భార్యాభర్తలు పెద్దగా అరుస్తూ నానా రభస చేశారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపై రాళ్లు రువ్వారని తెలిసింది. అంతటితో ఆగకుండా స్టేషన్ ఆవరణలో ఉన్న పోలీసు జీపుపై రాళ్లు రువ్వడంతో అద్దాలు పగిలిపోయాయి. మద్యం మత్తులో ఉన్న వీరిని వైద్య పరీక్షల కోసం గాంధీ ఆస్పత్రికి తరలిస్తుండగా లక్ష్మి వెంట ఉన్న లేడీ కానిస్టేబుల్ చేయి కొరికింది. దీంతో కానిస్టేబుల్ చేతికి తీవ్ర గాయమైంది. దీంతో వారిపై చోరీ కేసుతో పాటు పోలీసు స్టేషన్‌లో హంగామా సృష్టించి పోలీసులపై దాడికి పాల్పడిన, వాహనాన్ని ధ్వంసం చేసినందుకు మరో న్యూసెన్స్ కేసు నమోదు చేశారు. ఇద్దరిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు వెల్లడించారు.

బోరబండలో అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

పార్లమెంట్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మీద చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా, బోరబండ డివిజన్ వీకర్ సెక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా దిష్టి బొమ్మ దహనం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహనికి పాలతో అభిషేకం చేసి, అమిత్‌షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని బోరబండ కార్పొరేటర్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసివుద్దీన్ డిమాండ్ చేశారు. అనంతరం బాబా మాట్లాడుతూ.. రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వలన మాత్రమే, భారత దేశంలో ఎస్సీ, బీసీ, మైనార్టీలు, తమ హక్కులను పొందుకుంటున్నారని అన్నారు. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి వెంటనే క్షమాపణలు చెప్పాలని, పదవికి రాజీనామా చేయాలని హెచ్చరించారు. లేనియెడల దేశవ్యాప్తంగా ఎస్సీ, బీసీ, మైనార్టీలు తిరగబడతారని, బీజేపీకి బుద్ధి చెప్తారని, 29 రాష్ట్రాలలో బీజేపీకి పరాభవం జరుగుతుందని అన్నారు. రాహుల్ గాంధీ ప్రభంజనం దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బండారి అశోక్, కాసుమొల్ల యాదగిరి (జై భీమ్ యాదిగిరి), అనంద్ కుమార్, దేవెందర్ రజి, షెక్ వలి, కాసుల మహేష్, గోగుల్ల వెంకటేష్, కసన్న, మహేందర్ గౌడ్, బ్రాజ్ గౌడ్, మున్నా కృష్ణ, కవిత, యాదమ్మ, లక్ష్మి నాయక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అలంకరణ ద్వారా గుర్తింపు : కార్పొరేటర్



నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ కృషితో రామంతపూర్ ప్రధాన రహదారి డివైడర్ మధ్యలో పూల మొక్కల కుండీలు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కార్పోరేటర్ శుక్రవారం ఏర్పాటు చేసిన పూల మొక్కల కుండీలను పరిశీలించారు. పూల మొక్కల సంరక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇలా అలకంరణ ద్వారా నగరానికి గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు యూబీడీ సర్కిల్ మేనేజర్ నరసింహారావు, బీజేపీ సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, న్యాలకొండ సుమన్ రావు, ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, పారుపల్లి హనుమంతరావు, పీసరి శంకర్, యూబీడీ టెక్నికల్ సూపర్‌వైజర్ నర్గింగరావు తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి




- టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్

నవతెలంగాణ-ఓయూ

నేడు ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట నిర్వహించనున్న ప్రజా పాలన కృతజ్ఞత సభకు చేస్తూన్న ఏర్పాట్లను టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్, ఓయూ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు మెడ శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు చేస్తున్నరు. ముఖ్య అతిథిగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, చైర్మెన్లు రానున్నట్లు చెప్పారు. 54000 ఉద్యోగాలు భర్తీ చేసిన ప్రజాపాలనకు ధన్యవాదములు తెలపాలని యువతకు, విద్యార్థులకు చనగాని దయాకర్ పిలు పునిచ్చారు. సభలో కళాకారుల ఆటపాటలు ఉంటాయన్నారు. ఓయూలో గతంలో ఎప్పుడు లేని విధంగా భారీ వేదికతో పాటుగా ఓయూ ప్రధాన రహదారి వెంట భారీగా స్వాగత ద్వారాలు ఏర్పాటు చేశారు. 8,000 వరకు విద్యార్థులు, యూత్ వస్తారని వారికి తగ్గట్లుగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ ఓయు ప్రెసిడెంట్ మేడ శ్రీనివాస్, మోహన్, సుమన్ గౌడ్, వినయ్, మల్లేష్, ప్రసాద్, సురేష్ నాయక్ విద్యార్థులు పాల్గొన్నారు.

రామానుజన్ వల్లనే కంప్యూటర్ సైన్సులో విప్లవాత్మక మార్పులు



- రిజిస్ట్రార్ ప్రొ.నరేష్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ, మాథెమాటిక్స్ విభాగం ఆధునిక ప్రపంచంలో గణితశాస్త్రం-అప్లికేషన్‌లు, సవాళ్లు అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సదస్సు ప్రారంభోత్సవానికి ముఖ్య అతితులుగా ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. జి. నరేష్ రెడ్డి పాల్గొన్నారు. సదస్సును ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రామానుజన్ జయంతి సందర్భంగా గణిత విభాగంలో నిర్వహిస్తున్న జాతీయ సదస్సును నిర్వహించడం అభినందనీమన్నారు. రామానుజన్ కనుగొన్న థీరీస్ వల్లనే ఈనాటి కంప్యూటర్ సైన్స్ విప్లవాత్మకమైన మార్పులకు నాంది అయిందన్నారు. కామర్స్‌లో సైతం గణిత అప్లికేషన్స్ ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. ఉదాహరణకు క్యాపిటల్ మార్కెట్ మాథమెటిక్స్ విద్యార్థులు అన్నింటిలో చురుగ్గా ఉంటారని, నేటి విద్యార్థులు బేసిక్ మాథ్స్ అప్లికేషన్‌లో పట్టు సాధించాలని, గణితంలో గొప్ప పరిశోదలను చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సదస్సులో అతిథిగా యూనివర్సిటీ అఫ్ హైదరాబాద్ ప్రొ.పద్మావతి పాల్గొని రామానుజన్ గొప్పతనం గురించి, మహిళ గణిత శాస్త్రవేత్తలు తయారు కావాలని కోరారు. ఈ సదస్సులో ఓయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.గుండా.ప్రభాకర్, సదస్సు కన్వీనర్ ప్రొ. కృష్ణా రెడ్డి, సదస్సు ఆర్గనైజింగ్ సెక్రెటరీస్ ప్రొ. నాగరాజు, ప్రొ. ఫణీంద్రా, సదస్సు కో-కన్వీనర్ ప్రొ. హరిసింగ్, సీనియర్ ప్రొ. కిషన్, ప్రొ. సురేందర్ రెడ్డి, బీఓ ఎస్ ప్రొ. ధనలక్ష్మి, ప్రొ.కిరణ్, ప్రొ. వెంకట్ లక్ష్మి, ప్రొ. శ్రీనివాస్ పీజీ, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
శనివారం | డిసెంబర్ 21, 2024 | www.navatelangana.com

స్ట్రీట్ లైట్ మరమ్మత్తులు చేయించాలి



నవతెలంగాణ సుల్తాన్‌బజార్

గోషామహల్ నియోజకవర్గంలో జాంబాగ్ డివిజన్ పరిధిలోని ఏరియాల్లో స్ట్రీట్ లైట్లు ఎక్కడ కూడా వెలగడం లేదని, దీంతో రాత్రి వేళల్లో రాకపోకలు సాగించే వారు ఇబ్బందులకు గురవుతు న్నారని బీజేపీ జాంబాగ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణ (కట్టప్ప) అన్నారు. శుక్రవారం హిందీ నగర్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో గల కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. గోషామహల్ సర్కిల్-14 జీహెచ్ఎంసీ స్ట్రీట్ లైట్ సెక్షన్ విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. కాలినడకన వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ హయంలో ప్రజలకు భద్రత లేకుండా పోయిందని ఆరోపించారు. ఈ సమస్యపై జీహెచ్ఎంసీ విద్యుత్ అధికారులు స్ట్రీట్ లైట్లు మరమ్మత్తులు చేసి ప్రజల సమస్యలు తీర్చాలని కోరారు.

స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-ముషీరాబాద్

స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ 2025 డైరీని శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని సుందర య్య విజ్ఞాన కేంద్రంలో జిల్లా అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, అఖిల భారత స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ప్రధా న కార్యదర్శి గౌడి సుధాకర్, పెన్షనర్స్ జేఏసీ సెక్రటరీ జనరల్ శుభాకర్, రచయిత్రి గౌ జూపాక సుభద్రలు స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్, తెలంగాణ పక్షాన రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు వీఆర్ దేశ్ పాండే, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవీ. నరసింగరావు, ఆర్థిక కార్యదర్శి బైరి నర్సయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు వీ.రామ మనోహర్‌లు పాల్గొన్నారు.

పుస్తకాలు మనిషి జీవితాన్ని ప్రభావితం చేస్తాయి







● హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో వక్తలు

నవతెలంగాణ-ముషీరాబాద్

పుస్తకాలు మనిషి జీవితాన్ని ప్రభావితం చేస్తాయని హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో వక్తలు తెలిపారు. ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో మొదటి సెషన్‌కు నందిని సిద్ధారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వక్తలుగా మామిడి హరికృష్ణ, నాలేశ్వరం శంకరం, శివకుమార్, వీరేందర్, పొట్లపల్లి శ్రీనివాసరావు, తాయమ్మ, పసునూరు శ్రీధర్‌బాబు, ముద్రబోయిన రచన, రచయితలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నచ్చిన పుస్తకం యొక్క విశేషాలను పంచుకున్నారు. అనంతరం రెండోసెషన్‌కు సంగిశెట్టి శ్రీనివాస అధ్యక్షత వహించారు. ఈ సెషన్‌లో వక్తలుగా రవికుమార్, మల్లారెడ్డి, మోత్కూరు శ్రీనివాస్, చింతపల్లి సుదర్శన్, మంచి పుస్తకం భాగ్యలక్ష్మి, అలివేలు, రచయితలు హాజర య్యారు. సజయ కాకర్ల అధ్యక్షతన జరిగిన నచ్చిన పుస్తకం మూడో సెషన్ లో అజయ్, చంద్రమౌళి, ఉదయమిత్ర , దామోదర చారి, నందిత, జీవి రత్నాకర్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా రచయితలు మాట్లాడుతూ పుస్తకాలు మనిషి జీవితాన్ని ఎంతగానో ప్రభావితం చేస్తాయన్నారు. పుస్తకాలు మిత్రుడి లాగ ఉంటూ సన్మార్గంలో ప్రయనింపజేసేలా ఉంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం చేయాలని పుస్తక పఠనంతో అమితమైన జ్ఞానం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పుస్తక ప్రేమికులు పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే కాలేరు

నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట నియోజకవర్గంలో ఉన్న అన్ని రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుటున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గోల్నాక డివిజన్‌లోని అంజుమాన్ బాడలో రూ.10లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్ గౌడ్‌తో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్‌పేట,బాగ్ అంబర్‌పేట తదితర డివిజన్లలో ఉన్న బస్తీలు, కాలనీల్లో సీసీ, బీటీ, వీడీసీసీ రోడ్లను నిర్మించడం జరిగిందన్నారు. డ్రయినేజీ, మంచినీటి వ్యవస్థలను కూడా నెలకొల్పామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సురేష్ గౌడ్, నర్సింగయాదవ్, ప్రభాకర్, లక్ష్మీ బుచ్చిరెడ్డి, సంతోష్, రుద్ర తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఇండోర్ క్రీడా పోటీలను ప్రారంభించిన డాక్టర్ ముజీబ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ఆదేశాల మేరకు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆట పోటీల భాగంగా శుక్రవారం మహిళల ఇండోర్ ఆట పోటీలకు కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ కోశాధికారి సయ్యద్ అసదుద్దీన్, కేంద్ర సంఘం క్రీడా కార్యదర్శి బోలిగిద్ద శంకర్, జిల్లా మాజీ కార్యదర్శి జి.ప్రభాకర్, మాజీ సభ్యురాలు జానకి, ప్రత్యేక ఆహ్వానితులు సీమ ముజీబ్, కుమారి బి.రెచల్ పాల్గొన్నారు. శుక్రవారం జరిగిన మహిళల ఆట పోటీలలో టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్, రంగోలి పోటీలు జరిగాయి. స్వామినాథన్ క్రికెట్ మెమోరియల్ టోర్నమెంట్ భాగంగా నాలుగవ రోజు కమర్షియల్ టాక్స్ జట్టుపై చీఫ్ రేషన్ ఆఫీస్ జట్టు, డీఈఓ జట్టుపై యూత్ ఫోర్స్ విజయాలు సాధించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, సభ్యులు ఖాలిద్ అహ్మద్, వైదిక్ శాస్త్ర, ముఖీమ్ ఖురేషి, శ్రీధర్ నాయుడు, గీతా సింగ్, సుజాత, మొహమ్మద్ వహీద్, ముహమ్మద్ ముస్తఫా షరీఫ్ పాల్గొన్నారు. ఆట పోటీలకు వచ్చిన ఉద్యోగులందరికీ భోజన సదుపాయాలు కల్పించారు.

అరుదైన పుస్తకాలు ఉద్యోగార్థులకు ఉపయుక్తం

● పీఐబీ ఏడీజీ శ్రుతి పాటిల్

నవతెలంగాణ సిటీబ్యూరో

హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటైన పుస్తక ప్రదర్శనలో కేంద్ర సమాచార, ప్రసార శాఖ మీడియా విభాగానికి చెందిన ప్రచురణల విభాగం స్టాల్‌ను హైదరాబాద్ పీఐబీ (పత్రికా సమాచార కార్యాలయం) అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాటిల్ మాట్లాడుతూ.. సమాచార శాఖ ప్రచురించే అరుదైన పుస్తకాలు ఉద్యోగార్థులకు ఎంతో ఉపయుక్తం అని అన్నారు. పబ్లికేషన్స్ డివిజన్ అనేది భారత ప్రభుత్వానికి చెందిన ముఖ్యమైన పుస్తక ప్రచురణ విభాగమని, ప్రభుత్వ పథకాల గురించి సమగ్రమైన సమాచారాన్నందించే కీలకమైన పత్రాలను, పుస్తకాలను ఈ విభాగం ప్రచురిస్తుందని వెల్లడించారు. జాతీయ ప్రాముఖ్యం గల వారసత్వం, భారతీయ విలువలు వంటి అంశాల నుంచి సమకాలీన అంశాల వరకూ విభిన్నమైన ఇతివృత్తాలు గల పుస్తకాల ప్రచురణలను ఈ విభాగం చేపడుతుందని చెప్పారు. ఆర్థిక ప్రగతి, గ్రామీణ పునరుజ్జీవనం, సామాజిక అభివృద్ధి, సాహిత్యం, సంస్కృతి, బాల సాహిత్యం, ఉపాధి సంబంధిత సమాచారం వంటి భిన్న అంశాలకు సంబంధించిన పుస్తకా లను ఈ శాఖ ప్రచురిస్తోందని వెల్లడించారు. ముఖ్యమైన అంశాలపై అవగాహనను పెంపొందించుకునేందుకు ఈ పుస్తకాలను చదవాలని యువతకు ఉద్యోగార్థులకు సూచించారు. గాంధేయ సాహిత్యం, స్వాతంత్ర్య సమరయోధులు, కళలు, చరిత్ర, రక్షణ, రాష్ట్రపతి భవన్, రాష్ట్రపతి, ప్రధానమంత్రుల ప్రసంగాలు, బాల సాహిత్యం వంటి అనేక రంగాలకు చెందిన విలువైన పుస్తకాలు స్టాల్‌లో అందుబాటులో ఉంటాయని ప్రచురణల విభాగం సహాయ డైరెక్టర్ మహమ్మద్ సిరాజుద్దీన్ తెలియజేశారు. హైదరాబాద్ పుస్తకప్రదర్శనలోని 101, 102 నంబరు స్టాళ్లను సందర్శించి, ప్రచురణల విభాగం అందించే రాయితీలను వినియోగించుకుని పుస్తకాలను కొనుగోలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక పుస్తకాలపై 90శాతం వరకూ రాయితీ లభిస్తోందని సిరాజుద్దీన్ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT AND SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B NAGAR
O.S.No.478 of 2023

Between:-
Vakiti Raji Reddy ...Plaintiff
And
Smt.Vakiti Laxmamma & others ...Defendants

To,
Defendant No.6
Smt.Bhavani, D/o Late.Vakiti Padma Reddy, Aged about 36yrs, Occ: Software Employee, R/o.Plot No.36, Road No.1, Trinkle Homes, Chanikyapuri Colony, Nagole, Hyderabad, Telangana State.

Whereas, the above said plaintiff has instituted the above suit against you for partition and for separate possession for 1/8th share in the suit schedule of property in favour of the plaintiff, you are defendant No.6 hereby summoned to appear before Hon'ble V Addl. District and Sessions Judge, R.R.District, at LB Nagar in person or by a pleader on the 31st day of January,2024 at 10:30 AM to answer the same, failing which the suit will be disposed of ex parte.

//BY THE ORDER OF THE COURT//
Sd/-
KONDA SRINIVAS, Advocate
Off.:3-3-222, LBNagar, Hyderabad500074, Telangana State M:9030923923

IN THE COURT OF THE PRINCIPAL FAMILY COUR JUDGE: CITY CIVIL COURT: AT: SECUNDERABAD
F.C.O.P.No.118 of 2024

BETWEEN:
Gandagundi Sudheer. ...Petitioner
And
Gundagunda Vijayalaxmi. ...Respondent

To
Mrs.Gundagunda Vijayalaxmi, W/o.G.Sudheer, aged about 32yrs, Occ: Pvt. Service, R/o H.No.10-3-822, 46, MIGH, Karan Villa, Vijayanagar Colony, NMDC, Mehdipatnam, Hyd

Please take notice that the Petitioner had filed the F.C.O.P. for Dissolution of Marriage dated: 24-02-2008, against you (respondent) and the said case is posted to 18-01-2025 for your appearance before the Hon'ble Court. You are hereby directed to appear before the Hon'ble Court on 18-01-2025 at about 10.30 A.M either in person or through an Advocate. Failing which the matter will be decided in your absence as per Law.

(BY ORDER OF THE COURT)
S.Samuel Kiran Kumar, Advocate
H.No.12-8-280, Sangha Cottage, Allugadda Bavi, Mettuguda, Secunderabad – 500017
9849934245

IN THE COURT OF HONARABLE XXV ADDL CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
I.A No. 827 OF 2024
C.M.A No.43 OF 2023

BETWEEN:-
Mohammed Nusrath Ali ...Petitioner/Appellant
A N D
Amber Balaram Mudiraj & others ...Respondents/ Respondents

To,
1.Amber Balaram Mudiraj S/o late A.Kistaiah age 81 years Occ nil.
2.Amber Dakuraj S/o Amber Balaram Mudiraj 36 years Occ: business.
3.Amber Ravikanth S/o Amber Balaram Mudiraj 32 years Occ :business.
4.Amber Sai S/o Amber Balaram Mudiraj 25 years Occ business.
5.Amber Yamraj S/o Amber Balaram Mudiraj 33 years Occ business.
6.Amber Madhavi D/o Amber Balaram Mudiraj 29 years Occ: house hold.
7.Amber Shalini D/o Amber Balaram Mudiraj 28 years Occ house hold. (All are permanent resident of H.No. 16-6-130 Osman pura Hyd) Presently R/o H.No. 19-1-1019, Golla Khidiki Purana Pool Hyd.
...Respondents/ respondents

Please take notice the above-named petitioner has made application to set aside the order of default in CMA 43 OF 2023 dated: 2-4-2024, said application is posted for your appearance on 31-12-2024 at 10.30 Am to show cause, failing which the said application will be heard and determined as per law in your absence.

\\By the order of the Hon'ble XXV Addl chief judge City civil court at Hyd //
MOHAMMED TURAB ALI
WAJAHAT MD FURQUAN
ADVOCATES
KAHKASHAN: 16-9-434/3 OLD MALAKPET, HYD, 9391117398.
Counsel for petitioner

LOST OF DOCUMENT

I, SAI SRUTHI KOTHAPALLI, D/o. K.TULSIDAS, aged about: 38 years, Occ:Pvt. employee, residing at H.No. Flat No.303, Ganga vihar Apartments Sai nagar colony, Chaitanyapuri, Hyderabad, T.S.-60. Intlone due to house renovation file is missing with **passport bearing No.K8563137**, and 10th inter certificates. I had the above documents, I submit that inspite of my best efforts I am unable to trace the above documents and they are lost beyond recovery.

IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT: HI-TECH CITY
O.S NO:79 OF 2023

BETWEEN:
Chilivar @ Kummari Yadaiah and others, ...PLAINTIFFS
AND
K.Ramulu and others ....DEFENDANTS

To,
1.K.Ramulu, S/o.Sri Kistaiah, (Agent for Sy. No's.21, 28 & 29) Aged about 73 yrs, Occ:Business, R/o.8-3-231/258C, Venkatagiri Nagar,Yousufguda, Hyd, Telangana
4.Ponnala Jyotsna, W/o P.Satyanarayana Reddy, Aged 50 yrs, Occ:Household, R/o5-53 /3, Plot No.36, Vasavi Enclave, Old Alwal, Secunderabad
5.Ponnala Jyotsna, Rep by GPA Mohammad Ali, S/o Ali, aged 44 yrs, Occ: Business, R/o: 8-1-332/A/139, Aziz Bagh, Tolichowki, Hyderabad
11.Sri Kavalireddy Narendranath Reddy, S/o.K.V.Ramana Reddy, Aged about 55 years, occ: Business, R/o.Plot No.1059, Rd. No.53, Jubliee Hills, Hyderabad
12.Dandu Yadagiri, S/o Late Pentaiah, Aged 41 years, Occ: Business, R/o:11-14-408, Sirinagar Colony, L.B.Nagar, Hyd
13.Sri Chappidi Venkateshwar Rao, S/o.late Sri Ch. Nagur, Aged about 55 years, Occ: Business, R/o.H.No.3-5-95/10/3, Krishna Nagar, Hyderguda,Rajendranagar Mandal, R.R. Dist
14.M/s.Sai Silicon Constructions rep. by its partners, Off. At G-05, B- Block, United Avenue (South End), 7-1-29, Leelanagar, DK Road, Ameerpet, Hyderabad
15.Sri B.Prabhakar Reddy, S/o. Sri B.Ramchandra Reddy, Aged about 53yrs,Occ: business, R/o. G-05, B- Block, United Avenue (South End), 7-1-29, Leelanagar, DK Road, Ameerpet, Hyderabad
16.Sri B.Prakash, S/o.Sri B.Hanumandlu, Aged about 50yrs occ; business, R/o. Flat No. 401, Icon Residency, Vegetable Market Road, Nallakunta, Hyd
...DEFENDANTS NOS.1, 4, 5, 11 to 16

The Plaintiffs herein has filed the above suit seeking relief of Recovery of Possession and Injunction against the Defendants herein as against the schedule property covered in the suit. The said matter is posted on 10 January 2025 for the appearance of the above-mentioned parties. If any persons concerned with the above-named Plaintiffs are hereby directed to appear before the Hon'ble Court on the above-said date at 10:30 AM; either in person or through counsel, failing which the matter will be decided as per law.

// BY ORDER OF THE HONOURABLE COURT//
Sd/-
Thoom Srideep Rao, Advocate
Flat No.101, Shanti Sadan Enclave, NBT Nagar, Inside Temple Kaman, Road No.12, Banjara Hills, Hyd,Telangana-500034. Ph: 9177664185

IN THE COURT OF HON'BLE PRINCIPAL DISTRICT & SESSIONS JUDGE AT : VIKARABAD
IA.NO. 604 OF 2024
IN
OS.NO. 84 OF 2016

Between:
Janardhan ... Petitioner/Plaintiff
AND
P. GalReddy & others ...Respondents/Defendants

To
R-8. Swadeep Korupolu S/o. K.Lakshma Reddy aged about: 47years,Occ: Business R/o. Flat.No. 302 Meghana residency Road.No.1 Banjara Hills, Hyderabad
R-9. Mamidi Pramod Kumar Reddy S/o.M.Malla Reddy aged about: 49years,Occ: Advocate R/o.H.NO. 802-316/5 Road. No.14 Banjara Hills, Hyderabad
R-11. Patlolla Venkat Ram Reddy S/o.Narayana Reddy aged about: 65years, Occ: Agriculture R/o. Plot.No. 287/A Green Park Colony, Road.No.5 Karamaghat, Hyderabad
R-17. L.Anil Kumar S/o. Late.L.ManikyaRao aged about: 55years, Occ: Business R/o.H.No. 4-8-814 Gowliguda, Hyerabad
R-19.Smt. K.Satyavathi W/o. K. Sanjeeva Reddy aged about: 58years,Occ: house wife R/o. H.No. 9-1-3416/1 Langer house, Hyderabad

Sir,
Please take notice that the above Suit has filed by the Plaintiff for Partition & Separate Possession before the above Hon'ble Court and also filed an IA.NO 604 OF 2024 you have been arrayed as Respondant.No.8,9,11,17&19. That the above IA.NO 604 OF 2024 in OS 84 OF 2016 is posted on 31-12-2024 at 10:30 am for your appearance before the above said Hon'ble Court. If you fail to appear on the above said date and time the matter will be decided in your absence.

Sd/-
J.PARTHASARADHI RAO
Advocate
Office:H.No.4-3-7/2 First floor, Ananth PadmanabhaTemple road Opp: RDO Office, Vikarabad Municipality
Cell.Nos:9553011675 & 9347935879

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE-CUM-FAMILY COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI
LGOP NO. 3 OF 2020

BETWEEN:
M.Jangaiah and others ...APPLICANTS
A N D
M.Yettamaiah and 29 others ...RESPONDENTS

To
1.D.Mahendar Reddy S/o.Chinna Mallareddy, aged about 35 years, Occ: private employee, R/o.H.No.1-149, Hajipur village, Bommalaramaram Mandal, Nalgonda District. ....(Respondent No.15)

Please take notice that the Applicants have filed the above LGOP for grabbing the Application schedule property against the Respondents. Notice to other Respondents is already served. That you have been arrayed as Respondent No.15, in the above LGOP. Notice in the ordinary course of service could not be served on you in the above LGOP, as such the Hon'ble Court was pleased to order for substituted service to you (Respondent No.15) by an order dt.28.11.2024. Therefore, notice is given to you i.e., Respondent No.15 that the above LGC is posted to 06/01/2025 for your appearance before the said court at 10.30 a.m. and you can appear either by yourself or through an advocate, failing which appropriate orders will be passed against you.

(By Order of the Court)
I.RAMESH
ADVOCATE
CHAMBERS AT:
"Sri Sai Nilayam", 9-1-19/48 Vinayak Nagar, Langer House HYDERABAD-500008
Mobile: 9246546715

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR.
O.S.No.879 of 2024

Between : -
1.Bollu Mallesh, S/o.Late Bollu Muthyalu Aged about 44 years, Occ: Business
2.Kumari Bollu Sony, D/O. Bollu Mallesh & D/O.Late Bollu Manjula Aged about 18 years, Occ:Student, Both Plaintiff's residing at. H.NO: 3-7-498, Old Mansurabad, Mansoorabad, LB Nagar, Ranga Reddy Distrpict 500068 ....Plaintiffs
And
1.The Tahsildar, Abdullapurmet , Ranga Reddy District At Abdullapurmet -501505.
2. All Concerned ...Defendants

NOTICE

Please take notice that in the above said suit filed as O.S. No. 879 of 2024 on the file Hon'ble I ADDL. JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICTAT: HAYATHNAGAR. The above said case is posted on 23.11.2024 in which No. 1 to 2 of you were arrayed as Respondent. The Hon'ble court has directed to issue the present paper publication. Therefore, you may be required to appear before the Hon'ble Court on 30.01.2025 at 10.30 A.M either in person or through your advocate, failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble Court.

//BY ORDER OF THE HON'BLE COURT//
KUDIKILLA HARIKRISHNA
Advocate
H.No.1-98/15, Madhapur Arunodaya Colony, Serilingampally, Hyd-500 081.
PH- 9553115881

IN THE COURT OF HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-XII ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS: MEDCHAL-MALKAJGIRI DIST: AT: KUKATPALLY
O.S.No.381 of 2024

Between:
Smt. Krishnaveni alias Krishnamani Akkaladevi & 2 others ...Plaintiffs
AND
Tahsildhar, Balanagar Mandal & All Concerned ...Defendants

To
All Concerned
Whereas the Plaintiff has instituted a suit against you for declare the plaintiffs as first class legal heir of deceased Akkaladevi Veeraswamy who died on 10-11-2015 and you are hereby summoned to appear in the court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit on the 10 th January 2025 at 10-30 'O' clock in the forenoon to answer the claim, and further you are hereby directed to file within 30 days of service of this summons a written statement of your defence and produce on the said day all documents in your possession or power upon which you base your defense.
Take notice that in default of your appearance on above said date and thereafter to file your written statement within 30 days the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
SRIDHAR LENDALAY
P.LAKSHMAN, T.V.ARVIND
ASHOK KUMAR SHETTY,
MANJULA LENDALAY, L.VINESH
ADVOCATES
Correspondence Address: H.No.6-3-74, Balanagar, Hyderabad – 500 042
Mobile: 98480-82044

PUBLIC NOTICE

IN THE COURT OF THE HON'BLE V ADD'L DISTRICT & SESSIONS JUDGE RANGA REDDY DISTRICT COURTS AT: LB NAGAR
O.S. No 867 OF 2023

BETWEEN:
Mohammed Abdul Rasheed .... Petitioner / Plaintiff
And
Mohammed Abdul Hakim Syed
And Others ...Respondents / Defendants

To,
Defendant No. 3: Office of the sub-registrar, Chevella, Indira Reddy Nagar, R.R District, Telangana – 501503.
Defendant No. 4: Office of the sub-registrar, Shankarpally, R.R District, Telangana – 501203.

Whereas the above-named Petitioner has filed a suit bearing **O.S. No. 867 of 2023,** on the file of the **Hon'ble V ADD'L DISTRICT & SESSIONS JUDGE, R.R DISTRICT COURT AT: LB NAGAR,** Seeking **Cancellation and Declaration of Development Agreement cum GPA bearing Doct. No. 6338/2016, dt: 02-06-2016,** executed by the plaintiff in favour of the Defendants 1 & 2, Please take notice that the above O.S is posted on **30-12-2024** for appearance of Defendants No. 3 & 4 as mentioned above. Hence, you are hereby summoned to appear in the said court either in person or through an Advocate on **30-12-2024 at 10:30 AM.,** failing which the matter will be decided in your absence as per law.

//BY ORDER OF THE COURT //
M.A. WAHAB (Yaseen)
Advocate High Court
Office: 4-3-143/2, Pillar No.124, Attapur Hyderabad. Contact: **9000790786.**

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE, CUM-XII ADDL JUDICIAL MEGISTRATE OF FIRST CLASS RANGA REDDY DISTRICT, AT:RAJENDRA NAGAR
O.S.No.653 of 2024

BETWEEN:
1-ATIYA ABDUL RASHEED w/o. Late Mohammed Haji Ali Aged: 39 yrs, Occ: Household
2-MOHAMMED MISBAH S/o. Late Mohammed Haji Ali Aged: 14yrs,
3-MOHAMMED UMAR S/o. Late Mohammed Haji Ali Aged: 11 yrs,
4-GHAZALA AFSHEEN D/o.Late Mohammed Haji Ali Aged: 5yrs,
(Plaintiff No:2 and 4 are Minor Represent by Their natural mother Plaintiff No: 1 and all Are Resident of H.No:7-2-70, Sai Balaji Nagar Gandmaguda Rajendranagar R.R ...Plaintiff
AND
1-TASHILDAR RAJENDRANAGAR MANDAL Rajendranagar, Mandal (Near National Institute of Rural Development Road Manikyamma Colony) Rajendranagar R.R.
2)All concerned ...Defendants

Please take notice that the above named plaintiff has filed the above suit against you for Declaration to declare the plaintiff as legal hair of LATE MOHAMMED HAJI ALI and the same is pending before the above said court and matter is posted on 31-1-2025 at: 10.30.A.M for your appearance and counter if any otherwise the matter will be decided as per Law. Hence this Notice

//BY ORDER OF THE HONBLE COURT//
MOHD ABDUL ALI
ADVOCATE
Office at # 16-8-913/3/D, Malakpet, Hyderabad - 500 024, T.S. CELL No:8247571106

IN THE COURT OF HON'BLE PRINCIPAL DISTRICT & SESSIONS JUDGE AT : VIKARABAD
IA.NO. 603 OF 2024
IN
OS.NO. 84 OF 2016

Between:
Janardhan ... Petitioner/Plaintiff
AND
P. GalReddy & others ...Respondents/Defendants

To
R-8. Swadeep Korupolu S/o. K.Lakshma Reddy aged about: 47years,Occ: Business R/o. Flat.No. 302 Meghana residency Road.No.1 Banjara Hills, Hyderabad
R-9. Mamidi Pramod Kumar Reddy S/o.M.Malla Reddy aged about: 49years,Occ: Advocate R/o.H.NO. 802-316/5 Road. No.14 Banjara Hills, Hyderabad
R-11. Patlolla Venkat Ram Reddy S/o.Narayana Reddy aged about: 65years, Occ: Agriculture R/o. Plot.No. 287/A Green Park Colony, Road.No.5 Karamaghat, Hyderabad
R-17. L.Anil Kumar S/o. Late.L.ManikyaRao aged about: 55years, Occ: Business R/o.H.No. 4-8-814 Gowliguda, Hyerabad
R-19.Smt. K.Satyavathi W/o. K.Sanjeeva Reddy aged about: 58years,Occ: house wife R/o. H.No. 9-1-3416/1 Langer house, Hyderabad

Sir,
Please take notice that the above Suit has filed by the Plaintiff for Partition & Separate Possession before the above Hon'ble Court and also filed an IA.NO 603 OF 2024 you have been arrayed as Respondant.No.8,9,11,17&19. That the above IA.NO 603 OF 2024 in OS 84 OF 2016 is posted on 31-12-2024 at 10:30 am for your appearance before the above said Hon'ble Court. If you fail to appear on the above said date and time the matter will be decided in your absence.

Sd/-
J.PARTHASARADHI RAO
Advocate
Office:H.No.4-3-7/2 First floor, Ananth PadmanabhaTemple road Opp: RDO Office, Vikarabad Municipality
Cell.Nos:9553011675 & 9347935879

IN THE COURT OF THE HON'BLE I ADDI DISTRICT AND SESSIONS JUDGE CUM MSJ CUM ADDL FAMILY COURT JUDGE, AT: MALKAJGIRI
O.P.NO.96 OF 2024

Between:-
Smt.R.MANI, W/o late.R.VENKAT, Aged about 49 years, H.No.29-90, Old Neredmet, Near Ram Mandir, Neredmet, Malkajgiri, Medchal Malkajgiri District-500 056. ...PETITIONER
AND
ALL CONCERNED ...RESPONDENT

Sir/Madam,
Please take notice that the above Petitioner Smt.R.MANI, has filed the above OP Under Guardian & Wards against Respondents and the same stand posted on 02-01-2025 (Thursday) for appearance, if any one have any kind of objections or claims against the petitioner kindly make it convenient to be present before the Hon'ble Court at 10.30 am personally or through advocate, if you fails to appear the matter will be decided Exparty.

//By the Order of the Hon'ble Court//
Smt.R.RANJEETHA
Advocate
O/o.29-391/250, Vajpayee Nagar Neredmet, Malkajgiri, M.M.Dist. 56
Cell No.9396579936

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM VII ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS RANGA REDDY AT: HAYATHNAGAR
O.S. No. 939 OF 2024

BETWEEN:
1)JALIMANCHI UMA RANI W/o. Late Jalimanchi Venu Gopal, Aged:65, years, Occ: Household,
2)JALIMANCHI VAMSHI KRISHNA S/o.Late Jalimanchi Venu Gopal, Aged:28, years, Occ: Business, (1 to 2 are R/o.H.No.3-3-76, Flat No:G-2 Sai Padmavati Apts, Behind Suprabat Hotel Himayathnagar, Hyderabad. ...Petitioners
AND
1)TASHILDAR HAYATHNAGAR Mandal Office, Hayathnagar Office near Vijayawada Highway RTC, Supervisions Colony Near Police Station Ranagreddy 501505, T.S.
2)All concerned ...Defendants

Please take notice that the above named plaintiff has filed the above suit against you for Declaration to declare the plaintiff as legal hair of Late Jalimanchi Venu Gopal and the same is pending before the above said court and matter is posted on 27-1-2025 at: 10.30.A.M for your appearance and counter if any otherwise the matter will be decided as per Law. Hence this Notice

//BY ORDER OF THE HONBLE COURT//
MOHD ABDUL ALI
ADVOCATE
Office at # 16-8-913/3/D, Malakpet, Hyderabad - 500 024, T.S. CELL No:8247571106

IN THE COURT OF HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE-CUM-ASSISTANT SESSIONS JUDGE COURTS, MEDCHAL-MALKAJGIRI, AT: MALKAJGIRI
O.S.NO.2021 OF 2022

BETWEEN:
Smt.Y.Subhadra Devi ...PLAINTIFF
AND
Kavali Bharathamma And others ...DEFENDANTS

To
D-6 SMT.NAGIREDDY VIJAYA LAKSHMI. S/o.Nagireddy Praveen Kumar, Aged about 41yrs, Occ: House Wife, R/o.H.No.16-1-24/5, Flat No. 101, Mangapathi Towers, Saidabad Colony, Hyderabad.

The Plaintiff filed the above suit for Partition and Separate Possession and to Declare the Doc.No.6249/2017, 6250/2017 and 11309/2022 as null and void and to cancel Doc.No.5878/2018 before the Sub Registrar of Shankarpally, Ranga Reddy District and before the Sub-Registrar of Uppal in respect of SCHEDULE-A PROPERTY: All that the property all the agriculture land admeasuring Ac.03.30 Guntas and in Sy.No.11/A & 11/UU of Eerlpally Village, SCHEDULE-B PROPERTY: All that the admeasuring Ac. 1.00 Gts in Sy.No.11/UU of Eerlpally Village, SCHEDULE-C PROPERTY: All that the agriculture land admeasuring Ac.2.31 Gts in Sy.No. 22/AA of Yenkepally Village, SCHEDULE-D PROPERTY: All that the agriculture land admeasuring Ac. 0.02 Gts in Sy.No.137/A/2 of Yenkepally Village, SCHEDULE-E PROPERTY: All that the agriculture land admeasuring Ac.1.16 Gts in Sy.No. 128/AA of Yenkepally Village, all are Chevella Mandal, Ranga Reddy District SCHEDULE -F PROPERTY :All that the CIB House No. 14/B, Bearing MCH No. 2-4-252 admeasuring 93.17 Sq. Yards or 74.87 sq. meters, situated Amberpet, Hyderabad, SCHEDULE -G PROPERTY: All that the property H.No.2-6-485/15/2 part on Plot No. 29 Southern Part, admeasuring 100 Sq.yards out of 200 sq.yds situated Jaipuri Colony, Nagole, Uppal Mandal, Medchal-Malkajgiri District, (SCHEDULE -H PROPERTY: All that the property H.No.2-6-485/15/2, part on Plot No. 29 Southern Part admeasuring 100 Sq. yards out of 200sq.yards, situated Jaipuri Colony, Nagole, Uppal Mandal, Medchal-Malkajgiri District. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 31.12.2024 at 10.30 a.m. Therefore, you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
G.Venkat reddy,
T. Lakshmi Devi, Advocates
Chamber of Lowyers Collective, 2nd floor, plot no.70,Shiva ganga colony,lb nagar,Hyd

IN THE COURT OF THE HON'BLE IAJCJ-CUM VIII ADDL.M.M ATHVELLI AT: MEDCHAL
O.S.No.694 of 2023

Between:-
M/S Sannidhhi Chemical Industries Rep by its Prop V.Suresh Babu ...Plaintiff
And
STIC ON Papers Pvt Ltd Rep by its M.D.K.Karan Reddy & Ors ...Defendants

To
1.M/S STIC-ON Papers Pvt Ltd Rep by its M.D.K.Karan Reddy
2.K.Karan Redy M/S STIC-ON Papers Pvt Ltd
3.M/S STIC-ON Papers Pvt Ltd Rep by its DirectorK.Hima Saila
4.M/S STIC-ON Papers Pvt Ltd Rep by its Director K.Dhanush Reddy [All R/o 178 C & D IDA, Mallapur Hyderabad 500 076]

The plaintiff herein has filed a suit for recovery of money against you all defendants before THE HON' BLE IAJCJ-CUM-VIIIADDL.M.M ATHVELLI AT MEDCHAL and the case is posted to 03-01-2025for your appearance. You all are hereby ordered by the court to be present on 03-01-2025 10:30 am, failing which the matter will be decided in your absence.

Sd./-
M/s M.V.R. SURESH & Associates ADVOCATES
//Neeraj// #29,
Siddartha Nagar,Hyderabad-38
Ph: 98491 64757

IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.NO: 2708 OF 2022

BETWEEN:
CANARA BANK (ERSTWHILE SYNDICATE BANK) MEHDIPATNAM BRANCH, Hyderabad. ...PETITIONER/PLAINTIFF
AND
M/S.SPARSH AYUR

TO
M/S SPARSH AYUR, Rep by its Proprietor MRS. A. SUGANDHA SHARMA (alias: SUGANDHA SHARMA ADHIKARLA) Aged about 46yrs; Occ:Business-Proprietor; M/S. SPARSH AYUR, Regd Office Plot No: 63, D.No. 35-77/2, Brindavan Colony, Neredmet X Road, Sainikpuri, Secunderabad – 500094.

Please take notice that the Plaintiff herein has filed the above said case against you for Recovery of money. The said case is posted for 30-12-2024 for your appearance, hence you shall appear either in person or through an advocate before the said court on 30-12-2024 at 10:30 am or else the matter will be settled as per law.

//BY ORDER OF THE COURT//
THIRUMAL RAO MAMIDALA
THIRU LEGAL ASSOCIATES
ADVOCATE
CHAMBERS: SRI ROI VILLA APARTMENT101 & 102, 8-2-293/K, SAGAR SOCIETYSRINAGAR COLONY, HYD –500073,
MOBILE NO: 8790806999

IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT: HI-TECH CITY
O.S NO: 74 OF 2023

BETWEEN:
Chilivar @ Kummari Yadaiah and others, ...PLAINTIFFS
AND
K.Ramulu and others ....DEFENDANTS

To,
1.K.Ramulu, S/o.Sri Kistaiah, Agent for Sy.No's.21, 28 & 29), Aged about 73 yrs, Occ:Business, R/o.8-3-231/258C, Venkatagiri Nagar, Yousufguda, Hyderabad, Telangana.
4.Oruganti Yadaiah, S/o Late Yadaiah, Aged 48 years, Occ: Agriculture, R/o 1-23/A, Guttala begumpet village, Serilingampally Mandal, Ranga Reddy
9.Dandu Yadagiri, S/o Late Pentaiah, Aged 41 years, Occ: Business, R/o 11-14-408, Sirinagar Colony, L.B, Nagar, Hyd
11.M/s.Sai Silicon Constructions rep.by its partners, Off At G-05, B-Block, United Avenue (South End) 7-1-29, Leelanagar, DK Road, Ameerpet, Hyderabad.
12.Sri B.Prabhakar Reddy, S/o. Sri B.Ramchandra Reddy, Aged about 53 years, Occ: business, R/o.G-05, B- Block,United Avenue (South End), 7-1-29, Leelanagar, DK Road, Ameerpet, Hyderabad
13.Sri B.Prakash, S/o.Sri B.Hanumandlu, Aged about 50yrs occ; business, R/o.Flat No.401, Icon Residency, Vegetable Market Road, Nallakunta, Hyderabad, Telangana
....DEFENDANTS NOS.1, 4, 9, 11, 12 & 13

The Plaintiffs herein has filed the above suit seeking relief of Recovery of Possession and Injunction against the Defendants herein as against the schedule property covered in the suit. The said matter is posted on 10 January 2025 for the appearance of the above-mentioned parties. If any persons concerned with the above-named Plaintiffs are hereby directed to appear before the Hon'ble Court on the above-said date at 10:30 AM; either in person or through counsel, failing which the matter will be decided as per law.

// BY ORDER OF THE HONOURABLE COURT //
Sd/-
Thoom Srideep Rao, Advocate
Flat No. 101, Shanti Sadan Enclave, NBT Nagar, Inside Temple Kaman, Road No. 12, Banjara Hills, Hyderabad, Telangana – 500034.
Ph: 9177664185

అన్ని పార్టీలతో కలిసి నిరాహార దీక్షలు చేస్తాం..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గోషామహల్ పోలీస్ గ్రౌండ్‌లో ఉస్మానియా ఆస్పత్రి కట్టడం వల్ల అక్కడ ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని టీడీపీ రాష్ట్ర వాణిజ్య శాఖ సెక్రెటరీ కేడి దినేష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. గోషామహల్ పోలీసు గ్రౌండ్‌కు ఎంతో చరిత్ర ఉందని తెలిపారు. ఇప్పుడు ఉన్న ఉస్మానియా ఆస్పత్రి ఆవరణలోనే కొత్త బిల్డింగ్ నిర్మిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోషా మహల్ గ్రౌండ్ ఉస్మానియా ఆస్పత్రి నిర్మించడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు కూడా నిర్మించవద్దని గత కొన్ని రోజులుగా పెద్ద ఎత్తున నిరసనలు ధర్నాలు చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆస్పత్రి నిర్మాణంపై పునరాలోచించాలని కోరారు. రానున్న రోజుల్లో అన్ని పార్టీలతో కలిసి నిరాహార దీక్ష చేయడానికి సైతం వెనుకాడబోమని తెలిపారు.

రెండో రోజు కాంట్రాక్ట్ ఏఎన్ఎంల ధర్నా..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని, రాత పరీక్ష రద్దు చేయాలని కోరుతూ వైద్య ఆరోగ్య ఉద్యోగుల జేఏసీ ఇచ్చిన 48 గంటల నిరసన పిలుపులో భాగంగా తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయు) హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో 2వ రోజు హైదరాబాద్ డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ ముందు నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నగర కార్యదర్శి ఎం వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు తమని రెగ్యులర్ చేయాలని కోరడం న్యాయమైన కోరిక అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు ఏ. కవిత, నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కుమారస్వామి, కిరణ్ మై, నగర ఉపాధ్యక్షుడు లక్ష్మీబాయి, యూనియన్ నాయకులు రమా, షీలా అమ్మాజీ, దైవమని మమత, సునీత, సంతోషి, విజయ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకం మనిషి జీవితకాల నేస్తం

- జీవితానుభవాల సారం సాహిత్యం
- సాహిత్యానికి ఎల్లలు లేవు

నవతెలంగాణ-ముషీరాబాద్

చినిగిన చొక్కా అయినా తొడుక్కో కాని ఒక మంచి పుస్తకం కొనుక్కో అని కవులు ఊరికే అనలేదు. ప్రతి మనిషికి ఒక పుస్తకం 100 మంది స్నేహితులతో సమానం.. ప్రతి పుస్తకం ఒక అద్భుతమైన జ్ఞానబండాగారం.. అలాంటి పుస్తకాలను కొనడం చదవడం అంటే జ్ఞానాన్ని సంపాదించుకోవడమే పుస్తకాలు జీవితాన్ని ఇస్తాయి అంతకంటే కష్టాలలో ఉన్న సమయంలో భరోసాని కల్పిస్తాయి.

పుస్తక ప్రియులు ఎంతగానో ఎదురు చూస్తున్న రోజురానే వచ్చింది. హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో బుక్ ఫెయిర్ పుస్తకాల జాతర మొదలైంది. పుస్తక ప్రియులను ఎంతగానో ఆకర్షించే ఈ పుస్తక ప్రదర్శనలో 365 స్టాళ్లు ఏర్పాటు చేశారు. బుక్ ఫెయిర్ ప్రాంగణానికి ప్రజా యుద్ధ నౌక గద్దర్, సాహిత్య రంగానికి విస్తృత సేవలు అందించిన రవ్వ శ్రీహరి పేరున వేదికలు సిద్ధం చేశారు. ఈ పుస్తక నిలయంలో దాదాపు 10 లక్షల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, ఇంగ్లీష్ ఇతర భారతీయ భాషలు పుస్తకాలు అందుబాటులో ఉంచబడ్డాయి. బాల సాహిత్యం అభ్యుదయ సాహిత్యం, శాస్త్రీయ సాహిత్యం, నవలలు, సైన్స్ అండ్ టెక్నాలజీ సంబంధించిన కథల పుస్తకాలు, ప్రముఖుల జీవిత చరిత్ర సంబంధించిన పుస్తకాలు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వివిధ



ప్రాచీరలు వాటి మెటీరియల్స్ కూడా బుక్ ఫెయిర్‌లో అందుబాటులో ఉంటాయి. ముఖ్యంగా నవ తెలంగాణ, స్టాల్స్ పుస్తక ప్రియులను ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్నాయి.

అసలు పుస్తకాలు ఎందుకు చదవాలి..

'అసలు పుస్తకం ఎందుకు చదవాలి' అనే ప్రశ్న వేసేవారు మనలో చాలా మంది ఉంటారు. విద్యార్థి దశలో ఎంతో కష్టపడి చదివి ఉద్యోగంలోనో, వ్యాపారంలోనో స్థిరపడిపోయిన తరువాత 'ఇక చదువుతో మాకేం పని' అనుకొనే తెలుగువారు కూడా ఎక్కువే. అప్పటి దాకా తెలివిని పంచిన పుస్తకాలు వయసు పెరిగాక ఎలా పనికి రాకుండా పోయాయో అర్థం కాని ప్రశ్నయే. నిజానికి పుస్తకం జీవితకాల నేస్తం. ఆ విషయం చదువుతుంటేనే అవగాహనలోకి వస్తుంది. విద్యాబుద్ధులు నేర్పిన పుస్తకాలు జీవితంలో ఎదురయ్యే చిక్కులకు కూడా పరిష్కారం





చూపుతాయి. ఎందరో జీవితానుభవాల సారం సాహిత్యం. చదవడం వలన కూర్చున్న చోటి నుంచే ప్రపంచాన్ని దర్శించవచ్చు. నిత్య పఠనం జీవితాన్ని వికసింపజేస్తుంది. చీకటిదారులలో వెలుగులను పంచుతుంది. వ్యక్తిగా సంస్కరించబడి నిజాయితీ, సహనశీలత ఒంటబడుతుంది. ద్రోహ చింతన, వస్తువ్యామోహం, ఈర్ష్యా ద్వేషాల నుంచి విముక్తి లభిస్తుంది. బౌద్ధిక శుద్ధికి, మానసిక ప్రశాంతతకు పఠనమే చికిత్స. సాహిత్యం ఏ మాధ్యమంలో, ఏ రూపంలో దొరికినా కాగితంపై వచ్చే అక్షరమే అన్ని విధాలా శ్రేయస్కరం. అందుకే, సాహిత్యానికి పుస్తక ముద్రణే శాశ్వత రూపం. శరీరానికి నీరు, ఆహారం మాదిరే మెదడు చురుకుదనానికి పఠనమే ఆధారం.

సాహిత్యానికి ఎల్లలు లేవు

సాహిత్యానికి ఎల్లలు లేవు.. భక్తి నుంచి విప్లవం దాకా అన్నీ ఆ సముద్రంలోని అలలే.. ప్రతి మనిషి తమ అభిరుచి, ఆసక్తి మేరకు పుస్తకాలు లభ్యమవుతాయి. నచ్చిన అంశాలపై పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంచుకోవచ్చు, ఇన్ని ప్రయోజనాలు ఉన్నా కూడా 'తెలుగువాడు పుస్తకాలు కొనడు.. చదువడు' అనే నిందని మోసే బదులు ప్రతి ఒక్కరూ ఈ నెల తమ ఆదాయంలోంచి పది శాతం బుక్ ఫెయిర్ లో పుస్తకాలు కొనుగోలుకు కేటాయించండి.

బుక్ ఫెయిర్ సందర్శకులందరూ కనీసం వెయ్యి రూపాయల పుస్తకాలు కొనాల్సిందే అని తీర్మానించుకోండి. పుస్తకం చదివి బావుంటే లేదా నచ్చకపోతే నాలుగు మాటలు రచయితతో పంచుకోండి. తెలుగు పుస్తకాన్ని బతికించడం రచయితల చేతిలో కాదు, పాఠకుల ఆదరణతో ఉంది. అందుకే చేయెత్తి పుస్తకాన్ని జై కొట్టండి .. సాహిత్యాన్ని పెంపొందించుకోండి..



అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి

- మాజీ పీసీసీ అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు వీహెచ్ హనుమంతురావు



నవతెలంగాణ-అంబర్‌పేట

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంటులో చేసిన అనుచిత వ్యాఖ్యలపై జాతికి క్షమాపణ చెప్పాలని కేంద్ర హెూంమంత్రిని తన మంత్రి వర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని పీసీసీ మాజీ అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు వీహెచ్ హనుమంతరావు రెండో రోజు సత్యా గ్రహ నిరాహార దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీహెచ్ హనుమంతరావు, డీసీసీ అధ్యక్షులు డాక్టర్ రోహిన్ రెడ్డి, ఫిష్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక కులానికో మతానికో ప్రాంతానికో భాషాకో ప్రతినిధి కాదని ఆయన ఒక విశ్వ మానవుడని పేర్కొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ను వెంటనే మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్య దర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, కాంగ్రెస్ డిజై నర్ అధ్యక్షులు గడ్డం శ్రీధర్ గౌడ్, కోటం అనిల్ కుమార్, తోలుపునూరి నరేష్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల 'చలో అసెంబ్లీ' తీవ్ర ఉద్రిక్తం..

- అడ్డుకున్న పోలీసులు, అరెస్టులు
- తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ కన్వీనర్ బి.వెంకటేశం



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గత 12 ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఆటో కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ కన్వీనర్ బి.వెంకటేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటో డ్రైవర్ల 'చలో అసెంబ్లీ' తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. శుక్రవారం హైదరాబాద్, హిమాయత్ నగర్ రహదారిపైకి వచ్చి వందలాది మంది ఆటో డ్రైవర్లు జండాలు, ప్లకార్డులు చేతబూని, పెద్దఎత్తున నినాదాలు చేస్తూ అసెంబ్లీ వైపు దూసుకెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగి తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. కొంత మంది ఆటో డ్రైవర్లు రోడ్డుపై పడుకుని నిరసన తెలుపగా, పోలీసులు అతి కష్టం మీద బలవంతంగా నిరసనకారులను అరెస్ట్ చేసి నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ నేతలు బి.వెంకటేశం (ఏఐటయూసీ), లక్ష్మణ్ (సీఐటీయు), ఎంఏ.సలీం, ఎండి.నజీర్ (యుటిఏడబ్ల్యూఏ), వి.మారయ్య, ఎస్.రాంకిషన్ (బిఆర్‌టీయు), ఏ.సత్తిరెడ్డి (టిఏడిఎస్), వి.ప్రవీణ్ (టియుసిఐ), ఏ.బిక్షపతి, జంగయ్య, అశోక్, లతీఫ్ (ఏఐటీయూసీ) ఉన్నారు.ఈ సందర్భంగా బి.వెంకటేశం మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో అర్హులైన ప్రతి ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేలు ఆర్థిక సహాయం, రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే పెరిగిన ఇంధన ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలు పెంచాలని, 20 వేల కొత్త ఆటో పర్మిట్లను జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గత ఆరు నెలల నుండి చర్చల పేరుతో కాలయాపన చేయడం దుర్మార్గమన్నారు.సీఎం ఎ.రేవంత్ రెడ్డి ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకుని ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం, రాష్ట్రాన్ని స్తంభింపజేస్తామని ఆయన హెచ్చరించారు.

అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలి

- కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ సీపీఐ(ఎం) నిరసన



నవతెలంగాణ-సిటీబ్యూరో

బేషరతుగా అమిత్ షా మాపణలు చెప్పాలని సీపీఐ (ఎం) డిమాండ్ చేసింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ - సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గోల్కొండ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వాఖ్యాలను తీవ్రంగా ఖండించారు. అమిత్‌షా తన వ్యాఖ్యాలతో మనువాద దక్పథాన్ని ప్రదర్శించారన్నారు. బి.ఆర్ అంబేద్కర్‌ను అవమానించడం గర్హనీయమన్నారు. నగర కార్యదర్శి ఎం.వెంకటేష్ మాట్లాడుతూ అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర హెూం మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలన్నారు. బీజేపీ ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తోందన్నారు. అందులో భాగంగానే ఉద్దేశపూర్వకంగానే భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను అమిత్ షా పార్లమెంటులో అవమానపరుస్తూ వాఖ్యలు చేశారని ధ్వజమెత్తారు. అమిత్ షాను ప్రధానమంత్రి వెనకేసుకు రావడం చాలా విడ్డూరం గా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.దశరథ్, ఎం. మహేందర్, జిల్లా కమిటీ సభ్యులు ఆర్. వెంకటేష్, వరలక్ష్మి ఎం. మారన్న, జి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

'నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడంతో కెరీర్‌లో అత్యుత్తమ అవకాశాలు'

- జాగృతి విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ ఓ.శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడం ద్వారానే కెరీర్‌లో అత్యుత్తమ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు యువతకు అవకాశం లభిస్తుందని జాగృతి విద్యా సంస్థల చైర్మెన్ ఓ.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. జాగృతి డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణగూడలోని పద్మశాలి భవన్ లో నిర్వహించిన జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగు పరుచుకోవాలని సూచించారు. పోటీ ప్రపంచంలో అటు వంటి వారికే ఎక్కువగా అవకాశాలు లభిస్తాయన్నారు. జాబ్ మేళాకు యువత నుంచి విశేష స్పందన లభిస్తుందని, జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పాల్గొని యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించి, ఎంపికైన విద్యార్థులకు నియామకపు పత్రాలను అందజేశారు. నియామక పత్రాలు పొందిన విద్యార్థులు తమ కళాశాల ఇంత గొప్ప అవకాశం కల్పించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ కళాశాల యాజమాన్యానికి కృజ్ఞతలు తెలిపారు. ఇంటర్వ్యూలు నిర్వహించిన సంస్థల ప్రతినిధులు జాగృతి విద్యార్థుల ప్రతిభ పట్ల, జాబ్ మేళా నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జోసెఫిన్ రెడ్డి, డైరెక్టర్లు శశికిరణ్ రెడ్డి, నీతారెడ్డి, ఫ్యాకల్టీస్ మధుసూధన్ రెడ్డి, బి.సంతోష్ రెడ్డి, మేఘా, రాగిణి, అరవింద్, జాఫర్, మహేశ్వర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్మీ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం



నవతెలంగాణ-మెహదీపట్నం

గోల్కొండలోని ఆర్మీ పబ్లిక్ స్కూల్ 10వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి అనితా కరుణా కరన్ పాఠశాల విజయాలు, ముందడుగులుముఖ్య ఘట్టాలను వివరిస్తూ పాఠశాల వార్షిక నివేదికను విడుదల చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులు 'ప్రతిధ్వని - కాలం యొక్క స్వరాల ప్రతిధ్వని' అనే ప్రత్యేక అంశంతో అనేక పురాతన నాగరికతలు చారిత్రక ఘట్టాల ఆధారంగా చేసిన అద్భుత ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్టిలరీ సెంటర్ హైదరాబాద్ అధికారి కల్నల్ క్షితిజ్ ప్రకాష్ బడియే, కమాండెంట్ ఆర్మీ పబ్లిక్ స్కూల్ చైర్మెన్ శ్రీమతి రుపాలీ బడియే హాజరయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, సిబ్బంది వేడుకలో పాల్గొన్నారు.

డీహెచ్ డా.రవీందర్ నాయక్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

డైరెక్టర్ ఆఫ్ హెల్త్ (డిహెచ్) డాక్టర్ రవీందర్ నాయక్ పదవీ భాద్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా శుక్రవారం కోఠిలోని కార్యాలయంలో అయనను కలిసి పూలబొకే అందించి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవో మెడికల్ అండ్ హెల్త్ సెంట్రల్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు ఈ. కిరణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు రాజేందర్, వెంకట్ రామ్ రెడ్డి, శివశంకర్, డిఎంహెచ్ఎస్ యూనిట్ అధ్యక్షుడు మామిడి ప్రభాకర్, కార్యదర్శి హరి, కోశాధికారి క్రాంతి, చంద్రశేఖర్, విష్ణువర్ధన్ రెడ్డి ,సాయి ఆశీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



బ్యాక్‌లాగ్ పోస్టులను అమ్ముకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ నిరుద్యోగ రక్షణ జేఏసీ చైర్మెన్ డా.మహిపాల్ యాదవ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

బ్యాక్ లాగ్ పోస్టులను అమ్ముకుంటున్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ నిరుద్యోగ రక్షణ జేఏసీ చైర్మెన్ డా.మహిపాల్ యాదవ్ డిమాండ్ చేశారు.శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణలో మళ్లీ అడ్డదారిలో బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీ ప్రయత్నం వికారాబాద్ జిల్లా అక్రమాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిపాల్ యాదవ్ మాట్లాడుతూ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీలో ప్రభుత్వ అధికారులు, మధ్యవర్తులతో కుమ్మక్కయ్యి రూ.15 నుంచి 20 లక్షలకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. వికారాబాద్ జిల్లాలో బ్యాక్ లాగ్ ఉద్యోగాలను అక్రమంగా అడ్డదారిలో భర్తీకి సన్నాహాలు చేస్తున్నారని, ఈ భర్తీని ఆపకపోతే నిరుద్యోగుల తరపున పోరాటం చేయడానికి ఎంత దూరం అయినా వెళ్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా విరమించుకోకపోతే మీ వివరాలు స్వీకరించి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతకుమారితో పాటు సీఎం ఎ.రేవంత్ రెడ్డికి ఈ డేటాను సమర్పిస్తామన్నారు. అలాగే వికారాబాద్‌తో పాటు వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మం, నిజామాబాద్, హైదరాబాద్, నారాయణపేట జిల్లాలలో వేలాది బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీల్లో అక్రమాలు జరుగుతున్నట్లు తెలిపారు.దీంతో కష్టపడి చదువుతున్న మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని, ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లాలో బ్యాక్ లాగ్ పోస్టులను అమ్ముకుంటున్న అక్రమార్కులపై ఉక్కు పాదం మోపి వారిపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జేఏసీ నేతలు రాఘవేందర్, సూరన్న, చీమల జగదీశ్ యాదవ్, నరేష్ యాదవ్, రాము, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న క్వార్టర్స్‌ను కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

సింగరేణి వ్యాప్తంగా ఖాళీగా ఉన్న క్వార్టర్స్‌ను కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఎస్‌సీసీడబ్ల్యూయు) ఐఎఫ్‌టీయు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జీఎల్‌టీకేఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేశ్వరవు ఆధ్వర్యంలోఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ సింగరేణి చైర్మెన్ కల్వకుంట్ల కవిత, కనీస వేతనాల సలహా మండలి చైర్మెన్ జనక్ ప్రసాద్‌లను తమ కార్యాలయాలలో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి క్యాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు జే.సీ తారామయ్య, ఎండి.రాసుద్దీన్, ఐఎఫ్‌టీయు రాష్ట్ర, అధ్యక్ష కార్యదర్శులు జి.అనురాధ, ఎం.శ్రీనివాస్, యూనియన్ రాష్ట్ర కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ సింగరేణిలో అన్ని విభాగాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ రూ.5వేల బోనస్‌ను చెల్లించాలన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఖాళీగా ఉన్న క్వార్టర్స్‌ను కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఓబీ డ్రైవర్లను ఆపరేటరుగా గుర్తించి రక్షణ చర్యలను కట్టు దిట్టంగా అమలు చేయాలన్నారు. సులబ్ కార్మికులకు చట్టబద్ధమైన సౌకర్యాలు హక్కులు అమలు చేయాలి. సింగరేణి కోల్ ట్రాన్స్ పోర్ట్ కార్మికులను, కన్వినెన్స్, ఔట్ సోర్సింగ్ వాహనాల డ్రైవర్లను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించి సింగరేణిలో అమలు జరుగుతున్న వేతనాలు, సౌకర్యాలని అమలు చేయాలన్నారు. సింగరేణి వ్యాప్తంగా రైల్వే సైడింగ్‌లో పనిచేస్తున్న కార్మికులందరికీ చట్టబద్ధ హక్కులను అమలు చేయాలన్నారు. ఈ ప్రతినిధి వర్గంలో సింగరేణి కొత్తగూడెం రిజీయన్, రామగుండం రీజియన్, బెల్లంపల్లి రీజియన్ల యూనియన్ నాయకులు వాసు, మంగీలాల్ ఈ.రాజేందర్, మేకల రామన్న నర్సింగ్, చారి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి అమిత్ షాను పదవి నుంచి తొలగించాలి

- బీఆర్ఎస్ యువ నాయకులు సాయి గౌడ్



నవతెలంగాణ-ముషీరాబాద్

కేంద్ర మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించి యావత్ దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ తెలియజేయాలని బీఆర్ఎస్ యువ నాయకులు సాయి గౌడ్ తెలిపారు. ఈమెరకు అమిత్ షా వ్యాఖ్యలపై శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా స్పందించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ యావత్ దళిత సమాజమే కాకుండా ప్రతి ఒక్కరూ దేవుడిగా భావించే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రస్థాయిలో ఖండిస్తు న్నామన్నారు. రాజ్యాంగ నిర్మాత అయినటువంటి అంబేద్క ర్‌ను స్మరించుకోవడం దేశ పౌరుల యొక్క ప్రథమ కర్తవ్యం అని అటువంటి అంబేద్కర్‌ను విష పదజాలంతో మాట్లా డడం శోచనీయమన్నారు. ఒకరి మనోభావాలను కించ పరిచే విధంగా మాట్లాడకూడదని ఈ వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ తెలియజేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమి స్తామని హెచ్చరించారు. భవిష్యత్తులో అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'ప్రచార మోజులో ప్రాణాలు తీసిన అల్లు అర్జున్'



- జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రచార మోజులో ప్రాణాలు తీసిన అల్లు అర్జున్, ప్రొడక్షన్ టీం, సంధ్య థియేటర్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ ఫిర్యాదు చేశారు.ఈ మేరకు శుక్రవారం న్యూఢిల్లీలోని జాతీయ మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన అనంతరం తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడారు. డిసెంబర్ 4, 2024న హైదరాబాద్ లోని సంధ్య థియేటర్‌లో పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా అల్లు అర్జున్ దుష్ప్రవర్తన, నిర్లక్ష్యం కారణంగా మానవ హక్కులకు తీవ్ర భంగం వాటిల్లిందన్నారు. ప్రేక్షకులను కంట్రోల్ చేయలేమని పోలీసులు హెచ్చరించిన లెక్కలేనితనంతో నటుడు అల్లు అర్జున్ వచ్చారని, దాని వల్ల ఓ నిండు ప్రాణం బలైందని, ఆమె కుమారుడు శ్రీతేజ్ చావు బతుకుల మధ్య ఉన్నాడని కమిషన్‌కు తెలిపారు. ఈ సంఘటన జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛకు హామీ ఇచ్చే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-21 స్పష్టమైన ఉల్లంఘన అని, అల్లు అర్జున్ ఉద్దేశపూర్వక దుష్ప్రవర్తన, థియేటర్ మేనేజ్‌మెంట్, ప్రొడక్షన్ టీమ్ నిర్లక్ష్యంతో ప్రజా భద్రత ప్రమాదంలో పడిందని, కోలుకోలేని నష్టాన్ని కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా భద్రతను నిర్ధారించడం, పోలీసు సలహాలను పాటించడంలో థియేటర్ మేనేజ్‌మెంట్, ఈవెంట్ నిర్వాహకులు, అల్లు అర్జున్ సంయుక్తంగా విఫలమైనందున రేవతి, ఆమె కుమారుడు శ్రీతేజ్ మానవ హక్కులు ఉల్లంఘించబడ్డాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. క్రౌడ్ మేనేజ్‌మెంట్, ఈవెంట్ సేఫ్టీ, పబ్లిక్ ఈవెంట్‌ల కోసం పోలీసుల సలహాలను కఠినంగా అమలు చేయడం కోసం కఠినమైన ప్రోటోకాల్‌ల సూత్రీకరణను సిఫార్సు చేయాలని కోరారు. ఈ సంఘటన మరణించిన వారి కుటుంబానికి కోలుకోలేని దుఃఖాన్ని కలిగించిందని, చిన్నారి శ్రీతేజ్‌కు తీరని బాధ కలిగించిందని, బాధితులకు న్యాయం జరగడానికి, బాధ్యులకు జవాబుదారీగా ఉండేలా ఈ గౌరవ కమిషన్ తక్షణ జోక్యం అవసరమని పేర్కొన్నారు. కమిషన్‌ను కలిసిన వారిలో బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనంతుక రామ్మూర్తి గౌడ్, బీసీ పొలిటికల్ జేఏసీ సలహాదారులు బడేసాబ్, నాయకులు రాఘవేందర్ గౌడ్, అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, గౌతమ్ శంకర్, దేవర శివ తదితరులు పాల్గొన్నారు.

'కబ్జాదారులతో కుమ్మక్కైన తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి'

- ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి
- కాంగ్రెస్ సీనియర్ నేత, శివనేనిగూడెం మాజీ సర్పంచ్ దేవనక దేవేందర్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

నల్గొండ జిల్లా, చిట్యాల మండలం శివనేనిగూడెం (చిట్యాల మున్సిపాలిటి పరిధి)లోని సర్వే నెం.34లోని 18 ఎకరాల 12 గుంటల ప్రభుత్వ భూమిని (గుట్టలు) కొంత మంది కబ్జా చేసి మట్టిని విక్రయిస్తున్నారని శివనేనిగూడెం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నేత దేవనక దేవేందర్ ఆరోపించారు.ప్రభుత్వ భూమిలో ఉన్న గుట్టలను ఇటాచి మిషన్లతో ధ్వంసం చేస్తూ మట్టిని విక్రయిస్తూ స్థానిక తహశీల్దార్ కృష్ణయ్య ఆర్ఐ, ఇతర సిబ్బంది కబ్జాదారులతో కుమ్మక్కై కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారన్నారు. శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దేవనక దేవేందర్ మాట్లాడుతూ గుట్టల వెనుక కొంత మంది రైతులు వ్యవసాయం చేసుకుంటున్నారని, ఈ గుట్టలను తొలగించి భూకబ్జాదారులు రైతులను పొలాల్లోకి పోనివ్వకుండా మహిళలను అడ్డంపెట్టి అడ్డుకోవడంతో చేతికొచ్చిన పంట పొలాలు ఎండిపోతున్న రైతులు ఏమి చేయాలో తోచక తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. అధికారులు, బడా నేతలతో కబ్జాదారులు కుమ్మక్కయ్యారన్నారు. ఈ కబ్జాపై రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీకి, రెవిన్యూ సిబ్బందికి, జిల్లా కలెక్టర్, ఆర్డీఓ దృష్టికి తీసుకువచ్చిన పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కోట్లాది రూపాయల విలువైన భూమిని పరిరక్షించాలని అయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

దాంపత్య బంధంలో అలకలు, గొడవలు సహజమే. అప్పుడప్పుడు కొన్ని విషయాల్లో ఆలుమగల మధ్య సయోధ్య కుదరక భిన్నాభిప్రాయాలు వస్తుంటాయి. క్రమంగా అవి ఘర్షణకు దారి తీస్తాయి. ఇక ఆ గొడవ వల్ల ఇద్దరి మధ్య దూరం మరింతగా పెరుగుతుంది. అప్పుడు వారి మధ్య మాటలుండవు, మాట్లాడుకోవడాలుండవు! అయినా.. ఇదెంతో సమయం ఉండదు లెండి. కాసేపటి తర్వాత ఇరువురిలో ఎవరో ఒకరు తమ తప్పు తెలుసుకొని, సర్దుకుపోయి భాగస్వామిని దగ్గరికి తీసుకునే ప్రయత్నం చేస్తారు. ఇలాంటప్పుడు గమనించాల్సిన విషయాలు కొన్ని ఉంటాయంటున్నారు మానసిక నిపుణులు. అవేంటో తెలుసుకొని, ఆయా అంశాల్లో జాగ్రత్తగా ఉన్నట్లయితే దంపతుల మధ్య పెరిగిన దూరం మరింత దగ్గరై అనుబంధం శాశ్వతమవుతుంది. మరి అవేంటో తెలుసుకుందామా?



ఇద్దరి మధ్య మాటల్లేవా..?





భార్యాభర్తల మధ్య చిన్న చిన్న గొడవలు, మనస్పర్థలు సర్వసాధారణమన్న విషయం తెలిసిందే. అయితే ఇలాంటి చిన్న విషయాలను కొంతమంది తమ మనసులో దాచుకోలేక.. స్నేహితులతో, తల్లిదండ్రులతో చెప్పేస్తుంటారు. ఫలితంగా మనసులో బాధ తీరుతుందనుకుంటారు. కానీ ఇలా చేయడం వల్ల మీ ఇద్దరి మధ్య జరిగిన గొడవల గురించి అందరికీ తెలియడం తప్ప దీంతో మరే ప్రయోజనమూ ఉండదు. అంతేకాదు.. మీ ఇద్దరి మధ్య జరిగిన గొడవ గురించి వారికి పూర్తిగా తెలియక.. మీ భాగస్వామిపై కోపం పెరిగేలా మీకు లేనిపోని మాటలు చెప్పచ్చు. తద్వారా మీరు మీ భాగస్వామితో మళ్లీ గొడవకు దిగడం, ఇద్దరి మధ్య దూరం మరింతగా పెరగడం వంటివి జరుగుతాయి. కాబట్టి ఇలాంటి చిన్న చిన్న విషయాలను ఇతరులకు చెప్పడం కంటే.. దంపతులిద్దరూ పరిష్కరించుకోవడం చాలా మంచిది. దీనివల్ల మూడో వ్యక్తి ప్రమేయం లేకుండానే సమస్య తీరుతుంది. తద్వారా బంధం బలపడుతుంది. అయితే ఆలుమగలిద్దరూ తీర్చుకోలేని గొడవలు, సమస్యలేవైనా ఉంటే మాత్రం ఇరువురి పేరెంట్స్‌కి తెలియజేయాలి. ఫలితంగా వారే సమస్యకు చక్కటి పరిష్కారం చూపించి, కాపురాన్ని నిలబెడతారు.

కోపాన్ని అణచుకోవాలి..

నచ్చని పని చేసినప్పుడు ఎవరికైనా ఇట్టే కోపం వస్తుంది. అయితే దీన్ని తగ్గించుకొని ఎదుటివారిని క్షమించగలిగినప్పుడే ఆ బంధం దృఢమవుతుంది. కానీ కొందరు కోపాన్ని అణచుకోలేరు. దాంతో భాగస్వామిని మన్నించలేరు. ఇక వారు ఏ విషయం మాట్లాడినా మీకు నచ్చక, లేనిపోని గొడవలకు దారితీస్తుంది. కాబట్టి కోపాన్ని ఎంత త్వరగా అణచుకుంటే అంత మంచిది. ఇందుకోసం కాసేపు ఒంటరిగా కూర్చొని, అసలు ఇద్దరి మధ్య గొడవలు రావడానికి కారణాలేంటి? అది కూడా అవసరమైన విషయాలకే తగువులాడుతున్నారా? లేదంటే అనవసరమైన వాటిని భూతద్దంలో చూసుకుంటూ మరీ గొడవలకు దిగుతున్నారా? వంటివన్నీ ఆలోచించుకోవాలి. అప్పుడే ఇద్దరి మధ్య ఏర్పడిన వివాదానికి పరిష్కారం దొరుకుతుంది. ఫలితంగా ఇలాంటి గొడవలు దంపతుల మధ్య మరోసారి రాకుండా జాగ్రత్తపడచ్చు.

క్షమించగలగాలి..

క్షమించడం ఓ గొప్ప లక్షణమంటారు పెద్దలు. ఎదుటివారు తమ తప్పు తెలుసుకుని మీ దగ్గరకొచ్చి క్షమాపణ కోరుతుంటే బెట్టు చేయకుండా దాన్ని ఒప్పుకోవాలి. అప్పుడే భార్యాభర్తల బంధం నిలబడుతుంది. 'నేను చేసింది పొరపాటే.. నిన్ను అనవసరంగా బాధ పెట్టాను.. సారీ.. ఇంకోసారి అలా చేయను..' అంటూ మీ భాగస్వామి దగ్గరికొస్తే వారిని క్షమించి, దగ్గరికి తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల మరోసారి ఇలాంటి గొడవలు రాకుండా ఉండడంతో పాటు ఇద్దరిలోనూ ఒకరినొకరు అర్థం చేసుకునే తత్వం పెరుగుతుంది.

ఇలా మాట్లాడొద్దు..

దాంపత్యం అంటే మూడుముళ్ల బంధమే కాదు.. ఎన్నేండ్లయినా సరిపోని ఆప్యాయతను అందించే అనుబంధం. మరి అలాంటి పవిత్ర బంధంలో దంపతుల మధ్య చిన్న చిన్న గొడవలు జరుగుతూనే ఉంటాయి. అంతదానికే డీలా పడిపోయి వచ్చిన సమస్యను పరిష్కరించుకోవడం మానేసి.. 'జీవితాంతం నీతో బతకడం నా వల్ల కాదు.. ఇక నుంచి నీ దారి నీది, నా దారి నాది..' అంటూ విడిపోవడానికి నిర్ణయించుకుంటారు కొందరు. కానీ ఇంత చిన్న గొడవకు అంత పెద్ద శిక్ష కరక్ట్ కాదు. కాబట్టి ఇలాంటి పిచ్చి ఆలోచనలకు స్వస్తి పలికి ఇద్దరి మధ్య వచ్చిన గొడవకు సరైన పరిష్కారం ఏమిటి... అనేది ఇద్దరూ కలిసి కూర్చొని ఆలోచించుకోవాలి. ప్రతి విషయంలోనూ ఒకరినొకరు అర్థం చేసుకుని, సర్దుకుపోతూ ముందుకు సాగాలి. అప్పుడే వైవాహిక బంధం మరింత దృఢమవుతుంది. ఇద్దరి మధ్య ప్రేమ, అనురాగం కట్టలు తెంచుకుంటుంది.

ఏం జరగలేదా?

జరిగిన గొడవల్ని భూతద్దంలో చూసే దంపతులు కొందరైతే.. అబ్బే మా మధ్య అసలు గొడవే జరగలేదనుకొని నటించే వారు మరికొందరు. నిజానికి ఈ రెండు పద్ధతులూ సరైనవి కావు. అదేంటీ.. జరిగిన గొడవల్ని తేలిగ్గా తీసుకుని కలిసిపోవడం తప్పంటారేంటి..? అని మీకు సందేహం రావచ్చు.. అయితే మనసులో ఎలాంటి వ్యతిరేక అభిప్రాయాలు, ఆలోచనలు లేకుండా తేలిగ్గా తీసుకోగలిగితే ఫర్వాలేదు కానీ.. మనసులో ఏదో పెట్టుకొని తేలికగా తీసుకున్నట్లు నటించడం మాత్రం మంచిది కాదు. ఇలాంటి వారు ఏదో ఒక సందర్భంలో భాగస్వామిపై బదులు తీర్చుకుందామని ఎదురు చూస్తుంటారు. ఫలితంగా మళ్లీ పెద్ద గొడవ తప్ప మరే ప్రయోజనమూ ఉండదు. ఇలాంటి పగలు, ప్రతీకారాలు దంపతుల అనుబంధంలో చిచ్చుపెట్టడం ఖాయం. కాబట్టి భాగస్వామితో జరిగే గొడవల్ని మనస్ఫూర్తిగా మర్చిపోయి.. వారిని ప్రేమగా దగ్గరికి తీసుకుంటే ఎలాంటి మనస్పర్థలొచ్చినా ఇరువురి అనురాగాన్ని ఏమీ చేయలేవు. ఫలితంగా దాంపత్య బంధం శాశ్వతమవుతుంది. ■

శుభ్రం చేయడం ఇలా...

ముఖం కడుక్కోగానే చేతిలోకి రావాల్సిందే. చేతులు శుభ్రం చేసుకున్నా ఇది అవసరమవుతుంది. స్నానానికి సబ్బుతోపాటు ఇది జత కావాల్సిందే.. అదేనండి తువ్వాలు. ఇలా ఎక్కువసార్లు వాడే దీని ఉపయోగం అంతా ఇంతా కాదు. మరి దీన్ని శుభ్రత విషయంలో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో తెలుసుకుందాం...



- కొత్త తువ్వాళ్లను ఉతికిన తర్వాతే వాడాలి. ఇలా చేస్తే వాటిలోని రసాయన వాసనలు తొలగిపోతాయి.
- ఉతికేటప్పుడు రంగులున్నవి, తెల్లవి... ఇలా వేరుచేసి విడివిడిగా ఉతకాలి. లేదంటే ఒకదాని రంగు మరొకదానికి అతుక్కుంటుంది.
- తడిగా ఉన్న తువ్వాళ్లను అలాగే దుస్తుల బుట్టలో వేసేయద్దు. ఎందుకంటే వీటిలో హానికర సూక్ష్మజీవులు ఆవాసం ఉంటాయి.
- టవల్స్‌ను ఉతికేటప్పుడు వెనిగర్ లేదా బోరాక్స్‌ను ఒక్కోసారి మెషిన్‌లో వేయాలి. ఇలా చేస్తే డిటర్జెంట్ అవశేషాలన్నింటిని ఇది తీసేస్తుంది.
- ఒకేసారి ఎక్కువ మొత్తంలో వీటిని మెషిన్‌లో వేయొద్దు. ఇలా చేస్తే మురికి సరిగా వదలదు.
- ఎక్కువ డిటర్జెంట్ వేయడం వల్ల బట్టలు బాగా శుభ్రపడతాయని పొరపడుతుంటారు కొందరు. ఇది సరికాదు. ఒకట్రెండు చెంచాల కంటే ఎక్కువ వాడొద్దు. అలాగే చేత్తో ఉతికేటప్పుడు కూడా గోరువెచ్చటి నీటితో, గాఢత తక్కువగా ఉండే సబ్బును ఉపయోగించాలి.
- టవల్‌ని ఉపయోగించిన తర్వాత దాన్ని కాసేపు ఎండలో లేదా గాలి తగిలే ప్రాంతంలో ఆరబెట్టాలి. ఇలా చేస్తే దానిపై బ్యాక్టీరియా వృద్ధి చెందదు. హ్యాంగర్‌కు వేలాడదీస్తే... కాస్త చెమ్మ దానిలోనే ఉండిపోయి దుర్వాసనతోపాటు సూక్ష్మజీవులు పెరిగే ప్రమాదం ఉంది.
- దుర్వాసనలు వెదజల్లే తువ్వాళ్లను ఉతకడానికి అర కప్పు వంటసోడాను వాడాలి. ఆ తర్వాత డిటర్జెంట్‌తో ఉతకాలి.
- ఫ్యాబ్రిక్ సాఫ్ట్‌నర్‌ను వాడితే ఇవి మృదువుగా, సువాసనలు వెదజల్లుతుంటాయి. అయితే రెండు మూడు ఉతుకులకొకసారి వాడాలి.
- ఇతర దుస్తులతో పోలిస్తే తువ్వాళ్లు ఆరడానికి కాస్త ఎక్కువ సమయం పడుతుంది. కాబట్టి పూర్తిగా తడిపోయేవరకు ఆరేయాలి.
- ఇంట్లో కుటుంబ సభ్యులందరికి ఒక్కోరికి రెండేసి చొప్పున తువ్వాళ్లు ఉండేలా చూడాలి. ■

రూ.10 లక్షల కోట్లు ఆవిరి

ముంబయి : దలాల్ స్ట్రీట్‌లో వరుసగా ఐదో రోజూ బేర్ దెబ్బ కొనసాగింది. అమెరికా ఫెడ్ విధానానికి తోడు దేశీయంగా ఎలాంటి ఆర్థిక సానుకూల సంకేతాలు రాకపోవడంతో ఇంతక్రితం రోజూ భారీ నష్టాలను చవి చూసిన మార్కెట్లు.. వారాంతం సెషన్‌లోనూ సెన్సెక్స్ 1200 పాయింట్ల మేర కుప్పకూలి.. 79వేల దిగువకు జారింది. ఫైనాన్సియల్, ఐటీ స్టాక్స్‌ల్లో భారీ ఒత్తిడి చోటు చేసుకోవడంతో అమ్మకాల పరంపర కొనసాగింది. దీంతో శుక్రవారం బీఎస్‌ఈ సెన్సెక్స్ 1,176 పాయింట్లు లేదా 1.49 శాతం క్షీణించి 78,042 పాయింట్లకు పడిపోయింది. ఉదయం సెన్సెక్స్ 79,335 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఆ తర్వాత తర్వాత భారీ నష్టాల్లోకి జారుకుని 77,875 కనిష్టాన్ని తాకింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ–50 సూచీ 364 పాయింట్లు లేదా 1.52 శాతం నష్టంతో 23,587కు పరిమితమయ్యింది. ఒక్క పూటలోనే రూ.10.15 లక్షల కోట్ల మదుపర్ల సంపద ఆవిరయ్యింది. దీంతో బీఎస్‌ఈలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.440.99 లక్షల కోట్లకు పడిపోయింది. ముఖ్యంగా రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ బ్యాంక్, టీసీఎస్, ఎల్అండ్‌టీ షేర్లు తీవ్ర ఒత్తిడిని చవి చూశాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ 1.7 శాతం నష్టంతో రూ.1,210కి పడిపోయి.. 52 వారాల కనిష్ట స్థాయి వద్ద నమోదయ్యింది. సెన్సెక్స్ 30 సూచీలో నెస్లే ఇండియా, టైటాన్ షేర్లు మినహా మిగిలిన అన్నీ స్టాక్స్ ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, టాటా మోటార్స్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి.

వారంలో 4,000 పాయింట్లు ఫట్

కేవలం ఐదు సెషన్లలోనే బీఎస్ఈ సెన్సెక్స్ 4వేల పాయింట్ల పైగా పతనమయ్యింది. సెన్సెక్స్, నిఫ్టీలు 5 శాతం మేర క్షీణించి మదుపర్లకు భారీ నష్టాలను చవి చూసేలా చేశాయి. సోమవారం నుంచి శుక్రవారం వరకు ఐదు సెషన్లలో కలిపి సెన్సెక్స్ 4,092 పాయింట్లు పతనమైంది. ఒక్క వారంలోనే రిలయన్స్ ఇండస్ట్రీస్ కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.85,525 కోట్లు తుడుకుచుకు పెట్టుకుపోయింది.

ప్రధాన ప్రతికూలాంశాలు..

దలాల్ స్ట్రీట్ పతనానికి ఐదారు ప్రధాన కారణాలున్నాయి. వచ్చే ఏడాది వడ్డీ రేట్లలో మూడు, నాలుగు సార్లు కోతలు ఉండొచ్చని మార్కెట్ వర్గాలు ఆశించగా.. రెండుసార్లు మాత్రమే రేట్ల కోత ఉంటుందని అమెరికా ఫెడ్ సంకేతాలు ఇవ్వడం ప్రపంచ మార్కెట్లలో ప్రతికూలతను పెంచాయి. ఈ ప్రభావం వరుసగా రెండో రోజూ భారత మార్కెట్లపై పడింది. అమెరికాలో డాలర్ విలువ, బాండ్ల రాబడులు పెరగడంతో భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగిస్తున్నారు. గడిచిన 4 సెషన్లలోనే రూ.12వేల కోట్ల విలువైన ఎఫ్ఐఐలు తరలిపోయాయి. భారత జిడిపిలోనూ బలహీనతలు మదుపర్లను ఆందోళనకు గురి చేస్తున్నాయి. స్థూల, సూక్ష్మ ఆర్థికాంశాలు మార్కెట్ల పతనానికి కారణం. డాలర్‌తో రూపాయి మారకం విలువ చరిత్రలో ఎప్పుడే లేని విధంగా ఆల్‌టైం కనిష్టానికి పడిపోవడం, వాణిజ్య లోటు పెరగడం, వినిమయంలో స్తబ్దత తదితర కారణాలు మదుపర్లను ఆందోళనకు గురి చేస్తున్నాయి. బ్యాంకింగ్, ఐటి, ఫైనాన్షియల్ వంటి కీలక రంగాల స్టాక్స్‌లో ఒత్తిడి మార్కెట్లను మరింత ప్రతికూలతలోకి దించాయి. వరుస నష్టాలతో రిటైల్ మదుపర్లు బోరుమంటున్నారు.



అమిత్ షాపై చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

అంబేద్కర్‌పై చేసినవి మాత్రమే కాదని, సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు. మతోన్మాదుల నుంచి దేశానికి ప్రమాదం పొంచి ఉందని, విద్వేషాలకు అమిత్ షా కారకుడని విమర్శించారు. అమిత్‌షాను బర్తరఫ్ చేసే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు ఎం.దశరథ్, బి.సుబ్బారావు, సీఐటీయు రాష్ట్ర నాయకులు ఎస్.వి.రమ, వంగూరి రాములు, విఎస్.రావు, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మా నాయక్, బాలు నాయక్, ఎల్‌హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్, చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకులు పి.ఆశయ్య, ఉడుత రవీందర్, వనం శాంతి కుమార్, జి.నరేష్, మల్లేశం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బొప్పని పద్మ, ఆర్.ఆంజనేయులు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, ఎండీ.జావేద్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు లెనిన్, గువేరా పాల్గొన్నారు.

అమిత్‌షాను క్యాబినెట్ నుంచి తొలగించాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ

కేంద్ర ప్రభుత్వం వెంటనే అమిత్‌షాను కేంద్ర హోంశాఖ మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్‌ను అవమానించేలా మాట్లాడటం దుర్మార్గమన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను ప్రధాని నరేంద్ర మోడీ సమర్థించడం విడ్డూరంగా ఉందన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్‌లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కేంద్రమంత్రి అమిత్‌షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంతోపాటు గోదావరిఖనిలో కండ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు.

జమిలీ బిల్లులపై జేపీసీ చైర్మెన్‌గా పీపీ చౌదరి

39 మంది ఉభయసభల సభ్యులతో కమిటీ

27 మంది లోక్‌సభ, 12 మంది రాజ్యసభ సభ్యులు



నవతెలంగాణ–న్యూఢిల్లీ బ్యూరో

జమిలీ ఎన్నికలకు సంబంధించి రెండు రాజ్యాంగ సవరణ బిల్లులపై ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) చైర్మెన్‌గా బీజేపీ ఎంపీ పీపీ చౌదరి నియమితుల య్యారు. అలాగే కమిటీ సభ్యుల సంఖ్యనూ పెంచారు. తొలుత 31 మంది జేపీసీ సభ్యులని ప్రకటించి 21 మంది లోక్‌సభ, 10 మంది రాజ్యసభ సభ్యులని తెలిపారు. ఆ తర్వాత సభ్యుల సంఖ్యను 31 నుంచి 39కి పెంచారు. ప్రస్తుతం లోక్‌సభ నుంచి 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది సభ్యులు ఉన్నారు. దీంతో జేపీసీలో మరికొంత మంది సభ్యులకు అవకాశం కల్పించారు. దీంతో మరో ఇద్దరు బీజేపీ సభ్యులు పెరిగారు. అలాగే ఎస్పీ నుంచి మరొకరికి, సీపీఐ(ఎం), శివసేన (ఉద్ధవ్ ఠాక్రే), ఎల్‌జేపీ నుంచి ఒక్కొక్కరికి అవకాశం లభించింది. 39 మంది సభ్యుల గల జేపీసీలో 16 మంది బీజేపీ, ఐదుగురు కాంగ్రెస్, ఇద్దరు ఎస్పీ, ఇద్దరు టీఎంసీ, ఇద్దరు డీఎంకే, ఒక్కొక్కరు చొప్పున సీపీఐ(ఎం), శివసేన (ఠాక్రే), ఎన్‌సీపీ, ఆప్, బీజేడీ, టీడీపీ, జనసేన, వైసీపీ, జేడీయూ, శివసేన (శిండే), ఆర్ఎల్‌డీ, ఎల్‌జేపీ ఉన్నారు.

కమిటీ సభ్యులు

బీజేపీకి చెందిన పీపీ చౌదరి, సీఎం రమేష్, బాన్సూరి స్వరాజ్, పురుషోత్తం రూపాలా, అనురాగ్ సింగ్ ఠాకూర్, విష్ణు దయాళ్ రామ్, భర్తృహరి మహతాబ్, సంబిత్ పాత్ర, అనిల్ బలుని, విష్ణుదత్ శర్మ బైజయంత్ పాండే, సంజయ్ జైస్వాల్ ఉన్నారు. జీఎం హరీష్ బాలయోగి (టీడీపీ), శ్రీకాంత్ ఏక్‌నాథ్ షిండే (శివసేన షిండే), చందన్ చౌహాన్ (ఆర్ఎల్‌డీ), వల్లభనేని బాలశౌరి (జనసేన), శాంభవి (ఎల్‌జేపీ) ఉన్నారు. కమిటీలో కాంగ్రెస్‌కు చెందిన ప్రియాంక గాంధీ వాద్రా, మనీష్ తివారీ, సుఖదేయో భగత్ ఉన్నారు. ధర్మేంద్ర యాదవ్, ఛోటేలాల్ (ఎస్పీ), కళ్యాణ్ బెనర్జీ (టీఎంసీ), టిఎం సెల్వగణపతి (డీఎంకె), సుప్రియా సూలే (ఎన్‌సీపీ), కె.రాధాకృష్ణన్ (సీపీఐ(ఎం)), అనిల్ దేశాయ్ (శివసేన ఉద్ధవ్ ఠాక్రే) ఉన్నారు. రాజ్యసభకు చెందిన ఘనశ్యామ్ తివారీ, భువనేశ్వర్ కలిట, కె.లక్ష్మణ్, కవితా పాటిదార్ (బీజేపీ), సంజయ్ కుమార్ ఝా (జేడీయూ), రణదీప్ సింగ్ సుర్జేవాలా, ముకుల్ వాస్నిక్ (కాంగ్రెస్), సాకేత్ గోఖలే (టీఎంసీ), పి.విల్సన్ (డీఎంకే), సంజయ్‌సింగ్ (ఆప్), మానస్ రంజన్ మంగరాజ్ (బీజేడీ), వి.విజయసాయి రెడ్డి (వైసీపీ) ఉన్నారు.

రాజస్థాన్‌లో ఘోర అగ్ని ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

ఉవ్వెత్తున ఎగిసి అది కాస్తా పెట్రోల్ బంకుకు వ్యాపించాయి. ఈ మంటల్లో 30 ట్రక్కులతో పాటు మరిన్ని వాహనాలు దగ్ధమైనట్టు సమాచారం. ఉదయం 5.30 గంటలకు ఈ ప్రమాదం చోటు చేసుకున్నది. ఈ ఘటనలో 11 మంది చనిపోయారు. 40 మందికి పైగా గాయపడ్డారు. వీరిలో 28 మంది పరిస్థితి విషమంగా ఉన్నది. ప్రమాదానికి సంబంధించిన సమాచారం అందగానే 20 అగ్నిమాపక యంత్రాలతో సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో బంకు నుంచి పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. పెద్ద ఎత్తున పొగ కమ్ముకున్నది. పేలుడు శబ్దం పది కీలోమీటర్ల దూరం వరకు వినబడినట్టు స్థానికులు చెప్తున్నారు. వాహనాలను ఢీకొట్టిన ట్రక్కులో మండే రసాయనాలు ఉన్నట్టు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. బాధితులను దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ ఆస్పత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. అనంతరం ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, సీఎంతో ఫోన్లో ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ప్రమాద ఘటనపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ స్పందించారు. జైపూర్ అగ్నిప్రమాద ఘటన చాలా బాధాకరమని రాష్ట్రపతి అన్నారు. బాధిత కుటుంబాలకు రాష్ట్రపతి, ప్రధాని సానుభూతి తెలియజేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున మోడీ ఎక్స్‌గ్రేషియాను ప్రకటించారు.

ప్రజా సమస్యలపై చర్చలేకుండానే..

(మొదటిపేజీ తరువాయి)

పాటు జరిగిన చర్చలో 62 మంది ఎంపీలు పాల్గొన్నారు. రాజ్యసభలో 17.41 గంటల పాటు జరిగిన చర్చలో 80 మంది సభ్యులు పాల్గొన్నారు. లోక్‌సభలో ప్రధాని మోడీ, రాజ్యసభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా చర్చకు సమాధానమిచ్చారు. రాజ్యసభలో అమిత్‌షా చర్చకు సమాధానమిచ్చిన సందర్భంలో ఆయన అంబేద్కర్‌ను అవమానిస్తూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీంతో, బీజేపీ ఆత్మరక్షణలో పడింది. అలాగే, 2024–25 సప్లిమెంటరీ డిమాండ్స్ అండ్ గ్రాంట్స్‌పై లోక్‌సభలో 7.21 గంటల పాటు చర్చ జరిగింది. సప్లిమెంటరీ డిమాండ్స్ అండ్ గ్రాంట్స్‌ను ఆమోదించారు. అలాగే వివాదాస్పద జమిలీ ఎన్నికల (ఒకే దేశం.. ఒకే ఎన్నిక)కు సంబంధించి రెండు రాజ్యాంగ సవరణ బిల్లులలో రాజ్యాంగ (129) సవరణ బిల్లును లోక్‌సభ, రాష్ట్రాలకు ఏకకాలంలో నిర్వహించడానికి, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టే ప్రయత్నం చేశారు. తగిన మెజారిటీ లేకపోవడంతో ఈ రెండు బిల్లులపై 39 మందితో జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేశారు. అయితే ఈ పార్లమెంట్ సమావేశాలను అదానీ ముడుపుల వ్యవహారం, అంబేద్కర్‌ను అవమానిస్తూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలతో పాటు ప్రభుత్వ వైఖరికి సంబంధించిన అంశాలు కుదిపేశాయి.

అమిత్ షా వ్యాఖ్యలపై ప్రతిపక్షాల ఆందోళన

శుక్రవారం లోక్‌సభ ప్రారంభం కాగానే జమిలీ బిల్లును జేపీసీకి పంపాలనే తీర్మానంపై లోక్‌సభ ఆమోదం తెలిపింది. న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలపై ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. వారి ఆందోళన కొనసాగుతుండగానే స్పీకర్ ఓం బిర్లా లోక్‌సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. ఆ సమయంలో ప్రధాని కూడా సభలో ఉన్నారు. వన్ నేషన్.. వన్ ఎలక్షన్ బిల్లుపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జేపీసీలో 12 మంది రాజ్యసభ సభ్యులకు చోటు కల్పించాలని అర్జున్ మేఘ్వాల్ ప్రవేశపెట్టిన తీర్మానానికి రాజ్యసభ ఆమోదం తెలిపింది. ఆ తర్వాత, అమిత్ షా వ్యాఖ్యలపై సభలో ప్రతిపక్ష ఎంపీలు నిరసనకు దిగడంతో రాజ్యసభను నిరవధికంగా వాయిదా వేశారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద ఇండియా బ్లాక్ ఎంపీల ఆందోళన

శుక్రవారం ఉదయం ఉభయసభల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఇండియా బ్లాక్ ఎంపీలు ఆందోళన చేపట్టారు. అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వారు తప్పుబట్టారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను అవమానించిన ఆయన రాజీనామా చేయాలని నినాదాల హోరెత్తించారు. సభ్యులంతా అంబేద్కర్ చిత్రపటాలతో ఆందోళనలో పాల్గొన్నారు. జైభీం అంటూ నినాదాలిచ్చారు.

వృథా

పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఉభయ సభలు వాయిదాలు, అంతరాయాలను ఎదుర్కొన్నాయి. మూడో సెషన్‌లో 65 గంటలు, మొత్తం మూడు సెషన్‌లలో కలిపి 70 గంటలకు పైగా సమయాన్ని కోల్పోయాయి. నవంబర్ 25న ప్రారంభమైన ఈ సమావేశాలు మూడు విడతలుగా కొనసాగాయి. డిసెంబర్ 19న లోక్‌సభలో ఘర్షణ, ప్రతిపక్ష ఎంపీల నిరసనల నేపథ్యంలోనే పార్లమెంటు సమావేశాలు ముగిశాయి. శుక్రవారం ఉభయసభలూ నిరవధికంగా వాయిదాపడ్డాయి. కాగా, అధికారిక సమాచారం ప్రకారం లోక్‌సభ మొదటి సెషన్‌లో 5.37 గంటల సమయం వృథా అయ్యింది. రెండో సెషన్‌లో 1.53 గంటలు, ముగింపు సెషన్‌లో ఆశ్చర్యకరంగా 65.15 గంటల సమయాన్ని లోక్‌సభ కోల్పోయింది. లోక్‌సభ తొలి సెషన్‌లో 7 గంటలు, రెండో సెషన్‌లో 15 గంటలు, మూడో సెషన్‌లో 20 గంటల పాటు సమావేశాలు జరిగాయి. తొలి సెషన్‌లో ఏడు గంటలు, రెండో సెషన్‌లో 33 గంటలకుపైగా, మూడో సెషన్‌లో 21.7 గంటల పాటు చర్చల్లో ఎంపీలు పాల్గొన్నారు. మరోవైపు, రాజ్యసభ తొలి సెషన్‌లో 34.16 గంటల పాటు చర్చ జరిగింది. రెండో సెషన్‌లో చర్చా సమయం 115.21 గంటలకు పెరిగింది. అయితే, మూడో సెషన్‌లో చర్చల సమయం 62 గంటల కనిష్ఠస్థాయికి పడిపోయింది.

కొత్తగా మరో రెండు మున్సిపల్ కార్పొరేషన్లు

(మొదటిపేజీ తరువాయి)

విలీనం చేసింది.

నూతనంగా మరో 12 మున్సిపాల్టీలు


ప్రభుత్వం మరో 12 మున్సిపాల్టీలు ఏర్పాటు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. సంగారెడ్డి జిల్లాలో కోహిర్, గడ్డపోతారం, గుమ్మడిదల, ఇస్నాపూర్, మహబూబాబాద్ జిల్లాలో కేసముద్రం, జనగాం జిల్లాలో స్టేషన్‌ఘన్‌పూర్, నారాయణపేట జిల్లాలో మద్దూర్, ఖమ్మం జిల్లాలో ఏదులాపురం, భద్రాద్రి–కొత్తగూడెం జిల్లాలో అశ్వరావుపేట, మహబూబ్‌నగర్ జిల్లాలో దేవరకద్ర, రంగారెడ్డి జిల్లాలో చేవెళ్ల, మెయినాబాద్‌కు మున్సిపాల్టీల హోదా కల్పించారు. లక్షకుపైగా జనాభా ఉంటే మున్సిపాల్టీగా గుర్తిస్తారు.

గ్రామాల విలీనం

ఆయా మున్సిపాల్టీల్లో చుట్టుపక్కల ఉన్న గ్రామాలను విలీనం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలా చేసిన వాటిలో పరిగి మున్సిపాల్టీలో మరో ఆరు గ్రామాలు, నర్సంపేటలో ఏడు, నార్సింగిలో ఒకటి, శంషాబాద్‌లో ఒక గ్రామాన్ని విలీనం చేసింది.

రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు

గ్రేటర్ హైదరాబాద్, కరీంనగర్, రామగుండం, ఖమ్మం, బడంగ్‌పేట్, బండ్లగూడ, మీర్‌పేట, గ్రేటర్ వరంగల్, జవహర్‌నగర్, నిజామాబాద్, బోడుప్పల్, నిజాంపేట్, ఫిర్జాదిగూడతోపాటు మహబూబ్‌నగర్, మంచిర్యాల కూడా కార్పొరేషన్ల జాబితాలో చేరాయి.



కోహ్లి, జైసాల్ తరహాలో అతడేమీ సెంచరీ సాధించలేదు. పంత్, నితీశ్ మాదిరిగా అతడేమీ ధనాధన్ బౌండరీలు కొట్టలేదు. అయినా, బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో అతడే అత్యుత్తమ బ్యాటర్‌గా రాణిస్తున్నాడు. ఐదు రోజుల ఆటలో బంతిని బాదటంలో కంటే బంతిని తెలివిగా వదిలేయటంలోనే సక్సెస్ ఉందని నిరూపించిన బ్యాటర్ కెఎల్ రాహుల్. ఆస్ట్రేలియాపై ఆరు ఇన్నింగ్స్‌ల్లో 47 సగటుతో 235 పరుగులు చేసిన కెఎల్ రాహుల్.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో విమర్శల కితాబు అందుకున్నాడు.

వద్దనుకున్నోడే..!

●ఆసీస్ గడ్డపై కెఎల్ రాహుల్ జోరు ● నిలకడగా బాధ్యతాయుత ఇన్నింగ్స్‌లు

నవతెలంగాణ క్రీడావిభాగం

బంతిని వదిలేద్దామా? వద్దా?.. వదిలేస్తే ఏ స్థాయి వరకు?. టెస్టు క్రికెట్‌లో ఈ చర్చకు ముగింపు ఉండదేమో!. పెర్త్ టెస్టులో మరీ ఎక్కువగా బంతుల్ని వదిలేశాడని మార్నస్ లబుషేన్ విమర్శలు ఎదుర్కొన్నాడు. ఆచి తూచి బంతుల్ని వదిలేయటం రావటం లేదని విరాట్ కోహ్లి తరచుగా విమర్శలకు గురవుతున్నాడు. ఆస్ట్రేలియా-ఏతో అనధికార టెస్టులో కనీసం షాట్ ఆడాలనే లక్ష్యం కూడా లేదని కెఎల్ రాహుల్ నిందించబడ్డాడు. ఈ పరిస్థితుల్లో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ఓపెనర్‌గా మొదలెట్టిన కెఎల్ రాహుల్ అద్భుత పరిణతి చూపించాడు. ఆస్ట్రేలియా పర్యటనల్లో గతంలో చతేశ్వర్ పుజారా అనుసరించిన ఫార్ములాను పాటించిన రాహుల్.. సక్సెస్ అయ్యాడు. తొలి మూడు టెస్టుల్లో సహచర బ్యాటర్లు దంచికొట్టాలనే లక్ష్యంతో బంతిని బాదుతూ పెవిలియన్ బాట పట్టగా.. కెఎల్ రాహుల్ సక్సెస్‌కు భిన్నమైన మార్గం ఎంచుకున్నాడు. అదే.. కొత్త బంతిని గౌరవిస్తూ వదిలేయటం!!.

అవసరం లేదనుకుని..!

స్వదేశంలో భారత్ 0-3తో టెస్టు సిరీస్‌ను వైట్‌వాష్ చేసుకుంది. ఈ ఏడాది సొంతగడ్డపై జరిగిన టెస్టుల్లో రాహుల్‌కు తొలి ప్రాధాన్యత దక్కలేదు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ముంగిట రాహుల్‌ను పరీక్షించేందుకు భారత్-ఏ జట్టు తరఫున బరిలో నిలిపారు. ఆస్ట్రేలియా-ఏతో అనధికార టెస్టులో రాహుల్ ఆశించిన ప్రదర్శన చేయలేదు. దీనికి తోడు 2022 ఆరంభం నుంచి ఆడిన 21 ఇన్నింగ్స్‌ల్లో 16 సార్లు ఏకంగా 25 పరుగులోపే అవుటయ్యాడు. కేవలం నాలుగు ఇన్నింగ్స్‌ల్లోనే ఫిఫ్టీ ప్లస్ స్కోర్లు సాధించాడు. ఇక పెర్త్ టెస్టులో రాహుల్ అవసరం లేదనే అనుకున్నారు. కానీ రోహిత్ శర్మ పితృత్వ సెలవు, శుభ్‌మన్ గిల్‌కు గాయంతో టాప్ ఆర్డర్‌లో రెండు స్థానాలు ఖాళీ అయ్యాయి. అందుబాటులో మరో ఆటగాడు లేని వేళ కెఎల్ రాహుల్ పెర్త్ టెస్టులో ఓపెనర్‌గా అవతారం ఎత్తాడు. యశస్వి జైస్వాల్ తోడుగా అదరగొట్టే ఇన్నింగ్స్ ఆడాడు. రోహిత్, గిల్ పెర్త్ టెస్టుకు అందుబాటులో ఉంటే.. రాహుల్‌కు అవకాశమే దక్కేది కాదు.

సక్సెస్ ఫార్ములా అదే..

కెఎల్ రాహుల్ పరుగుల వేటలో సక్సెస్ ఫార్ములా.. తెలివిగా బంతిని వదిలేయటమే. ఇంగ్లాండ్‌పై లార్డ్స్ సెంచరీలో 223 బంతులను, దక్షిణాఫ్రికాపై సెంచూరియన్ శతకంలో 189 బంతులను రాహుల్ ఆడకుండా వదిలేశాడు. తాజా ఆసీస్ పర్యటనలో ఐదు ఇన్నింగ్స్‌ల్లో 102 బంతుల్ని వదిలేశాడు. బ్రిస్బేన్‌లో రాహుల్ 84 పరుగుల ఇన్నింగ్స్ అతడి లార్డ్స్, సెంచూరియన్ శతకాల సరసన నిలుస్తుంది. యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, శుభ్‌మన్ గిల్‌లు బ్రిస్బేన్ టెస్టులో సులువుగా వదిలేయాల్సిన బంతులను వేటాడి వికెట్ పారేసుకున్నారు. రిషబ్ పంత్ సైతం ఇదే కోవలోకి వస్తాడు. కానీ కెఎల్ రాహుల్ భిన్నంగా ఆడాడు. ఫ్రంట్ ఫుట్, డ్రైవ్‌లు ఆడేందుకు రాహుల్ ఆసక్తి చూపించలేదు. గుడ్ లెంగ్త్, ఫుల్ లెంగ్త్ బంతి పడగానే బౌండరీ కోసం ప్రయత్నం చేయలేదు. కచ్చితంగా చెత్త బంతి లేదా హాఫ్ వ్యాలీ పడితేనే పరుగుల వేట సాగించాడు. అది కూడా.. బంతిని బలంగా బాదుతూ బౌండరీ రోప్ తాకేలా కొట్టాడు. దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్ పిచ్‌లతో పోల్చితే ఆస్ట్రేలియా పిచ్‌లు కాస్త భిన్నం. డ్యూక్ బంతులు అంత త్వరగా మెత్తబడవు. కానీ ఆసీస్‌లో వాడే కొకాబురా బంతులు 20-30 ఓవర్ల తర్వాత పాతబడి, మెత్తబడతాయి. అందుకే తొలి 20-25 ఓవర్లు పేసర్లు ఎంతగా కవ్వించినా బంతులను వదిలేయటం లేదా డిఫెన్స్‌కు ప్రయత్నించాలి. భారత బ్యాటర్లలో కెఎల్ రాహుల్ ఒక్కడే ఈ విషయంలో పక్కా గేమ్ ప్లాన్‌తో ఆడాడు.





'కెఎల్ రాహుల్‌కు అతడి గేమ్ ప్లాన్ బాగా తెలుసు. ఇతర బ్యాటర్లు అనుసరించేలా రాహుల్ రాణించాడు. రాహుల్ బంతిని డిఫెన్స్ ఆడటం, బంతిని వదిలేయటం.. బాడీ లైన్‌కు చాలా దగ్గరగా ఉంది. బౌండరీల కోసం సరైన బంతులు పడే వరకు రాహుల్ ఓపిగ్గా ఎదురు చూస్తున్నాడు. ఆస్ట్రేలియా పిచ్‌లపై బ్యాటింగ్ చేసే విధానం ఇదే'

- చతేశ్వర్ పుజారా, భారత క్రికెటర్

'తొలి 30 ఓవర్ల పాటు డిఫెన్స్ బాగుంటే చాలు.. ఆ తర్వాత పరుగుల వేట సులభం. కొత్త బంతితో బౌలర్‌ను గౌరవిస్తూ.. బంతులని వదిలేస్తూ, డిఫెన్స్ ఆడుతూ.. బంతి పాతగా మారేంత వరకు ఎదురు చూడాలి. సింపుల్‌గా నా గేమ్ ప్లాన్ ఇదే. నా వరకు ఇక్కడ రాణించేందుకు పరుగుల వేట కంటే బంతులను వదిలేయటమే ముఖ్యం'

- కెఎల్ రాహుల్

ఈ దారిలో నడిస్తేనే..

పెర్త్, ఆడిలైడ్, బ్రిస్బేన్ టెస్టుల్లో ట్రావిశ్ హెడ్ 409 పరుగులు చేయగా.. కెఎల్ రాహుల్ 235 పరుగులు చేశాడు. భారత బ్యాటర్లలో యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి సెంచరీలు బాదారు. కానీ ఈ ఇద్దరూ ఇప్పటివరకు 200 ప్లస్ మార్క్ దాటలేదు. కెఎల్ రాహుల్ సెంచరీ సాధించలేదు కానీ అంతకుమించిన ప్రభావాన్ని చూపించాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఇప్పటివరకు రాహుల్ 102 బంతులను ఆడకుండా వదిలేసి.. 160 బంతులను డిఫెండ్ చేశాడు. బంతుల్ని వదిలేయటం, డిఫెండ్ చేయటంలో ఆసీస్, భారత బ్యాటర్లలో మరో బ్యాటర్ రాహుల్ సమీపాన లేరు. మెక్‌స్వీనీ 80 బంతులను వదిలేసి, 59 డిఫెండ్ చేయగా.. మార్నస్ లబుషేన్ 81 బంతులను వదిలేసి, 78 డిఫెండ్ చేశాడు. భారత బ్యాటర్లలో యశస్వి జైస్వాల్ 69 వదిలేసి, 86 డిఫెండ్ చేయగా.. నితీశ్ కుమార్ రెడ్డి 46 బంతులను వదిలేసి, 46 బంతులను డిఫెన్స్ ఆడాడు. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్‌లు ఈ జాబితాలోనే లేరు. తొలి 20 ఓవర్లలో లెంగ్త్ బాల్స్‌ను సైతం రాహుల్ గౌరవించాడు. 14 బంతులను వదిలేసి.. 20 బంతులను డిఫెండ్ చేశాడు. ఫ్రంట్ ఫుట్‌పై సాఫ్ట్ హ్యాండ్స్‌తో ఆడేందుకు ఇష్టపడిన రాహుల్.. బాడీలైన్ బ్యాటింగ్ చేశాడు. ఆఫ్ స్టంప్‌కు ఆవల వెళ్తోన్న బంతులను వెంటాడి కోహ్లి, రోహిత్, గిల్ వికెట్ పారేసుకుని రాహుల్ అలవోకగా వదిలేసి బౌలర్ల సహనంతో ఆడుకున్నాడు. మెల్‌బోర్న్, సిడ్నీ టెస్టుల్లోనూ కొత్త బంతిపై ఆచితూచి ఆడటంపైనే బ్యాటింగ్ సక్సెస్ ఆధారపడి ఉంటుంది. 30 ఓవర్ల తర్వాత బంతి పాతగా అవటంతో పాటు బౌలర్లు సైతం కాస్త నీరసిస్తారు. అప్పుడు పరుగుల వేట సులభంగా మారుతుంది. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్‌లు బంతిని బాదాలనే గేమ్ ప్లాన్ నుంచి బయటపడి.. బంతిని వదిలేయాలనే గేమ్ ప్లాన్ అమలు చేయాలి. అప్పుడే కంగారూ గడ్డపై బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ హ్యాట్రిక్ విజయం సాధ్యపడుతుంది.

క్రీడా కోటా రిజర్వేషన్ జీఓను సవరించాలి

పెటా టీఎస్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి గౌడ్



హైదరాబాద్ : ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు 2 శాతం రిజర్వేషన్లు కల్పించే జీఓ ఎం.ఎస్ నం.74ను సవరించి, తెలంగాణ క్రీడాకారులకు న్యాయం చేకూర్చాలని వ్యాయామ ఉపాధ్యాయ సంఘం (పెటా టీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నగాని కృష్ణమూర్తి గౌడ్ ప్రభుత్వాని కోరారు. తెలంగాణ ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, శాట్ వీసీ ఎండీ సోనీ బాలాదేవిలను ఎల్బీ స్టేడియంలోని కార్యాలయంలో కలిసిన టీఎస్ పెటా సంఘం నేతలు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ప్రస్తుత జీఓ ప్రకారం అనెక్సర్-3లో పేర్కొన్నట్టు గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలకు అంతర్జాతీయ స్థాయిలో.. గ్రూప్-3 ఉద్యోగాలకు జాతీయ స్థాయిలో.. గ్రూప్-4 ఉద్యోగాలకు విశ్వవిద్యాలయ స్థాయిలో, ఇతర ఉద్యోగాలకు స్కూల్ గేమ్స్ స్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులు మాత్రమే అర్హులుగా కొనసాగుతున్నారు.

ఈ విధానంతో ప్రతిభావంతులైన ఎంతోమంది క్రీడాకారులు ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేకపోతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 డిసెంబర్ 3న అనెక్సర్-2లో పొందిపరిచినట్టు 1-90 ప్రాధాన్యత క్రమంలో క్రీడాకారులు స్పోర్ట్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందేలా రిజర్వేషన్ జీవోకు సవరణ చేసింది. తెలంగాణ ప్రభుత్వం సైతం అనెక్సర్-2 ప్రకారం ప్రాధాన్య క్రమంలో క్రీడాకారులు ఉద్యోగాలు పొందే విధంగా స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ జీవోను సవరించాలని కృష్ణమూర్తి గౌడ్ కోరారు. రాష్ట్రంలో క్రీడా రంగాన్ని అభివద్ధి పథంలో నడిపించేందుకు 'యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ యూనివర్శిటీ ఆఫ్ తెలంగాణ బిల్ 2024'ను తీసుకొచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పెటా టీఎస్ సంఘం ప్రత్యేక అభినందనలు తెలిపింది.

జనవరి 12న ఎస్‌జీఎం

బీసీసీఐ అత్యవసర భేటీలో నిర్ణయం



ముంబయి : భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) జనవరి 12న ప్రత్యేక సర్వ సభ్య సమావేశం (ఎస్‌జీఎం) నిర్వహించనుంది. బీసీసీఐ కార్యదర్శి జై షా ఐసీసీ చైర్మన్‌గా పగ్గాలు చేపట్టగా.. కోశాధి కారి ఆశీష్ శెలార్‌లు మహారాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వ మంత్రి వర్గంలో చేరారు. బీసీసీఐ లో రెండు కీలక పదవులు ఖాళీ అయ్యాయి. బీసీసీఐ నిబంధనల ప్రకారం 45 రోజుల్లోగా ఆఫీస్ బేరర్ల స్థానాలను భర్తీ చేయాలి. దీంతో గురువారం ముంబయిలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో సమావేశమైన అపెక్స్ కౌన్సిల్ మాజీ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఏ.కే జ్యోతిని ఎల క్టోరల్ ఆఫీసర్‌గా నియమిం చింది. ప్రత్యేక సర్వ సభ్య సమావేశం ఏర్పాటుకు కనీసం 21 రోజుల ముందుగా రాష్ట్ర క్రికెట్ సంఘాలకు నోటీసు ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పటివరకు రాష్ట్ర క్రికెట్ సంఘాలకు బీసీసీఐ నుంచి ఎటువంటి సమా చారం రాలేదని తెలిసింది. బోర్డు తాత్కాలిక కార్యదర్శి దేవాజిత్ సైకియ త్వరలోనే ఎస్‌జీఎం నోటీసు ఇవ్వనున్నారు.

మెక్‌స్వీనీపై వేటు

చివరి రెండు టెస్టులకు ఆసీస్ జట్టు



2మెల్‌బోర్న్ : యువ ఓపెనర్ నాథన్ మెక్‌స్వీనీపై ఆసీస్ సెలక్టర్లు వేటు వేశారు. భారత్‌తో మూడు టెస్టుల్లో 72 పరుగులే చేసిన మెక్‌స్వీనీ అంచనాలను అందుకోలేదు. భారత్‌పై పీఎం ఎలెవన్ తరఫున 107 పరుగులతో మెరిసిన 19 ఏండ్ల శామ్ కొంటాస్ తొలిసారి జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు. గాయపడిన పేసర్ జోశ్ హాజిల్‌వుడ్ స్థానంలో జై రిచర్డ్‌సన్‌కు చోటు కల్పించారు. భారత్, ఆస్ట్రేలియా నాల్గో టెస్టు 26 నుంచి మెల్‌బోర్న్‌లో ఆరంభం కానుంది. ఆస్ట్రేలియా టెస్టు జట్టు : ఉస్మాన్ ఖవాజా, శామ్ కొంటాస్, మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్, ట్రావిశ్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ కేరీ, జోశ్ ఇంగ్లిశ్, సీన్ అబాట్, వెబ్‌స్టర్, నాథన్ లయాన్, పాట్ కమిన్స్, స్కాట్ బొలాండ్, జై రిచర్డ్‌సన్.

నవచిత్రం



అనుపమ పరమేశ్వరన్

సురేష్ గోపి, అనుపమ పరమేశ్వరన్ ముఖ్య పాత్రల్లో నటించిన చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ (జె.ఎస్.కె)'. బైజు సందోష్, మాధవ్ సురేష్ గోపి, దివ్య పిళ్లయి, అస్కర్ అలీ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు. కాస్మోస్ ఎంటర్టైన్మెంట్స్ పై ప్రవీణ్ నారాయణ దర్శకత్వంలో జె. ఫణీంద్ర కుమార్ నిర్మిస్తున్నారు.

ఓ జానకి కథ..

యదార్థ సంఘటన ఆధారంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో జానకిగా అనుపరమేశ్వరన్ తనకు జరిగిన అన్యాయాన్ని కోర్టులో ఎలా ఎదుర్కొంది అన్న అంశాన్ని ఇంటెన్స్ డ్రామాగా తెరకెక్కించారు. ఈ కేసును వాదించే లాయర్ పాత్రలో సురేష్ గోపి నటించారు. ఈ ఇంటెన్స్ కోర్ట్ రూమ్ డ్రామా చిత్రాన్ని ఫిబ్రవరిలో విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సహ నిర్మాతలు: సేతురామన్, హుమాయున్ అలీ అహమ్మద్ డిఓపి: రెనదివ్, ఎడిటర్: సంజిత్ మహమ్మద్, సంగీతం : గిరీష్ నారాయణన్, జిబ్రాన్.

'శంబాల'


రెగ్యులర్ షూటింగ్ షురూ..

సరికొత్త ఆధ్యాత్మిక ప్రపంచంలోకి ప్రేక్షకుల్ని తీసుకెళ్లి థ్రిల్ చేసేందుకు 'శంబాల' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. యుగంధర్ ముని దర్శకత్వంలో ఆది సాయి కుమార్ హీరోగా నటిస్తున్న చిత్రమిది. ఇందులో జియో సైంటిస్ట్‌గా ఆదిసాయికుమార్ కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రారంభం అయింది. అర్చన అయ్యర్ కథానాయికగా నటిస్తుండగా, సూర్య 45వ చిత్రంలో భాగమైన శ్వాసిక కీలక పాత్ర పోషిస్తున్నారు.

ఇండియన్ స్క్రీన్ మీద ఇది వరకెన్నడూ టచ్ చేయని పాయింట్‌తో ఈ సూపర్ నేచురల్ థ్రిల్లర్‌ను తెరకెక్కిస్తున్నారు. ఎక్కడా రాజీ పడకుండా భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మాతలు రాజశేఖర్ అన్నభీమోజు, మహిధర్ రెడ్డి నిర్మిస్తున్నారు. విజువల్స్, సాంకేతికత అత్యున్నత స్థాయిలో ఉండేలా చూసుకుంటున్నారు. భారతీయ సంగీత విద్వాంసుడు శ్రీరామ్ మద్దూరి ఆధ్వర్యంలో నేపథ్య సంగీతంలోనూ కొత్త మార్క్ క్రియేట్ చేసేందుకు మేకర్స్ ప్రయత్నిస్తున్నారు.



అవినీతి రాజకీయ వ్యవస్థపై పోరాటం



కియారా అద్వానీ, రామ్‌చరణ్

'రామ్ చరణ్‌ని చూస్తే.. లోలోపల ఏదో తెలియని శక్తిని కంట్రోల్ చేసి పెట్టుకుంటున్నట్టుగా అనిపిస్తుంది. టైం, సందర్భంగా వచ్చినప్పుడు ఆ శక్తి విస్ఫోటనం చెందుతుందా?అన్నట్టుగా ఉంటుంది. డీప్ పెర్ఫార్మెన్స్ ఇవ్వగల గొప్ప ఆర్టిస్ట్. మంచి స్క్రీన్ ప్రెజెన్స్ ఉన్న రామ్‌చరణ్ ఎలాంటి సీన్ అయినా అద్భుతంగా, అందంగా హ్యాండిల్ చేస్తారు' అని దర్శకుడు శంకర్ అన్నారు.

రామ్ చరణ్ హీరోగా, శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'గేమ్ చేంజర్'. అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్‌రాజు, శిరీష్ నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. అవినీతి రాజకీయ వ్యవస్థను ప్రక్షాళన చేసే ఐఏఎస్ అధికారిగా ఇందులో రామ్‌చరణ్ కనిపించనున్నారు. టీజర్‌లో రకరకాల గెటప్స్, డిఫరెంట్ లుక్స్‌లో ఉన్న రామ్‌చరణ్‌ను చూపించారు. రాజకీయ అంశాలతో ముడిపడి ఉన్న హై-ఆక్టేన్ యాక్షన్‌తో సినిమా అద్భుతంగా ఉంటుంది. "జరగండి", "రా మచ్చా", "జానా హైరాన్ సా" పాటలు చార్ట్ బస్టర్‌లుగా నిలిచాయి. నాలుగో పాట అయిన 'డోప్'ని ఈనెల 22న రిలీజ్ చేస్తారు అని చిత్ర యూనిట్ తెలిపింది.



సోహైల్ ఖాన్

పవర్‌ఫుల్ ప్రతినాయకుడు

నందమూరి కళ్యాణ్ నటిస్తున్న తాజా యాక్షన్ థ్రిల్లర్ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రదీప్ చిలుకూరి దర్శకుడు. ముప్పా వెంకయ్య చౌదరి సమర్పణలో అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మిస్తున్నారు.

ఈ చిత్రంతో టాలీవుడ్‌లో అరంగేట్రం చేస్తున్నారు సోహైల్ ఖాన్. ఆయన బర్త్‌డే సందర్భంగా ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈవిల్డోర్‌గా ఆయన పాత్ర హైలైట్‌గా ఉండబోతుందని, ముఖ్యంగా హీరోతో పేస్ అఫ్ రివర్టింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వనుందని ఈ లుక్‌తో మేకర్స్ చెప్పకనే చెప్పారు. ప్రస్తుతం విజయశాంతి కీలక పాత్రలో నటిస్తుండగా, శ్రీకాంత్, సాయి మంజ్రేకర్, యానిమల్ పృథ్వీరాజ్ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, డీవోపీ: రామ్ పసాద్, ఎడిటర్: తమ్మిరాజు, సమర్పణ: ముప్పా వెంకయ్య చౌదరి, స్క్రీన్ ప్లే: శ్రీకాంత్ విస్సా, ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి, యాక్షన్: రామకృష్ణ, పీటర్ హెయిన్.



వెంకటేష్, మీనాక్షి చౌదరి

ప్రేయసి గురించి భార్యకి చెబితే?

'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో మరోమారు వెంకటేష్ అందర్నీ ఎంటర్‌టైన్ చేయబోతున్నారు. ఇందులో ఆయన ఎక్స్ కాప్ పాత్రలో నటిస్తుండగా, ఐశ్వర్య రాజేష్ ఆయన భార్యగా, మీనాక్షి చౌదరి ఆయన ఎక్స్ లవర్‌గా కనిపించ నున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మిస్తోంది. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ 'గోదారి గట్టు' గ్లోబల్ టాప్ 20 వీడియోల లిస్టులోకి ఎంటరైంది.

సెకండ్ సింగిల్ 'మీను' ప్రోమో వెంకటేష్ పుట్టినరోజున విడుదలై ఫుల్ సాంగ్ కోసం కోసం ఉత్సాహాన్ని రేకెత్తించింది. తాజాగా గురువారం ఫుల్ సాంగ్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు. ఇన్‌స్టంట్‌గా కనెక్ట్ అయ్యే మరో మెస్మరైజింగ్ నెంబర్‌ని భీమ్స్ కంపోజ్ చేశారు. 'నా లైఫులోనున్న ఆ ప్రేమ పేజీ..తీనా.. పేజీలో రాసి ఉన్న ఆ అందాల రాసి పేరు మీనా..' అంటూ భార్యతో తన ప్రేమ కథను వెంకటేష్ వివరిస్తున్నట్లు ఈ పాట చిత్రీకరించారు. అనంత శ్రీరామ్ బ్యూటీఫుల్ లిరిక్స్ రాశారు. ప్రణవి ఆచార్యతో కలిసి భీమ్స్ అద్భుతంగా పాడారు. ఈ పాటకు భాను మాస్టర్ కొరియోగ్రఫీ ప్రధాన ఆకర్షణగా నిలువనుంది. సంక్రాంతి కానుకగా జనవరి 14న ఈ సినిమా విడుదల కానుంది.

ఛాలెంజింగ్‌గా ఫీలయ్యా..



ఐశ్వర్య శర్మ

ధర్మ, ఐశ్వర్య శర్మ జంటగా నటించిన సినిమా 'డ్రింకర్ సాయి'. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మించారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి తెరకెక్కించారు. ఈ నెల 27న ఈ సినిమా రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ ఐశ్వర్య శర్మ మీడియాతో మాట్లాడుతూ,'మా నాన్న స్టేజ్ ఆర్టిస్ట్. ఆయన ప్రభావం నాపైన తెలియకుండానే పడింది. ఈ సినిమాతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవుతున్నాను. ఇందులో నా క్యారెక్టర్ పేరు బాగీ. చాలా స్ట్రాంగ్ క్యారెక్టర్. ఈ క్యారెక్టర్‌ను జెన్యూన్‌గా ప్రెజెంట్ చేయాలని బాధ్యతగా ఫీలయ్యాను. నటిగా ఛాలెంజింగ్‌గా అనిపించింది. నా క్యారెక్టర్‌కు ప్రేక్షకులు బాగా కనెక్ట్ అవుతారు. ఈ సినిమాలో ఒక మంచి ప్రేమకథను చూస్తారు. 'అర్జున్ రెడ్డి' చిత్రంతో మా సినిమాకు పోలిక లేదు. 'అర్జున్ రెడ్డి' క్లాసీ డ్రింకర్. మా సాయి మాసీ డ్రింకర్' అని చెప్పారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

దమ్ముంటే అసెంబ్లీలో వీడియోలు బయటపెట్టాలి

- ఫార్ములా ఈ కార్ రేసింగ్‌పై చర్చంటే భయమెందుకు : ప్రభుత్వానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా ప్రశ్న

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీ లోపల కాంగ్రెస్ సభ్యులు ప్రవర్తిస్తున్న తీరు బాధాకరమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. రెచ్చగొట్టే విధంగా ఆ పార్టీ ఎమ్మెల్యేల ప్రసంగాలున్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దమ్ముంటే అసెంబ్లీలో జరిగిన గొడవకు సంబంధించిన వీడియోలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ ఫార్ములా ఈ కార్ రేసింగ్ మీద చర్చ పెట్టాలని తాము అడిగామన్నారు. గవర్నర్ ఆమోదం ఉన్నా లేకపోయినా సభలో కాళేశ్వరం, విద్యుత్ కమిషన్ మీద చర్చ పెట్టారని గుర్తు చేశారు. కానీ కారు రేస్ మీద చర్చ ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో ఏసీబీ డీజీ, డీజీపీ పని చేస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యులపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చెప్పులు చూపిస్తున్నారని అన్నారు. రాహుల్‌గాంధీ పార్లమెంట్‌లో తోటి సభ్యులను నెట్టేస్తున్నారని చెప్పారు. కారు రేస్‌కు సంబంధించి అధికారులతో చర్చించి మొదటి, రెండో విడత డబ్బులు చెల్లించామన్నారు. ఒక్క రూపాయి కూడా లంచం తీసుకోలేదని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఈ కారు రేస్ ప్రతినిధులతో చర్చలు జరిపారని అన్నారు. మళ్లీ ఈ కారు రేస్ రావాలని వారితో మాట్లాడారని చెప్పారు. ఏసీబీ ఏమి చేస్తుందో డీజీపీకి తెలియని అంశాలు ఎమ్మెల్యేలకు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. ఈ కారు రేస్‌పై చర్చకు చేయడానికి భయమెందుకనీ, రేవంత్‌రెడ్డికి దమ్ముంటే చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. తమ కార్యకర్తలపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోబోమనీ, తాము ఎదుర్కొంటామని అన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దు చేయాలి

- స్పీకర్‌పై అనుచిత ప్రవర్తన సరికాదు : కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వేముల వీరేశం, విజయరమణారావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచితంగా ప్రవర్తించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దు చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వేముల వీరేశం, విజయ రమణారావు తదితరులు డిమాండ్ చేశారు. శుక్రవారం శాసనసభ మీడియా పాయింట్ వద్ద వారు మాట్లాడుతూ దళిత వ్యక్తి సభాపతి అయినందునే బీఆర్ఎస్ సభ్యులు పేపర్లు చింపి విసిరారని ఆరోపించారు. వారి ప్రవర్తన దురహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ సర్కార్ హయాంలో కాంగ్రెస్ సభ్యులు సంపత్‌కుమార్ పేపర్ విసిరేస్తే అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. స్పీకర్‌పై దాడికి యత్నించిన సభ్యులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడంతో పాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పీకర్, సీఎంకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ సర్కార్ కొత్తగా తీసుకొచ్చిన భూ భారతి చట్టం వల్ల కేసీఆర్, కేటీఆర్, ఇతర నాయకుల భూ దోపిడీ బయట పడుతుందనే భయంతో సభలో చర్చ జరగకుండా గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. అత్యంత ముఖ్యమైన రైతుల అంశంపై సభలో చర్చ జరుగుతుంటే ప్రతిపక్ష నాయకుడైన కేసీఆర్ అసెంబ్లీకి రాలేదని విమర్శించారు. కేటీఆర్‌ను రక్షించేందుకే అనవసరమైన విషయాలపై చర్చకు పట్టుబట్టడుతున్నారని ఆరోపించారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ సభ్యులు గండ్ర సత్యనారాయణరావు, బీర్ల ఐలయ్య, కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఇక అసెంబ్లీకి రారు..

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేసీఆర్ ఇక అసెంబ్లీకి రారని కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం దగ్గర బీఆర్ఎస్ నాయకుల అక్రమాలు, అవకతవకలపై సాక్ష్యాధారాలున్నాయనీ, వాటికి సమాధానం చెప్పటం చేతకాక, కేసీఆర్ అసెంబ్లీకి రావటం లేదని చెప్పారు. సభకు రాని ప్రతిపక్ష నాయకుడికి రైతుల సమస్యలపై అవగాహన ఎలా ఉంటుందని ప్రశ్నించారు. హరీష్ రావు రోజుకో అంశాన్ని చర్చకు తెస్తున్నారనీ, అవన్నీ బీఆర్ఎస్‌కు నష్టం తెచ్చేవే అని చెప్పారు. ఆయన ఉద్దేశ పూర్వకంగానే అలా వ్యవహరిస్తున్నారని చెప్పారు. అక్బరుద్దీన్ వారి తీరు చూసి పదేళ్ల కచరా పాలన అని చెప్పారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చన్నారు. ధరణితో ఒక కుటుంబానికి మాత్రమే లాభం జరిగిందని అన్నారు. అసెంబ్లీ అంటే బాక్సింగ్, రింగ్ ఆట అనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం ఒక గొప్ప నిర్ణయమన్నారు. ధరణి పోర్టల్ వల్ల సామాన్యులు చాలా బాధపడ్డారని చెప్పారు. చట్టంపై సభలో చర్చ జరుగుతుంటే హరీష్ రావు నేతృత్వంలో బీఆర్ఎస్ నేతలు రౌడీల్లా వ్యవహరించారని తెలిపారు. వాళ్ళు చేసిన దుర్మార్గాలు ఎక్కడ బయట పడతాయో అని ఆందోళనతో చిందులేస్తున్నారని విమర్శించారు.

ఈ కార్ రేసింగ్‌పై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం

- తిరస్కరించిన స్పీకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫార్ములా ఈ కార్ రేస్‌సింగ్‌పై శుక్రవారం బీఆర్ఎస్ ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ తిరస్కరించారు. ప్రపంచ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ఠను పెంచే లక్ష్యంతో హైదరాబాద్ నగరానికి ఫార్ములా కార్ రేసింగ్‌ను తీసుకొచ్చిన మాజీ మంత్రి కేటీఆర్‌పై కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ అసెంబ్లీలో ఈ అంశంపై చర్చించాలని బీఆర్ఎస్ సభ్యులు హరీశ్‌రావు, ఇతర సభ్యులు వాయిదా తీర్మా నాన్ని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను తిరస్కరిస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు.

మెడికల్ పీజీ కౌన్సిలింగ్ వెంటనే చేపట్టాలి

- తెలంగాణ లోకల్ పీజీ స్టూడెంట్స్ అసోసియేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మెడికల్ పీజీ కౌన్సిలింగ్ వెంటనే చేపట్టాలని తెలంగాణ లోకల్ పీజీ స్టూడెంట్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం అసోసియేషన్ నాయకులు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆల్ ఇండియా కోటాలో ఇది వరకే రెండు రౌండ్స్ కౌన్సిలింగ్ జరగగా, దానితో సమానంగా అన్ని రాష్ట్రాలు రాష్ట్ర కోటా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలో ఆలస్యం కావడం వల్ల సీట్లు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ కాలేజీలో చేరాలనే విషయంలో ఇబ్బంది ఉందని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దని విజ్ఞప్తి చేశారు. దీంతో 8 వేల మంది విద్యార్థుల విద్యాసంవత్సరం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. డిసెంబర్ 20 నుంచి విద్యా సంవత్సరం ప్రారంభం కానుండగా... ఒక్క రౌండ్ కౌన్సిలింగ్ జరపకుండా విద్యార్థుల జీవితంతో ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆల్ ఇండియా కోటా కౌన్సిలింగ్ కోసం తెలంగాణ విద్యార్థులు చెల్లించిన రూ.25 వేలు కోల్పోతున్నారని తెలిపారు. ఎక్కడా చేరలేని పరిస్థితితో మానసికంగా ఇబ్బందిని ఎదుర్కొంటున్నారని చెప్పారు.

55వేల మంది విద్యార్థుల రుణాలు మాఫీ

- బైడెన్ ప్రభుత్వం వెల్లడి

వాషింగ్టన్ : పబ్లిక్ సర్వీస్ లోన్ ఫర్‌గివ్‌నెస్ కార్యక్రమం కింద 55వేల మంది వర్కర్ల ఫెడరల్ విద్యార్థి రుణాలను బైడెన్ ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు విద్యా శాఖ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రభుత్వ విభాగాల్లో లేదా లాభరహిత ఉద్యోగాల్లో పదేళ్ల పనిచేసిన తర్వాత రుణాలు రద్దు చేస్తామని ఈ కార్యక్రమం కింద హామీ ఇచ్చారు. ఆ మేరకు అర్హత సాధించిన టీచర్లు, నర్సులు, సర్వీస్ మెంబర్లు, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తదితరులు ఈ ప్రయోజనాన్ని పొందుతున్నారు. జనవరిలో అధికారం నుండి వైదొలగనున్న బైడెన్ ప్రభుత్వం చిట్టచివరిగా కల్పించే ఉపశమన చర్య ఇదేనని భావిస్తున్నారు. గతంలో నిబంధనలు కఠినతరంగా వుండడంతో 99శాతం తిరస్కరణ రేటు వుండేది అటువంటి బైడెన్ హయాంలో పబ్లిక్ సర్వీస్ లోన్ ఫర్‌గివ్‌నెస్ నిబంధనలను సరళతరం చేశారు. తాజా చర్యలతో ఈ కార్యక్రమాల ద్వారా 180బిలియన్ల డాలర్ల విద్యార్థి రుణాలను బైడెన్ రద్దు చేశారు.

గాజా, వెస్ట్‌బ్యాంక్‌ల్లో ఇజ్రాయిల్ బాధ్యతలేమిటో చెప్పాలి

అంతర్జాతీయ న్యాయస్థానాన్ని కోరిన ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ

- గాజాపై తీర్మానం ఆమోదం



న్యూయార్క్ : పాలస్తీనియన్ల మనుగడకు అవసరమైన మానవతా సాయం అందించడానికి గాజా, వెస్ట్ బ్యాంక్‌ల్లో ఇజ్రాయిల్ చేపట్టాల్సిన చర్యలు, బాధ్యతలేంటో చెప్పాలని అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ కోరింది. ఈ మేరకు గురువారం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఐసిజె అభిప్రాయాన్ని కోరుతూ నార్వే ప్రతిపాదించిన ఈ తీర్మానం 137-12 ఓట్ల తేడాతో ఆమోదం పొందింది. 22మంది గైర్హాజరయ్యారు. ఇజ్రాయిల్ మిత్రపక్షమైన అమెరికా ఈ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేసింది. 193మంది సభ్యులు గల జనరల్ అసెంబ్లీ తీర్మానానికి చట్టబద్ధంగా కట్టుబడి వుండాల్సిన అవసరం లేనప్పటికీ ప్రపంచ ప్రతినిధుల అభిప్రాయాలేంటనేది ప్రతిబింబిస్తుంది. ఆక్రమిత పాలస్తీనా భూభాగాల్లో ఇజ్రాయిల్ మకాం వేయడం చట్ట విరుద్ధమని జులైలో కోర్టు పేర్కొంది. తక్షణమే ఈ ఆక్రమణలకు స్వస్తి చెప్పాలని, అక్కడ ఆవాసాల నిర్మాణాన్ని ఆపేయాలని కోరింది. ఐక్యరాజ్య సమితి పాలస్తీనా శరణార్థుల సంస్థ కార్యకలాపాలపై ఇజ్రాయిల్ నిషేధం విధించిన నేపథ్యంలో గురువారం తీర్మానం వెలువడింది. ఈ సందర్భంగా ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెరస్ మాట్లాడుతూ, యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎను నిషేధించినట్టైతే పాలస్తీనియన్ల మౌలికావసరాలను తీర్చాల్సిన బాధ్యత ఇజ్రాయిల్‌దేనని స్పష్టం చేశారు.

గాజాలో వందలు వేల సంఖ్యలో చోటు చేసుకున్న మరణాలకు అంతర్జాతీయ సమాజం బాధ్యతాయుతంగా స్పందించాల్సిన అవసరం వుందని నార్వే డిప్యూటీ విదేశాంగ మంత్రి ఆండ్రెస్ క్రవిక్ వ్యాఖ్యానించారు. ఓటింగ్‌కు ముందు ఇజ్రాయిల్ రాయబారి డానీ డానన్ మాట్లాడుతూ, పనికిరాని విషయాలపైనే మళ్ళీ మళ్లీ సభ్యులు చర్చిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈసారి పాలస్తీనియన్లు ఈ విషయాల్లోకి కొత్తగా అంతర్జాతీయ న్యాయస్థానాన్ని లాగారని అన్నారు. ఇజ్రాయిల్ బాధ్యతలు, విధులేమిటో స్పష్టంగా చెప్పాల్సిందిగా తీర్మానం ఐసిజెను కోరింది.

హైదరాబాద్‌లో యూరిపియన్ వర్సిటీ ఆఫ్ క్యాంపస్

ఉన్నత విద్యామండలి చైర్మెన్‌తో యూరోపియన్ ప్రతినిధి బృందం భేటీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయానికి యూరోపియన్ ప్రతినిధి బృందం శుక్రవారం సందర్శించింది. ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డిని కలిసి పలు విషయాలపై చర్చించింది. ఈ ప్రతినిధి బృందంలో యూఎన్ గ్రూప్ సీఈవో, యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్ మేనేజ్‌మెంట్ (ఇస్మానింగ్/మ్యూనిచ్) డాక్టర్ క్రిస్టియన్‌వెర్నర్, ఎస్ఆర్‌పీపీ జర్మన్ వర్సిటీ బోర్డు, ఇండో యూరో సింక్రొనైజేషన్ డాక్టర్ బంగారాజు, జర్మన్ వర్సిటీ డైరెక్టర్ అలెగ్జాండర్ ట్రాన్‌వెల్ట్, జర్మన్ వర్సిటీ మేనేజింగ్ డైరెక్టర్ రాజ్ వంగపాండు తదితరులు పాల్గొన్నారు. జర్మనీలో నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి కొరతను పరిష్కరించడానికి హైదరాబాద్‌లో యూరోపియన్ క్యాంపస్ ఆఫ్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన గురించి బాలకిష్టారెడ్డికి ఆ ప్రతినిధి బృందం వివరించింది. హైదరాబాద్‌లో కెపాసిటీ బిల్డింగ్‌ను పెంపొందించి పురోగతికి దారితీసే నాణ్యమైన క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు తెలిపారు. సంప్రదాయ, టెక్నాలజీ మోడల్‌కు పరిమితం కాకుండా ఇన్నోవేషన్‌ను తీసుకురావాలని బాలకిష్టారెడ్డి ఆకాంక్షించారు. 12 మిలియన్ యూరోల పెట్టుబడితో వెయ్యి మంది విద్యార్థులకు వసతి కల్పించడానికి ప్రతిపాదిత వర్సిటీలో అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లో మైనర్, ఆనర్స్‌ల భాగాన్ని ప్రవేశపెట్టాలనే ఆలోచనను జర్మనీ ప్రతినిధి బృందం అభి ప్రాయపడింది. ఈ ప్రోగ్రామ్‌లను అభ్యసించే విద్యార్థులను జర్మనీకి పంపుతారు. అక్కడ చివరి ఏడాది పది నుంచి 50 మిల్ యూరోల పెట్టుబడి పరిమాణంతో విశ్వవిద్యాలయం లేదా వర్సిటీ క్యాంపస్‌ను స్థాపించడానికి ఉమ్మడి భాగస్వామి లేదా ప్రభుత్వ సౌలభ్యం కోసం చురుకుగా వెతుకుతున్నది. బ్యాచిలర్, మాస్టర్, ఇంజినీరింగ్, ఆరోగ్య విభాగాల్లో డ్యూయల్ మోడల్‌తోపాటు జర్మనీలో ఉపాధి అవకాశాలు పొందేలా చూస్తామని వివరించారు.

నిబంధనలకు వ్యతిరేకంగా అసెంబ్లీ సమావేశాలు

- ఎమ్మెల్యే కె .పి .వివేకానంద

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

శాసన సభ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా సమావేశాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద విమర్శించారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ సమావేశాలు ఓ పద్ధతి లేకుండా నడుస్తున్నాయన్నారు. ..శాసన సభ చరిత్రలోనే కొత్త సంప్రదాయాలకు రేవంత్ సర్కార్ తెర లేపిందన్నారు. సమావేశాలనే నడప లేకపోతున్నారని చెప్పారు. ఇక ప్రభుత్వాన్ని ఎలా నడుపుతారని ప్రశ్నించారు.?..సీఎం అనుభవరాహిత్యంతో సమస్యలు వస్తున్నాయన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీల నుంచి మరల్చడానికే రేవంత్ తమ నేత కేటీఆర్ పై కేసులు బనాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. చెప్పులు ,బాటిళ్లతో తమపై దాడి చేశారని చెప్పారు. ప్రతిపక్ష సభ్యులకు హక్కులుండవా ? అని ప్రశ్నించారు. సీఎం ప్రోద్భలం తోనే కాంగ్రెస్ సభ్యులు రెచ్చిపోతున్నారని ఆరోపించారు. ప్రజా కోర్టులో రేవంత్ ను దోషిగా నిలబెడతామన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ .. ఒక వ్యక్తి కోసం కొట్లాడలేదు ..నాలుగు కోట్ల మంది ప్రజల కోసం కొట్లాడుతున్నామన్నారు. తెలంగాణ పరువు అంతర్జాతీయంగా పోయిందని చెప్పారు. లండన్‌లో ఫార్ములా ఈ తెలంగాణ ప్రభుత్వంపై కేసు వేసిందన్నారు. కాంట్రాక్టు ఉల్లంఘన కేసు ప్రభుత్వం పై పెట్టడం రాష్ట్రానికి అవమానకరమని చెప్పారు.

భూ భారతి కాదు.. భూ హారతి

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

శాసనసభ ఆమోదించిన చట్టం భూ భారతి కాదు.. భూ హారతి అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ ఆ చట్టం కాంగ్రెస్ నేతల భూకబ్జాలకు, రియల్ ఎస్టేట్ బ్రోకర్లకు మంగళ హారతి పట్టనుందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 75 లక్షల మంది రైతులకు సంబంధించి కోటి 50 లక్షల ఎకరాలకు ధరణి చట్టం హక్కులు కల్పించిందన్నారు. భూ భారతి చట్టం రైతుల పాలిట పిడుగుపాటు లాంటిదేనని చెప్పారు. మంచి కుక్కను చంపాలంటే దాన్ని పిచ్చి కుక్కగా ముద్ర వేసినట్టు ఇప్పుడు ధరణిని కూడా పిచ్చి కుక్కగా ముద్ర వేసి చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు చూస్తుంటే..ఎలుక వచ్చిందని ఇల్లు తగలబెట్టుకున్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. ఇక రేపట్నుంచి పేదలకు కష్టాలు మొదలవుతాయని చెప్పారు. కేవలం పది శాతం సమస్యలు కూడా లేని ధరణి చట్టంను రద్దు చేయడం దారుణమన్నారు. ధరణితో పారదర్శకత పెరిగిందని చెప్పారు. 12 కోట్ల మంది ధరణి వెబ్‌సైట్ విజిట్ చేశారని తెలిపారు. లక్షల ట్రాన్సక్షన్స్ జరిగాయన్నారు. అసెంబ్లీలో పొంగులేటి పచ్చి అబద్దాలు మాట్లాడారని తెలిపారు. నిజాం తర్వాత తెలంగాణలోని భూమినంతా కేసీఆర్ సర్వే (ఎల్ఆర్‌యూపీ)చేయించి హక్కు పత్రాలు ఇచ్చారని గుర్తు చేశారు. సీఎంఓలో ఉన్న అధికారులందరూ ధరణి చట్టంలో పాలుపంచుకున్నవారేనన్నారు. వారిని కూడా రేవంత్ తప్పుబడుతున్నారా..? అని ప్రశ్నించారు. కేసీఆర్ తెచ్చిన సాఫ్ట్‌వేర్‌ను వాడుతూ రేవంత్ గత ప్రభుత్వాన్ని తప్పు పడుతున్నారని విమర్శించారు. 70 లక్షల మంది రైతులకు సంబంధించి కోటి 52 లక్షల ఎకరాలకు ధరణి లో చిన్న తప్పు కూడా దొర్లలేదని చెప్పారు. విదేశీ సంస్థల చేతిలో ధరణి సాఫ్ట్‌వేర్ ఉందనేది పూర్తి పూర్తి అబద్ధమన్నారు. జమాబందీ తిరిగి తెస్తున్నారనీ, దీంతో అక్రమార్కులకు పండగేనన్నారు. పౌతీ విధానం తేవడం తిరోగమన చర్య అని విమర్శించారు. కుటుంబంలో మళ్ళీ తగాదాలు మొదలవుతాయని చెప్పారు. అనుభవదారు కాలమ్ పెడతారట.. ఇక నుంచి రైతు, కౌలు రైతు కొట్లాడాలా? అని ప్రశ్నించారు. కొత్త దుకాణాలు మొదలై భూ భారతితో అవినీతి విచ్చలవిడి అవుతుందని చెప్పారు. ఎమ్మార్వో సంతృప్తి చెందితేనే మ్యూటేషన్ అనేది మరో అవినీతి దుకాణమని తెలిపారు. భూ భారతి చట్టాన్ని బీఆర్ఎస్ నిర్ద్వంద్వముగా తిరస్కరిస్తోందని చెప్పారు. ధరణితోనే రైతుబంధు పారదర్శకంగా సాగిందనీ, రైతులతో కలిసి భూ భారతిపై పోరాటం చేస్తామని పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.

డాక్టర్ల ఫోరం ఆందోళనలకు కలకత్తా హైకోర్టు అనుమతి

కొల్‌కతా : ఆర్‌జికర్ ఆసుపత్రి హత్యాచార బాధితురాలికి న్యాయం జరగాలనే డిమాండ్‌తో డాక్టర్ల ఫోరం ఆందోళనలు చేయడానికి కలకత్తా హైకోర్టు శుక్రవారం అనుమతిచ్చింది. దీంతో ఈ నెల 20 నుంచి 26 వరకూ నగరం నడిబొడ్డున రద్దీగా ఉండే డోరినా క్రాసింగ్ వద్ద ఆందోళనలకు ఫోరం నిర్ణయం తీసుకుంది. అయితే ఆందోళనలకు అనుమతి ఇచ్చిన జడ్జి తీర్థంకర్ ఘోష్ ఆందోళనల సమయంలో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడితే వాటిని పరిగణనలోకి తీసుకుంటామని వైద్యులకు తెలిపారు. ప్రదర్శన నిర్వహించే వేదిక 40 అడుగుల పొడవు, 23 అడుగల వెడల్పుకు మించరాదని, ఆందోళనల్లో పాల్గొనేవారి సంఖ్య ఒకేసారి 250 మందికి మించకూడదని వైద్యులను ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎలాంటి రెచ్చగొట్టే ప్రసంగాలు చేయవద్దని కూడా జడ్జి స్పష్టం చేశారు. హత్యాచార బాధితురాలికి న్యాయం కోసం వైద్యులు చేస్తున్న ఆందోళనలను, నిరసనలను పశ్చిమ బెంగాల్‌లోని టిఎంసి ప్రభుత్వం బలవంతంగా అణిచివేస్తున్న నేపథ్యంలో హైకోర్టును వైద్యులు ఆశ్రయించారు. ఈ పిటీషన్ విచారణలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తరపున హాజరైన న్యాయవాది డోరినా క్రాసింగ్ వద్ద వైద్యులు ఆందోళనలకు అనుమతి ఇవ్వద్దని కోర్టును కోరారు. అయితే దీన్ని జడ్జి ఘోష్ ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో ఆందోళనలకు కొంతమందికి అనుమతి ఇచ్చి, మరికొంత మందికి అనుమతి నిరాకరించడాన్ని తప్పుపట్టారు. పరిపాలనలో ద్వంద్వ ప్రమాణాలు ఉండకూడదని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో అన్ని కార్యక్రమాలను నిషేధిస్తూ ప్రభుత్వ నోటిఫికేషన్‌తో రావచ్చునని తెలిపారు.

ఉత్తరాంధ్రలో మోస్తరు వర్షాలు



యంత్రాంగం : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం తో ఉత్తరాంధ్రలో కొన్నిచోట్ల మోస్తరు వర్షాలు కురిశాయి. వరికి నష్టం వాటిల్లింది. కోసి పొలాల్లో ఆరబెట్టిన వరి పనలను, కళ్లాల్లోని ధాన్యాన్ని కాపాడుకోవడానికి రైతులు తీవ్ర అవస్థలకు గురయ్యారు. శ్రీకాకుళం జిల్లాలో గత 24 గంటల్లో సగటున 18.4 మిలీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. గారలో అత్యధికంగా 29.75 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. సంతబొమ్మాళి లో 25.75 మిల్లీమీటర్లు, కోటబొమ్మాళిలో 24.25, టెక్కలి మండలం రావివలసలో 21.75, కోటబొమ్మాళి మండలం నిమ్మాడలో 20.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కోసి ఆరబెట్టిన వరి పనలు తడిచిపోయాయి. విజయనగరం జిల్లాలో 30.1 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం, పార్వతీపురం మన్యం జిల్లాలో 8.5 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. పల్లపు భూములు జలమయమ య్యాయి.

విజయనగరం జిల్లాలో సుమారు 238 ఎకరాల్లో వరి పనలు తడిచిపోయాయి. విశాఖ జిల్లా భీమిలి, విశాఖ ఆర్‌కె బీచ్‌ల్లో తీరం ఒడ్డు కొంత మేర కోతకు గురైంది. రెడ్డిపల్లి, సుంకరపేట, కోరాడ, గెద్దపేట గ్రామాల్లో క్యాబేజీ పంటకు నష్టం వాటిల్లింది. పలు గ్రామాల్లో మిరప, దొండ, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, బుచ్చయ్యపేట, మాడుగుల మండలాల్లో కోసిన వరి పనలు తడిసిపోయాయి. అల్లూరి జిల్లా హుకుంపేట మండలం చీడిపుట్టు వద్ద కల్వర్టు పైనుంచి నీరు ప్రవహించడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. జికె.వీధి మండలంలో మినుములు, రాజ్మా, సామలు, వరి తదితర పంటలకు నష్టం వాటిల్లింది.

శాన్‌ఫ్రాన్సిస్కోలో జాకీర్ హుస్సేన్ అంత్యక్రియలు



- శివమణి సహా పలువురు సంగీత కళాకారుల నివాళి



న్యూయార్క్ : ఈ నెల 16న కన్నుమూసిన ప్రముఖ తబలా విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ అంత్యక్రియలు శుక్రవారం ఇక్కడ జరిగాయి. అక్కడకు కొద్ది దూరంలో ప్రముఖ డ్రమ్ వాయిద్యకారుడు శివమణి సహా పలువురు సంగీత కళాకారులు ఆయనకు తమ సంగీత స్వరాలతో ఘనంగా నివాళి అర్పించారు. శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఫెర్న్‌వుడ్ సిమెట్రీలో ఆయన అంత్యక్రియలు జరిగాయి. చివరిసారిగా తమ నివాళి ఘటించేందుకు వందల సంఖ్యలో ఆయన అభిమానులు అక్కడకు వచ్చారు. అనంతరం శివమణి మీడియాతో మాట్లాడారు. 1982 నుండి ఇప్పటివరకు సాగిన ఈ ప్రయాణంలో జాకీర్ భాయి నుండి తాను చాలా నేర్చుకున్నానని చెప్పారు. చివరిసారిగా తన నివాళి అర్పించేందుకే తానిక్కడకు వచ్చినట్లు చెప్పారు. తన ప్రతిభతో శాస్త్రీయ సంగీతానికి, పాశ్చాత్య సంగీతానికి మధ్య హద్దులు చెరిపేసిన జాకీర్ హుస్సేన్ భారతదేశం గర్వించదగిన సంగీత విద్వాంసుల్లో ఒకరు. తన ఆరు దశాబ్దాల సంగీత జీవితంలో అనేకమంది జాతీయ, అంతర్జాతీయ కళాకారులతో కలిసి పనిచేశారు. గ్రామీ విజేత రికీ కెజ్, జాకీర్‌తో తనకు గల జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఘనమైన జాకీర్ వారసత్వం ఎన్నటికీ నిలిచి వుంటుందని, రాబోయే తరాలను అమితంగా ప్రభావితం చేస్తూనే వుంటుందని పేర్కొన్నారు.

హర్యానా మాజీ సీఎం ఓం ప్రకాశ్ చౌతాల కన్నుమూత



గురుగ్రామ్ : హర్యానా మాజీ ముఖ్యమంత్రి, ఇండియన్ నేషనల్ లోక్ దళ్ (ఐఎన్ఎల్‌డి) నాయకులు ఓం ప్రకాశ్ చౌతాల శుక్రవారం తుది శ్వాస విడిచారు. ఆయన వయస్సు 89 సంవత్సరాలు. గురుగ్రామ్‌లోని తన నివాసంలో మధ్యాహ్నం 12 గంటల సమయంలో గుండెనొప్పితో బాధపడుతున్న చౌతాలను వెంటనే సమీపంలోని మెదాంత ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చౌతాల కన్నుమూసినట్లు ఒక సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. గత కొన్ని రోజులుగా వయో సంబంధిత సమస్యలతో చౌతాల బాధపడుతున్నట్లు చెప్పారు. హర్యానాలోని ఒక ప్రముఖ రాజకీయ కుటుంబానికి చౌతాల చెందినవారు. మాజీ ఉప ప్రధాని చౌదరి దేవిలాల్ కుమారుడే చౌతాల. ఐదుసార్లు పంజాబ్ ముఖ్యమంత్రిగా చౌతాల పనిచేశారు. జనతాదళ్ పార్టీలో ఉన్న సమయంలో 1989 డిసెంబరులో తొలిసారిగా ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. తరువాత 1990 జులైలోనూ, 1991 ఏప్రిల్‌లోనూ రెండు సార్లు స్వల్ప కాల వ్యవధిలో ముఖ్యమంత్రిగా పనిచేశారు. తరవాత ఐఎన్ఎల్‌డిలో చేరిన తరువాత రెండు సార్లు (1999, 2000) ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. చౌతాలకు అభయ్ సింగ్ చౌతాల, అజయ్ సింగ్ చౌతాల అనే ఇద్దరు కుమారులు, దుశ్యంత్ చౌతాల అనే మనవడు ఉన్నారు. దుశ్యంత్ హర్యానా ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. చౌతాల ప్రాథమిక విద్యాభ్యాసం మాత్రమే చేశారు. అయితే 2013లో తీహార్ జైలులో శిక్షఅనుభవిస్తున్న సమయంలో 10వ తరగతి, 12వ తరగతుల్లో ఉత్తీర్ణులయ్యారు. 3,206 జూనియర్ బేసిక్ టీచర్ల అక్రమ నియామకం కేసులో చౌతాల, కుమారుడు అజయ్ చౌతాల, ఐఏఎస్ అధికారి సంజీవ్ కుమార్‌తో సహా 53 మందిని దోషులుగా నిర్ధారించి 2000లో కోర్టు శిక్ష విధించింది. ఈ కేసులో 2013 నుంచి 2021 వరకూ జైలు శిక్షను చౌతాల అనుభవించారు. కాగా, బిజెపి మిత్రపక్షంగా ఉన్న ఐఎన్ఎల్‌డి 2005 నుంచి హర్యానాలో అధికారంలో లేదు.

చౌతాల మృతికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ, మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

ఆల్ట్ న్యూస్ సహ వ్యవస్థాపకుడు జుబేర్ అరెస్టుపై స్టే

ప్రయాగ్‌రాజ్ : ఆల్ట్ న్యూస్ సహ వ్యవస్థాపకుడు మహ్మద్ జుబేర్‌ను అరెస్టు చేయకుండా అలహాబాద్ హైకోర్టు శుక్రవారం స్టే విధించింది. వివాదాస్పద ప్రీస్ట్ యతి నర్సింగానంద్ సహచరుడు ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో వివిధ మత గ్రూపుల మధ్య శతృత్వం పెచ్చరిల్లేలా వ్యవహరిస్తున్నారంటూ జుబేర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ముస్లింలు హింసకు పాల్పడాలనే ఉద్దేశ్యంతో అక్టోబరు 3 నాటి నర్సింగానంద్ పాత వీడియో క్లిప్‌ను పోస్ట్ చేశారని జుబేర్‌పై యతి నర్సింగానంద్ సరస్వతి ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఉదితా త్యాగి ఫిర్యాదు చేశారు. పైగా ఎడిట్ చేసిన క్లిప్‌లను ఎక్స్‌లో పోస్టు చేశారని ఆరోపించారు. మహ్మద్ ప్రవక్తపై నర్సింగానంద్ చేసిన అభ్యంతకరమైన వ్యాఖ్యలను జుబేర్ ఖండించారు. గత నెల్లో ఘజియాబాద్ పోలీసులు ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దీనిపై జుబేర్ హైకోర్టును ఆశ్రయించారు. ఆ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసి, తనకు రక్షణ కల్పించాలని కోరారు. నర్సింగానంద్‌పై హింసను రెచ్చగొట్టేలా తన పోస్ట్ లేదని ఆయన పేర్కొన్నారు. కేవలం నర్సింగానంద్ చర్యల గురించి పోలీసులను అప్రమత్తం చేయాలన్నదే తన ఉద్దేశ్యమని చెప్పారు. దీనివల్ల రెండు వర్గాల మధ్య ఘర్షణలు చెలరేగే అవకాశం లేదని చెప్పారు.

అమిత్ షాకు ఆ పదవిలో కొనసాగే అర్హత లేదు

- వ్యాఖ్యలను ఖండించిన ఐద్వా

న్యూఢిల్లీ : భారత రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా చర్చ జరుగుతున్న సమయంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ అంబేద్కర్ గురించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమైనవని ఐద్వా పేర్కొంది. పైగా ప్రధాని నరేంద్ర మోడీ ఆయనకు మద్దతుగా నిలబడడం సిగ్గుచేటైన వ్యవహారమని విమర్శించింది. ఈ వ్యాఖ్యలతో హోం మంత్రి, బిజెపి-ఆర్ఎస్ఎస్ మనువాదీ వైఖరి బయటపడిందని వ్యాఖ్యానించింది. ఇటువంటి విపరీత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ఇక కేంద్ర హోం మంత్రి పదవిలో కొనసాగడానికి అర్హత లేదని ఐద్వా పేర్కొంది. ఈ వ్యాఖ్యలకు నిరసనగా ఇతర మహిళా సంఘాలు, ప్రజాస్వామ్య, లౌకిక వర్గాలతో కలిసి దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టనున్నట్లు ఐద్వా ప్రకటించింది.

బిజినెస్

గూగుల్‌లో 10 శాతం ఉన్నతోద్యోగులకు ఎసరు

వాషింగ్టన్ : టెక్ దిగ్గజం గూగుల్‌లో ఉన్నతోద్యోగుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. సంస్థలో పని చేసే మేనేజ్‌మెంట్ స్థాయిల్లోని 10 శాతం ఉద్యోగులను ఇంటికి పంపిస్తున్నట్లు గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ తెలిపారు. డిసెంబర్ 18న జరిగిన జరిగిన ఆల్‌హ్యాండ్స్ సమావేశంలో పిచాయ్ మాట్లాడుతూ.. మేనేజర్, డైరెక్టర్, వైస్ ప్రెసిడెంట్ స్థానాలలో ఉద్వాసనలు ఉంటాయని స్పష్టం చేశారు.

కొన్ని స్థానాలు పూర్తిగా తొలగించబడ్డాయన్నారు. మరికొన్ని వ్యక్తిగత కంట్రిబ్యూటర్ పాత్రలుగా మార్పు చేయబడ్డాయన్నారు. ఈ పునరుద్దరణ రెండు సంవత్సరాలుగా కొనసాగుతోందన్నారు. పొదుపు చర్యల్లో భాగంగా 2023లోనూ 12,000 మంది ఉద్యోగులను గూగుల్ ఇంటికి పంపించింది. ఓపెన్‌ఎఐ వంటి ఎఐ సంస్థల నుంచి పోటీ పెరుగుతున్న నేపథ్యంలో తన సామర్థ్యాలను మెరుగుపరుచుకునేందుకు ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని పిచాయ్ తాజాగా తెలిపారు.

కరుగుతోన్న విదేశీ మారకం నిల్వలు

ముంబయి : భారత విదేశీ మారకం నిల్వలు వరుసగా కరిగిపోతున్నాయి. అమెరికా డాలర్‌కు డిమాండ్ పెరగడం.. రూపాయి విలువ పడిపోవడంతో మారకం నిల్వలపై ఒత్తిడి పెరిగింది. ట్రంప్ ఎన్నిక తర్వాత ఇటీవల పడిపోతున్న రూపాయి విలువ కట్టడికి ఆర్‌బిఐ వద్ద ఉన్న డాలర్లను విడుదల చేస్తోంది. ఈ నేపథ్యంలోనే డిసెంబర్ 13తో ముగిసిన వారానికి ఫారెక్స్ నిల్వలు దాదాపు 2 బిలియన్ డాలర్లు తరిగిపోయి 652.87 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. సెప్టెంబర్‌లో ఆల్‌టైం రికార్డ్ 704.89 బిలియన్లుగా ఉన్న ఫారెక్స్ రిజర్వుల నుంచి 52 బిలియన్లు కరిగిపోయాయి. గడిచిన వారంలో డాలర్‌తో రూపాయి మారకం విలువ రికార్డ్ స్థాయిలో 85కు పడిపోయింది. స్టాక్ మార్కెట్ల వరుస పతనం... ముఖ్యంగా విదేశీ సంస్థాగత మదుపర్లు తమ ఈక్విటీలను తరలించుకుపోవడమూ మారకం నిల్వలపై ప్రధానంగా ప్రభావం చూపుతోంది.

ఎంటిఎఆర్ టెక్నాలజీకి రూ.226 కోట్ల ఆర్డర్

హైదరాబాద్ : తమ సంస్థ క్లీన్ ఎనర్జీ, ఎరోస్పేస్ సెగ్మెంట్‌ల నుంచి రూ.226 కోట్ల విలువ చేసే ఆర్డర్‌లను దక్కించుకుందని ఎంటిఎఆర్ టెక్నాలజీస్ తెలిపింది. ఇందులో బ్లూమ్ ఎనర్జీ నుంచి రూ.191 కోట్లు, రాఫెల్, ఐఎంఐ సిస్టమ్స్, ఐఎఐయ తదితర సంస్థల నుంచి రూ.35 కోట్ల కాంట్రాక్టులను పొందినట్లు శుక్రవారం ఆ సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆయా ప్రాజెక్టులన్నిటీని ఏప్రిల్ 2026 నాటికి పూర్తి చేయనున్నట్లు ఎంటిఎఆర్ ఎండి పర్వత్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. క్లీన్ ఎనర్జీ, ఎరోస్పేస్ రంగాల్లో తాము మెరుగైన వృద్ధిని సాధించడానికి విశ్వాసంగా ఉన్నామని.. ఈ రెండు సెగ్మెంట్ లలో మరిన్ని ఆర్డర్లను పొందనున్నామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

తెలుగు రాష్ట్రాల్లో కెవిబి 209 శాఖలకు విస్తరణ

KVB Karur Vysya Bank
Smart way to bank

నవ తెలంగాణ -హైదరాబాద్ : ప్రయివేటు రంగంలోని కరూర్ వైశ్యా బ్యాంక్ తెలుగు రాష్ట్రాల్లో 209 శాఖలకు విస్తరించినట్లు ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లో అనంతపూర్‌లో, తెలంగాణలోని నిజామాబాద్‌లో కొత్త శాఖలను ఏర్పాటు చేయడం ద్వారా ఈ స్థాయికి చేరినట్లు పేర్కొంది. దీంతో దేశంలో తమ నెట్‌వర్క్ 864 శాఖలకు చేరిందని ఆ బ్యాంక్ వెల్లడించింది. 2024-25లో 26 కొత్త శాఖలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపింది. నూతన శాఖల్లోనూ సేవింగ్ ఖాతాలు, డిపాజిట్లు, పొదుపులు, కరెంట్ ఖాతాలు, లాకర్ సౌకర్యాలతో సహా రుణాలు వంటి సమగ్రమైన బ్యాంకింగ్ సేవలను అందించనున్నట్లు పేర్కొంది.

ఫీజన్‌తో మైక్రోమ్యాక్స్ భాగస్వామ్యం

- స్టోరేజ్ చిప్‌సెట్స్ తయారీలోకి ప్రవేశం



న్యూఢిల్లీ : దేశీయ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ మైక్రోమాక్స్ తైవాన్‌కు చెందిన స్టోరేజ్ చిప్ కంపెనీ ఫీజన్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. ఇరు సంస్థలు మిఫీ పేరుతో సంయుక్త భాగస్వామ్య కంపెనీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించాయి. ఈ ఒప్పందంలో కృత్రిమ మేధస్సు (ఎఐ)తో కూడిన స్టోరేజ్ చిప్‌సెట్ మాడ్యూళ్లను రూపొందించడంతో పాటుగా తయారు చేయనున్నట్లు మైక్రోమాక్స్ వెల్లడించింది. కొత్తగా ఏర్పాటు చేసిన కంపెనీలో మైక్రోమ్యాక్స్‌కు 55 శాతం, ఫీజన్‌కు 45 శాతం వాటా ఉంటుందని మైక్రోమాక్స్ వ్యవస్థాపకులు రాహుల్ శర్మ తెలిపారు. ఎస్ఎస్‌డి కంట్రోలర్, ఎస్ఎస్‌డి స్టోరేజ్ టెక్నాలజీలలో ఫీజన్ అగ్రగామిగా ఉంది.

ద్రావిడ్‌తో సిగ్నిఫై రికార్డ్ క్యాంపెయిన్

న్యూఢిల్లీ : అంతర్జాతీయ లైటింగ్ ఉత్పత్తుల కంపెనీ సిగ్నిఫై భారత క్రికెటర్ రాహుల్ ద్రవిడ్‌తో రూపొందించిన 'హమ్ రాతోం మే సూరజ్ ఉగాతే హై' క్యాంపెయిన్‌కు విశేష ఆధారణ లభించినట్లు ఆ కంపెనీ తెలిపింది. డిజిటల్ మార్కెటింగ్‌లో 20 కోట్ల పైగా ప్రశంసలను అందుకున్నట్లు పేర్కొంది. టివి ఛానళ్లు, సోషల్ మీడియాల, బహిరంగ ప్రకటనల్లో గణనీయమైన ప్రభావం చూపిందని సిగ్నిఫై గ్రేటర్ ఇండియా ప్రతినిధి నిఖిల్ గుప్తా తెలిపారు.

రెడ్ రేయాన్‌తో వండర్లా జట్టు

నవ తెలంగాణ -హైదరాబాద్ : అతిపెద్ద అమ్యూజ్‌మెంట్ పార్క్ చెయిన్ అయిన వండర్లా హాలిడేస్ డైనమిక్ యువతరం ప్రాధాన్యతలకు అనుగుణంగా మస్కట్ చిక్కూని ఉత్తేజకరమైన కొత్త అవతార్‌లో ఆవిష్కరించినట్లు తెలిపింది. దీని కోసం ప్రపంచ ప్రఖ్యాత సిజిఐ స్టూడియో రెడ్ రేయాన్ సహకారం అందించినట్లు తెలిపింది. కొచ్చి పార్కులో తొలుత ప్రదర్శించిన ఈ షోకువండర్లా హాలిడేస్ లిమిటెడ్ ఎండి అరుణ్ కె. చిట్టిలపిల్లి, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ధీరన్ చౌదరి, కొచ్చి పార్క్ హెడ్ ఎం.ఎ. రవికుమార్, రెడ్ రేయాన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సాల్వో ఫాలికా హాజరయ్యారు. ఈ చిత్రం బెంగుళూరు, హైదరాబాద్‌లోని వండర్‌లా అమ్యూజ్‌మెంట్ పార్క్‌లలో ప్రదర్శించబడుతుందని ఆ సంస్థ తెలిపింది.

రాష్ట్రంలో టికెఎం గ్రామీణ మహోత్సవ్

నవ తెలంగాణ - హైదరాబాద్

తమ డీలర్ భాగస్వాములతో కలిసి తెలంగాణ గ్రామీణ మహోత్సవ్‌ను నిర్వహిస్తున్నట్లు టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) తెలిపింది. కస్టమర్ రీచ్, కనెక్షన్‌ని పెంపొందించాలనే తమ నిబద్ధతకు అనుగుణంగా, తమ అధీకృ డీలర్‌ల సహకారంతో దీన్ని నిర్వహిస్తోన్నట్లు వెల్లడించింది. డిసెంబర్ 20 నుండి 22 వరకు మూడు రోజుల పాటు జరుగనున్న ఈ క్యాంపెయిన్‌లో టొయోటా తన సమగ్రమైన ఉత్పత్తులు, సేవలను వినియోగదారులకు చేరువ చేస్తోందని పేర్కొంది. అమ్మకాలు, సర్వీస్ (టొయోటా సర్వీస్ ఎక్స్‌ప్రెస్ ఆఫర్ కార్ సర్వీస్), యూజ్డ్ కార్ సొల్యూషన్‌లు (కార్ ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లు) వాహనాలతో పాటు రూ.10,000 వరకు ప్రత్యేక స్పాట్ బుకింగ్ ప్రయోజనాలతో కూడిన సమగ్ర అనుభవాన్ని అందించడానికి రూపొందించబడిందని తెలిపింది. కారు మోడళ్లను బట్టి రూ.98,500 నుంచి రూ.1,38,000 వరకు ప్రయోజనాలు అందిస్తోన్నట్లు పేర్కొంది.

జీతాలకు నిధుల్లేవ్



ఆర్థిక ఇబ్బందుల్లో మున్సిపాల్టీలు

- పట్టణ ప్రగతి నిధులు రాక 20 నెలలు
- పెండింగ్‌లో కాంట్రాక్టర్ల బిల్లులు
- ఆదాయం తక్కువ- ఖర్చు ఎక్కువ
- మున్సిపాల్టీటీ ఆదాయం ప్రభుత్వ ఖాతాలో జమ

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలోని మున్సిపాల్టీటీలు తీవ్ర ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. సిబ్బందికి జీతాలు కూడా ఇవ్వలేని స్థితికి చేరుకున్నాయి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అనాలోచిత నిర్ణయం వల్ల మున్సిపాల్టీల ఆదాయం ప్రభుత్వ ఖాతాలో జమ అవుతుండటంతో స్థానికంగా జీతాలు చెల్లించలేని దుస్థితి ఏర్పడింది. అదేవిధంగా అభివృద్ధి కుంటుపడింది. 2019 తర్వాత మున్సిపాల్టీలకు రావాల్సిన స్టాంప్ డ్యూటీని ప్రభుత్వ ఖాతాలో వేసుకుంటోంది. అదేవిధంగా జీఎస్టీ వచ్చాక నిధులు తగ్గాయి. దీంతో మున్సిపాల్టీలకు నేరుగా వచ్చే ఆదాయం ప్రభుత్వ ఖాతాలో జమయ్యాక.. విడుదల చేసే విధానం వచ్చింది. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఉన్న మున్సిపాల్టీల సంఖ్య కంటే అదనంగా మేజర్ గ్రామ పంచాయతీలను మున్సిపాల్టీలుగా చేశారు. అదేవిధంగా పలు గ్రామాలను మున్సిపాల్టీలలో విలీనం చేశారు. పట్టణ ప్రగతి కింద నిధులు మంజూరు చేసేవారు.. అవి కొన్ని నెలలుగా నిలిచిపోయాయి.. అభివృద్ధి కుంటుపడింది.

నిధులు ఇలా..

కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే 14వ, 15వ ఆర్థిక సంఘం గ్రాంట్‌లను పట్టణ ప్రగతి గ్రాంట్‌లతో కలిపి ఫిబ్రవరి 2020 నుంచి మున్సిపాల్టీలకు నెలవారీ గ్రాంట్ కింద నిధులు మంజూరు చేస్తూ వచ్చింది. ఈ నిధుల నుంచి డంపింగ్ యార్డ్‌లు, పబ్లిక్ మరుగుదొడ్లు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ల నిర్మాణం, షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఫుట్‌పాత్‌లు, నీటి సరఫరా లైన్‌లు, పచ్చదనం పెంపు, శ్మశాన వాటికలు తదితర మౌలిక వసతులు చేపట్టారు. పై పనులు పూర్తి కాగానే జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ల అనుమతితో మున్సిపాల్టీలలో రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు కరెంట్ బిల్లులు, సిబ్బంది జీతభత్యాలు, ఇతర పనులు చేసుకునే అవకాశం ఉండేది. ఇదే విషయమై పురపాలక సంచాలకులుగా గతంలో పనిచేసి రిటైర్మెంటైన ఎన్.సత్యనారాయణ రివ్యూ సమావేశంలో చెప్పారు. దీంతో పలు మున్సిపాల్టీలలో వచ్చిన ఆదాయంతోపాటు రాబోవు ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు పెద్దఎత్తున పనులు చేయించారు. కానీ 20 నెలల నుంచి మున్సిపాలిటీలకు పట్టణ ప్రగతి నిధులు మంజూరు కాకపోవడంతో రూ.లక్షల్లో కాంట్రాక్టర్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. కొన్ని మున్సిపాల్టీలలో కరెంట్ బిల్లులు, వీధి దీపాలు మెయింటనెన్స్ చేసే ఈఈఎస్ఎల్ పేమెంట్‌లు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది జీతాల చెల్లింపులు నిలిచిపోయాయి. పీఎఫ్, ఈఎస్ఐ కూడా చెల్లించని పరిస్థితి నెలకొంది.

అసలు మున్సిపాల్టీ ఆదాయం ఎటు పోతున్నది ?

2018 వరకు కూడా మున్సిపాల్టీలకు ఇంటి పన్నులు, నల్లా బిల్లులు, స్టాంపు డ్యూటీ (రిజిస్ట్రేషన్‌పై పన్ను) ఎంక్రోచ్‌మెంట్ పన్ను, ఎంటర్‌టైన్‌మెంట్ పన్ను, వాల్యూయేషన్ వేషన్, బర్త్, డెత్ సర్టిఫికెట్స్ జారీ ఫీజు, ఓనర్‌షిప్ సర్టిఫికెట్స్ జారీ ఫీజులు, భవన నిర్మాణం అనుమతి ఫీజులు, లేఅవుట్ ఫీజులు, మడిగెల అద్దెలు, ఖాళీ స్థలాలపై పన్ను విధించి మున్సిపల్ సాధారణ నిధుల కింద ఆదాయం సమకూర్చుకునే వారు. ఈ నిధులకు సరిపడా సిబ్బందిని నియమించుకొని వారికి జీతభత్యాలు, పారిశుధ్య నిర్వహణ మెయింటనెన్స్, మౌలిక వసతులు, పండుగలు, ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించే వారు. కానీ 2019 నుంచి మున్సిపాల్టీలకు రావాల్సిన స్టాంపు డ్యూటీని ప్రభుత్వం ఇవ్వకుండా నేరుగా ప్రభుత్వ అకౌంట్‌లో జమ చేసుకుంటోంది. అదేవిధంగా వాణిజ్య పన్నుల శాఖ నుంచి రావాల్సిన ఆదాయం జీఎస్‌టి వచ్చాక మున్సిపాల్టీలకు రూపాయి కూడా రావడం లేదు. 2019లో రూపొందించిన కొత్త చట్టం వల్ల మున్సిపాల్టీ నుంచి ఎలాంటి ధృవీకరణ పత్రాలు జారీ కావడం లేదు. బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు నేరుగా మీసేవ అకౌంట్ల ద్వారా ప్రభుత్వ అకౌంట్‌లో జమ అవుతున్నాయి. నేరుగా ఇచ్చే భవన నిర్మాణం అనుమతులను టీఎస్‌బిపాస్ విధానాన్ని ఏర్పాటు చేసి ప్రయివేట్ ఏజెన్సీకి అప్పజెప్పారు. వారి నుంచి మున్సిపాలిటీలకు ఫీజులు సకాలంలో జమ కావడం లేదు. అది కూడా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టీఎస్‌బిపాస్ హైదరాబాద్ వారి అకౌంట్‌లో జమైన తర్వాత మెయింటనెన్స్ ఖర్చులు, ట్యాక్స్‌లను మినహాయించుకుని మున్సిపల్ అకౌంట్లలో జమ చేస్తున్నారు.ఔ నేటికీ కొన్ని మున్సిపాల్టీల నుంచి భవన నిర్మాణాలు ఎన్ని ఇచ్చారు? ఎంత ఆదాయం మున్సిపాల్టీలకు పేమెంట్ చేశారన్న దానికి లెక్కాపత్రం లేని పరిస్థితి. అసలు మున్సిపాల్టీలలో ఎన్ని భవనాలకు అనుమతి ఇచ్చారు.. ఎంత ఆదాయం ప్రభుత్వ అకౌంట్లలో జమ అయింది.. మున్సిపాలిటీ అకౌంట్‌లో ఎంత జమ చేస్తున్నారో అనే వాటికి లెక్క లేదు. దీని వల్ల ప్రభుత్వం ఇచ్చే నిధుల మీదనే మున్సిపాల్టీలు ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇంటి పన్ను, నల్లా బిల్లుల వసూలులో కూడా ఆశించిన ఆదాయం మున్సిపాల్టీలకు రావడం లేదు.

సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, కోదాడ, హుజుర్ నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీలు ఉన్నాయి. వీటిలో సూర్యాపేట మున్సిపాలిటీలో 20 నెలల నుంచి పట్టణ ప్రగతి నిధులు నిలిచిపోయాయి. నెలకు రూ.46 లక్షల చొప్పున 20 నెలలకు రూ.9 కోట్లా 20 లక్షలు విడుదల కావాల్సి ఉంది. బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్‌లు నేరుగా మీ సేవ అకౌంట్‌ల ద్వారా ప్రభుత్వ అకౌంట్‌లో జమ కావడంతోపాటు, భవన నిర్మాణ అనుమతులను టిఎస్ బిపాస్ విధానంతో ప్రయివేట్ ఏజెన్సీకి అప్పజెప్పడంతో మున్సిపాలిటీలకు ఫీజులు సకాలంలో జమ కావడం లేదు. ఒకప్పుడు సూర్యాపేట మున్సిపాలిటీలో ఉద్యోగులు, సిబ్బంది, అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు నెల మొదటి తేదీనే జీతాలు ఇచ్చేవారు. కానీ ప్రస్తుతం సకాలంలో జీతభత్యాలు ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది.

ప్రభుత్వం వెంటనే రూ.9.20 కోట్లు విడుదల చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రగతికి సంబంధించిన నిధులు రూ.9.20 కోట్లు విడుదల చేయకపోవడంతో సూర్యాపేట మున్సిపాలిటీలో అభివృద్ధి కుంటుపడింది. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు జీతభత్యాలకు ఇబ్బందిగా మారింది. అదేవిధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంజూరైన పనులను ప్రస్తుత ప్రభుత్వం నిలిపి వేయడంతోపాటు కొత్తగా నిధులు మంజూరు చేయకపోవడంతో సంవత్సరం నుంచి అభివృద్ధి నిలిచిపోయింది.

మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ

నాణ్యత లేని పనులు..

పట్టణాల్లో వివిధ నిధుల ద్వారా చేపట్టే అభివృద్ధి పనులు సీసీ, బీటీ రోడ్లు, మురికి కాలువలు, కల్వర్టుల నిర్మాణంలో నాణ్యత లోపించి వేసిన రోడ్లు ఒకటి రెండేండ్లలోపే గుంతల మయంగా మారి కంకరతేలుతున్నాయి. ఇంజినీరింగ్ అధికారులు పర్సంటేజీలపై చూపుతున్న శ్రద్ధ పనుల నాణ్యతలో చూపడం లేదనే విమర్శలు ప్రతి మున్సిపాలిటీలోనూ వినిపిస్తున్నాయి.

మున్సిపాల్టీల ప్రధాన ఆదాయం, ఇంటి పన్ను, నల్లాబిల్లుల వసూలు, ఇంటి నెంబర్ జారీలో రెవెన్యూ అధికారుల చేతివాటంతో ఇంటి పన్ను తక్కువ వేసి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న పరిస్థితి నెలకొంది. ఆన్‌లైన్‌లో ఆశించిన అన్ని గృహాలను నమోదు చేయకుండా ట్యాక్స్‌లను వసూలు చేసి తమ జేబులలో వేసుకుంటున్నారన్న ఆరోపణలొస్తున్నాయి. రాష్ట్రంలోని చాలా మున్సిపాల్టీలలో అకౌంట్స్ విభాగంలో చైర్మెన్, కమిషనర్ల ఒత్తిళ్లతో ఫైల్స్ లేకున్నా చెక్కులు డ్రా చేసుకుంటున్నారు. ఇవన్నీ ఆడిట్‌లో కనిపించకుండా మ్యానేజ్ చేస్తూ ఆదాయానికి గండికొడుతున్నారు.


పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తం

పట్టణాలలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. అధికారుల అలసత్వం, సరిపడా సిబ్బంది లేకపోవడం ఇబ్బందులకు దారి తీస్తోంది. ఇందులోనే ఉన్న సిబ్బంది తోనే ప్రజాప్రతినిధులు, అధికారులకు సంబంధించిన పనులు చేయిస్తున్నారు. దీంతో సిబ్బంది తక్కువై పారిశుధ్యం పడకేస్తోంది.

ఇదిగాక జిల్లా స్థాయిలో ఉన్న అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలలో వివిధ కార్యక్రమాలకు మున్సిపల్ సిబ్బందితో పనులు చేయిస్తున్నారు. వార్డులు పెరిగినా సరైన సిబ్బంది లేకపోవడం వల్ల కూడా పనులు చేయించలేని దుస్థితి నెలకొంది.

ఆరేండ్లు.. ఆరు విడతలు

- అమరావతికి ప్రపంచబ్యాంకు రుణం
- తొలి విడతగా రు. 348 కోట్లు
- ఆరునెలలకోసారి క్షేత్రస్థాయి తనిఖీలు
- అవసరమైతే ఎప్పుడైనా పనుల పరిశీలన



అమరావతి: రాజధాని అమరావతి నగర నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు ఇస్తున్న 800 మిలియన్ డాలర్ల రుణాన్ని ఆరు విడతల్లో ఆరు సంవత్సరాలపాటు ఇవ్వనుంది. ఈ మేరకు సిఆర్‌డిఎతో కుదుర్చుకున్న ఒప్పంద వివరాలను తాజాగా విడుదల చేసిన నివేదికలో ప్రపంచబ్యాంకు పేర్కొంది. ఈ నివేదిక ప్రకారం తొలివిడతగా 348 కోట్ల రూపాయలు (41 మిలియన్ డాలర్లు)ను ప్రపంచబ్యాంకు విడుదల చేయనుంది. 2025 జనవరి నెలలో ఈ మొత్తం విడుదల కానున్నట్లు సిఆర్‌డిఎ వర్గాలు తెలిపాయి. నిధులు విడుదల ప్రారంభమైన తరువాత ప్రతి ఆరు నెలలకోసారి ప్రపంచబ్యాంకు బృందం క్షేత్రస్థాయిలో పనులను తనిఖీ చేస్తుంది. నిర్ధేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులు జరుగుతున్నాయో లేదో పరిశీలిస్తుంది. అవసరమని భావిస్తే ప్రపంచబ్యాంకు బృందం ఎప్పుడైనా క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించే అవకాశం ఉందని నివేదికలో పేర్కొన్నారు. తొలి విడత నిధుల ఖర్చుకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన నివేదికతో పాటు కన్సల్టెన్సీ నివేదిక, ఆడిట్ రిపోర్టులును పరిశీలించిన అనంతరం సంతృప్తి చెందితేనే మలి విడత నిధులు విడుదల చేయనున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. 2026లో 849కోట్ల రూపాయలు(100 మిలియన్ డాలర్లు), 2027లో 1,121కోట్లు (132 మిలియన్ డాలర్లు) 2028లో 185 మిలియన్ డాలర్లు, 2029లో 218 మిలియన్ డాలర్లు, 2030లో 123 మిలియన్ డాలర్లను ప్రపంచబ్యాంకు విడుదల చేయనుంది. ప్రతి ఏటా డిసెంబరు 31వ తేదీన నివేదికలు కచ్చితంగా బ్యాంకు ప్రతినిధులకుగానీ, లేదా వారి కోసం నియమించిన కన్సల్టెన్సీలకు గానీ అప్పగించాల్సి ఉంటుందని తెలిపారు. తాజా ఒప్పందాన్ని ఎట్టి పరిస్థితుల్లో రద్దు చేసుకోవడంగానీ, మార్చుకోవడంగాని జరగదని నిబంధనల్లో పేర్కొన్నారు. రాజధాని నిర్మాణానికి మొత్తం ఆపరేషనల్ కాస్ట్ 1784 మిలియన్ డాలర్లు అవుతుందని అంచనా వేశారు. దీనిలో ప్రపంచబ్యాంకు 800 మిలియన్ డాలర్లు, ప్రపంచబ్యాంకేతర గ్రూప్ 800 మిలియన్ డాలర్లు ప్రభుత్వం 184 మిలియన్ డాలర్లు సమకూర్చనున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. ఈ నిధులను అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(ఎడిసిఎల్) ద్వారా ఖర్చు చేయనున్నారు. పర్యవేక్షణ కూడా ఈ సంస్థే చేయనుంది.

సహకార రుణాలకూ ఇకెవైసి ?

- సచివాలయ ఉద్యోగులకు బాధ్యతలు !



అమరావతి : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పిఎసిఎస్)లో రుణాలు (బెనిఫిషియర్స్) తీసుకున్న లబ్ధిదారులకు ఇకెవైసిని ప్రభుత్వం తప్పనిసరి చేయనుంది. దీనికి సంబంధించి ఇప్పటికే ఎంప్లాయి మొబైల్ అప్లికేషన్ యాప్‌ను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఇకెవైసి మ్యాన్యువల్‌ను ఎప్పటి నుంచి అమల్లోకి తేవాలనే అంశంపై త్వరలోనే నిర్ణయం తీసుకోనుందని తెలిసింది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకే ఈ బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం. ప్రభుత్వం నుంచిఆదేశాలు అందిన వెంటనే సచివాలయ ఉద్యోగులు ఇకెవైసి మొబైల్ యాప్‌లో నమోదుచేసే ప్రక్రియను ప్రారంభిస్తారని చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50లక్షల మంది వరకు మ్యాపింగ్ కాక మిస్సింగ్ కింద ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. అటువంటి వారినందరినీ ప్రభుత్వం హౌస్ హోల్డ్ మ్యాపింగ్ చేయడంతో పాటు జియో ట్యాగింగ్ చేయాలని ఇప్పటికే గ్రామ ,వార్డు సచివాలయాల శాఖ ఆదేశించింది. తాజాగా సహకార సంఘాల్లో రుణాలు తీసుకున్న లబ్ధిదారులను ఇకెవైసి చేయడం ద్వారా ఆయా రైతులు ఏయే బ్యాంకుల్లో రుణాలు తీసుకున్నారు? సంబంధిత రైతుకు ఎంత విస్తీర్ణం భూమి ఉంది? ఆయా రైతులు బిపిఎల్‌కు లోబడి ఉన్నారా? అంతకంటే ఆదాయం మించి ఉన్నారా? అనే అంశాలు కూడా తెలుస్తాయని చెబుతున్నారు.

ధాన్యం సేకరణలో పొరపాట్లు సహించం

రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించిన ఏపీ సీఎం చంద్రబాబు

- పంటల నిల్వకు సెలోన్ సిస్టం తెస్తాం
- ఆర్‌ఎస్‌కె, రైస్ మిల్లుల పరిశీలన
- రెవిన్యూ సదస్సులో దరఖాస్తుల స్వీకరణ



విజయవాడ : ధాన్యంసేకరణలో పొరపాట్లను సహించబోనని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను హెచ్చరించారు. 'రైతు సేవా కేంద్రానికి ఇప్పుడు చెప్పి తనిఖీకి వచ్చాను, ఇకపై చెప్పకుండా తరచూ తనిఖీలు చేపడతాను' అని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో రైతు సేవా కేంద్రాల్లో కొనుగోలు చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ధాన్యాన్ని మిల్లులకు తోలిన రైతులకు రెండు, మూడు గంటల్లోపు నగదును వారి ఖాతాల్లో జమ చేయడానికి ప్రయత్నిస్తామని, ఇందుకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతామని చెప్పారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలో చంద్రబాబు శుక్రవారం పర్యటించారు. గంగూరులో రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ధాన్యం విక్రయించిన రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వెంకటాద్రి రైస్ మిల్లును పరిశీలించారు. రైతు సేవా కేంద్రం, రైస్ మిల్లులోని రెండు మాయిశ్చర్ మిషన్ల మధ్య 0.4 తేమ శాతం వ్యత్యాసాన్ని గుర్తించారు. అనంతరం హెలిప్యాడ్ వద్ద మీడియాతో చంద్రబాబు మాట్లాడుతూ దళారుల జోక్యం లేకుండా చేయడానికి రైతు సేవా కేంద్రాల ద్వారా ఎకరాకు 40 సంచుల ధాన్యం కొనాలనే నిబంధన పెట్టామన్నారు. క్షేత్రస్థాయిలో ఇంతకన్నా ఎక్కువ పండించినా రైతుల నుంచి కొనుగోలు చేయాలని పౌర సరఫరాల కమిషనర్ వీరపాండ్యన్‌కు సూచించారు. బుడమేరు ముంపునకు గురైన పొలాల్లో పండిన ధాన్యాన్ని ఆర్‌ఎస్‌కెల్లో కొనడం లేదని మీడియా ప్రతినిధులు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా, జిల్లా కలెక్టర్ బాలాజీని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిహారం ఇచ్చిన భూముల్లో ధాన్యం సేకరించడం లేదని చెప్పడంతో, ఆ భూముల్లో ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో ధాన్యం అమ్మిన రైతులకు నెలల తరబడి నగదు అందక అవస్థలు పడ్డారన్నారు. ప్రస్తుత సీజన్లో రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో 24 గంటలల్లోపు నగదు జమ చేస్తున్నామని, ఇప్పటి వరకు 3,20,703 మంది రైతుల నుంచి 21,04,233 టన్నుల ధాన్యం సేకరించి 93 శాతం మంది రైతుల ఖాతాల్లో 24 గంటల్లోపు రూ.4,730 కోట్లు జమ చేశామని తెలిపారు. తేమ శాతంలో వ్యత్యాసం సమస్యను పరిష్కారిస్తామన్నారు. యంత్రాలతో నూర్చిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు డ్రయర్ రైస్ మిల్లులు 23 శాతం మాత్రమే ఉన్నాయని, రాబోయే రోజుల్లో డ్రయర్లను రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పండించిన పంటలను నిల్వ చేసుకుని అమ్ముకునేందుకు అవకాశం కల్పించడానికి సెలోన్ సిస్టం రైతులకు అందుబాటులో తీసుకొస్తామన్నారు.

భూ సమస్యలు పరిష్కరిస్తాం
తప్పల్లేకుండా రీ సర్వే

22ఎ జాబితాలో చేరిన భూములతోపాటు ఇతర భూ సమస్యలన్నీ పరిష్కరిస్తామని చంద్రబాబు తెలిపారు. కంకిపాడు మండలం ఈడుపుగల్లులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన స్వయంగా అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 1-బి రిజిస్ట్రర్‌తోపాటు 22 జాబితాలను పారదర్శకంగా ఏర్పాటు చేస్తామన్నారు. గత ప్రభుత్వం భూకబ్జాతో మొదలు పెట్టి వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసిందని విమర్శించారు. 16,816 గ్రామాలకుగాను 6,698 గ్రామాల్లో తప్పుడు రీ సర్వే నిర్వహించడంతో ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లోనే ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేశామన్నారు. ప్రజల ఆస్తికి రక్షణ కల్పించేలా, కబ్జాలు, ఆక్రమణలకు అవకాశం లేకుండా ల్యాండ్ గ్యాబ్రింగ్ యాక్టును తీసుకొచ్చామని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సుల్లో ఇప్పటి వరకు 2,79,148 మంది ఫిర్యాదులు చేశారని తెలిపారు. తప్పులకు ఆస్కారం లేకుండా భూముల రీ సర్వే నిర్వహించి రైతులకు రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాలు అందిస్తామన్నారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ద్వారా అందుతున్న ఫిర్యాదుల్లో 65 శాతం రెవెన్యూ అంశాలపైనే ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు నాదెళ్ల మనోహర్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వాసంశెట్టి సుభాస్, జిల్లా మంత్రి కొల్లు రవీంద్ర, పలువురు ఎంఎల్‌ఎలు, అధికారులు పాల్గొన్నారు.